'సంపద అట్టడుగు వర్గాలకు చేరితే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 6.50

సంపుటి: 19 సంచిక: 43

మంగళవారం 5-5-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

అస్సాంలో బీజేపీ హ్యాట్రిక్

హిమంత సారథ్యంలో మరోసారి అధికారం కైవసం చేసుకున్న కమలదళం

కాంగ్రెస్‌కు ఘోర పరాభవం

గొగోయ్ పరాజయం

కేరళలో యూడీఎఫ్

పదేళ్ల తర్వాత అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ కూటమి

102 సీట్లలో గెలుపు

35 సీట్లకు పరిమితమైన ఎల్డీఎఫ్

సీఎం రేసులో సతీశన్

పుదుచ్చేరి ఎన్డీఏదే..

30 స్థానాలకు ఎన్నికలు

అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి విజయ కేతనం

పోటీ చేసిన రెండు చోట్లా సీఎం రంగస్వామి ఘన విజయం

49 ఏళ్ల రికార్డు బద్దలు

ఎంజీఆర్ తర్వాత చరిత్ర సృష్టించిన విజయ్

టీవీకే చీఫ్, దళపతి విజయ్ తమిళ రాజకీయాల్లో కొత్త చరిత్రను నెలకొల్పారు. 1970ల తర్వాత ఎంజీ రామచంద్రన్ సాధించిన అద్భుతమైన విజయాన్ని మళ్లీ ఎవరూ పునరావృతం చేయలేకపోయారు. ఇప్పుడు విజయ్ దాన్ని సాధించారు.

తమిళనాట విజిల్ విన్నింగ్ సౌండ్

విజయ్ బ్లాక్‌బస్టర్

అతి పెద్ద పార్టీగా 'టీవీకే'.. ఒంటరి పోరులో 107 స్థానాలలో విజయ కేతనం..

చరిత్ర సృష్టించిన మరో ఎంజీఆర్‌గా దళపతి

పార్టీ స్థాపించిన రెండేళ్లలోనే ప్రభంజనం

తొలి ఎన్నికల్లోనే అధికారం కైవసం చేసుకునే దిశగా అడుగులు

పెరంబూర్, తిరుచిరాపల్లి (ట్రిచీ) ఈస్ట్.. రెండు చోట్లా భారీ ఆధిక్యంతో విజయ్ గెలుపు

6 లో

త్రిముఖ సమరంలో మట్టి కరిచిన ద్రవిడ పార్టీలు

అధికార డీఎంకే రెండో స్థానానికి.. అన్నాడీఎంకే మూడో స్థానానికి పరిమితం

డీఎంకే కూటమికి 74 సీట్లు.. అన్నాడీఎంకెకు 53..

కొళత్తూరు నియోజకవర్గంలో సీఎం స్టాలిన్ ఓటమి

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటు పలు రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీఏ సాధించిన చరిత్రాత్మక విజయాలు అపూర్వం, అద్వితీయం. రాజకీయాల్లో గెలుపోటములు సహజమే అయినా, 'మదర్ ఆఫ్ డెమోక్రసీ'కి భారత్ ఎందుకు మాతృభూమిగా ఉందో ఈ 5 రాష్ట్రాల ఎన్నికలు ప్రపంచానికి చాటిచెప్పాయి. ప్రత్యేకించి పశ్చిమబెంగాల్‌లో దశాబ్దాల నిరీక్షణ తర్వాత సువర్ణాధ్యాయం మొదలైంది. - మోదీ

దీదీ కోటకు మోదీ బీటలు

బెంగాల్ టైగర్

అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం

293 స్థానాలకు గాను 206 స్థానాలు కైవసం

బెంగాల్ చరిత్రలో మొట్టమొదటిసారిగా బీజేపీ సర్కార్

1972 తర్వాత తొలిసారిగా కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వం

81 స్థానాలకు పరిమితమైన తృణమూల్ కాంగ్రెస్

భవానీపూర్‌లో సువేందు అధికారి చేతిలో మమతా బెనర్జీ ఓటమి

కాంగ్రెస్‌కు కేవలం 2 సీట్లు, కమ్యూనిస్టులకు 2 సీట్లు

6 లో

బీజేపీ పంచతంత్రం

బెంగాల్‌లో అండగా నిలిచిన మహిళలు, మధువాలు

కమలానికే ఓటేసిన బెంగాల్ వలసదార్లు

12 లో

పశ్చిమ బెంగాల్

మొత్తం సీట్లు 293, మ్యాజిక్ ఫిగర్ 148

	బీజేపీ	టీఎంసీ+	కాంగ్రెస్	ఇతరులు
సీట్లు	206	81	2	4
(+/- 2021)	+129	-134	+2	+3

తమిళనాడు

మొత్తం సీట్లు 234, మ్యాజిక్ ఫిగర్ 118

	టీవీకే	డీఎంకే+	ఎఐఏడీఎంకే
సీట్లు	107	74	53
(+/- 2021)	+107	-85	-22

అస్సాం

మొత్తం సీట్లు 126, మ్యాజిక్ ఫిగర్ 64

	బీజేపీ+	కాంగ్రెస్+	ఎఐయూడీఎఫ్	ఇతరులు
సీట్లు	102	21	2	1
(+/- 2021)	+29	-9	-14	-6

కేరళ

మొత్తం సీట్లు 140, మ్యాజిక్ ఫిగర్ 71

	యూడీఎఫ్	ఎల్డీఎఫ్	ఎన్డీఏ	ఇతరులు
సీట్లు	102	35	3	0
(+/- 2021)	+61	-64	+3	-6

పుదుచ్చేరి

మొత్తం సీట్లు 30, మ్యాజిక్ ఫిగర్ 16

	బీజేపీ+	కాంగ్రెస్+	ఇతరులు
సీట్లు	18	6	6
(+/- 2021)	+2	-2	0

ఎన్నికల ఫలితాలపై కథనాలు 6,7,8,12 పేజీల్లో

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹75	ఫారం దగ్గర లైవ్ బర్డ్	123 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	218 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	150 కిలో	స్కిన్ లెస్	248 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇంటింటి కార్టూన్

ఒక వ్యక్తి మరణించినంత మాత్రాన.. కొనసాగుతున్న ఆర్థిక సంస్థపై నమోదైన క్రిమినల్ ప్రొసీడింగ్స్ ముగిసిపోవు. ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన వ్యవహారం కాదు.. ప్రజా ధనానికి సంబంధించి చట్టాల ఉల్లంఘన. కేసును ఇక్కడితో ముగించాలంటే.. మార్గదర్శి ఆస్తులను అటాచ్ చేసి ఆ మొత్తాన్ని బాధితులకు పంచుతాం..! - సుప్రీంకోర్టు

మార్గదర్శి కేసు ఇక్కడితో ముగించాలంటే..

ఆస్తులు అటాచ్ చేసి బాధితులకు పంచుతాం

సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు

- రామోజీ మృతితో మార్గదర్శిపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ ముగియవు
- ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన వ్యవహారం కాదు.. ప్రజాధనానికి సంబంధించి చట్టాల ఉల్లంఘన
- ఆర్బీఐ, ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు, మార్గదర్శికి నోటీసులు జారీ.. కేసు మూసివేయాలన్న మార్గదర్శి న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనకు 'సుప్రీం' బ్రేక్
- దర్యాప్తు దశలో కేసును హైకోర్టు కొట్టివేయడంపై సుప్రీంకోర్టులో ఉండవల్లి పిటిషన్

5 లో

అప్పు చేయడంలో ఇదీ బాబు 'మార్క్'

23 నెలల్లో చంద్రబాబు సర్కారు చేసిన అప్పు

రూ.3,62,855 కోట్లు

సగటున నెలకు చేసిన అప్పు

రూ.15,776 కోట్లు

సగటున రోజుకు చేసిన అప్పు

రూ.526 కోట్లు

5లో

మన పవన్‌లో ఆ ఫైరేదీ?!

తమిళనాట విజయ్ గెలుపుతో జనసేన శ్రేణుల్లో అంతర్మథనం

- పార్టీ పెట్టి 12 ఏళ్లయినా ఇంకా 'పొత్తు' తిరుగుడు పూవు మాదిరే రాజకీయం ఎందుకు?
- ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేకపోవడం వల్లే రాజకీయంగా ఎదగలేకపోతున్నామని ఆవేదన
- సొంతంగా ఎదగడానికి యత్నించకుండా మరో 15 ఏళ్లు పొత్తులే అంటూ పవన్ ప్రకటనలెందుకు?
- టీడీపీకి ఊడిగం చేయాల్సిన దౌర్భాగ్యం తమకెందుకని జనసేన శ్రేణుల్లో ఆవేదన

3 లో

అయ్యో 'బాబు'!

తమిళనాట ఫలించని చంద్రబాబు ప్రచారం

ఆయన ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లోనూ మూడోస్థానానికి ఎన్డీఏ అభ్యర్థులు

3లో

జగనే నయం.. రైతులను ఆదుకున్నారు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జనసేన కార్యకర్త

అధికారుల తీరుకు నిరసనగా బైఠాయింపు

బయటకు పంపేసిన పోలీసులు

3 లో

కడప కలెక్టరేట్‌లో బైఠాయించిన జనసేన కార్యకర్త వెంకటయ్య

TIRUMALA
A/C Hostel
Day Scholar
E. M. SCHOOL
Jr. COLLEGE
IIT & MEDICAL ACADEMY
కాతేరు, రాజమహేంద్రవరం. తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. Cell : 79979 89322, 79979 89323, 79979 89324.
విశాఖపట్నం : రాజుల తాళ్ళవలస, ✆: 9133332104, 9133332105
భీమవరం : ప్రకృతి ఆశ్రమం దగ్గర, ✆: 99513 94083, 99513 94087
తణుకు : కొమరవరం, ఇరగవరం రోడ్డు, ✆: 7386620777, 7396615777
పాయకరావుపేట : N.H-16 ప్రక్కన, ✆: 8008478777, 8520926777
కాపవరం : N.H-16 ప్రక్కన, కాపవరం, ✆: 809 639 7777, 809 649 7777
తాడేపల్లిగూడెం : వెంకట్రామన్నగూడెం, ✆: 84639 33777, 84639 44777
వేమగిరి : N.H-216 A ప్రక్కన, ✆: 8297633777, 8297644777
10వ తరగతి ఫలితాలలో టాప్‌మార్క్‌ను సాధించడమే కాకుండా ప్రతి ముగ్గురులో
ఇద్దరికి 550 పైన మార్కులు సాధించిన ఏకైక విద్యాసంస్థ "తిరుమల"
SSC - 2026 ఫలితాలలో
OUR BEST MARK
597
600
S. SACHITHANANDHA
596 R. SHASHANK SIVA SAI TEJ
596 P. KARTHIK VARMA
596 B. PORNITHA KEERTHI
595 T. KUSHAL
595 Y. KARTHIK
595 K. POOJITHA DEVI
595 R. VIJAYENDRA NAIDU
595 U. P. RAJI SRI SHARMILA
పరీక్షకు హాజరైన విద్యార్థులు : 3689
590 పైగా మార్కులు సాధించినవారు 140
580 పైగా మార్కులు సాధించినవారు 844
570 పైగా మార్కులు సాధించినవారు 1584
550 పైగా మార్కులు సాధించినవారు 2511
500 పైగా మార్కులు సాధించినవారు 3364
JEE MAIN - 2026
OPEN CATEGORY ALL INDIA 34th RANK
ALL INDIA 1st CAT RANK
D. SRIVEDH
OPEN CATEGORYలో 1000 లోపు ALL INDIA ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు 17 మంది
34 D. SRIVEDH
129 M.K.S. SAKETH
372 R. CHARAN TEJA
373 G. VATSALYA
483 A.G.S.S. RITHWIK
573 G. PRABHAV TEJA
632 T.P. SIDDARDHA REDDY
675 P.V. NAGA SURYA DHAVAN
712 G. MONISHA
752 B. BHANU KOWSHIK
770 G. KRISHNA MURARI
782 M.S.S. SAI SRI VATSA
819 L. MADHAVAN
829 L. NISHANTH
872 M.V. SATYA VIVEK
894 CH. RUCHITH SAI
928 P.H.D. PHANI KISHORE
2026 - JEE Adv. కు QUALIFY అయినవారు 92%
వివిధ కేటగిరిలలో మా విద్యార్థులు సాధించిన అత్యద్భుత ఆలిండియా ర్యాంకులు
ALL INDIA 1 D. SRIVEDH
ALL INDIA 3 B. KAUSHAL
ALL INDIA 10 Y.S. SATVIK NAIDU
ALL INDIA 17 K. JASMITHA
ALL INDIA 18 B. VENKATA RAMANA
ALL INDIA 30 CH. JYOTHI CHANDRA
ALL INDIA 37 R. CHARAN TEJA
ALL INDIA 38 G. VAATSLAYA
వివిధ కేటగిరిలలో ఆలిండియా ర్యాంకుల విశ్లేషణ
ఆలిండియా 2000లోపు 169
ఆలిండియా 5000లోపు 386
ఆలిండియా 10000లోపు 658
ఆలిండియా 20000లోపు 1065
NEET - 2025
OPEN CATEGORYలో
మా విద్యార్థి సాధించిన ALL INDIA ర్యాంకు
ALL INDIA 19th RANK
OPEN CATEGORYలో STATE 1st RANK
D. K. RAM KIREETI
JEE (Adv. & Main)
NEET - 2027 కు
LONG TERM
కొరకు హాస్టల్‌తో సహా ఫీజు రాయితీ కై సంప్రదించండి
రాజమహేంద్రవరం 79979 89322 79979 89323
విశాఖపట్నం 98489 86450 98489 86451
భీమవరం 99513 94083 99513 94087
క్లాసులు ప్రారంభం : 19-06-26
2025లో IIT/ NIT/ IIIT/ BITS లలో మా విద్యార్థులు సాధించిన సీట్లు
926
IIT - 402
NIT - 366
IIIT - 144
BITS - 14
THE GLORY OF TIRUMALA
ఇప్పటివరకు గత 12 సం॥లలో మా విద్యార్థులు సాధించిన
IIT/ NIT/ IIIT/ BITS ADMISSIONS 4829
MBBS ADMISSIONS 1657
2025లో మా విద్యార్థులు సాధించిన MBBS సీట్లు
251
AIIMS - 7
JIPMER - 2

అయ్యో ‘బాబు’!

తమిళనాట చంద్రబాబు ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లోనూ మూడోస్థానానికి ఎన్డీఏ అభ్యర్థులు

సాక్షి, చెన్నై: తమిళనాడు ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రచారం అసలు ఫలించలేదు. పైగా ఆయన ప్రచారం చేసిన చోటల్లా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు మూడోస్థానానికి పరిమితం కావడం గమనార్హం. కోయంబత్తూరు జిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా నాలుగింటిలో బీజేపీ, అన్నాడీఎంకేకు చెందిన కీలక నేతలు పోటీ చేశారు. వీరికి మద్దతుగా సీఎం చంద్రబాబు ప్రచారం చేసినా ఫలితం శూన్యం. కోయంబత్తూరు దక్షిణం నియోజకవర్గంలో డీఎంకే అభ్యర్థి సెంథిల్ బాలాజీ గెలుపొందగా ఎన్డీఏ కూటమికి చెందిన అన్నాడీఎంకే అభ్యర్థి అమ్మన్ అర్జునన్ మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. కోయంబత్తూరు ఉత్తరం నియోజకవర్గంలో పోటీ చేసిన బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్ కూడా మూడోస్థానానికి పరిమితం కావడం గమనార్హం. పొల్లాచ్చిలో వి.జయరామన్ 2వ స్థానానికి పరిమితమయ్యారు. చెన్నై అన్నానగర్‌లో అన్నాడీఎంకే అభ్యర్థి గోకుల ఇందిర, సాత్తూరులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్‌కు మద్దతుగా చంద్రబాబు రోడ్‌షోలు నిర్వహించారు. ఈ రెండుచోట్ల ఎన్డీఏ అభ్యర్థులకు ఓటమి తప్పలేదు. ఇదిలా ఉంటే ఆవడిలో బీజేపీ అభ్యర్థి అశ్విన్‌కుమార్‌కు మద్దతుగా టీడీపీ కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని ప్రచారం చేసినా ప్రజలు తిరస్కరించారు.

మన పవన్‌లో ఆ ఫైరేదీ?!

తమిళనాట 60 ఏళ్లు అధికారం చెలాయించిన రెండు ద్రవిడ పార్టీలకు ఎదురొడ్డి పోరాడి గెలిచిన విజయ్

సాక్షి, అమరావతి : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ సినీ నటుడు విజయ్ పార్టీ టీవీకే అనూహ్య విజయం తర్వాత జనసేన పార్టీ శ్రేణుల్లో అంతర్మధనం మొదలైంది. ఆ రాష్ట్రంలో విజయ్‌కు ఉన్నంత సినిమా గ్లామర్ మన రాష్ట్రంలో పవన్‌కళ్యాణ్‌కూ ఉన్నా.. ఆ స్థాయిలో ఎందుకు ప్రభావం చూపించలేకపోయారనే చర్చ సాగుతోంది. సినీ గ్లామర్‌తో రాజకీయాల్లోకి వచ్చిన విజయ్ పార్టీ పెట్టిన రెండేళ్లకే ఒంటరిగా పోటీ చేసి సత్తాచాటి సీఎం కాగలుగుతున్నప్పుడు పార్టీ పెట్టి 12 ఏళ్లయినా పవన్ ఇంకా పొత్తుల జపం ఎందుకు చేస్తున్నారనే ప్రశ్న ఆ పార్టీ శ్రేణుల నుంచే వినిపిస్తోంది. తెలుగుదేశం పార్టీకి ఊడిగం చేయాల్సిన దుస్థితి తమకేంటని మధనపడుతున్నాయి. ప్రస్తుతం కూటమిలో అధికారంలో ఉన్నా.. ప్రతి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు దక్కుతున్న ప్రాధాన్యం తమకు దక్కడం లేదని ఆవేదన చెందుతున్నారు. పదవుల పంపకంలోనూ తీవ్ర అన్యాయం జరుగుతోందని బాధ పడుతున్నారు. పదవుల సంగతి దేవుడెరుగు కనీస గౌరవమూ దక్కడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ‘మిమ్మల్ని టీవీకే జెండా తప్ప మరే జెండా మోయనివ్వను’ అని తన కార్యకర్తలకు టీవీకే అధినేత విజయ్ భరోసా ఇచ్చినట్టు తమ అధినేత పవన్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా ఇంకో 15 ఏళ్లు కూటమి పొత్తు కొనసాగుతోందని పదే పదే ప్రకటనలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల్లో విజయ్ ఘనవిజయం సాధించినప్పటి నుంచి జనసేనలోని పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు ఇదే విధంగా విస్తృతంగా చర్చసాగుతోంది. విజయ్‌తో పవన్‌ను పోల్చి చూసుకుని సోషల్ మీడియా వేదికగా జనసైనికులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. పార్టీ పెట్టిన రెండేళ్లలోనే తమిళనాడులోని మొత్తం 234 స్థానాల్లో ఒంటరిగా విజయ్ అభ్యర్థులను పెట్టి పోటీ చేసి సత్తాచాటిన నేపథ్యంలో ఏపీలో ఉన్న 175 స్థానాల్లో తమ పార్టీకి అభ్యర్థులు ఎక్కడ ఉన్నారని గతంలో పవన్ అన్న మాటలను గుర్తుచేసుకుని జనసేన నేతలు రగిలిపోతున్నారు.

తొలి నుంచీ పవన్ భయం భయంగానే..

పవన్ తొలి నుంచీ భయం భయంగానే రాజకీయాలు చేస్తూ వచ్చారన్న చర్చ నడుస్తోంది. విజయ్ మాదిరి ధైర్యంగా రాజకీయాలు ఎందుకు చేయలేకపోయారన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. 2014లో జనసేన పెట్టిన వెంటనే వచ్చిన ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా టీడీపీ–బీజేపీ కూటమికి మద్దతు తెలిపి పలాయనవాదం అందుకోవడంతోనే ప్రజల్లో పవన్ పలుచనైపోయారనే వాదన ఆ పార్టీలోనే వినిపిస్తోంది. ఆ తర్వాత జరిగిన 2019 ఎన్నికల్లో లోపాయికారీ ఒప్పందాలతో టీడీపీ, బీజేపీ, జనసేన విడివిడిగా పోటీ చేసినా.. పోటీ చేసిన రెండుచోట్ల ఓడిపోయిన పవన్ ఏమాత్రం ఎందుకు ప్రభావం చూపలేకపోయారన్న చర్చ నడుస్తోంది. 2024 ఎన్నికల్లోనూ తెలుగుదేశం పార్టీ పడేసిన 21 సీట్లతో సర్దుకుని పోటీ చేసిన పవన్ తనకు బలం లేదని, అన్ని చోట్లా పోటీ చేయడానికి తమకు అభ్యర్థులు ఎక్కడ ఉన్నారని ఎన్నికల ప్రచారసభల్లో బేల వచనాలు పలకడాన్ని బట్టి ఎన్నడూ పవన్ రాజకీయంగా ధైర్యం కనబరచలేదని జనసేన శ్రేణులు మథనపడుతున్నాయి. పార్టీ పెట్టిన 12 ఏళ్ల తర్వాత ఇప్పుడూ మరో 15ఏళ్లు పొత్తులే అంటూ చేస్తున్న ప్రకటనలపైనా విస్మయం వ్యక్తమవుతోంది.

తెగువే ‘విజయ్’బావుటా..

తమిళనాడులో విజయ్ చూపిన తెగువే ఆ రాష్ట్రంలో 60 ఏళ్లుగా అధికారం దక్కించుకుంటున్న ద్రవిడ పార్టీల పీచమణిచింది. అక్కడ ఉండే రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకంగా రంగంలోకి దిగిన విజయ్ తొలినుంచి ధైర్యంగా ముందడుగేశారు. ఎవరితోనూ ‘పొత్తులు పెట్టుకోనని కరాఖండీగా తేల్చిచెప్పారు. ‘‘ఇంకో పార్టీ జెండాలు మీతో మోయించను, మీ ఆత్మాభిమానాన్ని దెబ్బతీయను.’ అంటూ తన అభిమానులు, పార్టీ శ్రేణుల్లోనూ ధైర్యం నింపి ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్లారు. వ్యక్తిగతంగా టార్గెట్ చేసినా, తన సినిమాను ఆపినా, లీక్ చేసినా, 20 సీట్లు కూడా రావని ఎద్దేవా చేసినా ధీరుడిగా పోరాడారు. చివరకు అంచనాలను తలకిందులు చేసి అనూహ్యంగా జయకేతనం ఎగురవేశారు.

ఇప్పటికైనా సొంతంగా ఎదిగే ధైర్యముందా?

పవన్ ఇప్పటికైనా ఏపీలో సొంతంగా ఎదిగే ధైర్యం చేస్తారా? విజయ్ స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో ఒంటరిపోరుకు సిద్ధమవుతారా? తెలుగుదేశం కబంధ హస్తాల నుంచి బయటకొచ్చి సొంతంగా సత్తాచాటే స్థాయికి ఎదుగుతారా? అనే చర్చ జనసేనలో విస్తృతంగా సాగుతోంది. 2024 ఎన్నికలకు రెండేళ్ల ముందే ఓట్లు చీలనివ్వను అంటూ పొత్తుల బాట పట్టిన పవన్.. అప్పటికే అవసాన దశలో ఉన్న టీడీపీకి ఊపిరి పోసి.. తాను మాత్రం ఎదగలేకపోయారనే భావన జనసేనలో ఇప్పటికీ వ్యక్తమవుతోంది. ఎన్నికల్లోనూ టీడీపీ ఇచ్చినన్ని సీట్లు తీసుకుని తన ఎదుగుదలకు తానే గండికొట్టుకున్నారనే ఆవేదన వినిపిస్తోంది. ఇప్పటికైనా పవన్ వచ్చే ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసి ఒంటరిగా పోటీ చేస్తే ఫలితాలు రాబట్టవచ్చని జనసేన శ్రేణులు ఆశాభావంతో ఉన్నాయి. అయితే ఇప్పటికీ ఇంకో 15ఏళ్లు పొత్తు అంటూ పవన్ చేస్తున్న వ్యాఖ్యలపై తలలు పట్టుకుంటున్నాయి.

పవన్ తీరే వేరు..

ఏపీలో సినీ గ్లామర్‌తోనే రాజకీయాల్లోకి వచ్చిన పవన్ తీరు వేరేగా ఉందని జనసేన శ్రేణులే వాపోతున్నాయి. తొలి నుంచి పొత్తుల పేరుతో తమ ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తూనే ఉన్నారని, జనసేన కార్యకర్తల చేత తెలుగుదేశం జెండాలు మోయిస్తూనే ఉన్నారని వాపోతున్నారు. ఈ విషయంపై జనసేనలో అంతర్గతంగా అసంతృప్తి రగులుతూనే ఉంది. దీనిపై చాలామంది నేతలు బహిరంగంగానే ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు.

ఉప రాష్ట్రపతికి వైఎస్ జగన్ జన్మదిన శుభాకాంక్షలు

సాక్షి, అమరావతి: ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ‘దేశానికి దీర్ఘకాలం మీరు సేవలు అందించాలి. ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నా’ అని వైఎస్ జగన్ సోమవారం ‘ఎక్స్’లో పోస్టు చేశారు. కాగా, వైఎస్ జగన్ పోస్టుకు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పందించారు. ‘హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసినందుకు వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు’ అని ఆయన ‘ఎక్స్’లో రీ పోస్టు చేశారు.

జగనే నయం.. రైతులను ఆదుకున్నారు

- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జనసేన కార్యకర్త
- అధికారుల తీరుకు నిరసనగా బైఠాయింపు

కడప (సెవెన్ రోడ్స్): ‘గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే నయం. అన్నమయ్య డ్యామ్ తెగిపోయి తీవ్రంగా నష్టపోతే మా పక్క గ్రామమైన పులపత్తూరు రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకున్నారు. మేట వేసిన ఇసుకను తోలుకోవడానికి పర్మిషన్ ఇచ్చారు. టీడీపీ కూటమి ఏదో ఒరగబెడుతుందని నమ్మి ఓట్లువేస్తే.. రెండున్నర సంవత్సరాలైనా మా పొలంలో ఇసుక మేటలు తొలగించలేదు. కలెక్టరేట్‌కు తిరుగుతూనే ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు’ అంటూ వైఎస్సార్ కడప జిల్లా రాజంపేట మండలం చింతలకోన గ్రామ రైతు, జనసేన కార్యకర్త కూటాలగారి వెంకటయ్య అధికారుల ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశాడు. సోమవారం కడప కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారుల తీరును ఎండగడుతూ బైఠాయించారు. పోలీసులు హుటాహుటిన వచ్చి కలెక్టర్ వచ్చాక తామే ఆయన వద్దకు తీసుకెళ్లి మాట్లాడిస్తామని నచ్చజెప్పే ప్రయత్నం చేయగా.. వెంకటయ్య వినలేదు. దీంతో పోలీసులు అతడిని బయటకు పంపించివేశారు.

ఆకివీడు రామాలయ అనుమతులపై పిటిషన్

నేడు విచారిస్తామన్న హైకోర్టు

సాక్షి, అమరావతి: పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు మండలం పెదపేటలో రామాలయ నిర్మాణానికి అధికారులు అనుమతులు మంజూరు చేయడాన్ని సవాలు చేస్తూ స్థానికులు వంగా జ్యోత్స్న, మరో ఇద్దరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ భూమిలో మతపరమైన నిర్మాణాలు చేపట్టడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చిందని, అయినా అధికారులు రామాలయ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని వివరించారు. ఈ వ్యాజ్యం గురించి పిటిషనర్ల తరపు న్యాయవాది జడా శ్రవణ్ కుమార్ సోమవారం ఉదయం న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ముందు ప్రస్తావించారు. లంచ్‌మోషన్ రూపంలో అత్యవసరంగా విచారణ జరపాలని కోరారు. స్పందించిన న్యాయమూర్తి మంగళవారం విచారణ జరుపుతామని స్పష్టం చేశారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల డిమాండ్లపై నిర్ణయం తీసుకోండి

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: గ్రామ, వార్డు సచివాలయాల్లో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఇంక్రిమెంట్‌తో పాటు ప్రమోషన్ చానల్ మంజూరు చేయాలన్న వినతిపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వడ్డిబోయన సుజాత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆ రెండు అంశాలపై ప్రభుత్వానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ గ్రామ, వార్డు సచివాలయాల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వి.శ్రీనివాసరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

చంద్రబాబు పాపం.. సీమకు శాపం

- శిష్యుడు రేవంత్‌రెడ్డి కోసం రాయలసీమ ప్రాజెక్టులకు బొంద పెట్టిన బాబు
- రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ టాస్క్‌ఫోర్స్ చైర్మన్ సాకే శైలజానాథ్, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ కారుమూరి ధ్వజం

ఐక్యత చాటుతున్న వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు

మార్కాపురం: చంద్రబాబు పాపం.. సీమకు శాపంగా పరిణమించిందని, రానున్న రోజుల్లో రైతులు, ప్రజలకు తీవ్ర నీటి కష్టాలు ఎదురుకానున్నాయని మాజీ మంత్రి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ టాస్క్‌ఫోర్స్ చైర్మన్ సాకే శైలజానాథ్, వైఎస్సార్ సీపీ రీజినల్ కో– ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మార్కాపురంలో వైఎస్సార్‌సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అధ్యక్షతన కృష్ణా జలాల పోరాట సమాలోచన, తాగు, సాగునీటి కోసం పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శైలజానాథ్, కారుమూరి, ఇతర వక్తలు మాట్లాడుతూ ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడం వల్ల రాష్ట్రానికి తీరని నష్టం వాటిల్లనుందని, దీనికి చంద్రబాబే కారణమని విమర్శించారు. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి తానే చంద్రబాబుతో మాట్లాడి సీమ ప్రాజెక్టును ఆపించానని చెప్పారని, దీనిని బట్టి చంద్రబాబు రేవంత్‌తో కుమ్మక్కై రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న విషయం స్పష్టమైందని ధ్వజమెత్తారు.

సీమకు అడుగడుగునా ద్రోహం

చంద్రబాబు సీమకు అడుగడుగునా ద్రోహం చేస్తున్నారని వక్తలు మండిపడ్డారు. రాయలసీమకు రావాల్సిన ఎయిమ్స్‌ను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లారని, మెడికల్ కాలేజీలనూ పూర్తి చేయకుండా అడ్డుపడ్డారని విమర్శించారు. నాడు శ్రీకృష్ణ కమిటీ దొనకొండను రాజధాని చేయాలని సిఫార్సు చేస్తే.. దానిని పక్కన పెట్టి తన బినామీలు, అనుచరుల కోసం అమరావతిని బాబు రాజధాని చేశారని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టాలని కోరితే పోలవరం నుంచి లిఫ్టు ఇరిగేషన్ ద్వారా గోదావరి జలాలు అందిస్తానని చెప్పడం ఎంత వరకు సబబని నిలదీశారు. గత వైఎస్సార్ సీపీ పాలనలో నాటి సీఎం వైఎస్ జగన్ సీమ హక్కుల కోసం పోరాడారని గుర్తుచేశారు. వెలుగొండ ప్రాజెక్టుపై బాబు శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, మాజీ ఎమ్మెల్యేలు కేపీ నాగార్జున రెడ్డి, ఆదెన్న, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కనిగిరి, ఒంగోలు ఇన్‌చార్జిలు డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, చుండూరి రవిబాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు షంషీర్ అలీబేగ్, కేవీ రమణారెడ్డి, వైవీ రావు మాట్లాడారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





ఎన్నికలు జరగటం అన్నది ప్రపంచంలోనే అత్యంత ఉత్తేజకరమైన విషయం. ప్రజలు వాస్తవంగా తమ అధికారాన్ని చలాయించే ఏకైక ఘట్టం కూడా అదే.
- సర్ డేవిడ్ బట్లర్

సాక్షి
మంగళవారం, 5 మే 2026

ఓటర్లు చాటుతున్నదేమిటి?

ప్రజలేమనుకుంటున్నారో పట్టకుండా స్వోత్కర్షలతో, ప్రచారార్భాటాలతో పొద్దుపుచ్చే అధికార పార్టీలకు ఓటర్లు గుణపాఠం నేర్పారు. సోమవారం ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది మొదలు బెంగాల్‌లో బీజేపీ అప్రహతిహతంగా దూసుకెళ్లి, డబుల్ సెంచరీ ఖాయం చేసుకుంది. ఆ పార్టీకి 208 రాగా, టీఎంసీ 79 దగ్గర ఆగిపోయింది. ఆ రాష్ట్రంలో మూడు దఫాలు విజయకేతనం ఎగరేసి అధికారంలో కొనసాగిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సొంత నియోజకవర్గం భవానీ పూర్‌లో గెలుపోటముల మధ్య ఊగిసలాడుతూ ఉత్కంఠ రేపారు. మెజారిటీ క్రమేపీ కోల్పోతూ చివరకు ఓడారు. అటు తమిళనాడులో వరసగా రెండుసార్లు అధికార పీఠం కైవసం చేసుకున్న డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా తమిళ హీరో విజయ్ కొత్తగా స్థాపించిన తమిళ వెట్రి కళగం(టీవీకే) ప్రభంజనం ముందు నిలబడ లేకపోయారు. బెంగాల్‌లో మమత మాదిరే ఓటమిపాలయ్యారు. ఆయన కుమారుడు, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి గెలుపు ఉన్నంతలో ఊరట. కేరళలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ కూటమిపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతి రేకతను కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ సొమ్ముచేసుకోగలిగింది. అస్సాంలో బీజేపీ, పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి విజేతలుగా నిలిచాయి. అయితే కర్ణాటక మినహా దక్షిణాదిలో మరే రాష్ట్రంలోనూ పాగావేయని బీజేపీని కేరళ, తమినాడు మళ్లీ నిరాశ పరిచాయని చెప్పాలి.

తృణమూల్ పాలన అధ్వాన్నంగా ఉన్నదని సంకేతాలు వస్తూనే ఉన్నాయి. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా... అంతకుమించి అవినీతి, దౌర్జన్యం కట్టుదాటాయి. జనం నుంచి వసూలు చేసిన లంచాల సొమ్ము తక్షణమే వెనక్కివ్వాలంటూ 2019లో మమత సొంత పార్టీ నేతలకు బహిరంగంగా అల్టిమేటం ఇవ్వటం పెను సంచలనం. ఆ పిలుపు ఫలించింది. జనం సైతం పార్టీలో అవినీతిపరులకూ, ఆమెకూ మధ్య విభజన రేఖ గీసుకున్నారు. కానీ ఆపై అవినీతిని ఆమె చూసీచూడనట్టు వదిలేశారు. దాని పర్యవసానమే ఈ ఫలితాలు. బెంగాల్‌లో ఎన్నికల సంఘం(ఈసీ) ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఓవరాక్షన్ చేయపోయినా కొంత అటూ ఇటూగా ఇవే ఫలితాలొచ్చేవి. జాబితాలకు కోతలు పెట్టడం లేదా కొత్త పేర్లు చేర్చడం అనే రెండు ప్రక్రియల్లోనూ తనది అసమర్థతే నని ఈసీ నిరూపించుకుంది. ఏదో యుద్ధం జరుగుతున్నదన్న స్థాయిలో రెండున్నర లక్షలమంది భద్రతా బలగాలను దించటంవల్లా, 91 లక్షలమంది ఓట్ల తొలగింపువల్లా దేశానికి అప్రతిష్ఠ మిగిలింది.

కేరళలో యూడీఎఫ్ 100కు పైగా స్థానాలు తన ఖాతాలో వేసుకుంది. 44 యేళ్ల తర్వాత అధికారంలోవున్న పార్టీ తొలిసారి వరసగా రెండుసార్లు గెలిచిన రికార్డు దక్కించుకుని గత ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ అందరినీ ఆశ్చర్యపరిచింది. బహుశా పార్టీలో అసమ్మతి లేనట్టయితే, అవినీతి ఆరోపణలు రానట్టయితే ఈ రికార్డు కూడా బద్దలయ్యేది. కానీ రెబెల్స్ బెడదతో సీపీఎం ఆ అదృష్టాన్ని చేజార్చుకుంది. స్వతంత్రులుగా బరిలోకి దిగి యూడీఎఫ్ మద్దతుపొంది గెలిచిన ముగ్గురూ పార్టీ శ్రేణుల్లో అంతర్గతంగా ఉన్న అసంతృప్తికి అద్దంపట్టారు. రెబెల్స్ లేవనెత్తిన అంశాలు ప్రభుత్వ పని తీరును ప్రశ్నార్థకం చేశాయి. 1957లో దేశంలోనే తొలిసారి వామపక్ష ప్రభుత్వం ఆవిర్భ వించటానికి దోహదపడిన రాష్ట్రమే దానికి చరమగీతం పాడటం గమనార్హం. ప్రస్తుతం దేశంలో మరెక్కడా వామపక్షాలు అధికారంలో లేవు సరిగదా... అత్తెసరు స్థానాలతో అవి వెలవెలబోతున్నాయి. వచ్చేసారైనా కేరళ మళ్లీ ఆదరిస్తుందా అన్నది ప్రశ్నార్థకం.

అయితే ఎన్నికల్లో గెలుపు వేరు, పాలన వేరు. భావోద్వేగాల ఆసరాతోనో, ఆల్ ఫ్రీ వాగ్దానాలతోనో అధికారం దక్కించుకోవచ్చు. కానీ ప్రజల ఆకాంక్షలు తీర్చటం, సమర్థవంతమైన పాలన అందించటం ఆ గెలుపంత సులభం కాదు. ఈ సంగతిని కొత్తగా పార్టీ పెట్టి అధికారానికి చేరువలో ఉన్న విజయ్ అయినా, బెంగాల్‌లో బీజేపీ అయినా తెలుసుకోవాలి. స్థానికంగా మమతకు దీటైన నాయకులు లేకపోయినా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల వ్యూహం, వారి ప్రచార హోరు పనికొచ్చాయి. ఈ గెలుపు నిరంతరం కావాలంటే స్థానికంగా నాయకత్వం ఎదగాలి. ఇచ్చిన హామీలు తీర్చాలి. విద్వేషపూరిత వాతావరణం అంతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం, **తిథి:** బ.చవితి తె.4.51 వరకు (తెల్లవారితే బుధవారం), తదుపరి పంచమి, **నక్షత్రం:** జ్యేష్ఠ ఉ.10.41 వరకు తదుపరి మూల, **వర్జ్యం:** లేదు, **దుర్ముహూర్తం:** ఉ.8.07 నుండి 8.58 వరకు తదుపరి రా.10.48 నుండి 11.33 వరకు, **అమృత ఘడియలు:** లేవు, **సంకటహర చతుర్థి.**

సూర్యోదయం : 5.37
సూర్యాస్తమయం : 6.16
రాహుకాలం : ప.3.00 నుండి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుండి 10.30 వరకు

డేటా పాయింట్

అంతరించనున్న దేశవాళీ పశుగణం!

ప్రపంచవ్యాప్తంగా చూస్తే, ఏదైనా దేశీయ పశుజాతి అంతరించిపోయినప్పుడు, ఆ జాతిని తిరిగి పునరుద్ధరించేందుకు అవసరమైన జన్యు పదార్థం (నిల్వ ఉంచిన వీర్యం, పిండాలు మొదలైనవి) చాలా తక్కువ జాతులకు మాత్రమే అందుబాటులో ఉంది. నివేదికలు అందిన 118 దేశాలలో (స్వతంత్ర దేశాలు, స్వయం ప్రతిపత్తి గల భూభాగాలు కలిపి) 80 దేశాలలో ఒక్క పశుజాతికి కూడా జన్యునిల్వ సదుపాయం లేకపోవటం ఆందోళనకరం.

దేశం	చైనా	ఇండియా	ఇండోనేషియా	శ్రీలంక
దేశవాళీ జాతులు	872	297	173	20
జన్యు నిల్వలు	96	44	9	0
నిల్వల వాటా (శాతం)	11	14.8	5.2	0

(ఆధారం: ఐక్య రాజ్య సమితి)

మరియాంకిత 'మే' మాసం

కతోలిక సంప్రదాయం ప్రకారం, మే నెల అంతా క్రీస్తు తల్లి మరియ మాతకు 'పూజిత మాసం'గా పాటిస్తారు. వారు ఈ నెలంతా ఆమె ఎక్కడెక్కడైతే కొలువు తీరుతుందో అక్కడక్కడ: ముఖ్యంగా గుడి ముందు గానీ, సముద్రం దగ్గర గానీ, కొండపై గానీ ఉండే మరియ మాత ముందు కూర్చొని జపదండ చేబట్టుకొని జపిస్తారు. తమ బాధలు దేవునికి చేర వేయమని చెప్పుకొంటారు. 'పూజిత మాసం' అన్నారు గానీ ఆమెను ఎక్కడా పూజించే ఆనవాళ్ళు దొరకవు. దేవునికి తమ బాధలు చెప్పమనీ, అందించమనీ ఆమెను ఓ మధ్యవర్తిగా వారి సంప్రదాయం ప్రకారమే విన్నవించుకుంటారు.

మరియ మాతకు ప్రత్యేకంగా కేటాయించిన ఈ మే మాసంలో, వీరు చేసేదేమిటి అని ప్రశ్నించుకుంటే, ఆమె వల్ల జరిగిన అద్భుతాల్నీ, మహిమల్నీ, ఇదివరలో భక్తుల అనుభూతుల్నీ, పునీతుల మాటల్నీ, పరిశోధనల్నీ, జరిగిన వివిధ సంఘటనల్నీ దృష్టిలో ఉంచుకొని ఈ నెలరోజుల పాటు చర్చించుకొంటారు. ఆమె మాతృత్వాన్ని సమీక్షించుకొంటారు. ఆమెను ప్రభువుకు తల్లిగా గౌరవించాల్సిన ఆవశ్యకత మరోసారి పునస్సమీక్షించుకొంటారు.

ఇది మతానికి సంబంధించిన అంశం కాబట్టి, విశ్వాసమే దానికి ఊపిరి. కేవలం క్రైస్తవులే గాక, క్రైస్తవేతరులూ అమ్మ మేరీ మాతను దర్శిస్తారు. వారి వారి శైలుల్లో మొక్కుకుంటారు కూడా. ఈ నేపథ్యంలో మే నెల మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు ఆమెకు జపం చేయడం వల్ల, జపం చేసిన వారి మనసుల్లో అహం నశించి శాంతి చేకూరుతుందని భక్తుల విశ్వాసం. అదీగాక అమ్మ పేరిట జరిగిన అద్భుతాల సంఖ్య అనంతం.

– డా॥ దేవదాసు బెర్నార్డ్ రాజు

విప్లవాల నేల మీద వినూత్న తీర్పు

విశ్లేషణ

నాంచారయ్య మెరుగుమాల

నాలుగు రాష్ట్రాలు (కేరళం, తమిళనాడు, అస్సాం, పశ్చిమ బెంగాల్), కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీలకు జరిగిన వేసవి ఎన్నికల్లో తమిళ శాసనసభ ఫలితాలు చాలావరకు అనూహ్యంగా వచ్చాయి. సినీ నటుడు 'దళపతి' విజయ్ (జోసెఫ్ విజయ్ చంద్రశేఖర్) పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) సాధారణ మెజారిటీకి సమీపంలోకి రావడం నిజంగా రాజకీయ పండితుల అంచనాలకు అందని విషయం. అలాగే, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో పదిహేనేళ్లుగా పాతుకుపోయిన తృణమూల్ కాంగ్రెస్‌ను కేంద్రంలో పాలకపక్షం బీజేపీ ఓడించి 200కు పైగా సీట్లు సాధించి తొలిసారి అధికారంలోకి రావడం కూడా అత్యధిక ఎన్నికల విశ్లేషకుల లెక్కలకు చిక్కని వాస్తవం.

1989 జనవరి అసెంబ్లీ ఎన్నికల నుంచీ తమిళనాట డీఎంకే, అన్నాడీఎంకే (ఏఐడీఎంకే)లు ప్రతి ఐదేళ్లకూ ఒకదాని తర్వాత ఒకటి అధికారంలోకి రావడం ఆనవాయితీగా మారింది. ఏఐడీఎంకే నాయకురాలు జయలలిత జీవించి ఉండగా జరిగిన 2016 ఎన్నికల్లో మాత్రం ఈ సాంప్రదాయం మారింది. 2011 శాసనసభ ఎన్నికల్లో గెలిచిన ఆమె పార్టీ వరుసగా రెండోసారి గెలిచింది. 2026 అసెంబ్లీ ఎన్నికలు ఊహించని సంచలనానికి దారితీశాయి. ప్రత్యేక రాజకీయ సిద్ధాంతం లేని మూడో పెద్ద రాజకీయ పక్షం టీవీకే 107 సీట్లు గెలుచుకుని తమిళ రాజకీయ రంగంలో కొత్త అధ్యాయానికి తెర తీసింది. పార్టీ నిర్మాణం, తెలివైన రాజకీయ వ్యూహం, రాజకీయ అనుభవం లేకుండానే విజయ్ పార్టీ అతిపెద్ద రాజకీయ పక్షంగా అవతరించడం తమిళ ప్రజల కొత్త ఆలోచనా ధోరణికి అద్దం పడుతోంది. జనాకర్షక పథకాలు, ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులను ఉచితంగా ఇవ్వడం, ఇంకా చాలా సౌకర్యాలు, పథకాల పేరిట సొమ్మును ఉచితంగా పంపిణీ చేస్తామనే హామీలు గుప్పించే తమిళ ఎన్నికల్లో ఇలాంటివి ఏవీ లేకుండా టీవీకే విజయం సాధించడం అంత తేలికగా బయటివారికి అర్థంకాని అంశమే.

◆ పార్టీ నిర్మాణం, తెలివైన రాజకీయ వ్యూహం, రాజకీయ అనుభవం లేకుండానే విజయ్ పార్టీ అతిపెద్ద రాజకీయ పక్షంగా అవతరించడం తమిళ ప్రజల కొత్త ఆలోచనా ధోరణికి అద్దం పడుతోంది.

ద్రవిడ సిద్ధాంత పునాది లేకుండా గెలుపెలా?

తమిళనాడులో (పాత పేరు మద్రాస్) 1952 ముందు నుంచీ సాగిన కాంగ్రెస్ ఆధిపత్యానికి ముగింపు పలికాయి 1967 శాసనసభ ఎన్నికలు. దశాబ్దాలుగా తమిళ నేలలో ప్రజలను ఆకట్టుకుని వేళ్లూనిన ద్రవిడ సిద్ధాంతం పునాదిగా (బ్రాహ్మణేతర వర్గాల సంక్షేమం, తమిళ భాషకు గౌరవం) ద్రావిడ మున్నేట్ర కళగం (డీఎంకే) ఈ ఎన్నికల్లో తొలిసారి గెలిచిన ప్రాంతీయపక్షంగా రికార్డు నమోదు చేసుకుంది. సీఎన్ అణ్ణాదురై నాయకత్వంలో ఎం.కరుణానిధి వంటి పలువురు హేమాహేమీలైన నేతల ఉమ్మడి కృషితో నాడు డీఎంకే విజయం కాంగ్రెస్‌పై సాధ్యమైంది. అలాగే, డీఎంకే నాయకత్వంపై తిరుగుబాటు చేసిన తమిళ సూపర్ స్టార్ ఎంజీ రామచంద్రన్ 1977 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి సినీ నటుల జనాకర్షక రాజకీయాలకు శ్రీకారం చుట్టారు. ఎంజీఆర్ పార్టీ అన్నాడీఎంకే విజయానికి ఆయన ఆకర్షణేగాక, ద్రవిడ సిద్ధాంత బలం ఉన్న డీఎంకేతో ఆయన దశాబ్దాల అనుబంధం కూడా ఉపయోగపడింది. అయితే, విజయ్ పార్టీ టీవీకేకు ఎంజీఆర్ పార్టీకి ఉన్న నేపథ్యం లేదు. యువతలో విపరీతమైన 'క్రేజ్' ఆయనకు ఉందిగానీ ఎంజీఆర్‌లా విస్తృత రాజకీయ అనుభవం లేదు.

సిద్ధాంతాలు అసలు లేకపోలేదు...

2024 అక్టోబర్‌లో విక్రవండిలో జరిగిన టీవీకే తొలి రాజకీయ మహాసభలో ''బీజేపీ మితవాద పోకడల కారణంగా ఇది టీవీకేకు 'సైద్ధాంతిక ప్రత్యర్థి'; డీఎంకే అనుసరించే అవినీతి, వారసత్వ రాజకీయాల వల్ల అది మాకు 'రాజకీయ శత్రువు' అని విజయ్ తేల్చి చెప్పారు. ఈ లెక్కన మతతత్వ వ్యతిరేక ధోరణి, లౌకిక విశ్వాసాల కారణంగా బీజేపీని తన రాజకీయ శత్రువుగా ప్రకటించడం టీవీకే మౌలిక సిద్ధాంతాలపై స్పష్టత ఇవ్వడమే అవుతుంది. అందుకే, ఫలితాలు ప్రకటించిన రోజున డీఎంకే నేతృత్వంలోని తన ప్రత్యర్థి శిబిరంలో ఉన్న కాంగ్రెస్‌తో కొత్తగా కూటమి కట్టడానికి విజయ్ పార్టీ సిద్ధమని ప్రకటించింది. పూర్వ పాలకపక్షం అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకునే బదులు కేవలం ఐదారు సీట్లు ఉన్న కాంగ్రెస్‌తో దోస్తీ తన పార్టీకి క్షేమమేగాక, సైద్ధాంతిక అనుకూల అంశమని విజయ్ గుర్తించినట్టు కనిపిస్తోంది.

అత్యధిక సర్వేలకు, రాజకీయ విశ్లేషకుల అంచనాలకు విరుద్ధంగా టీవీకే గెలుపునకు కారణాలు ఏమిటనే విషయమై ఇప్పుడు చర్చ జరుగుతోంది. 1977లో ఎంజీఆర్ మొదటిసారి సీఎం అయినప్పటి నుంచీ తమిళనాట డీఎంకే, అన్నాడీఎంకేలదే రాజకీయ పెత్తనం. దాదాపు ఐదు దశాబ్దాల పాటు సాగిన ఈ రెండు పార్టీల వ్యవస్థ తమిళులకు విసుగు పుట్టించినట్టు కనిపిస్తోంది. పార్టీ పెట్టే ఆలోచన విరమించుకున్న సూపర్‌స్టార్ రజనీకాంత్, సొంత పార్టీ పెట్టి బోల్తాపడిన మరో స్టార్ హీరో కమల్‌హాసన్ అనుభవాలు గమనించిన తమిళ ప్రజానీకం కొత్త తరం హీరో 51 ఏళ్ల విజయ్ పార్టీ టీవీకేను ఈసారి ఆదరించాలని నిర్ణయించుకున్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న యువత, దళితులు పార్టీ పెట్టినప్పటి నుంచీ విజయ్‌కు అనుకూలంగా మారారు. యువతరంలో విజయ్‌పై ఉన్న మోజు గట్టి పునాదులు లేని ఆయన పార్టీకి ఏకంగా దాదాపు 110 సీట్లు వచ్చేలా చూడటం రాజకీయ విప్లవం కింద పరిగణించాలి.

టీవీకే పుట్టినప్పటి నుంచీ దానికి జనంలో పెరిగిన ఆదరణ చూసిన కాంగ్రెస్ ఎన్నికలకు కొన్ని మాసాల ముందు దానితో పొత్తు పెట్టుకోవడానికి ప్రయత్నించింది. కానీ, ఒంటరి పోరుకే సిద్ధం కావడంతో 'దళపతి'తో ఎన్నికల స్నేహానికి హస్తం పార్టీ చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. ఇప్పుడు ఫలితాలు వెలువడిన తర్వాత టీవీకేకు కొద్దిలో మెజారిటీ మార్క్ (మొత్తం 234 సీట్లకుగాను 118) దక్కకపోవడం, 'సెక్యులరిజం' అనే సిద్ధాంతం టీవీకేతో చేతులు కలిపే అవకాశం కాంగ్రెస్‌కు లభించింది. తమిళ ఓటర్లు టీవీకేను ఆదరించడం ద్వారా రెండు పాత ద్రవిడ పార్టీలు మాత్రమే పాలక పక్షాలుగా దిక్కయిన పరిస్థితి నుంచి బయట పడ్డారు.

విజయ్ క్రైస్తవ కుటుంబంలో జన్మించడం (తండ్రి ఎస్.ఎ. చంద్రశేఖర్ పుట్టుకతో క్రిస్టియన్, తల్లి హిందువు) టీవీకేకు అనుకూల లేదా ప్రతికూల అంశం కాలేదు. రాష్టంలో కులం ప్రభావం అధికంగా ఉన్న కారణంగా తన కులం తమిళ్ అని ప్రకటించుకోవడం తమిళ జనానికి బాగా నచ్చినట్టుంది. కేవలం రెండు సంవత్సరాల క్రితం పుట్టిన విజయ్ పార్టీకి దాని కొత్తదనం, నాయకుడికి రాజకీయ నేపథ్యం లేకపోవడం సానుకూల అంశాలుగా మారాయి. దాదాపు 8 లక్షల మంది అభిమానులతో టీవీకే మొదటి రాజకీయ మహాసభ జరిగిందంటే జనంలో విజయ్‌పై ఉన్న తీవ్ర అభిమానం, మోజు మీడియాకు, ఎన్నికల విశ్లేషకులకు అర్థం కాలేదని అనుకోవాలి. నేటి తమిళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాజకీయ విశ్లేషకులకు ఉన్న పరిమితులను చెబుతున్నాయి. ఏమైనా విజయ్‌కు తమిళనాడు 'దళపతి' అయ్యే అవకాశం ఇవ్వడం ద్వారా తమిళ సోదరులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు.

స్వాతంత్ర్య పోరాటం నుంచి సామాజిక విప్లవాల వరకూ ఆధునిక భారతంలో ముందుండి నడిచిన బెంగాలీలు, తమిళులు ఎట్టకేలకు తమ పాలకపక్షాలను, పాలకులను మార్చేలా తీర్పు ఇవ్వడం ఆశ్చర్యం కలిగించే విషయం ఏ మాత్రం కాదు.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్

కమ్యూనిస్టులకు 34, తృణమూల్‌కు 15 ఏళ్లు అవకాశం!

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి బీజేపీకి అధికారం వస్తుందని ఎక్కువ సర్వేలు సూచించలేదు. 200కు పైగా సీట్లను కైవసం చేసుకుని బీజేపీ పశ్చిమ బెంగాల్‌లో మొదటిసారి గద్దెనెక్కే అవకాశం దక్కించుకోవడం కూడా అత్యధిక మీడియా, రాజకీయ విశ్లేషకుల అంచనాలకు అందని వాస్తవం. 2016 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 3 సీట్లు గెల్చుకున్న బీజేపీ 2021లో తన బలాన్ని వంగ శాసనసభలో 77 స్థానాలు పెంచుకోవడం కొత్త రికార్డు. ఈ ఎన్నికల్లోనే బీజేపీకి మెజారిటీ సీట్లు (294 సీట్లున్న అసెంబ్లీలో సాధారణ మెజారిటీకి 148 అవసరం) వస్తాయని కొందరు ఎన్నికల పండితులు వేసిన అంచనాలు నిజం కాలేదు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి 'దీదీ' మమతా బెనర్జీ వరుసగా మూడోసారి తన పార్టీని విజయపథంలో నడిపించారు. బెంగాల్ బెబ్బులిగా పొగడ్తలు అందుకున్నారు.

గత 15 ఏళ్లుగా అవాంఛనీయ పోకడలనే తృణమూల్ అప్రకటిత పాలనా విధానంగా ఎంచుకోవడం 'దీదీ' పతనానికి దారితీసింది. సీపీఎం, సీపీఐ నాయకత్వంలోని కమ్యూనిస్టుల ఐక్య సంఘటన (లెఫ్ట్ ఫ్రంట్) సర్కారు 34 సంవత్సరాల పాలనలో బెంగాల్ ప్రజల జీవితాలను పాలక కూటమికి విధేయులైన అసాంఘిక శక్తులే ఒక పద్ధతి ప్రకారం నిర్ణయించడం తెలిసిన విషయమే. 'పార్టీ సొసైటీ'గా పిలిచే అవాంఛనీయ ధోరణిని దశాబ్దమున్నర పాటు తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించింది. అంతేగాక, బెంగాల్‌లో 30 శాతం వరకూ ఉన్న మైనారిటీలకు మమత పెద్ద పీట వేస్తున్నారనీ, మెజారిటీ మతస్తుల బాగోగులు ఆమెకు పట్టవనే ప్రచారం

బూటకం కాదు, నిజమనీ అత్యధిక బెంగాలీలు నమ్మారు. ఆర్.జి. కర్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ విద్యార్థిని రేప్, హత్య వంటి కొన్ని ఘటనలు మహిళా సీఎం పాలనలో స్త్రీలకు అసలు రక్షణ లేదనే బీజేపీ ప్రచారానికి బలం ఇచ్చాయి.

'మార్క్సిస్టుల అరాచక పాలనకు స్వస్తి పలికి సుపరిపాలన అందిస్తాన'ని సీఎం పీఠమెక్కిన మమత ఏలుబడిలో పాలన బాగా దిగజారడం, నిరుద్యోగం, పేదరికం పెరిగిపోవడం బీజేపీ మూడింట రెండొంతుల మెజారిటీతో గెలవడానికి దోహదం చేశాయి. 2000 నవంబర్ నుంచి 2026 మే వరకూ పాతిక సంవత్సరాలకు పైగా ఇద్దరే ఇద్దరు సీఎంలు మార్క్సిస్టు బుద్ధదేవ్ భట్టాచార్య, మమతా బెనర్జీలను చూసిన బెంగాలీ జనం పలు కారణాల వల్ల కొత్త ముఖం కావాలని కోరుకున్నారు. వారి ఈ ఆకాంక్ష సువేందు అధికారి నాయకత్వంలోని బీజేపీ తిరుగులేని మెజారిటీ ఈ ఎన్నికల్లో సాధించడానికి ఒక ప్రధాన కారణమైంది.

సోషల్ టాక్

విసుగు ఫలితం!

సరిహద్దు జిల్లాల్లో భారీగా హిందువుల ఏకీకరణ, టీఎంసీ స్థానిక నాయకత్వంపై నెలకొన్న విసుగు – వీటి ఫలితమే బెంగాల్‌లో తాజా పరిణామం. తమిళనాడులో, స్థిరపడిన ద్రవిడ భావజాలానికి వ్యతిరేకంగా యువత చేసిన తిరుగుబాటే టీవీకే విజృంభణ. కేరళలో ద్రవ్యోల్బణం, దాదాపు 30 శాతం వరకు ఉన్న నిరుద్యోగం వంటి సమస్యలు ఎల్.డి.ఎఫ్.పై ప్రభావం చూపాయి.

– రాజ్‌దీప్ సర్దేశాయి । సీనియర్ జర్నలిస్ట్

మూడో శక్తి

పశ్చిమ బెంగాల్ ఫలితాలు మార్పు కోరుకుంటున్న ప్రజల ఆకాంక్షకు ప్రతిబింబం. కానీ అవి ఆ రాష్ట్ర మేధో చరిత్రను నిర్వచించిన 'బహుళత్వం', భావప్రకటనా స్వేచ్ఛ వంటి రాజ్యాంగ విలువలను నిలబెట్టేందుకు రానున్న కొత్త పరిపాలనపై ఒక పెద్ద భారాన్ని కూడా మోపుతాయి. రాజకీయ వారసత్వాలు శాశ్వతం కాదని తమిళ నాడులో ఆవిర్భవించిన మూడో శక్తి నిరూపించగా; కేరళ ఎప్పటిలా తన విశిష్టమైన ప్రజాస్వామ్య విజ్ఞతను ప్రదర్శించింది.

– అరుణా రాయ్, 'మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్' సభ్యురాలు

మార్పే బలం

బెంగాల్‌లో ఎన్నికల అనంతర ఘర్షణల చరిత్రను దృష్టిలో ఉంచుకుని, ప్రజాస్వా మ్యంలోని అత్యంత బలహీన వర్గాల భద్రతను, ముఖ్యంగా మైనారిటీలకు, ప్రతిపక్షానికి ఓటు వేసిన వారికి రక్షణ కల్పించేందుకు కొత్త ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి. తమిళనాడులో సంప్రదాయ ద్రవిడ పార్టీలకు ఎదురైన ఎదురు దెబ్బ... చారిత్రక వారసత్వంపై ఆధారపడకుండా క్షేత్రస్థాయి క్రియాశీలత వైపు తిరిగి రావడానికి నాయకులకు ఒక మేల్కొలుపుగా పని చేయాలి. ఇక కేరళలో ప్రభుత్వాలు తరచుగా మారడమే ఆ రాష్ట్రానికి అతి పెద్ద బలం. ఎందుకంటే ఇది ప్రతి నాయకుడిని ఎప్పుడూ అప్రమత్తంగా ఉంచుతుంది.

– హర్ష్ మందర్ । సామాజిక కార్యకర్త, రచయిత

విద్య... ఆరోగ్యం



అధికారంలో మార్పు వచ్చినా, బెంగాల్‌లో లోతుగా పాతుకుపోయిన సమ్మిళిత మేధో సంస్కృతి చెక్కుచెదరకుండా ఉంటుందని, 'సంకుచిత వర్గవాదం' దానిని కబళించదని ఆశిస్తున్నాను. తమిళనాడులో కొత్త ఆటగాళ్లు ఆవిర్భవించారు. ఆ మార్పు ప్రజాస్వామ్యానికి మంచిది. అది స్థిరపడిన పార్టీలను అప్రమత్తం చేస్తుంది. కేరళలో భావోద్వేగపూరితమైన మతపరమైన అంశాల కంటే.. పరిపాలన, విద్య, ఆరోగ్యమే ఎప్పటికీ ప్రధానాంశాలుగా ఉంటాయిని ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయి.

– జావేద్ అఖ్తర్ । గీత రచయిత

కట్టుబడి లేరు

టీఎంసీని 'బుజ్జగింపు పార్టీ'గా చిత్రీకరించే ప్రయత్నంలో సఫలం అవటం వల్లే బీజేపీ విజయం సాధించింది. తమిళనాడులో జెన్ జడ్, మిలీనియల్ ఓటర్లు ఇకపై డీఎంకే-ఏఐఏడీఎంకేకి కట్టుబడి లేరని స్పష్టం అయింది. కేవలం ఒక సినిమా నటుడికి ఓటు వేయటం మాత్రమే కాదు, 'ద్వంద్వ పాలనను తిరస్కరించడం' కూడా అక్కడి ఫలితాలకు సంకేతాలు! కేరళలో గత ఎన్నికల్లో పాక్షికంగా ఎల్‌డిఎఫ్ వైపు మళ్లిన తమ సంప్రదాయ మైనారిటీ ఓటు బ్యాంకును తిరిగి ఆకర్షించుకోగలగడమే యూడీఎఫ్ విజయానికి ప్రధాన కారణం.

– నీరజా చౌధరి । రాజకీయ విశ్లేషకురాలు

'టీవీకే' నడపగలదా?

బెంగాల్‌లో బీజేపీ విజయం కేవలం ప్రజాభిప్రాయంలో మార్పు మాత్రమే కాదు. ఓటర్ల జాబితా సవరణలతో ఆట మైదానాన్ని మార్చినప్పుడు, స్కోర్‌బోర్డు అసలైన ఆటకు ప్రతిబింబంగా ఉండదు. తమిళనాడులో యువత ఒక 'కొత్త ముఖానికి' ఓటు వేసినప్పటికీ, సినిమా ఆకర్షణ, సోషల్ మీడియా ప్రదర్శనలకు అతీతంగా టీవీకే దగ్గర ఏమైనా విషయం ఉందో లేదో చూడాల్సి ఉంది. కేరళ ఫలితాల్లో యూడీఎఫ్ విజయం అతి తక్కువ ఆశ్చర్యం కలిగించేదీ, అత్యంత నిజాయితీతో కూడినదీ అని నా భావన.

– యోగేంద్ర యాదవ్ । పొలిటికల్ సైంటిస్ట్

'అభిమాన' సమాజం

నమస్కారం తమిళనాడు. కామరాజర్ ఓడిపోయారు. ఎం.కె. స్టాలిన్ ఓడిపోయారు. సమాజం 'అభిమాన గణం'గా మారిందే తప్ప, రాజకీయ చైతన్యం పొందలేదని నిరూపితమవుతోంది. రాజకీయ అవగాహన కల్పించే వారి పని ఎప్పుడూ ప్రతిపక్ష పాత్రే. మన ప్రయాణాన్ని కొనసాగిద్దాం. విజయం సాధించినవారు ప్రజలకు చేసే సేవ బాగుండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు.

– ప్రకాశ్ రాజ్ । నటుడు

అందరూ దూరమే!

గత నెలలో నేను మాట్లాడిన దాదాపు ప్రతి జర్నలిస్టు పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌కే అనుకూలమని చెప్పారు. కొందరైతే టీఎంసీ క్లీన్ స్వీప్ చేస్తుందని కూడా అంచనా వేశారు. కానీ, పశ్చిమ బెంగాల్‌పై పరిశోధన చేసిన విద్యావేత్తలు మాత్రం టీఎంసీ తీవ్ర ఇబ్బందుల్లో ఉందనీ, బీజేపీ గణనీయమైన మెజారిటీతో గెలిచే అవకాశం ఉందనీ అన్నారు. హిందువులు దూరమవ్వడం వల్లే మమతా బెనర్జీ ఓడిపోయారా? ముస్లింలు అధికంగా ఉన్న టాప్ 10 నియోజకవర్గాల్లో కూడా టీఎంసీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మార్పు కనిపించింది. టీఎంసీ నుంచి వచ్చిన హిందూ ఓట్ల కంటే, కాంగ్రెస్, లెఫ్ట్ నుంచి వచ్చిన హిందూ ఓట్లనే బీజేపీ ఎక్కువగా సాధించగలిగింది. మరోవైపు, టీఎంసీకి రావాల్సిన ముస్లిం ఓట్లలో పెద్ద భాగాన్ని కాంగ్రెస్, లెఫ్ట్ దక్కించుకున్నాయి.

– అనింద్యో చక్రవర్తి । సీనియర్ జర్నలిస్ట్

పింగ్-పాంగ్

బెంగాల్‌లో 15 ఏళ్ల పాలన నుండి కొత్త సైద్ధాంతిక పాలనకు జరిగే ఈ పరివర్తన... రాష్ట్ర పాలనా యంత్రాంగానికి అంతిమ పరీక్ష అవుతుంది. తమిళనాడు తన సంప్రదాయ 'పింగ్-పాంగ్' (రెండు పార్టీల మధ్యనే మారుతుండే) రాజకీయాల నుండి, అంచనా వేయలేని విధంగా మూడో ముఖం వైపు మళ్లింది. కేరళలో యూడీఎఫ్ ఆధిక్యత, అక్కడ చారిత్రకంగా నెలకొన్న 'రివాల్వింగ్ డోర్' విధానానికి తిరిగి వెళ్లటంగా మాత్రమే చూడాలి.

– ప్రణయ్ రాయ్ । ఎన్నికల డేటా విశ్లేషకులు

క్లుప్తంగా...

యానాంలో 'మల్లాడి' విజయం

4,568 ఓట్ల మెజారిటీతో గెలుపు

సీఎం రంగసామిని సత్కరిస్తున్న మల్లాడి

యానాం : పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంత పరిధిలో ఉన్న యానాం నియోజకవర్గంలో మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు విజయకేతనం ఎగురవేశారు. ఆరోసారి ఎమ్మెల్యేగా ఆయనకు ప్రజలు మళ్లీ పట్టం కట్టారు. ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసిన మల్లాడి కృష్ణారావుకు సోమవారం జరిగిన ఓట్ల లెక్కింపులో 19,863 ఓట్లు రాగా, తన సమీప ప్రత్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌కు 15,295 ఓట్లు లభించాయి. దీంతో మల్లాడి 4,568 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 386 కలిపి మొత్తం పోలైన 35,826 ఓట్లను ఐదు రౌండ్లలో లెక్కించారు. విజయం సాధించిన తర్వాత మల్లాడి పుదుచ్చేరి వెళ్లి సీఎం రంగసామిని కలిసి అభినందించారు.

జనగణన టైమ్‌లో ఇతర విధులు అప్పగించవద్దు

గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్

సాక్షి, అమరావతి: జనగణన ప్రక్రియ పూర్తయ్యే మే 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు ఇతర రోజు వారీ విధుల నుంచి మినహాయింపులు కల్పించాలని గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఉద్యోగుల బయోమెట్రిక్ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ జనగణన డైరెక్టర్‌కు ఫెడరేషన్ అధ్యక్షుడు ఎండీ జానీ పాషా, ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మ రావు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జనగణన విధులతో పాటు ఇతర శాఖల పనులను, ప్రస్తుతం అత్యవసరం కాని ఇతర పనులను, వివిధ ఇంటింటి సర్వేలను సైతం గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులకు అప్పగిస్తున్నారని తప్పుపట్టారు. దీనివల్ల ఉద్యోగులపై అధిక పని భారం పడుతోందని, ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారని ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా తీవ్ర ఎండల పరిస్థితుల్లో ఇంటింటికి వెళ్లి సమాచార సేకరణ చేయాల్సి ఉండటం వల్ల ఫీల్డ్ స్థాయి సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

చెట్టు కూలి ఇద్దరు మహిళలు దుర్మరణం

పెదబయలు/దుంబ్రిగుడ : అల్లూరి సీతారామరాజు జిల్లాలో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. పెదబయలు, దుంబ్రిగుడ మండలాల్లో చెట్టు కూలి ఇద్దరు మహిళలు, పిడుగు పడి ఓ బాలిక మృతిచెందారు. ఈదురు గాలులకు మండల కేంద్రం పెదబయలు వారపు సంత ప్రాంగణంలో దుకాణాలకు సమీపంలో భారీ చెట్టు నేలకూలింది. సంతకు వచ్చిన ఒడిశా రాష్ట్రం కోరాపుట్టు జిల్లా పాతులొంగి పంచాయతీ జర్రాయి గ్రామానికి చెందిన కొర్ర చిటమ్మ(30), కోడా ఇచ్చమ్మ(40) టార్పాలిన్ కట్టిన కర్రల పందిరిలో కూర్చున్నారు. వీరిపై చెట్టు కూలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. మెరుగైన చికిత్స కోసం వీరిలో మోని, ప్రమీలను అంబులెన్స్‌లో పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. చెట్టు కింద ఉన్న ఇద్దరు మహిళల మృతదేహాలను అతికష్టం మీద బయటకు తీసి, పోస్టుమార్టం కోసం ముంచంగిపుట్టు సీహెచ్‌సీకి తరలించారు.

పిడుగుపడి బాలిక మృతి

- దుంబ్రిగుడ మండలం కంద్రుమ్ పంచాయతీ సిందేరిగుడ గ్రామానికి చెందిన సొంగుల దివ్య తన అక్క, స్నేహితులతో కలిసి కొంకొడికూరు (ఆకు కూర) సేకరణకు సమీపంలోని కొండకు వెళ్లింది. భారీ వర్షం కురవడంతో ఆకుకూర సేకరించి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో పిడుగు పడింది. దివ్య సంఘటన స్థలంలోనే కుప్పకూలి మృతిచెందింది. సొంగుల మీరా అనే బాలిక అస్వస్థతకు గురైంది.

మార్గదర్శి కేసు ఇక్కడితో ముగించాలంటే...

ఆస్తులు అటాచ్ చేసి బాధితులకు పంచుతాం!

రామోజీ మృతితో మార్గదర్శిపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ ముగియవు

ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన వ్యవహారం కాదు..

సుప్రీంకోర్టు ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు

సాక్షి, న్యూఢిల్లీ, సాక్షి, అమరావతి: ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా ప్రజల నుంచి రూ.వేల కోట్ల డిపాజిట్లు సేకరించిన వ్యవహారంలో మార్గదర్శి ఫైనాన్షియర్స్‌కు సుప్రీంకోర్టులో తాజాగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రధాన నిందితుడు రామోజీరావు మరణించినందున ఈ కేసును కొట్టివేయాలన్న మార్గదర్శి తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలను సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. రామోజీరావు మరణించినా.. సంస్థ కార్యకలాపాలు ఇంకా కొనసాగిస్తున్నందున క్రిమినల్ ప్రొసీడింగ్స్ ఆగిపోవని తేల్చి చెప్పింది. 'ఇది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన వ్యవహారం కాదు.. ప్రజాధనానికి సంబంధించిన చట్టాల ఉల్లంఘన. కేసును ఇక్కడితో ముగించాలంటే.. మార్గదర్శి ఆస్తులను అటాచ్ చేసి, ఆ మొత్తాన్ని బాధితులకు పంచుతాం..' అని ఘాటుగా వ్యాఖ్యానించింది. మార్గదర్శిపై నమోదైన క్రిమినల్ కేసును రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం విచారించింది. ఉండవల్లి దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ ఆర్బీఐ, ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలతో పాటు ఈనాడు ఎండీ చెరుకూరి కిరణ్, మార్గదర్శి ఫైనాన్షియర్స్‌కు నోటీసులు జారీ చేసింది. బాధితులందరికీ చెల్లింపులపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని మార్గదర్శిని ఆదేశిస్తూ తదుపరి విచారణను జూలై 15కి వాయిదా వేసింది.

నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు..

ఆర్బీఐ నిబంధనలను ఉల్లంఘించి మార్గదర్శి ఫైనాన్షియర్స్ ఏకంగా రూ.2,600 కోట్ల మేర డిపాజిట్లు సేకరించడంపై గతంలో కేసులు నమోదయ్యాయి. అయితే ఈ వ్యవహారంలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. రామోజీరావు చనిపోయిన నేపథ్యంలో కేసు మెయింటెనబుల్ కాదన్న మార్గదర్శి వాదనలతో తెలంగాణ హైకోర్టు ఏకీభవించటాన్ని సవాల్ చేస్తూ ఉండవల్లి అరుణ్ కుమార్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టులో పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పరమేశ్వర్, న్యాయవాదులు అల్లంకి రమేష్, మమత వాదనలు వినిపించారు.

వ్యక్తి మరణిస్తే.. సంస్థపై కేసు ఆగిపోదు

విచారణ ప్రారంభం కాగానే మార్గదర్శి తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. ప్రధాన నిందితుడు మరణించిన నేపథ్యంలో ఈ కేసును ఇకపై కొనసాగించాల్సిన అవసరం లేదని ధర్మాసనాన్ని కోరారు. దీన్ని పిటిషనర్ తరఫు న్యాయవాది కె.పరమేశ్వర్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఒక వ్యక్తి మరణించినంత మాత్రాన కేసు ముగియదని, జరిమానా చెల్లించే బాధ్యత హిందూ అవిభాజ్య కుటుంబం (హెచ్‌యూఎఫ్)పై ఉంటుందని నివేదించారు. దర్యాప్తు పెండింగ్‌లో ఉండగానే.. రామోజీ మరణించారన్న కారణంతో ఆయనతోపాటు మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై గతంలో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసిందన్నారు. భారీ ఆర్థిక అవకతవకలను, ప్రజా ప్రయోజనాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా రూ.వేల కోట్లు వసూలు చేసిన విషయం స్పష్టంగా రుజువవుతున్నా హైకోర్టు సాంకేతిక కారణాలతో కేసును కొట్టేసిందన్నారు. అటు ఐటీ శాఖ, ఇటు ఆర్బీఐ వద్ద మార్గదర్శి అక్రమాల వివరాలు ఉన్నాయని నివేదించారు. మార్గదర్శిపై క్రిమినల్ చర్యలను పునరుద్ధరించాలని ధర్మాసనాన్ని కోరారు.

ఎఫ్ఐఆర్ అనేది 'ఎన్‌సైక్లోపీడియా' కాదు

దర్యాప్తు ఇంకా పూర్తికాని దశలో హైకోర్టు కేసును కొట్టివేయడం చట్టవిరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాదులు న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. ఎఫ్ఐఆర్ అనేది నేరాలకు సంబంధించిన 'పూర్తి ఎన్‌సైక్లోపీడియా' కాదని ఉదహరించారు. డిపాజిట్ల సేకరణపై దశాబ్దాలుగా నియంత్రణ సంస్థలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా.. మార్గదర్శి రూ.వేల కోట్లు వసూలు చేస్తూ కార్యకలాపాలు సాగించిందని తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను, రెగ్యులేటరీ సంస్థ ఆర్బీఐ వాదనలను సైతం హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని నివేదించారు. ప్రజాధనం దుర్వినియోగానికి సంబంధించిన కేసులో దర్యాప్తును పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

రూ.వేల కోట్లు కొల్లగొట్టిన రామోజీ, మార్గదర్శి ఫైనాన్షియర్స్

రామోజీరావు 1972లో హిందూ అవిభాజ్య కుటుంబం (హెచ్‌యూఎఫ్) కింద మార్గదర్శి ఫైనాన్షియర్స్‌ను ఏర్పాటు చేశారు. 1997లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టం ప్రకారం.. హెచ్‌యూఎఫ్ లాంటి అన్ ఇన్ కార్పొరేటెడ్ (చట్టపరంగా ఓ కంపెనీగా రిజిష్టర్ కాకుండా వ్యాపారం చేసేవి) సంస్థలు వ్యాపార కార్యాలయాల కోసం ప్రజల నుంచి డిపాజిట్లు స్వీకరించడం నిషిద్ధం. అయినప్పటికీ రామోజీరావు నేతృత్వంలోని మార్గదర్శి ఫైనాన్షియర్స్ ఆర్‌బీఐ చట్ట నిబంధనలను ఉల్లంఘించి దాదాపు 2.75 లక్షల మంది డిపాజిటర్ల నుంచి 2006 మార్చి నాటికి దాదాపు రూ.2,610.38 కోట్లు వసూలు చేసింది. ఇలా చట్ట విరుద్ధంగా డిపాజిట్లు స్వీకరించడంపై అప్పటి కాంగ్రెస్ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ 2006 నవంబర్ 6న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఫిర్యాదు చేశారు. చట్ట విరుద్ధంగా మార్గదర్శి డిపాజిట్లు సేకరించిన వివరాలను ఆర్‌బీఐ అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. డిపాజిటర్ల పరిరక్షణ చట్టం కింద చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని ఆర్‌బీఐ స్పష్టంగా చెప్పింది. డిపాజిటర్ల పరిరక్షణ చట్టం కింద చర్యలు తీసుకునే అధికారం తమకు లేదని కూడా చెప్పడంతో డిపాజిటర్ల ప్రయోజనాల కోసం మార్గదర్శి ఫైనాన్షియర్స్, రామోజీరావులపై అప్పటి ప్రభుత్వం చర్యలు మొదలుపెట్టింది.

మార్గదర్శి అక్రమాలకు పాల్పడిందన్న రంగాచారి...

ముందుగా మార్గదర్శి ఫైనాన్షియర్స్ అక్రమాలను, అవకతవకలను నిగ్గు తేల్చేందుకు అప్పటి ప్రభుత్వ సలహాదారు (ఫైనాన్స్) ఎన్.రంగాచారిని నియమిస్తూ 2006 డిసెంబర్ 19న జీవో 800 జారీ చేసింది. అలాగే మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై చట్ట ప్రకారం న్యాయస్థానాల్లో ఫిర్యాదు చేసేందుకు, తదనుగుణంగా చర్యలు తీసుకునేందుకు ఐపీఎస్ అధికారి టి.కృష్ణరాజును అధీకృత అధికారిగా నియమిస్తూ అదే రోజున జీవో 800 జారీ చేసింది. రామోజీరావుకు అటు హైకోర్టు, ఇటు సుప్రీంకోర్టులోనూ చుక్కెదురైంది. రంగాచారి విచారణను పూర్తి చేసి 2007 ఫిబ్రవరి 19న తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. ఆర్‌బీఐ చట్టంలోని సెక్షన్ 45(ఎస్)కు విరుద్ధంగా మార్గదర్శి ఫైనాన్షియర్స్ ప్రజల వద్ద నుంచి రూ.వేల కోట్ల మేర డిపాజిట్లు సేకరించడం నిజమేనని తేల్చారు. మార్గదర్శి ఫైనాన్షియర్స్ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, అది డిపాజిట్లను తిరిగి చెల్లించే స్థితిలో లేదని ఆయన అందులో స్పష్టంగా పేర్కొన్నారు. అంతేకాక మార్గదర్శి ఫైనాన్షియర్స్ ద్వారా ప్రజల నుంచి సేకరించిన డిపాజిట్లను రామోజీరావు తన అనుబంధ కంపెనీలకు మళ్లించడమే నష్టాలకు ప్రధాన కారణమని రంగాచారి తన నివేదికలో పేర్కొన్నారు.

అధీకృత అధికారి ఫిర్యాదు కొట్టేసిన హైకోర్టు

అధీకృత అధికారిగా నియమితులైన కృష్ణరాజు చట్ట ఉల్లంఘనలకు పాల్పడినందుకు మార్గదర్శి ఫైనాన్షియర్స్, దాని హెచ్‌యూఎఫ్ కర్త రామోజీరావులను ప్రాసిక్యూట్ చేయాలని కోరుతూ 2008 జనవరి 23న హైదరాబాద్ నాంపల్లి మొదటి అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు (సీసీ నెంబర్ 540) చేశారు. ఆర్‌బీఐ చట్టంలోని సెక్షన్ 45(ఎస్)కు విరుద్ధంగా ప్రజల నుంచి డిపాజిట్లు స్వీకరించడం నిషిద్ధమని, అయితే మార్గదర్శి ఫైనాన్షియర్స్ అందుకు విరుద్ధంగా డిపాజిట్లు సేకరించి నేరం చేసిందని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది ఆర్‌బీఐ చట్టంలోని సెక్షన్ 58 కింద శిక్షార్హమని తెలిపారు. దీంతో రామోజీరావు ఈ ఫిర్యాదు విషయంలో మళ్లీ ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించారు. హైకోర్టు 2018 డిసెంబర్ 31న రామోజీరావుపై అధీకృత అధికారి చేసిన ఫిర్యాదును కొట్టేస్తూ తీర్పునిచ్చింది.

అందరి వాదనలు వినాలన్న సుప్రీంకోర్టు

తెలంగాణ హైకోర్టు తీర్పుపై ఉండవల్లి అరుణ్‌కుమార్‌తో పాటు అప్పటి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అలాగే హైకోర్టు తీర్పులో కొంత భాగంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మార్గదర్శి, రామోజీ కూడా సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. వీటన్నింటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది. డిపాజిట్లు తిరిగి ఇచ్చేశాం కాబట్టి తనపై కేసులు కొట్టేయాలంటూ రామోజీ, మార్గదర్శి ఫైనాన్షియర్స్ చేసిన అభ్యర్థనను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. మార్గదర్శి ఫైనాన్షియర్స్ చట్ట విరుద్ధ డిపాజిట్ల సేకరణపై నిగ్గు తేలాల్సిందేనని తేల్చి చెప్పింది. కేసు లోతుల్లోకి వెళ్లి, అందరి వాదనలు వినాలని తెలంగాణ హైకోర్టుకు స్పష్టం చేసింది. ఈ ఆదేశాల మేరకు విచారణ మొదలుపెట్టిన తెలంగాణ హైకోర్టు గత ఏడాది ఆగస్టు 4న తీర్పు వెలువరించింది. రామోజీరావు మరణించిన నేపథ్యంలో ఆయనతో పాటు మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై కేసును కొట్టేస్తూ తీర్పు చెప్పింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఉండవల్లి అరుణ్‌కుమార్ గత ఏడాది సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై తాజాగా సోమవారం జస్టిస్ సుందరేష్ ధర్మాసనం విచారణ జరిపింది.

తల్లి కళ్ల ముందే ఇద్దరు బిడ్డలు జలసమాధి

అన్నదమ్ముల మృతితో సీతారామపురంలో తీవ్ర విషాదం

మృతి చెందిన రేవంత్, ఆది

సీతారామపురం: ఆ ఇల్లు నిన్నటి దాకా ఇద్దరు అన్నదమ్ముల అల్లరితో సందడిగా ఉండేది. అమ్మ పిలుపులు.. అన్నదమ్ముల నవ్వుల కేరింతలతో కళకళలాడింది. కానీ ఇప్పుడు గుండెలు పగిలే రోదనలు మిగిలాయి. విధి ఆటలో మృత్యువు ఆ పసి మొగ్గలను చెరువు రూపంలో కన్నతల్లి కళ్ల ముందే కబళించింది. వివరాల్లోకి వెళ్తే... శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారామపురం బెస్త కాలనీకి చెందిన పోలీస్ కానిస్టేబుల్ కిష్టా సుబ్బారావు, స్వర్ణలత దంపతుల కుమారులైన కిష్టా రేవంత్ (14), కిష్టా ఆది (13) నెల్లూరులో ఉంటూ 9వ, 8వ తరగతి చదువుకుంటున్నారు. వేసవి సెలవులకు తల్లితో కలిసి స్వగ్రామానికి వచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం ఇంటికి సమీపంలో ఉన్న ఊర చెరువులో దుస్తులు ఉతుక్కునేందుకు తల్లి స్వర్ణలత, పిన్ని సుమలతతో కలిసి వెళ్లారు. ఒక వైపు తల్లి, పిన్ని దుస్తులు ఉతుక్కుంటుండగా మరో వైపు రేవంత్, ఆది సరదాగా ఈత కొట్టేందుకు చెరువులోకి దిగారు. ప్రమాదవశాత్తు ఇద్దరూ నీట మునిగి గిలగిలా కొట్టుకోవడాన్ని గమనించిన పిన్ని సుమలత కాపాడేందుకు ప్రయత్నించి ఆమె కూడా మునిగిపోయింది. ఇదంతా చూస్తున్న తల్లి పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు వచ్చి సుమలతను ఒడ్డుకు చేర్చారు. అప్పటికే ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో 108లో ఉదయగిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చెరువులో నీటి లోతు ఎక్కువగా ఉండడంతో కొన్ని గంటల వరకు ఆ అన్నదమ్ముల జాడ తెలియలేదు. బెస్త కాలనీకి చెందిన యువకులు చెరువులోకి దిగి రేవంత్, ఆదిలను బయటకు తీయగా అప్పటికే వారు చనిపోయారు. మృత్యువులోనూ అన్నదమ్ముల బంధం విడిపోలేదు. ఒకరినొకరు గట్టిగా పట్టుకున్న స్థితిలోనే వారి నిర్జీవ దేహాలు బయటపడ్డాయి. కళ్లముందే ఇద్దరు కొడుకులను కోల్పోయిన తల్లి రోదనలు మిన్నంటాయి. అన్నదమ్ములు ఇద్దరూ ఒకేసారి మృత్యువాత పడడంతో బెస్త కాలనీలో తీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బావిలో మునిగి అన్నాతమ్ముడు దుర్మరణం

తిరుపతి జిల్లా ఈసంగాడులో దుర్ఘటన

హర్షవర్ధన్, చరణ్ (ఫైల్)

నాగలాపురం: వేసవి సెలవులకు వచ్చి బావిలో పడి అన్న, తమ్ముడు మృతి చెందిన ఘటన తిరుపతి జిల్లా నాగలాపురం మండలంలోని ఈసంగాడు గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. నాగలాపురం మండలంలోని ఈసంగాడు గ్రామానికి చెందిన సుభాషిణి ఇంటికి ఆమె చెల్లెలు పిల్లలు హర్షవర్ధన్(12), చరణ్ (10) రెండు రోజుల క్రితం వేసవి సెలవులకు వచ్చారు. సోమవారం మధ్యాహ్నం ఈసంగాడు గ్రామం వద్ద ఏపీ అగ్రికల్చర్ ఫారం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమి వద్దకు డిగ్రీ చదువుతున్న సుభాషిణి కుమారుడు ఆదికేశవులు ఇద్దరు పిల్లలతో కలిసి తన తల్లిదండ్రులకు భోజనం అందించడానికి వెళ్లాడు. ఆ సమయంలో బావి వద్ద ఆడుకుంటున్న హర్షవర్ధన్, చరణ్ అదుపు తప్పి బావిలో పడిపోయారు. ఆదికేశవులుకు ఈత రాకపోవడంతో వెంటనే గట్టిగా కేకలు వేసి స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న కానిస్టేబుల్ భూపతి, సాయికృష్ణ బావిలో దూకి పిల్లలను వెలికి తీసినప్పటికీ అప్పటికే మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్యవేడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సునీల్ తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రముఖ సినీ నటి త్రిష

తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీ తార త్రిష సోమవారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలు అందజేశారు.

– తిరుమల

శ్రీకాళహస్తి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

నలుగురి దుర్మరణం

శ్రీకాళహస్తి రూరల్: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోల్‌కతాకు చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. ఆస్తమా చికిత్స చేయించుకునేందుకు కోల్‌కతా నుంచి బెంగళూరుకు అంబులెన్స్‌లో బయలుదేరిన వారు తిరుపతి–పూతలపట్టు రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు శ్రీకాళహస్తి పోలీసులు వెల్లడించారు. కోల్‌కతాకు చెందిన బ్రజ డోలాయ్ (48) ఆస్తమాతో బాధపడుతున్నాడు. వైద్యుల సూచన మేరకు బెంగళూరులో చికిత్స కోసం ఈనెల 2న బ్రజ డోలాయ్‌తోపాటు భార్య టగారి డోలాయ్ (35), అంబులెన్స్ డ్రైవర్ రితేష్ (24), అతని సోదరుడు జతిన్ డోలాయ్ (63), మరో మహిళ ధగోడిస్ (45), మరో డ్రైవర్ రాకేష్ పండిట్ (29) బయలుదేరారు. సోమవారం శ్రీకాళహస్తికి చేరుకున్న వీరి అంబులెన్స్ డ్రైవర్ నిద్ర మత్తులో వేగంగా లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బ్రజ డోలాయ్, భార్య టగారి డోలాయ్, జతిన్ డోలాయ్, రితేష్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ధగోడిస్ (45), అంబులెన్స్ డ్రైవర్ రాకేష్ పండిట్ (29) శ్రీకాళహస్తి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కోల్‌కతాలోని బంధువులకు సమాచారం అందించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్‌లో ఉద్యోగ అవకాశాలు
ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ నెలకు 16K-22K సంపాదించుకునే అవకాశం.
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ అభ్యర్థులు క్రింది నెంబర్స్ సంప్రదించండి.
9959693438

VIVEKA EDUCATIONAL INSTITUTIONS
TENALI (STATE & C.B.S.E.)
WALK-IN-INTERVIEW
PRE PRIMARY Teachers : L.K.G & U.K.G Trained Teachers
PRIMARY TEACHERS (PRT) (I to V Classes) : English, Telugu, Hindi, EVS, Maths, Olympiad Maths & Science
TGTs (VI to X Classes) : English, Telugu, Hindi, Maths, Social Studies, N.S., P.S., Maths, Physics, Chemistry, Biology (JEE & NEET Foundation - VI-X)
P.G.Ts (11 & 12 Classes JEE/NEET & Inter) : English, Maths, Biology (Botany & Zoology), Physics, Computers (AI), Chemistry, Accountancy, Physical Education, Economics, Sanskrit
Special Subjects : Music, Dance, Art Edn, Crafts, Spoken English, Care Takers
• Minimum 2 to 5 Years experience in C.B.S.E. Curriculum
• Original Certificates of X and other Education Qualifications
• Come prepared to take written test and Model Class
SECRETARY & CORRESPONDENT

WALK – IN -INTERVIEW

POST	SALARY
Vice Principal - P.G. B.Ed. with 5 years Teaching experience in School Education.	₹60,000 to ₹75,000 + Perks
Expertised Maths faculty for IIT Foundation	₹80,000 to ₹1,50,000

Walk in for an Interview with original Certificates
Interview Dates : 5th May to 17th May, 2026.
Timings : 9.00 a.m. to 4.00 p.m. at school campus.
VISWABHARATI
ENGLISH MEDIUM HIGH SCHOOL
IIT/ MEDICAL FOUNDATION
Estd: 1968
Gudivada, Krishna Dist., A.P
Phone : +91 81257 35666
Email: viswabharathiiit@gmail.com

APPOINTMENTS
SAKSHI
SAKSHI DIGITAL

కళంకిత బోధకుడిపై సస్పెన్షన్ వేటు

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో విద్యార్థినితో అసభ్యంగా మాట్లాడిన కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ మజ్జి రామారావుపై సస్పెన్షన్ వేటు పడింది. వివరాలు.. వర్సిటీలోని ఇంజినీరింగ్ కళాశాలలో కమ్యూనికేషన్ ఇంగ్లిష్ (సాఫ్ట్ స్కిల్స్) బోధిస్తున్న మజ్జి రామారావు విద్యార్థినితో అసభ్యకరంగా మాట్లాడిన ఫోన్ సంభాషణపై పత్రికల్లో కథనాలు రావడంతో వీసీ కె.ఆర్ రజని ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ బి.అడ్డయ్యతో పాటు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రాజశేఖర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నవాహిని, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ విచారణ చేసి సస్పెండ్ చేయాలని వీసీకి నివేదిక అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 0/2026-27, తేది: 29-04-2026
పర్యవేక్షక ఇంజినీర్, పంచాయతీరాజ్ సర్కిల్, ఒంగోలు పరిధిలోని 03 పనులకు అంచనా మొత్తం రూ. 145.00 లక్షలకు గాను ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ది.04.05.2026 సా. 5 గం.ల నుండి లభ్యమగును. పూర్తి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in, http://www.eprocurement.gov.in లో చూడగలరు.
సం/- పర్యవేక్షక ఇంజినీర్, పంచాయతీరాజ్ సర్కిల్, ఒంగోలు
DIPR RO No. 20281/CL/ADVT/1/1/2021-22, తేది: 04-05-2026

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
నెం. 04/2026-27 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది : 27.04.2026
పని పేరు : తిరుపతి జిల్లా, కోట, పెళ్లకూరు నాయుడుపేట, సూళ్ళూరుపేట మండలములలోని చెరువులకు మరియు కాలువలకు తాత్కాలిక పునరుద్ధరణ చేయుట గురించి. 17 పనుల విలువ : రూ.245.41 లక్షలు. టెండరు డాక్యుమెంట్లు లభ్యమగు తేది : 04.05.2026, ఉ.11.00 గం.ల నుండి 18.05.2026, మ. 3.00 గం. ల వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్ 08624-222748
సం/- కార్యనిర్వాహక ఇంజినీరు, జలవనరుల శాఖ, నెల్లూరు దక్షిణ విభాగము, గూడూరు
DIPR RO No.20282/CL/Advt/1/1/2021-22, Dt: 04.05.2026

అప్పు చేయడంలో ఇదీ చంద్రబాబు 'మార్క్'

మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,800 కోట్లు అప్పు చేయనున్న ప్రభుత్వం

మొత్తం అప్పులు రూ.3,62,855 కోట్లు

సాక్షి, అమరావతి: ఏ రోజు ఎక్కడ ఎలా అప్పు దొరుకుతుందా... అన్నట్లుగా సీఎం చంద్రబాబు పాలన కొనసాగుతోంది. తాజాగా జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి మార్క్‌ఫెడ్ రూ.1,800 కోట్లు అప్పు తీసుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ మేరకు సర్కారు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మార్క్‌ఫెడ్ తీసుకునే రూ.1,800 కోట్ల అప్పునకు అసలు, వడ్డీకి ప్రభుత్వ గ్యారెంటీ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఇప్పటికే ఎన్‌సీడీసీ నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా రూ.12,053 కోట్ల మేర చంద్రబాబు ప్రభుత్వం అప్పు చేసింది. ప్రస్తుత రూ.1,800 కోట్ల అప్పు కూడా కలిపితే మార్క్‌ఫెడ్ ద్వారా ఎన్‌సీడీసీ నుంచి తీసుకున్న అప్పు రూ.13,853 కోట్లకు చేరనుంది. చంద్రబాబు ప్రభుత్వం 23 నెలల్లోనే బడ్జెట్ పరిధిలో, బడ్జెట్ వెలుపల కలిపి సోమవారం వరకు మొత్తం రూ.3,56,455 కోట్లు అప్పు చేసింది. అయితే, బడ్జెట్ పరిధిలోనే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నేడు (మే 5, మంగళవారం) రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలను వేలం వేసి రూ.4,600 కోట్లు రుణం సమీకరించి ఇవ్వనుంది. సోమవారం ఎన్‌సీడీసీ నుంచి మార్క్‌ఫెడ్ రూ.1,800 కోట్లు అప్పు తీసుకునేందుకు ప్రభుత్వం గ్యారెంటీతో అనుమతిచ్చింది. దీంతో ఇప్పటి వరకు చంద్రబాబు సర్కారు చేసిన అప్పు మొత్తం రూ.3,62,855 కోట్లకు చేరనుంది. ఈ ప్రభుత్వం నెలకు సగటున రూ.15,776 కోట్లు, రోజుకు సగటున రూ.526 కోట్లు అప్పు చేస్తోంది. కాగా, గ్రామీణ విద్యుదీకరణ సంస్థ (ఆర్ఈసీ) నుంచి డిస్కమ్స్ తీసుకున్న రూ.7,000 కోట్ల అప్పునకు రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీని పొడిగిస్తూ సోమవారం ఇంధన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

వైభవంగా పెద్ద దేవర ఉత్సవం

తలపై టెంకాయలు కొట్టించుకొని మొక్కులు చెల్లించిన భక్తులు

తలపై టెంకాయ కొడుతున్న దృశ్యం

కుప్పం రూరల్: చిత్తూరు జిల్లా కుప్పం మండలం సలార్లపల్లిలోని శ్రీ కోడెళ్లరాయస్వామి దేవాలయం వద్ద సోమవారం కురుబ కులస్తుల పెద్ద దేవర ఉత్సవం వైభవంగా జరిగింది. 14 ఏళ్ల తర్వాత నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏపీతో పాటు పొరుగురాష్ట్రాల నుంచి లక్ష మందికి పైగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకొని.. తలపై టెంకాయలు కొట్టించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 2125 9899

బెంగాల్‌లో సువర్ణాధ్యాయం మొదలు

గంగామాత ఆశీస్సులతో చరిత్రాత్మక విజయం

హింస, భయం, అత్యాచారాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

ఢిల్లీలో బీజేపీ కార్యాలయంలో విజయోత్సవ సభలో ప్రధాని మోదీ

- అస్సాంలో హ్యాట్రిక్‌పై హర్షం.. పుదుచ్చేరిలో ఎన్డీఏను విశ్వసించారని కితాబు
- పశ్చిమాసియా సంక్షోభాన్ని భారత్ సమర్థంగా ఎదుర్కొంటోందని వెల్లడి
- అంగ్.. బంగ్.. కలింగ్‌లను కలిపి భారత్ వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టీకరణ
- కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకేలు మహిళల ఆగ్రహాన్ని రుచి చూశాయని చురకలు

సాక్షి, న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో దశాబ్దాల నిరీక్షణ తర్వాత సువర్ణాధ్యాయం మొదలైందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. హింస, భయం, బుజ్జగింపు రాజకీయాలకు స్వస్తి పలికి బెంగాల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటు పలు రాష్ట్రాల ఉప ఎన్నికల్లో ఎన్డీఏ సాధించిన చరిత్రాత్మక విజయాలను ఆయన అపూర్వం, అద్వితీయంగా అభివర్ణించారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో సోమవారం ఢిల్లీలోని బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో భారీ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి మోదీ పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టిన తొలి ఎన్నికల్లోనే కార్యకర్తలకు ఆయన ఇచ్చిన మార్గదర్శనం సత్తా చాటిందని మోదీ ప్రశంసించారు.

ప్రజలే దేవుళ్లు..

బెంగాల్, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు మోదీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహారాష్ట్ర, గుజరాత్, నాగాలాండ్, త్రిపుర ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు పట్టం కట్టిన ప్రజలకు సైతం కృతజ్ఞతలు చెప్పారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమే అయినా, 'మదర్ ఆఫ్ డెమోక్రసీ'కి భారత్ ఎందుకు మాతృభూమిగా ఉందో ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలు ప్రపంచానికి చాటిచెప్పాయన్నారు. గతేడాది బిహార్ ఎన్నికల సమయంలో గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ఎన్డీఏ ప్రభంజనం విస్తరిస్తుందని తాను చెప్పిన మాటలు నేడు నిజమయ్యాయని చెప్పారు. గంగామాతతోపాటు బ్రహ్మపుత్ర, కామాఖ్యా మాతల ఆశీర్వాదం తమపై మెండుగా ఉందన్నారు. అందుకే

సంప్రదాయ బెంగాలీ దోతీ కుర్తాలో అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో నితిన్ నబిన్

అస్సాం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీజేపీకి హ్యాట్రిక్ విజయం సాధ్యమైందన్నారు. పుదుచ్చేరిలో గత ఐదేళ్లలో ఎన్డీఏ అమలు చేసిన విజన్‌కు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారన్నారు. ప్రస్తుతం దేశంలో 23 రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయని, 'నాగరిక్ దేవో భవ'(ప్రజలే దేవుళ్లు) అనే మంత్రంతో తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

శ్యామాప్రసాద్ కల సాకారం

పశ్చిమ బెంగాల్‌ను భారత్‌లో అంతర్భాగంగా ఉంచేందుకు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ తన జీవితాన్ని ధారపోశారని మోదీ గుర్తుచేశారు. 1951లో 'దేశం కోసం జీవించాలి, దేశం కోసం మరణించాలి' అన్న ఆశయంతో ఆయన ప్రారంభించిన ప్రస్థానం, నేటి చారిత్రక విజయంతో ఆయన కల సాకారమైందన్నారు. బెంగాల్ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైందని, నేటి నుంచి భయం నుంచి విముక్తి పొందిందని 'బాంగ్లాయ్ పోరిబోర్తన్ హోయే గెచే'(బెంగాల్‌లో మార్పు వచ్చేసింది) అని నినదించారు. వందే మాతరం 150వ వసంతంలో భరతమాతకు, బంకించంద్ర ఛటర్జీకి, అరవిందుడికీ బెంగాల్ ఓటర్లు చారిత్రక నివాళి అర్పించారన్నారు. ఇకపై అభివృద్ధి, విశ్వాసం, కొత్త ఆశలు బెంగాల్‌లో అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తాయన్నారు. యువతకు ఉద్యోగాలు, మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారుల ఆటకట్టిస్తామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బీజేపీ ప్రభుత్వం తొలి కేబినెట్‌లోనే పేదలకు ఉచిత వైద్యం అందించే 'ఆయుష్మాన్ భారత్'పథకానికి పచ్చ జెండా ఊపుతామని స్పష్టం చేశారు.

అంగ్, బంగ్, కలింగ్...

ప్రపంచవ్యాప్తంగా ఒకవైపు యుద్ధ సైరన్లు మోగుతూ, అస్థిరత, అరాచకం రాజ్యమేలుతున్న తరుణంలో, పశ్చిమాసియా సంక్షోభం వెంటాడుతున్నా.. భారత ప్రజలు మాత్రం స్థిరత్వం కోసం ఓటు వేశారని మోదీ విశ్లేషించారు. వికసిత భారత్ లక్ష్యంగా దేశం ఏకతాటిపై నిలబడి సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొంటోందని చెప్పారు. ప్రాచీన భారతదేశంలో అంగ్ (బిహార్), బంగ్ (బెంగాల్), కలింగ్ (ఒడిశా) రాష్ట్రాలు ఆర్థిక, రాజకీయ, వాణిజ్య మూలస్తంభాలుగా ఉండేవని గుర్తుచేశారు. ఆసియా ఖండం మొత్తం కళింగ ఓడరేవుల ద్వారా వాణిజ్యం సాగేదని, బెంగాల్ సాంస్కృతిక కేంద్రంగా ఉండేదని గుర్తుచేశారు. బానిసత్వంలో ఆ స్తంభాలు బలహీనపడ్డాయని, ఇప్పుడు మళ్లీ ఆ మూడు ప్రాంతాల ప్రజలు బీజేపీని ఎంచుకోవడం ద్వారా వికసిత భారత్‌కు బాటలు వేస్తున్నారని మోదీ సంతోషం వ్యక్తం చేశారు.

మహిళా వ్యతిరేకులకు గుణపాఠం

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునేందుకు ప్రయత్నించిన రాజకీయ పక్షాలు మహిళల ఆగ్రహానికి గురి కాక తప్పదని తాను ముందే హెచ్చరించానని గుర్తుచేశారు. అన్నట్లుగానే కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే ఆ ఆగ్రహాన్ని రుచి చూశాయన్నారు. మహిళా విరోధిగా ముద్రపడిన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)కి సైతం యూపీలో మహిళలు తగిన బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు. కేరళలో కమ్యూనిస్టుల పదేళ్ల దుష్పరిపాలనను ప్రజలు తిరస్కరించారని, అయితే వచ్చే ఎన్నికల్లో అక్కడ కాంగ్రెస్‌కు కూడా మహిళలు తగిన సమాధానం ఇస్తారన్నారు. నేడు దేశంలో ఒక్క రాష్ట్రంలో కూడా కమ్యూనిస్టు ప్రభుత్వం లేకపోవడం కేవలం రాజకీయ మార్పు కాదని, ప్రజల ఆలోచనా విధానంలో వచ్చిన భారీ మార్పు అని మోదీ విశ్లేషించారు. యావత్ ప్రపంచం, దేశం కమ్యూనిజాన్ని, అడవుల్లో అంతరించిపోతున్న మావోయిజాన్ని తిరస్కరించినప్పటికీ, కాంగ్రెస్ మాత్రం అదే భావజాలాన్ని అక్కున చేర్చుకుంటూ విపరీత దిశలో పయనిస్తోందని ధ్వజమెత్తారు. విపక్షాలవి కేవలం విభజన రాజకీయాలైతే, తమవి విశ్వాసం నింపే రాజకీయాలని వ్యాఖ్యానించారు. కుటుంబ, వారసత్వ రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు.

మోదీపై చెక్కుచెదరని విశ్వాసం: నితిన్ నబిన్

12 ఏళ్ల సుదీర్ఘ పాలన తర్వాత కూడా ప్రధాని మోదీ నాయకత్వంపై, మోదీ గ్యారంటీపై ప్రజల్లో నమ్మకం ఏమాత్రం చెక్కుచెదరలేదనడానికి ఈ విజయాలే నిదర్శనమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అన్నారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ జన్మభూమి అయిన బెంగాల్‌ను మోదీ బీజేపీ మయం చేశారని కొనియాడారు. విజయోత్సవ సంబరాల అనంతరం మంగళవారం నుంచే బీజేపీ శ్రేణులు మళ్లీ రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవలో, దేశ నిర్మాణంలో నిమగ్నమవుతాయని చెప్పారు. సమావేశం ప్రారంభంలో మోదీకి పూలమాల వేసి సత్కరించేందుకు నబిన్ ముందుకు రాగా, ఆ మాలను మోదీ ఆప్యాయంగా తిరిగి నబిన్ మెడలోనే వేసి నాయకుల పట్ల తనకున్న గౌరవాన్ని, నిరాడంబరతను చాటుకున్నారు.

సోదరుడు విజయ్‌కి అభినందనలు

టీవీకే చీఫ్‌కు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ శుభాకాంక్షలు

సాక్షి, అమరావతి: తమిళనాడులో అనూహ్య ఫలితాలతో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్న తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్‌కి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. 'సోదరుడు విజయ్‌కు అభినందనలు. ప్రజాజీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్న విజయ్‌కు మరింత మంచి జరగాలని ఆకాంక్షిస్తున్నా'అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

బెంగాల్‌లో విజయంపై బీజేపీకి అభినందనలు

పశ్చిమబెంగాల్‌లో విజయం సాధించిన బీజేపీకి కూడా వైఎస్ జగన్ అభినందనలు తెలియజేశారు. దీదీ (మమతా బెనర్జీ) ప్రభుత్వ ఓటమిపై సానుభూతి వ్యక్తం చేసిన జగన్.. ఆ రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైన బీజేపీకి అభినందనలు తెలిపారు. బెంగాల్‌లో గెలుపొందిన ఇతర అభ్యర్థులకు కూడా ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు వైఎస్ జగన్ సోమవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

ఆంధ్రా సరిహద్దుల్లోనూ మార్మోగిన 'విజిల్'

- 13 అసెంబ్లీ స్థానాలకుగానూ 8 టీవీకే పరం
- ఫలితాలపై ఉమ్మడి చిత్తూరులో జోరుగా చర్చ

సాక్షి ప్రతినిధి, తిరుపతి: ఉమ్మడి చిత్తూరు జిల్లా సరిహద్దులోని తమిళనాడు అసెంబ్లీ స్థానాల్లోనూ విజయ్ పార్టీ సత్తా చాటింది. తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట, సత్యవేడు, నగరి, గంగాధరనెల్లూరు, కుప్పం సమీపంలో.. తమిళనాడు అసెంబ్లీ నియోజక వర్గాలు గుమ్మడిపూడి, తిరుత్తణి, అరక్కోణం, సోలింగరం, కంచి, కాట్పాడి, వేలూరు, తిరువళ్లూరు, క్రిష్ణగిరి, హోసూరు, తిరుపత్తూరు, బొడుగూరు, వేపనపల్లి ఉన్నాయి. ఓట్ల లెక్కింపులో గుమ్మడిపూడి, అరక్కోణం, కంచి, కాట్పాడి, తిరువళ్లూరు, క్రిష్ణగిరి, హోసూరు, తిరుపత్తూరు అసెంబ్లీ స్థానాల్లో విజయ్ టీవీకే పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు ఈ నియోజక వర్గాల్లో నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు.

ఫలితాలపై జిల్లా వాసుల ఆసక్తి

- తమిళనాడులో జరిగిన ఎన్నికల ఫలితాలపై ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు ఆసక్తి చూపించారు. సరిహద్దు గ్రామాల ప్రజలతో పాటు చిత్తూరు, గంగాధరనెల్లూరు, సత్యవేడు, నగరి, సూళ్లూరుపేట, తిరుపతి వాసులు ఉదయం నుంచి టీవీలు, మొబైల్ ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు తమిళనాడు ఎన్నికల ఫలితాలను తెలుసుకునేందుకు ఆరాట పడ్డారు.
- విజయ్ పార్టీ విజయంపై స్వీట్లు పంచిపెట్టడం కనిపించింది. వ్యాపారులు, కొందరు రాజకీయ నాయకులు తమిళనాడు ఎన్నికలపై బెట్టింగ్‌లు కాయడం గమనార్హం. మరోవైపు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు విజయ్ పార్టీ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు.

బెంగాల్ టైగర్ బీజేపీ

అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం

- 293 స్థానాలకు గాను 206 స్థానాలు కైవసం
- బెంగాల్ చరిత్రలో మొట్టమొదటిసారిగా బీజేపీ సర్కార్
- 1972 తర్వాత తొలిసారిగా కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వం
- 81 స్థానాలకు పరిమితమైన తృణమూల్ కాంగ్రెస్
- భవానీపూర్‌లో సువేందు అధికారి చేతిలో మమతా బెనర్జీ ఓటమి
- కాంగ్రెస్‌కు కేవలం 2 సీట్లు, ఏజేయూపీకి 2 సీట్లు, సీపీఎం, ఏఐఎస్ఎఫ్‌కు చెరొకటి... ఒక నియోజకవర్గంలో ఈనెల 21న రీపోలింగ్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో 'పరివర్తన్'కే ప్రజలు ఓటేశారు. మార్పునకు పట్టంగట్టారు. మమతా బెనర్జీ 15 ఏళ్ల పాలనకు ఓటర్లు ముగింపు పలికారు. నిజమైన అభివృద్ధి జరగాలంటే 'డబుల్ ఇంజన్'ప్రభుత్వం రావాలంటూ బీజేపీ ఇచ్చిన పిలుపును గౌరవించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకే విజయం కట్టబెట్టారు. చరిత్రాత్మక తీర్పు ఇచ్చారు. అంగ, కళింగ రాజ్యాలను ఇప్పటికే కైవసం చేసుకున్న కాషాయ పార్టీ ఎట్టకేలకు తన లక్ష్యాన్ని చేరుకుంది. తూర్పు భారతదేశంలోని వంగ రాజ్యాన్ని సైతం జయించింది. మొట్టమొదటిసారిగా బెంగాల్‌లో జయకేతనం ఎగురవేసింది. దీదీ కోటను బద్దలుకొట్టి బెంగాల్ టైగర్‌గా అవతరించింది. మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు 293 స్థానాల్లో సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టగా, ఏకంగా 206 స్థానాల్లో విజయఢంకా మోగించింది. మూడింట రెండొంతుల మెజార్టీ సాధించింది. స్పష్టమైన ఆధిక్యంతో ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతోంది.

టీఎంసీకి కోలుకోలేని నష్టం

ప్రాంతాలు, జనాభా స్థితిగతులకు అతీతంగా అన్నిచోట్లా ప్రభంజనం సృష్టించింది. తృణమూల్ కాంగ్రెస్ కంచుకోటల్లోకి సైతం బీజేపీ చొచ్చుకెళ్లింది. ప్రభుత్వ పాలన మాత్రమే కాకుండా బెంగాల్ రాజకీయ ముఖచిత్రంలో నిర్మాణాత్మక మార్పును ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో మరోసారి పరాజయం పాలయ్యారు. ఈసారి అసెంబ్లీ స్థానం మాత్రమే మారింది, ఫలితంలో ఎలాంటి మార్పు లేదు. 2021లో ఎన్నికల్లో నందిగ్రామ్‌లో ఓడిపోగా, ప్రస్తుతం భవానీపూర్‌లో చేదు అనుభవం చవిచూశారు. తృణమూల్ కాంగ్రెస్‌కు కోలుకోలేని నష్టం జరిగింది. ఆ పార్టీ 81 స్థానాలకే పరిమితమైంది. 100కుపైగాసీట్లను లూటీ చేశారంటూ బీజేపీపై మమతా బెనర్జీ మండిపడ్డారు. కాంగ్రెస్ కేవలం 2 సీట్లతో సరిపెట్టుకుంది. సీపీఎం 1, ఇతరులు మరో మూడు సీట్లు గెల్చుకున్నారు. ఒక నియోజకవర్గంలో ఈనెల 21న రీపోలింగ్ జరుగనుంది.

విజయపత్రంతో సువేందు అధికారి

54 ఏళ్ల తర్వాత డబుల్ ఇంజన్ సర్కార్

బెంగాల్ చరిత్రలో 1972 తర్వాత తొలిసారిగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీయే రాష్ట్రాన్ని పరిపాలించబోతోంది. 54 ఏళ్ల తర్వాత డబుల్ ఇంజన్ సర్కార్ రావడం గమనార్హం. బెంగాల్‌లో తమ పార్టీ విజయం పట్ల ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ప్రజా తీర్పును ప్రశంసించారు. రాష్ట్రంలో కమలం వికసించిందని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి బీజేపీ కృషి చేస్తుందని ప్రకటించారు. బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ ప్రచారానికి మోదీయే కేంద్రబిందువుగా నిలిచారు. మరోవైపు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా బూత్‌స్థాయి నెట్‌వర్క్, అభ్యర్థుల ఎంపిక, సామాజిక వర్గాలను సమన్వయం చేస్తూ ముఖ్య వ్యూహకర్తగా వ్యవహరించారు. బీజేపీ ఆధిక్యం ఉత్తర బెంగాల్ నుంచి జంగల్‌మహల్, దక్షిణ బెంగాల్ వరకు, సరిహద్దు జిల్లాల నుంచి పారిశ్రామిక ప్రాంతాల వరకూ విస్తరించింది. రాష్ట్రమంతటా ప్రభంజనం సృష్టించింది. నగరాలు, పట్టణాల్లోనే కాకుండా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లోనూ సత్తా చాటింది. 2021 నాటి ఎన్నికల్లో 38 శాతం ఓట్లు సాధించిన బీజేపీ ఈసారి 45 శాతానికిపైగా ఓట్లు చేజిక్కించుకుంది. తృణమూల్ కాంగ్రెస్ ఓట్ల శాతం 48 శాతం నుంచి 40.94 శాతానికి పడిపోయింది. బీజేపీకి ఉత్తర బెంగాల్‌లో గట్టి పట్టుంది. ప్రస్తుతం దక్షిణ ప్రాంతంలోనూ మంచి ఫలితాలు సాధించింది. రాజధాని కోల్‌కతా సహా హౌరా, హుగ్లీ జిల్లాల్లో మెజార్టీ సీట్లు సాధించింది. బ్రాత్య బసు, మానస్ రంజన్ భూనియా, శశి పంజా, చంద్రిమా భట్టాచార్య సహా 20 మంది మంత్రులు ఓటమిపాలయ్యారు. ఈ తీర్పు బీజేపీకి ఒక కీలక మలుపు. 1990వ దశకం వరకు బెంగాల్‌లో నామమాత్రంగా ఉన్న ఆ పార్టీ అధికార పీఠం అధిరోహించే స్థాయికి చేరింది. తన చిరకాల స్వప్నం నెరవేర్చుకుంది. కాంగ్రెస్, కమ్యూనిస్టు, తృణమూల్ కాంగ్రెస్ పార్టీల పాలనను చూసిన ప్రజలు ఇకపై బీజేపీ పాలనకు ప్రత్యక్ష సాక్షులు కాబోతున్నారు.

'దళపతి' దండయాత్ర

అతి పెద్ద పార్టీగా 'టీవీకే'.. అధికారానికి అడుగు దూరంలో

ఒంటరి పోరులో 107 స్థానాలలో విజయ కేతనం..

సాక్షి, చెన్నై:

అంచనాలకు ఏమాత్రం అందని విజయం..!
ఒంటరి పోరులో 'దళపతి' విజయ విహారం..!
పెరంబూర్, తిరుచిరాపల్లి (ట్రిచీ) ఈస్ట్ రెండు చోట్లా 'విజిల్'మోత!
చరిత్ర సృష్టించిన మరో ఎంజీఆర్‌గా విజయ్..
రెండేళ్లలోనే బలమైన రెండు ద్రవిడ పార్టీలను మట్టి కరిపించారు..
పోటీ చేసిన తొలి ఎన్నికల్లోనే గురి తప్పకుండా లక్ష్యాన్ని ఛేదించారు..
తమిళనాట సరికొత్త చరిత్ర సృష్టించారు..
అధికార పీఠానికి అడుగు దూరంలో నిలిచారు.

- చరిత్ర సృష్టించిన మరో ఎంజీఆర్‌గా దళపతి
- పార్టీ స్థాపించిన రెండేళ్లలోనే ప్రభంజనం... తొలి ఎన్నికల్లోనే అధికారం దిశగా అడుగులు
- పెరంబూర్, తిరుచిరాపల్లి (ట్రిచీ) ఈస్ట్.. రెండు చోట్లా భారీ ఆధిక్యంతో విజయ్ గెలుపు
- త్రిముఖ సమరంలో మట్టి కరిచిన ద్రవిడ పార్టీలు
- డీఎంకే కూటమికి 74 సీట్లు.. అన్నాడీఎంకేకు 53 స్థానాలు
- సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు దిశగా పరిణామాలు

తమిళనాడు శాసనసభ ఎన్నికల ఫలితాల్లో దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభంజనం సృష్టించింది. దశాబ్దాలుగా రాజకీయాలను శాసిస్తూ వచ్చిన ద్రవిడ పార్టీల కోటలను బద్దలు కొట్టి అతి పెద్ద పార్టీగా టీవీకే అవతరించింది. అధికార పీఠానికి మరొక్క అడుగు దూరంలో నిలిచింది. టీవీకే 107 స్థానాలలో విజయం వైపుగా దూసుకెళ్లి ద్రవిడ పార్టీల శకానికి ముగింపు పలికింది. రెండు చోట్లా గెలిచిన 'దళపతి'ప్రభుత్వ ఏర్పాటు ప్రయత్నాలలో నిమగ్నమయ్యారు. డీఎంకే అధికారాన్ని కోల్పోగా ఈ కూటమి 74 స్థానాలకు పరిమితమైంది. ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకే కూటమి 53 స్థానాలను దక్కించుకుంది. తమిళనాడు ఎన్నికలలో మొత్తం 4,023 మంది అభ్యర్థులు పోటీ చేయగా రికార్డు స్థాయిలో 85.15 శాతం ఓటింగ్ నమోదైంది. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ సర్వేలు డీఎంకే వైపు మొగ్గుచూపగా మరికొన్ని అన్నాడీఎంకేకు అనుకూలంగా వచ్చాయి. యాక్సిస్ మై ఇండియా మాత్రం అధికారం విజయ్‌దే అని స్పష్టం చేసింది. ఇందుకు అనుగుణంగా సోమవారం ఉదయం కౌంటింగ్ ఉత్కంఠగా సాగింది.

ఉత్కంఠ పోరులో..

తమిళనాడులోని 234 అసెంబ్లీ సీట్లకు ఉదయం కౌంటింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుంచి తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఉదయం 8 గంటలకు పోస్టల్ ఓట్ల లెక్కింపులో డీఎంకే తొలుత ఆధిపత్యాన్ని ప్రదర్శించినా క్రమంగా టీవీకే పుంజుకోవడ ం గమనార్హం. ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లు, వృద్ధులు, దివ్యాంగుల ఓట్లు టీవీకే ఖాతాలో పడ్డాయి. అనంతరం ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అతి స్వల్ప మెజారిటీతో డీఎంకే, టీవీకే, అన్నాడీఎంకే మధ్య హోరాహోరీ నెలకొంది. రెండు ద్రవిడ పార్టీ లను వెనక్కి నెట్టి ఈవీకే క్రమంగా ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మధ్యాహ్నం సమయానికి డీఎంకే మూడో స్థానంలో నిలవగా అన్నాడీఎంకే రెండో స్థానంలో ఉంది. అనంతరం 1,000 నుంచి 2 వేల ఓట్ల ఆధిక్యంతో టీవీకే, డీఎంకే మధ్య నువ్వా..నేనా అన్నట్లుగా కౌంటింగ్ ఫలితాలు వెలువడ్డాయి. వంద నియోజక వర్గాలు దాటిన తదుపరి టీవీకే తన ఆధిపత్యం చాటుకుంది. మధ్యాహ్నం సమయానికి పలు నియోజకవర్గాలలో తుది ఫలితం వెలువడాల్సి ఉండగా కొద్దిగా జాప్యమైంది. సాయంత్రం మదురై దక్షిణం నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి గోపీషన్ తొలుత విజయకేతనం ఎగుర వేశారు. అనంతరం అదే పార్టీకి చెందిన సీనియర్ నేత సెంగొట్టయన్ గోబి చెట్టి పాళయంలో విజయం సాధించారు. క్రమంగా టీవీకే అభ్యర్థుల విజయ పర్వం కొనసాగడం మొదలైంది. గెలిచిన వారిలో అత్యధిక శాతం మంది రెండు వేలు, ఐదు వేలు, పది వేల లోపు మెజారిటీకే పరిమితమయ్యారు.

బలాబలాలు ఇలా...

పార్టీ	గెలుపు
టీవీకే	107
డీఎంకే కూటమి	74
ఏఐడీఎంకే	53

అధికారానికి అడుగు దూరంలో..

తమిళనాడులో అధికార పగ్గాలు చేపట్టేందుకు 118 స్థానాలు అవసరం. ఇప్పటివరకు ద్రవిడ పార్టీలు సంపూర్ణ మెజారిటీతో సంకీర్ణానికి అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూ వచ్చాయి. తాజాగా టీవీకే సునామీ సృష్టించినా అధికారానికి స్వల్ప దూరంలో నిలిచింది. ఈ నేపథ్యంలో తమిళనాడులో తొలిసారిగా సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడేనా? అనే చర్చ సాగుతోంది. ఫలితాలలో టీవీకేకు నగర ఓటర్లు అండగా నిలిచారు. నగరాలలో 69 నియోజకవర్గాలు ఉండగా 60 స్థానాలను టీవీకే కైవసం చేసుకుంది. గ్రామీణ ప్రాంతాలలో 165 స్థానాలు ఉండగా, టీవీకే 47 స్థానాలలో ఆధిక్యం ప్రదర్శించడం విశేషం. ఇక, డీఎంకే, అన్నాడీఎంకే అభ్యర్థులు గెలుపొందిన చాలా చోట్ల టీవీకే అభ్యర్థులు రెండో స్థానంలో నిలిచారు. డీఎంకేకు కంచుకోటగా ఉన్న చెన్నైలో 16 నియోజకవర్గాలు ఉండగా కేవలం రెండు చోట్లే ఆ పార్టీ గెలిచింది. మిగిలినవన్నీ టీవీకే ఖాతాలో చేరాయి.

సంకీర్ణం దిశగా..

- విజయ్ అధికార పగ్గాలు చేపట్టేందుకు మరో పదికిపైగా స్థానాలు అవసరం అవుతున్న నేపథ్యంలో డీఎంకేతో సీట్ల పంచాయతీ వివాదాలను ఎదుర్కొన్న ఆ కూటమిలోని కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయన్న చర్చ ఊపందుకుంది. అదే సమయంలో అన్నాడీఎంకే కూటమిలోని పీఎంకే సైతం మద్దతుగా నిలిచే అవకాశాలు ఉండడంతో తమిళనాట ఈసారి సంకీర్ణ ప్రభుత్వం తథ్యంగా కనిపిస్తోంది. విజయ్ సైతం తన తొలి మహానాడులో సంకీర్ణ ప్రభుత్వానికి రెడీ అని స్పష్టంగా ప్రకటన చేయడం గమనార్హం.

డీఎంకే కూటమి గెలుపొందిన సీట్లు: 74

పార్టీ	సీట్లు	పార్టీ	సీట్లు
డీఎంకే	60	వీసీకే	2
కాంగ్రెస్	5	సీపీఐ	2
డీఎండీకే	1	సీపీఎం	2
		ఐయూఎంఎల్	2

అన్నా డీఎంకే కూటమి గెలుపొందిన సీట్లు: 53

పార్టీ	సీట్లు
ఏఐడీఎంకే	47
బీజేపీ	1
పీఎంకే	4
ఏఎంకే	1

ఎన్నికల ఫలితాల అనంతరం ఆనందంతో అభివాదం చేస్తున్న టీవీకే అధినేత విజయ్

- తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒకే విడతలో ఎన్నికలు జరిగాయి. డీఎంకే నేతృత్వంలోని కూటమిలో ఉన్న కాంగ్రెస్ 28 చోట్ల, దివంగత విజయకాంత్ సతీమణి ప్రేమలత విజయకాంత్ సారథ్యంలోని డీఎండీకే 10 చోట్ల, ఎంపీ తిరుమావళవన్ నేతృత్వంలోని వీసీకే 8 చోట్ల, సీపీఎం, సీపీఐ చెరో ఐదు చోట్ల, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ రెండు స్థానాల్లో పోటీ చేశాయి. 58 స్థానాలు పైన పేర్కొన్న మిత్రులకు పోగా మిగిలిన 176 స్థానాలలో డీఎంకే ఉదయ సూర్యుడి చిహ్నంతో అభ్యర్థులు పోటీ చేశారు. వీరిలో డీఎంకే అభ్యర్థులు 164 మంది బరిలో నిలవగా 12 మంది చిన్న పార్టీలకు చెందిన అభ్యర్థులున్నారు.
- అన్నాడీఎంకే నేతృత్వంలోని కూటమిలో ఉన్న బీజేపీ 27 చోట్ల, పీఎంకే 18 చోట్ల, ఏఎంఎంకే 11 చోట్ల, టీఎంసీ 5 చోట్ల, ఏజేకే 2 చోట్ల, టీఎంఎంకే, పురట్చి భారతం, పుదియ నిధి కట్చిలు తలా ఒకచోట పోటీ చేశాయి. ఇందులో టీఎంసీ బీజేపీ కమలం చిహ్నంతో పోటీ చేసింది. అన్నాడీఎంకే 168 చోట్ల బరిలో నిలిచింది.
- ఎన్నికలలో మార్పు నినాదంతో తొలిసారిగా, ఒంటరిగా బరిలో దిగిన సినీ నటుడు విజయ్ టీవీకే పార్టీ 233 స్థానాలలో పోటీ చేసింది. (సేలం ఎడప్పాడిలో పార్టీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైంది). మరో నటుడు సీమాన్ నేతృత్వంలోని నామ్ తమిళర్ కట్చి 234 స్థానాలలో పోటీ చేసింది. ఇందులో 50 శాతం మంది మహిళలకు పోటీ చేసే అవకాశం కల్పించారు.

విజయ్.. విన్నింగ్ షాట్

సాక్షి, అమరావతి: 2021 తమిళనాడు శాసనసభ ఎన్నికలు... పోలింగ్ రోజు విజయ్ చెన్నైలోని తన ఇంటి నుంచి సైకిల్ తొక్కుకుంటూ పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేసి వచ్చారు. రాజకీయాల్లోకి వస్తానని తొలిసారిగా సంకేతం ఇచ్చారు.. ఐదేళ్ల తర్వాత ఆయన రాజకీయ తొలి ఇన్నింగ్స్‌లోనే అధికార డీఎంకే ప్రభుత్వాన్ని తొక్కేస్తారని ఎవరూ ఊహించలేదు.. 50 ఏళ్లుగా బలంగా పాతుకుపోయిన డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీల కూకటి వేళ్లను పెకలిస్తారని దిగ్గజ విశ్లేషకులు కూడా అంచనా వేయలేదు.. అంచనాలను తలకిందులు చేస్తూ మొదటి ఇన్నింగ్స్‌లోనే విన్నింగ్ షాట్ కొట్టిన సరికొత్త రాజకీయ సూపర్‌స్టార్‌గా విజయ్ నిలిచారు.

తల్లిదండ్రులను కలసి ఆశీర్వాదం..

విజయ్ రాత్రి 7 గంటలకు చెన్నై అడయార్‌లోని నివాసంలో తల్లిదండ్రులను కలసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం నుంగంబాకంలోని కౌంటింగ్ కేంద్రం వద్దకు వెళ్లి ఎన్నికల ధృవీకరణ పత్రం తీసుకున్నారు. దారి పొడవునా నీరాజనం పలికిన అభిమానులకు విజయ్ అభివాదం చేశారు.

49 ఏళ్ల రికార్డు బద్దలు

ఎంజీఆర్ తర్వాత చరిత్ర సృష్టించిన విజయ్

తమిళనాడు: టీవీకే, డీఎంకే, ఏఐడీఎంకే పార్టీల పర్ఫార్మెన్స్ రిపోర్ట్

కావేరి డెల్టా

తమిళనాడులోని కావేరి నదీ తీరం వెంబడి అత్యంత సారవంతమైన వ్యవసాయ భూములున్న ప్రాంతాల్లోని సీట్లు ఇవి. ఈసారి ఎన్నికల్లో అధికార డీఎంకే ఇక్కడ మెజారిటీ సీట్లను గెలుచుకోగా టీవీకే సహా ఇతర పార్టీల్లో మిగిలిన సీట్లు గెలుచుకున్నాయి.



41 సీట్లు
టీవీకే 12
డీఎంకే 17
అన్నాడీఎంకే 6

ఉత్తర తమిళనాడు

తమిళనాడులోని ఉత్తరాది ప్రాంతంలో ఉన్న సీట్ల సంఖ్య ఇది. ఇక్కడున్న మొత్తం సీట్లలో దాదాపు సగం సీట్లను టీవీకే పార్టీ కైవసం చేసుకుంది. ఇక్కడ అన్నాడీఎంకే రెండో స్థానంలో నిలవగా అధికార డీఎంకే మూడో స్థానానికి పరిమితమైంది.



100 సీట్లు
టీవీకే 50
డీఎంకే 13
అన్నాడీఎంకే 29

దక్షిణ తమిళనాడు

తమిళనాడులోని దక్షిణాది ప్రాంతంలో ఉన్న మొత్తం సీట్లు ఇవి. డీఎంకే, టీవీకే ఇక్కడ హోరాహోరీగా తలపడినప్పటికీ తొలిసారి ఎన్నికల బరిలో నిలిచిన టీవీకే పార్టీయే ఎక్కువ సీట్లు గెలుచుకుంది. డీఎంకే సహా ఇతర పార్టీలు మిగతా చోట్ల గెలిచాయి.

51 సీట్లు
టీవీకే 24
డీఎంకే 19
అన్నాడీఎంకే 3

పశ్చిమ తమిళనాడు

తమిళనాడులోని పశ్చిమ ప్రాంతంలో ఉన్న సీట్ల సంఖ్య ఇది. మొత్తం సీట్లలో సగం సీట్లను టీవీకే గెలుచుకోగా డీఎంకే రెండో స్థానంతో సరిపెట్టుకుంది. అన్నాడీఎంకే సింగిల్ డిజిట్ సీట్లకే పరిమితమైంది.



42 సీట్లు
టీవీకే 21
డీఎంకే 11
అన్నాడీఎంకే 9

స్వింగ్ సీట్లు

39 తమిళనాడులో ఏ పార్టీకీ పట్టులేని సీట్లు ఇవి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా సీట్లలో గెలుపు మార్జిన్ 2 శాతంకన్నా తక్కువగా నమోదైంది. 2021 ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల ప్రజలు డీఎంకేకు అత్యధిక సీట్లతో పట్టం కట్టగా ఈసారి టీవీకే పార్టీ మెజారిటీ నియోజకవర్గాలను తన ఖాతాలో వేసుకుంది.

టీవీకే 16
డీఎంకే 9
అన్నాడీఎంకే 11

గౌండర్ల ప్రభావిత సీట్లు

35 పశ్చిమ తమిళనాడులోని కొంగునాడు ప్రాంతంలో గౌండర్ల సామాజికవర్గ ప్రజల ప్రాబల్యం ఎక్కువగా ఉండే నియోజకవర్గాలు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే ఇక్కడ మెజారిటీ సీట్లు గెలుచుకోగా ఈసారి మాత్రం టీవీకే పార్టీ అత్యధిక సీట్లను గెలుచుకుంది.

టీవీకే 21
డీఎంకే 7
అన్నాడీఎంకే 6

జోసెఫ్ విజయ్ చంద్రశేఖర్. నటుడు, తమిళగ వెట్రి కళగం(టీవీకే) చీఫ్, దళపతి విజయ్ పూర్తి పేరు. తమిళ రాజకీయాల్లో కొత్త చరిత్రను నెలకొల్పారు. దాదాపు ఐదు దశాబ్దాలుగా రాష్ట్రంలో డీఎంకే, అన్నాడీఎంకేల మధ్యే అధికారం చేతులు మారుతూ వస్తోంది. మూడో శక్తిగా ఎదిగేందుకు యత్నించిన ఎందరో సినీ దిగ్గజాలకు ఆశించిన స్థాయిలో విజయం దక్కలేదు. 1970ల తర్వాత ఎంజీ రామచంద్రన్ సాధించిన అద్భుతమైన విజయాన్ని మళ్లీ ఎవరూ పునరావృతం చేయలేకపోయారు. ఇప్పుడు విజయ్ ఆ పాత రికార్డులను చెరిపివేసి, కొత్త ప్రత్యామ్నాయంగా ఎదిగారు.

నాడు.. నేడు

నాటి ఎంజీ రామచంద్రన్‌కు, నేటి విజయ్‌కు కలిసొచ్చిన పరిస్థితులు వేరుగా ఉన్నాయి. ఎంజీఆర్ సినిమాలతో ప్రజాదరణ పొంది డీఎంకే నుంచి బయటకు వచ్చారు. పార్టీని ఏర్పాటు చేసిన ఆయనకు సొంత చరిష్మా, ప్రకటించిన సంక్షేమ పథకాలు అదనపు ఆకర్షణగా నిలిచాయి. అలా తిరుగులేని మెజారిటీ అధికారాన్ని దక్కించుకుని చరిత్ర సృష్టించారు. 1977లో సీఎం పదవిని చేపట్టిన ఆయన 1987లో మరణించే వరకు దశాబ్ద కాలంపాటు కొనసాగారు. తనపై ప్రజలకున్న అభిమానాన్ని ఒక పటిష్టమైన రాజకీయ భావోద్వేగంగా మార్చుకున్నారు. వ్యక్తిత్వం, రాజకీయం ఎలా కలిసి ఉండాలో ఆచరించి చూపారు.

నేడు విజయ్‌కి అనుకూలించిన అంశాలు వేరేగా ఉన్నాయి. యువతలో ఆందోళనలు, ప్రస్తుత పాలనపై ప్రజల్లో ఉన్న విసుగు, స్వచ్ఛమైన రాజకీయ మార్పు కావాలనే బలమైన ఆకాంక్ష.. వీటినే విజయ్ తనవాణిగా మార్చుకున్నారు. తాజాగా ఎన్నికల్లో విజయం సాధించారు. గత 49 ఏళ్లలో ఏ సినీ నటుడు సాధించని అద్భుతాన్ని సుసాధ్యం చేశారు.

1977లో ఎంజీ రామచంద్రన్ తమిళనాడు రాజకీయాలను తిరగరాసిన తర్వాత, ఒక నటుడు నేరుగా ముఖ్యమంత్రి కావడం ఇదే మొదటిసారి. ఎంజీఆర్ తర్వాత సినీ గ్లామర్‌తో సెయింట్ జార్జి కోటలోని తమిళనాడు అసెంబ్లీలోకి అడుగుపెట్టనున్నారు.

జయలలిత ప్రస్థానం వేరు

ఎంజీఆర్ తర్వాత ఎందరో నటులు భారీ అభిమాన గణంతో ఇలాంటి ప్రయత్నమే చేసినప్పటికీ ఆయన రికార్డును అధిగమించలేకపోయారు. జయలలిత కూడా గొప్ప సినీ నటి అయినప్పటికీ, సొంతంగా పార్టీని స్థాపించి అధికారంలోకి రాలేదు. ఆమె ఎంజీఆర్ నెలకొల్పిన అన్నాడీఎంకేను వారసత్వంగా పొంది, దానిని పటిష్టం చేసి అధీనంలోకి తెచ్చుకోవడం ద్వారానే ముఖ్యమంత్రి అయ్యారు.

అట్టడుగు స్థాయి నుంచి నిర్మాణం

కేవలం రెండేళ్ల క్రితం స్థాపించిన విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) 100 సీట్లకు పైగా గెలుచుకుంది. దీని వెనుక ముందుచూపు, పక్కా ప్రణాళిక, తీవ్రమైన కృషి ఉన్నాయి. విజయ్ తన అభిమాన సంఘాలను 2009 నుంచే ఒక క్రమబద్ధమైన వ్యవస్థగా మార్చడం మొదలుపెట్టారు. మక్కల్ ఇయక్కం (వీఎంఐ) పేరుతో సంఘాలన్నిటినీ ఒకే వేదికపైకి తెచ్చారు. మొదట్లో కేవలం సేవ, సంక్షేమ కార్యక్రమాలకే పరిమితమై పనిచేసినప్పటికీ, క్రమంగా వరదలు వంటి ప్రకృతి విపత్తుల వేళ ప్రజలకు సాయం అందించడం, పేద విద్యార్థులకు ఆసరాగా నిలవడం, స్థానిక సమస్యలపై స్పందించడం వంటి వాటి ద్వారా పోలింగ్ బూత్ స్థాయిలో జనానికి చేరువైంది. 2011లో ఏఐఏడీఎంకే నేతృత్వంలోని కూటమికి బహిరంగంగా మద్దతు తెలపడం ద్వారా విజయ్ మొదటిసారి తన రాజకీయ ఆకాంక్షను చాటారు. నటుడికి ఉన్న ఆకర్షణ ఓట్లుగా మారుతాయా లేదా అనేందుకు ఇదొక తొలి పరీక్ష అయ్యింది.

సినిమాల నుంచి సిద్ధాంతాల దాకా

2010– 2020 మధ్య కాలంలో విజయ్ ప్రసంగాలను పరిశీలిస్తే రాజకీయ కోణం కన్పిస్తుంది. 2019లో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ఆయన చేసిన విమర్శలు, సినిమాకు మించిన అంశాలపై కూడా స్పందించేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారని నిరూపించాయి. ఆడియో లాంచ్‌లు, అభిమానుల సమావేశాలు, సేవా కార్యక్రమాల ద్వారా పరీక్షల ఒత్తిడి, నిరుద్యోగం, అవినీతి, పాలన వంటి అంశాలను ఆయన తరచూ ప్రస్తావించేవారు. ఇవి యువతను, నగరవాసులను ఎక్కువగా ఆకట్టుకున్నాయి.

స్థానిక ఎన్నికల్లోనూ సత్తా

పార్టీని అధికారికంగా ప్రకటించకముందే విజయ్ తన వీఎంఐ సత్తా ఏపాటిదో నిరూపించుకున్నారు. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 'విజయ్ మక్కల్ ఇయక్కం' అభ్యర్థులు పోటీ చేసిన మెజారిటీ స్థానాల్లో విజయం సాధించారు. కేవలం జనాన్ని కూడగట్టడమే కాకుండా, తనకున్న పాపులారిటీని ఓట్లుగా మార్చగల శక్తి ఈ వ్యవస్థకు ఉందని ఆ ఎన్నికలు రుజువు చేశాయి.

- సాక్షి, నేషనల్ డెస్క్

చెన్నైలోని లయోలా కాలేజీ కౌంటింగ్ కేంద్రం వద్ద తిరుచ్చి (తూర్పు) నియోజకవర్గం గెలుపు ధ్రువీకరణ పత్రంతో విజయ్

టీవీకే ఆవిర్భావం

చివరికి 2024 ఫిబ్రవరిలో విజయ్ తమిళగ వెట్రి కళగం '(టీవీకే) పార్టీని అత్యంత స్పష్టమైన ప్రణాళికతో ప్రారంభించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలలో టీవీకే ఒంటరిగానే పోటీ చేస్తుందని, ఎటువంటి ముందస్తు పొత్తులు ఉండవని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా సాగుతున్న డీఎంకే-ఏడీఎంకేల ఏకచ్ఛత్రాధిపత్యానికి గండి కొట్టి స్వచ్ఛమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తామని స్పష్టం చేశారు. సుమారు 70 చిత్రాలతో తన మూడు దశాబ్దాల సినీ ప్రస్థానానికి ముగింపు పలుకుతున్నట్లు కూడా ప్రకటించారు.

సోషల్ మీడియా ద్వారానే ప్రచారం

గత రెండేళ్లుగా టీవీకే తన అభిమాన సంఘాలను ఒక క్రమబద్ధమైన పార్టీగా మార్చింది. జిల్లా కమిటీలు, నియోజకవర్గ విభాగాలు, బూత్ స్థాయి బృందాలను ఏర్పాటు చేసింది. విద్య, ఉపాధి, అవినీతి నిర్మూలన, జవాబుదారీతనంపై దృష్టి సారించింది. విజయ్ ఒక ఆవేశపూరిత వక్తగా కాకుండా, ప్రజల సమస్యలను వినే నాయకుడిగా తనను తాను మలుచుకున్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలతో మమేకమవుతూ, పక్కా ప్రణాళికతో బహిరంగ సభలు నిర్వహించారు. మీడియా సమావేశాలు, ఇంటర్వ్యూల వంటివేమీ లేకుండానే తనదైన శైలిలో ప్రచారం సాగించారు. 2025లో కరూర్‌లో టీవీకే నిర్వహించిన బహిరంగ సభ తొక్కిసలాటకు దారితీసింది. పదుల సంఖ్యలో ప్రజలు చనిపోయారు. విజయ్‌కు రాజకీయ నాయకుడిగా ఇది మొదటి పరీక్షగా నిలిచింది. ఆయన ఎంతో సంయమనంతో వ్యవహరించారు.

తమిళనాట పెనుమార్పు

2026 ఎన్నికల ఫలితాలతో తమిళనాడు రాజకీయాల ఒరవడిని విజయ్ ఒక్కసారిగా మార్చేశారు. టీవీకే రాకతో తమిళనాడులో దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకే-అన్నాడీఎంకే ద్వంద్వ పోరు ఇప్పుడు ముక్కోణపు పోటీగా మారింది. ఎంజీఆర్ హయాం తర్వాత తమిళనాడులో ఇంతటి బలమైన ముక్కోణపు పోటీ మళ్లీ ఇప్పుడే కనిపిస్తోంది. ఇంతకాలం పెద్ద పార్టీల నీడలో ఉన్న చిన్న పార్టీలు ఇప్పుడు విజయ్ రూపంలో మూడో ప్రత్యామ్నాయాన్ని చూస్తున్నాయి.

సీఎం స్టాలిన్ ఓటమి

గట్టెక్కిన ఉదయనిధి

స్టాలిన్‌ను ఓడించిన వీఎస్ బాబు

సాక్షి, చెన్నై: డీఎంకే చీఫ్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. తమిళ రాజకీయాల్లో డీఎంకే వారసుడిగా 2021లో అధికార పగ్గాలు చేపట్టిన స్టాలిన్‌కు కొళత్తూరు ఓటర్లు పెద్ద షాకే ఇచ్చారు. టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 8,795 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. బాబుకు 82,997 ఓట్లు పోలవగా, స్టాలిన్‌కు 74,202 ఓట్లు పడ్డాయని ఎన్నికల కమిషన్ తెలిపింది. స్టాలిన్ కుమారుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి 7,140 ఓట్ల మెజారిటీతో గెలిచారు. చెపాక్–తిరువల్లికెనిలో సమీప ప్రత్యర్థి, టీవీకేకి చెందిన డి.సెల్వంపై ఆయన విజయం సాధించారు. డీఎంకేకు కంచుకోట అయిన ఈ నియోజకవర్గానికి గతంలో ఉదయనిధి తాత, మాజీ సీఎం కరుణానిధి ప్రాతినిథ్యం వహించారు.

రికార్డు ఓట్లతో పళనిస్వామి గెలుపు

అన్నాడీఎంకే చీఫ్ కె.పళనిస్వామి ఘన విజయం సాధించారు. ఎడప్పాడి నియోజకవర్గం నుంచి సమీప ప్రత్యర్థి, స్వతంత్ర అభ్యర్థి కె.ప్రేమ్ కుమార్‌పై 98,110 ఓట్ల తేడాతో గెలుపొందారు. పళనిస్వామికి 1,48,933 ఓట్లు పడ్డాయి.

నెగ్గిన పన్నీర్ సెల్వం

మరో మాజీ సీఎం పన్నీర్ సెల్వం డీఎంకే టికెట్‌పై బోడి నాయకనూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. రాష్ట్ర సీఎంగా, డిప్యూటీ సీఎంగా వ్యవహరించిన ఈయన అన్నాడీఎంకేలో పళనిస్వామితో విభేదాలతో బయటకు వచ్చారు.

రెండు చోట్లా విజయ్ గెలుపు

మిత్రుడు, కారు డ్రైవర్ తనయుడు కూడా

సాక్షి, చెన్నై: టీవీకే విజయ్ ఒంటరి సమరం ముందు డీఎంకే, అన్నాడీఎంకే కంచుకోటలైన నియోజకవర్గాలన్నీ బద్దలయ్యాయి. విజయ్ పోటీ చేసిన చెన్నై పెరంబూరు, తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాల్లో గెలిచారు. పెరంబూర్‌లో డీఎంకే అభ్యర్థి ఆర్‌డీ శేఖర్‌పై 53,715 ఓట్ల తేడాతో విజయ్ గెలిచారు. అదేవిధంగా, తిరుచిరాపల్లి(తూర్పు)నియోజకవర్గంలో 27, 416 ఓట్ల మెజారిటీతో గెలుపు బావుటా ఎగురవేశారు.అలాగే, విజయ్ కారు డ్రైవర్ కుమారుడు శబరినాథన్ విరుగంబాక్కం నుంచి, విజయ్ మిత్రుడు శ్రీనాథ్ తూత్తుకుడి నుంచి గెలిచారు. టీవీకే ప్రధాన కార్యదర్శి భుస్సీ ఆనంద్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆధవ్ అర్జున, కోశాధికారి పి. వెంకటరమణన్ గెలిచారు.

ద్రవిడ అధికార శకానికి ముగింపు

సాక్షి, చెన్నై: డీఎంకే, అన్నాడీఎంకే ద్రవిడ పార్టీల ఐదు దశాబ్ధాల పాలనా శకానికి టీవీకే ముగింపు పలికింది. తమిళనాడులో 1962లో ద్రవిడ పార్టీగా డీఎంకే ఎన్నికలకు వెళ్లగా 50 స్థానాలతో ప్రతిపక్షంలో కూర్చుంది. 1967 ఎన్నికల్లో అన్నాదురై నేతృత్వంలో డీఎంకే తొలిసారిగా అధికార పగ్గాలు చేపట్టింది. ఆయన మరణం తర్వాత 1969లో కరుణానిధి డీఎంకే అధ్యక్షపగ్గాలతో పాటు తమిళనాడు సీఎం కుర్చీని కైవసం చేసుకున్నారు. ఈ క్రమంలో సినీ నటుడు ఎంజీఆర్, కరుణానిధి మధ్య నెలకొన్న వివాదంతో అన్నాడీఎంకే ఆవిర్భవించింది. 1977 ఎన్నికల్లో తొలిసారిగా ఎంజీఆర్ నేతృత్వంలోని అన్నాడీఎంకే అధికారాన్ని దక్కించుకుంది. మరణించే వరకు ఎంజీఆర్ సీఎంగా కొనసాగారు. తర్వాతి పరిణామాలతో 1989లో వచ్చిన ఎన్నికల్లో డీఎంకే అధికారంలోకి వచ్చింది. అప్పటి నుంచి రెండు పార్టీల ప్రభుత్వాలు వరుసగా మారుతూ వచ్చాయి. 1991లో అన్నాడీఎంకే, 1996లో డీఎంకే, 2001లో అన్నాడీఎంకే, 2006లో డీఎంకే అధికారం చేపట్టాయి. 2011 ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన దివంగత సీఎం జయలలిత తన రాజకీయ గురువు ఎంజీఆర్ రికార్డును తిరగరాస్తూ 2016లో మళ్లీ గెలిచారు. ఆమె మరణం తదుపరి పరిణామాలతో 2021 ఎన్నికల్లో డీఎంకే గద్దె నెక్కింది. డీఎంకే దివంగత అధినేత కరుణానిధి వారసుడైన స్టాలిన్ సీఎంగా పగ్గాలు చేపట్టారు. ఇలా డీఎంకే, అన్నాడీఎంకే అంటూ అధికారం సాగుతూ వచ్చిన సమయంలో తమిళనాడులో మూడోశక్తిగా అవతరించిన విజయ్ రూపంలో ద్రవిడ పార్టీల అధికార శకానికి ముగింపు పలికినట్లయింది.

చెన్నైలోని టీవీకే చీఫ్ విజయ్ నివాసంలో విజిల్ ఊదుతున్న కుటుంబసభ్యులు

విజయ్ ఇంట్లో విజిల్ సందడి

- ఇది చరిత్రాత్మక విజయమన్న విజయ్ తండ్రి చంద్రశేఖర్
- తండ్రిగా తనకు చాలా సంతోషంగా ఉందంటూ భావోద్వేగం
- విజయ్ ఇంటికి నటి త్రిష

సాక్షి, చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తమిళగ వెట్రి కజగం (టీవీకే) దూసుకుపోతున్న నేపథ్యంలో విజయ్ తండ్రి చంద్రశేఖర్, తల్లి శోభతోపాటు ఇతర కుటుంబ సభ్యులు ఇంట్లో విజిల్ ఊదుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ఇంట్లో సందడి చేస్తూ చక్కర్లు కొట్టారు. చంద్రశేఖర్ తన ఆనందాన్ని మీడియాతో పంచుకున్నారు. ఇది చారిత్రక విజయమంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. 'ఒక తండ్రిగా నాకు చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. ఇంతకంటే ఇంకేం కావాలి?'అని చంద్రశేఖర్ పేర్కొన్నారు. విజయ్ రాష్ట్ర ప్రజల ఆశయాలు నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నారని చెప్పారు. 'తాను ముఖ్యమంత్రి కావాలని విజయ్ రెండేళ్ల క్రితమే నాతో చెప్పాడు. దానికి తగ్గట్టుగానే క్షేత్రస్థాయిలో ఎంతో కష్టపడ్డాడు. నాకంటే నా భార్య (శోభ) చాలా సంతోషంగా ఉంది'అని తెలిపారు. విజయ్ ఎప్పుడూ అచంచలమైన విశ్వాసంతో ఉండేవాడని, విజయమే మనది అనే నినాదమే అతని తారక మంత్రంగా ఉండేదని గుర్తుచేసుకున్నారు. విజయ్‌ను తమిళనాడు ప్రజలు తమ కుటుంబంలో ఒకరిగా చూస్తున్నారని,. ఎన్నో వ్యతిరేకతలు, పరీక్షలను ఎదుర్కొని విజయ్ ఈ స్థాయికి చేరుకున్నాడని కొనియాడారు. 'ఇది సాధారణ విజయం కాదు. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా, ఒంటరిగా పోటీ చేసి ఇంతటి విజయాన్ని అందుకోవడం నిజంగా చాలా గొప్ప విషయం'అని పేర్కొన్నారు.

20 ఏళ్ల ప్రణాళిక..

తన కొడుకు రాజకీయ ప్రయాణంపై చంద్రశేఖర్ హర్షం వ్యక్తంచేశారు. విజయ్ సినిమా నుంచి ప్రజాజీవితంలోకి రావడంపై స్పందిస్తూ.. ఇదేదో అనుకోకుండా తీసుకున్న నిర్ణయం కాదని స్పష్టంచేశారు. దీని వెనుక 20 ఏళ్ల ప్రణాళిక ఉందని చెప్పారు. రాష్ట్రానికి సంబంధించి విజయ్‌కు కొన్ని పెద్దపెద్ద కలలున్నాయన్నారు. తాను టీవీకే సభ్యుడిగా విజయ్‌ను తన నాయకుడిగా భావిస్తానని అంటూనే.. ఒక తండ్రిగా తన పాత్రకు, పార్టీ వ్యూహాత్మక కార్యకలాపాలకు మధ్య తేడాను స్పష్టంగా పాటించారు. కాగా, విజయ్ నీలాంకరై నివాసానికి నటి త్రిష చేరుకోవడం రాజకీయంగా చర్చకు దారి తీసింది. తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని త్రిషా నేరుగా విజయ్ ఇంటికి వెళ్లడం గమనార్హం.

స్టాలిన్‌కు షాక్!

చెన్నై: తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ 2026 ఎన్నికల్లో ఒక అరుదైన ఘనతను సాధించాలనుకున్నారు. ద్రవిడ దిగ్గజం, తన తండ్రి కరుణానిధి తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో సాధించలేకపోయిన విజయాన్ని, డీఎంకేను వరుసగా రెండోసారి అధికారంలోకి తీసుకు రావడాన్ని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజల తీర్పు మాత్రం వేరుగా ఉంది. ఎన్నికల పోరులో ఆయన పార్టీ వెనుకబడింది. మొన్నమొన్ననే వచ్చిన టీవీకే చేతిలో ఓటమి పాలైంది. డీఎంకే అగ్రనేత అయిన స్టాలిన్ తన దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో మొదటిసారిగా పరాజయం పాలయ్యారు.

1953లో జన్మించిన ఎంకే స్టాలిన్, దేశంలో ఎమర్జెన్సీ సమయంలో అంతర్గత భద్రతా చట్టం మిసా కింద జైలు జీవితం అనుభవించారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో దశాబ్దాలపాటు కీలకంగా పనిచేశారు. ఆయన సారథ్యంలోనే డీఎంకే యువజన విభాగం రాజకీయ శక్తిగా అవతరించింది. స్టాలిన్ 1989లో మొదటిసారిగా చెన్నైలోని థౌజెండ్ లైట్స్ నియోజకవర్గం నుంచి గెలిచి, అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. అదే నియోజకవర్గం నుంచి 1996, 2001, 2006 ఎన్నికల్లోనూ గెలిచారు. 1996–2002 కాలంలో చెన్నై మేయర్‌గాను ఉన్నారు. 2011లో కొలత్తూర్ సీటును గెల్చుకున్నారు. అనంతరం 2016లోనూ ఇక్కడ భారీ మెజారిటీతో విజయం సాధించారు. 2021లో మరోసారి ఇక్కడ పోటీకి దిగిన స్టాలిన్‌కు 75 వేల మెజారిటీ దక్కింది. ఆ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని కూటమి ఘన విజయం సాధించి, పదేళ్ల తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. స్టాలిన్ మొత్తమ్మీద రెండు నియోజకవర్గాల నుంచి ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018లో కరుణానిధి చనిపోయాక, పార్టీ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటికీ అదే పోస్టులో కొనసాగుతున్నారు. డీఎంకే సారథ్యంలో స్టాలిన్ ఏర్పాటు చేసిన సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయెన్స్‌లో కాంగ్రెస్ సహా పలు పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. ఈ కూటమి 2019 పార్లమెంట్ ఎన్నికల నుంచి ప్రతి ఎన్నికల్లోనూ విజయాలు సాధిస్తోంది. 2026లో మాత్రం సీన్ మారింది. బీజేపీ వ్యతిరేక వైఖరిని తీసుకున్న స్టాలిన్ పలు సందర్భాల్లో కేంద్రంతో ముఖాముఖి తలపడ్డారు. రాష్ట్ర గవర్నర్‌గా ఆర్‌ఎన్ రవి కొనసాగిన సమయంలో తరచూ ఘర్షణలు తలెత్తాయి. నీట్, నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ, హిందీని బలవంతంగా రుద్దడంపై కేంద్రం తీరును స్టాలిన్ తప్పుబట్టారు. తమిళనాడు సీఎంగా ఆయన మహిళలకు నెలకు రూ.వెయ్యి చొప్పున ఆర్థిక సాయం, ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చారు.

ఇది ప్రజలిచ్చిన తీర్పు: స్టాలిన్

చెన్నై: అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంపై డీఎంకే చీఫ్, సీఎం ఎంకే స్టాలిన్ స్పందించారు. 'ఇది ప్రజలిచ్చిన తీర్పు. తీర్పును శిరసావహిస్తున్నా. ప్రజల కోసం ఆత్మ ప్రబోధానుసారం పనిచేశా. ఇప్పటిదాకా అధికారంలో ఉండగా పనిచేసిన విధంగానే, ప్రతిపక్షంగా ఉన్నప్పటికీ డీఎంకే ప్రజల కోసం పాటుపడుతుంది'అని ప్రకటించారు. 'అన్ని వర్గాల ప్రజల పట్ల నిజాయతీతో వ్యవహరించా. నా అంతరాత్మకు అనుగుణంగా నడుచుకున్నా. శక్తికి మించి పనిచేశాను'అని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

ప్రజల తీర్పును శిరసావహిస్తాం

ఉదయనిధి స్టాలిన్ ప్రకటన

సాక్షి, చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో డీఎంకే కూటమి ఓటమిని ఆ పార్టీ యువజన నేత, డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ అంగీకరించారు. ప్రజలిచ్చిన తీర్పును తాము గౌరవిస్తున్నామని, కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి తమ శుభాకాంక్షలు తెలుపుతున్నామని ఆయన ప్రకటించారు. గెలుపు ధ్రువీకరణ పత్రం అందుకున్న అనంతరం ఉదయనిధి స్టాలిన్ మీడియా ఎదుట ఉద్వేగంతో మాట్లాడారు. 'తమిళనాడు ప్రజలిచ్చిన తీర్పును మేం తలవంచి ఆమోదిస్తున్నాం. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. రాష్ట్రంలో కొత్తగా బాధ్యతలు చేపట్టబోయే ప్రభుత్వానికి కూడా అభినందనలు'అని పేర్కొన్నారు. డీఎంకే గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ కార్యకర్తలకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు అంటూ, తనను నమ్మి మళ్లీ గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణ పడి ఉంటానని, కష్టపడి పనిచేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డీఎంకేకు ఎదురుదెబ్బ తగిలి, తన తండ్రి, సీఎం స్టాలిన్ ఓటమి పాలైనా, ఉదయనిధి స్టాలిన్ సొంత నియోజకవర్గం చేపాక్కం– ట్రిప్లికేన్‌లో విజయం సాధించి పట్టు నిలుపుకున్నారు. ఇక్కడ కూడా టీవీకే ఆయనకు గట్టి పోటీ ఇచ్చింది.

పంచ తంత్రం

పుదుచ్చేరి ఎన్డీఏదే

పుదుచ్చేరి: పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల్లో అధికార ఎన్డీఏ కూటమి మరోసారి విజయకేతనం ఎగరేసింది. 30 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించింది. ఆలిండియా ఎన్.రంగస్వామి కాంగ్రెస్(ఏఐఎన్ఆర్సీ) పార్టీ చీఫ్, ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి సారథ్యంలోని ఎన్డీఏ కూటమి మెజారిటీ మార్కును దాటి అధికారాన్ని మరో ఐదేళ్లకు పదిలపర్చుకుంది. ఏఐఎన్ఆర్సీ పార్టీ 12 చోట్ల, డీఎంకే ఐదు చోట్ల, బీజేపీ నాలుగుచోట్ల గెలిచాయి. కాంగ్రెస్ పార్టీ, అన్నాడీఎంకే, లక్ష్య జననాయక కట్చి(ఎల్జేకే), నేయం మక్కం కళగం పార్టీలు అత్యల్పంగా తలో స్థానంలో గెలిచాయి. మూడు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు నెగ్గారు. గెలిచిన సీట్లపరంగా చూస్తే ఏఐఎన్ఆర్సీ తొలిస్థానంలో, డీఎంకే రెండో స్థానంలో, బీజేపీ మూడోస్థానంలో నిలిచాయి. తట్టచావడిలో ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి సమీప అభ్యర్థి అయిన మాజీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి వి.వైథిలింగంపై విజయం సాధించారు. రంగస్వామికి గట్టి పోటీ ఇస్తారనుకున్న వైథిలింగం ఎన్నికల్లో ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. స్వతంత్ర అభ్యర్థి కంటే ఆయన తక్కువ ఓట్లు సాధించి నాలుగో స్థానానికి పరిమితమయ్యారు. వి.వైథిలింగంకు కేవలం 2,990 ఓట్లు పడ్డాయి. ఇక్కడ సీఎం రంగస్వామికి 4,441 ఓట్ల మెజార్టీ వచ్చింది. మంగళం స్థానంలోనూ సీఎం రంగస్వామి గెలిచారు. ఇక్కడ డీఎంకే అభ్యర్థి ఎస్ఎస్ రంగన్‌పై 7,050 ఓట్ల మెజార్టీతో రంగస్వామి జయకేతనం ఎగరేశారు. తమిళనాడులో ప్రభంజనం సృష్టించిన హీరో విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీ పుదుచ్చేరిలోనూ సీట్ల అరంగేట్రం చేసింది. ఇక్కడ టీవీకే రెండు చోట్ల గెలిచింది. యానాంలో కాంగ్రెస్ యువ నేత గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌పై ఏఐఎన్ఆర్సీ నేత, మాజీ పర్యాటక మంత్రి మల్లాడి కృష్ణారావు 4,568 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇక్కడ స్వతంత్ర అభ్యర్థి తిరుకోటి ఆదిమూర్తికి కేవలం 4 ఓట్లు పడ్డాయి.

కేరళ ప్రజలకు థాంక్యూ

న్యూఢిల్లీ/తిరువనంతపురం: కేరళలో భారీ విజయం సాధించిన కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమికి ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)కు అనుకూలంగా తీర్పు ఇచ్చిన కేరళ ప్రజలకు రాహుల్ ధన్యవాదాలు తెలిపారు. తీవ్రంగా పోరాడి, గొప్పగా ప్రచారం నిర్వహించిన యూడీఎఫ్ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. 'నిర్ణయాత్మకమైన తీర్పు ఇచ్చిన నా కేరళ సోదర సోదరీమణులకు ధన్యవాదాలు. కష్టపడి ప్రచారం నిర్వహించిన ప్రతి యూడీఎఫ్ నాయకుడికి, కార్యకర్తకు అభినందనలు. కేరళలో ప్రతిభ, సామర్థ్యం ఉంది. ఇప్పుడు ఈ రెండింటినీ సద్వినియోగం చేసుకుని దార్శనికతతో నడిపే యూడీఎఫ్ ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చింది. నా కేరళ కుటుంబాన్ని ఎప్పుడెప్పుడు కలుస్తానా అని ఎదురుచూస్తున్నా'అని ఎక్స్ వేదికగా రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

దిద్దుబాటు చర్యలు: సీపీఎం

తిరువనంతపురం: ప్రజల తీర్పును తాము గౌరవిస్తామని, ఫలితాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ అన్నారు. ఎల్డీఎఫ్ కూటమికి ఓటు వేసిన ప్రజలకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కేరళలో ఎల్డీఎఫ్ కూటమి ఓటమి నేపథ్యంలో సోమవారం ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. లోపాలను సరిదిద్దుకుని, పార్టీని, కూటమిని ముందుకు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. ఈ ఓటమిని ఒక పాఠంగా తీసుకుని, పార్టీ సంస్థాగత బలహీనతలను సరిదిద్దే దిశగా చర్యలు ఉంటాయని గోవిందన్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ఎన్నికల్లో ఓట్లుగా ఎందుకు మారలేదో పరిశీలిస్తామన్నారు.

21 మంది మంత్రుల్లో 13 మంది ఓటమి

తిరువనంతపురం: కేరళ రాజకీయ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వ వ్యతిరేకత వెల్లువెత్తింది. పినరయి విజయన్ మంత్రివర్గం కుప్పకూలింది. 21 మంది సభ్యుల ఎల్డీఎఫ్ మంత్రివర్గంలో 13 మంది సభ్యులు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. వీరంతా మంత్రివర్గంలోని ప్రముఖులు, విజయన్‌కు విధేయులుగా ఉన్నవారే కావడం గమనార్హం. ముఖ్యమంత్రి విజయన్, ఆయన అల్లుడు పీఏ మహమ్మద్ రియాజ్ సహా కేవలం ఏడుగురు మంత్రులు మాత్రమే గెలిచారు. మైనారిటీ ఓట్లు భారీగా ఏకీకృతం కావడం, పినరయి వ్యతిరేక సెంటిమెంట్ బాగా పనిచేసింది. వామపక్షాల బలమైన కంచుకోటలు కూడా కుప్పకూలాయి. ముఖ్యమంత్రికి నమ్మకమైన నాయకులందరూ ఓడిపోయారు. పినరయి శైలితో ఇబ్బందిపడి, ఆయన మార్గానికి భిన్నంగా నడుచుకున్న కొద్దిమంది మంత్రులు మాత్రమే ప్రజల మద్దతును నిలుపుకోగలిగారు. విజయం సాధించారు.

అస్సాంలో బీజేపీ హ్యాట్రిక్

హిమంత సారథ్యంలో మరోసారి అధికారం కైవసం చేసుకున్న కమలనాథులు

జలుక్‌బారీలో వరుసగా ఆరోసారి గెలిచిన సీఎం హిమంత ● కాంగ్రెస్‌కు ఘోరపరాభవం

గువాహటిలో విజయోత్సవాలు జరుపుకుంటున్న బీజేపీ శ్రేణులు

గువాహటి: రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్న కమలదళానికి అస్సాం ఓటర్లు మరోసారి పట్టంకట్టారు. దశాబ్దకాలంగా సవ్యంగా పరిపాలన సాగిస్తున్న బీజేపీయే మరోసారి తమను పరిపాలించాలని అస్సాం ఓటర్లు ఖాయం చేసుకున్నారు. సోమవారం అస్సాం శాసనసభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని తన అధికారాన్ని పదిలపర్చుకుంది. అస్సాంలో బీజేపీకి ఇది హ్యాట్రిక్ విజయం. కాంగ్రెస్‌ను వీడి కమలతీర్థం పుచ్చుకున్న నాటి నుంచి అహర్నిశలు పార్టీ కోసం, ప్రజల కోసం పాటుపడుతున్న బీజేపీ రాష్ట్ర దిగ్గజనేత హిమంత బిశ్వ శర్మకు అస్సామీలు మరోసారి జైకొట్టారు. అస్సాం అసెంబ్లీలోని 126 స్థానాలకు ఏప్రిల్ 9వ తేదీన ఒకే దఫాలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ 82 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 19 స్థానాలతో సరిపెట్టుకుంది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి పార్టీ అయిన బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్(బీపీఎఫ్) 10 చోట్ల గెల్చింది. అసోం గణ పరిషద్ 10 చోట్ల విజయం సాధించింది. ఏఐయూడీఎఫ్, రాయ్‌జోర్ దళ్ పార్టీలు చెరో రెండు స్థానాల్లో గెలిచాయి. తృణమూల్ కాంగ్రెస్ ఒకే ఒక్క నియోజకవర్గంలో నెగ్గింది. మహిళా మంత్రి అజంతా నియోగ్ మొదలు పిజూశ్ హజారికా, రనోజ్ పెగూ దాకా హిమంత కేబినెట్ మంత్రుల్లో చాలా మంది గెలిచారు. జలుక్‌బారీ నియోజకవర్గంలో కాంగ్రెస్ మహిళా అభ్యర్థి బిదిషా నియోగ్ కంటే ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వేల ఓట్లు అధికంగా సాధించి గెలుపుబావుటా రెపరెపలాడించారు. జలుక్‌బారీ నుంచి హిమంత వరసగా ఆరోసారి విజయం సాధించడం విశేషం. పాతికేళ్లుగా జలుక్‌బారీ నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న హిమంత 2001లో ఇక్కడ తొలివిజయం రుచిచూశారు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు కాంగ్రెస్‌కు బై చెప్పి కమలదళంలో చేరిన కాంగ్రెస్ సీనియర్ మాజీ మంత్రి ప్రద్యూత్ బోర్దోలాయ్ సైతం దిస్పూర్ నియోజకవర్గంలో విజయకేతనం ఎగరేశారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి మీరా బోర్‌ఠాకూర్ గోస్వామి కంటే ప్రద్యూత్ 49,667 ఓట్లు ఎక్కువ సాధించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్రనేత గౌరవ్ గొగోయ్ జోర్హాట్ స్థానంలో ఓటమి చవిచూశారు. బీజేపీ అభ్యర్థి హితేంద్రనాథ్ గోస్వామి చేతిలో గొగోయ్ ఓడిపోయారు. జాగిరోడ్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పీయూష్ హజారికా సమీప కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బుబుల్ దాస్‌పై ఏకంగా 93,584 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. జాగిరోడ్‌లో హజారికాకు ఇది వరసగా నాలుగోవిజయం. ఎన్డీఏ కూటమి పార్టీ అసోం గణ పరిషద్ అధ్యక్షుడు అతుల్ బోరా సోమవారం బోకాఖాట్‌లో రాయ్‌జోర్ దళ్ అభ్యర్థి హరిప్రసాద్ సైకియాపై 60,537 ఓట్ల మెజార్టీతో గెలిచారు. బిన్నాఖండీలో అస్సాం జాతీయ పరిషద్ అభ్యర్థి రీజౌల్ కరీం చౌదరి కంటే ఆలిండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్(ఏఐయూడీఎఫ్) నేత మొహమ్మద్ బద్రుద్దీన్ అజ్మల్ 35 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

సంబరాల్లో మునిగిన శ్రేణులు

పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించిందన్న వార్త తెల్సి రాష్ట్రంలో బీజేపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గువాహటిలో అస్సాం బీజేపీ రాష్ట్ర కార్యాలయం(వాజ్‌పేయీభవన్) వద్ద పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, మద్దతుదారులు చేరుకుని సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. బీజేపీ కార్యాలయం బయట వైష్ణవభక్తి ఉద్యమ కళాకారులు నగర సంకీర్తన చేశారు. కార్యకర్తలు హిమంతకు అనుకూలంగా నినాదాలుచేశారు. భారత్‌మాతాకీ జై అని నినదించారు. పార్టీ ఘనవిజయంపై అస్సాం బీజేపీ అధ్యక్షుడు దిలీప్ సైకియా సంతోషం వ్యక్తంచేశారు. ఐదేళ్ల క్రితం పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను బీజేపీ ప్రభుత్వం నెరవేర్చిన కారణంగానే ఓటర్లు మళ్లీ తమకే అధికారం కట్టబెట్టారు. రాష్ట్రంలో 55 ఏళ్ల కాంగ్రెస్ అరాచక పాలనను మా పదేళ్ల అద్భుత పాలనతో పోల్చుకుని చివరకు మావైపే ఓటర్లు నిలబడ్డారు''అని సైకియా విశ్లేషించారు. ''ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి హిమంత ప్రజలకు అనుకూలంగా చేపట్టిన పథకాలతో ఈ విజయం సాధ్యమైంది. ఈ గెలుపు ముమ్మాటికీ ప్రజలదే. ఆనందంతో కన్నీళ్లు వస్తున్నాయి. ఇవి నిజమైన ఆనందభాష్పాలు''అని బీజేపీ అధికార ప్రతినిధి మిటానాథ్ బోరా ఏడుస్తూ చెప్పారు.

అస్సాంలో 'మామ' మాయాజాలం

- మూడు కీలక పార్టీలను ఒంటిచేత్తో ఓడించిన హిమంత బిశ్వ శర్మ
- గొగోయ్ త్రయాన్ని చిత్తుచేసిన బ్రాహ్మణ నాయకుడు
- జాతీయవాదిగా ఉంటూనే రాష్ట్ర సమస్యల్ని తీరుస్తూ ఓటర్ల మనసుల్ని మళ్లీ గెల్చుకున్న ముఖ్యమంత్రి



గువాహటిలో జరిగిన బీజేపీ గెలుపు సంబురాల్లో సీఎం హిమంత బిశ్వ శర్మ

అస్సాంలో బ్రాహ్మణనేతను ఎలాగైనా ఓడించాల్సిందేనన్న ఏకైక నినాదంతో ఎన్నికల బరిలో దిగిన మూడు కీలక పార్టీలు చతికిలపడ్డాయి. కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్(జీ), రాయ్‌జోర్ దళ్ నేత అఖిల్ గొగోయ్(జీ), అస్సాం జాతీయ పరిషద్ నేత లురిన్‌జ్యోతి గొగోయ్(జీ) ఇలా అహోం వర్గానికి చెందిన మూడు పార్టీల (జీ) అగ్రనేతల ఎన్నికల వ్యూహాలను బీజేపీ నాయకుడు హిమంత బిశ్వశర్మ మరోసారి పటాపంచలు చేశారు.

ఎగువ అస్సాంలో భారీగా పెరిగిన మద్దతు

అహోం వర్గీయులు ఎక్కువగా నివసించే ఎగువ అస్సాంలో కాంగ్రెస్ హవా కొనసాగేది. ఆ సంస్కృతికి ఈసారీ హిమంత చరమగీతంపాడారు. ఎగువ అస్సాంను హిమంత అభివృద్ధి పథంలో పరుగులుపెట్టించాడు. రాష్ట్రంలో కేంద్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉండటం హిమంతకు బాగా కలిసొచ్చింది. ఎన్నో ప్రాజెక్టులను రాష్ట్రానికి ముఖ్యంగా ఎగువ అస్సాంలో అమలుపరిచి అభివృద్ధిఫలాలు స్థానికులకు అందేలాచేశారు. గువాహటి–దిబ్రూగఢ్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంతో ఈ మార్గంలో ప్రయాణసమయంలో భారీగా తగ్గింది. పలు జాతీయరహదారుల ప్రాజెక్టులు, నాలుగు లేన్ల రోడ్లు, వంతెనలు పూర్తిచేశారు. దీంతో పొరుగున ఉన్న అరుణాచల్ ప్రదేశ్‌తో అనుసంధానం పెరిగింది. అత్యవసర సమయాల్లో యుద్ధవిమానాలు దిగడానికి వీలుగా ల్యాండింగ్ స్ట్రిప్ నిర్మించారు.

దిబ్రూగఢ్‌లో సర్వతోముఖాభివృద్ధికి కృషి..

రాష్ట్రంలో రెండో రాజధానిలా దిబ్రూగఢ్ నగరాన్ని హిమంత తీర్చిదిద్దారు. ఇక్కడే నూతనంగా శాసన సభ భవనం, ఎమ్మెల్యే క్వార్టర్స్ నిర్మించారు. దీంతో కేవలం ఒక్క నగరంలో పరిపాలన కేంద్రీకృతం కాకుండా వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని హిమంత విజయవంతంగా అమలుచేశారు. హిమంత మార్గదర్శకంలో డిస్పూర్, దిబ్రూగఢ్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువయ్యాయి. దిబ్రూగఢ్ విశ్వవిద్యాలయం కోసం అత్యధిక నిధులు వెచ్చించారు. అస్సాం వైద్యకళాశాలను విస్తరించారు. మరో రెండేళ్లలో ఊహించనంత అభివృద్ధిచేసి చూపుతానని హిమంత గతంలోనే చేసిన ప్రకటన ఎన్నికల ఫలితాలపై బాగా ప్రభావం చూపింది.

అందరూ మెచ్చిన మామ

మేనమామతో ఉండే ఆత్మీయానుబంధం అందరికీ చిరపరిచితమే. అంతే మమకారం ప్రజలపై హిమంత చూపారు. అందుకే అస్సాంలో ఆయనను అందరూ మామా అని ఆప్యాయంగా పిల్చుకుంటారు. నేనూ మీలో ఒకడిని, మనందరం ఒకే కుటుంబం అనేభావనను హిమంత విజయవంతంగా ప్రజల మనసుల్లో నాటారు. అందుకే ఎంతో మంది నేరుగా హిమంతకు తమ కష్టసుఖాలను చెప్పుకునేవారు. వాటిని తీరుస్తూ హిమంత ఓటర్లకు మరింత చేరువయ్యారు.

మౌలికసదుపాయాల కల్పనపై ప్రధానంగా దృష్టి

రాష్ట్రంలో మౌలికసదుపాయాల కల్పనకు హిమంత అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. బ్రహ్మపుత్ర నదీ సొరంగం, కజిరంగా ఎలివేటెడ్ కారిడార్, సెమీకండక్టర్ ప్లాంట్ స్థాపన కోసం ఏకంగా 300 కోట్ల డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడం వంటివి హిమంత గెలుపునకు దోహదంచేశాయి. బీజేపీ–ఆర్ఎస్ఎస్ మూలాలున్న నేతకావడంతో పక్కా వ్యూహరచన, అమలులో బిశ్వశర్మది రాటుదేలారు. గతంలో కాంగ్రెస్‌లో పనిచేసి అనుభవం, ఆ పార్టీలోని లోటుపాట్లపైనా హిమంతకు బాగా పట్టుంది.

3జీలను మించిన మామ

అహోం వర్గీయులను అక్కున చేర్చుకునేందుకు కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్(జీ), రాయ్‌జోర్ దళ్ నేత అఖిల్ గొగోయ్(జీ), అస్సాం జాతీయ పరిషద్ నాయకుడు లురిన్‌జ్యోతి గొగోయ్(జీ) చేసిన ప్రయత్నాలను హిమంత వమ్ముచేశారు. బంగ్లాదేశీ చొరబాటుదారులతో యావత్ అస్సాంకు ముప్పువాటిల్లుతోందని హిమంత ఎన్నికల్లో చెప్పారు. మియా ముస్లిం వర్గీయులపై హిమంత తీసుకునే చర్యలను ఓటర్లు సమర్థించే పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్రంలోని హిందువులను ఏకతాటి మీదకు తీసుకురావడంలో సఫలమయ్యారు. చొరబాటుదారులు స్థానికుల నుంచి భూములు లాక్కుంటున్నారన్న వాదనను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. తన ప్రభుత్వంలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఓటర్లు నమ్మేలాచేశారు. ముస్లిం మియాలు స్థానిక గిరిజనులను పెళ్లాడి వాళ్ల గిరిజనభూములను లాక్కుంటున్నారని బీజేపీ నేతలు చేసిన ఆరోపణలకు ఈ ముగ్గురు గొగోయ్‌ల పార్టీల నుంచి దీటైన పరిష్కార స్పందన కరువైంది. అయోధ్య రామాలయం, ఉమ్మడి పౌరస్మృతి, పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్‌ల నుంచి చొరబాట్ల అంశాలపై మాట్లాడుతూ జాతీయవాదిగా పేరు తెచ్చుకున్నారు.

\- సాక్షి, నేషనల్ డెస్క్

కేరళలో యూడీఎఫ్

- పదేళ్ల తర్వాత అధికారపీఠాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ కూటమి
- సెంచరీ కొట్టేసి 102 సీట్లు దక్కించుకున్న యూడీఎఫ్ కూటమి
- 35 సీట్లకు పరిమితమై అధికారం కోల్పోయిన ఎల్డీఎఫ్
- మూడు స్థానాల్లో కమలవికాసం
- సీఎం పదవికి పినరయి విజయన్ రాజీనామా
- సీఎం రేసులో ముందంజలో సతీశన్

తిరువనంతపురంలో వీడీ సతీశన్‌కు స్వీటు తినిపిస్తున్న కేసీ వేణుగోపాల్

తిరువనంతపురం: దశాబ్దకాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్(యూడీఎఫ్) కేరళలో అధికారపీఠాన్ని కైవసంచేసుకుంది. రాష్ట్ర శాసనసభలో మొత్తం 140 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో యూడీఎఫ్ కూటమి ఏకంగా 102 స్థానాల్లో ఘన విజయం సాధించింది. కేరళలో గెలిచి కాంగ్రెస్ దక్షిణాదిన మూడో రాష్ట్రంలో అధికారపగ్గాలు చేపట్టబోతోంది. ఇప్పటికే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కొలువుతీరిన విషయం తెల్సిందే. కేరళలో వరుసగా రెండు పర్యాయాలు గెలిచిన వామపక్ష పార్టీల సారథ్యంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్(ఎల్డీఎఫ్) కూటమి ఈసారి అధికారానికి ఆమడదూరంలో ఆగిపోయింది. శబరిమల ఆలయ వివాదం మొదలు ముఖ్యమంత్రి కుటుంబసభ్యుల అవినీతి, ప్రభుత్వవ్యతిరేకత దాకా ఎన్నో అంశాలు అధికారకూటమి పుట్టిముంచాయి. దీంతో ఎల్డీఎఫ్ కూటమి కేవలం 35 చోట్ల గెలిచింది. కొన్ని జిల్లాల్లో ఎల్డీఎఫ్ పార్టీల అభ్యర్థులు ఒక్కరు కూడా గెలవలేదు. ప్రభుత్వ వ్యతిరేకత అనూహ్యంగా పెరిగిపోవడంతో ఆ ధాటికి ఐదేళ్లు మంత్రిపదవులు వెలగబెట్టిన వీణా జార్జ్, ఆర్ బిందు, కేబీ గణేష్, వీఎన్ వాసనన్‌సహా 13 మంది నేతలు సోమవారంనాటి ఫలితాల్లో ఓటమిని చవిచూడకతప్పలేదు. 21 మంది కేబినెట్ మంత్రుల్లో ముఖ్యమంత్రి విజయన్, పీఏ మొహమ్మద్ రియాస్, కె.రాజన్, జీఆర్ అనిల్, కేఎన్ బాలగోపాల్, పీ.ప్రసాద్, సాజి చెరియాన్ మాత్రం గెలిచారు. ముఖ్యమంత్రి పినరయి విజయన్ ధర్మదం స్థానంలో విజయం సాధించారు. సీపీఐ(ఎం) పార్టీలో అత్యధిక మంది అభ్యర్థులు ఓడిపోయారు. ముఖ్యంగా కేరళ కాంగ్రెస్(ఎం) పార్టీ అభ్యర్థులు ఒక్కరు కూడా గెలవలేదు. ఎల్డీఎఫ్ కన్వీనర్ టీపీ రామకృష్ణన్ సైతం తన సిట్టింగ్ స్థానం పెరాంబ్రలో ఓడిపోయారు. కేరళలో ఓటమితో వామపక్ష పార్టీలు తొలిసారిగా 50 ఏళ్ల తర్వాత దేశంలో మరే రాష్ట్రంలోనూ అధికారంలో లేకుండా పోయాయి. ద్విముఖ పోరుగా తయారైన కేరళలో హిందూత్వ బీజేపీ తొలిసారిగా మూడుచోట్ల విజయం సాధించి పార్టీ విస్తరణకు ఉపక్రమించింది. తిరువనంతపురం కార్పొరేషన్ పరిధిలోని నిమోమ్, కళాకూట్టం నియోజకవర్గాలతోపాటు కొల్లం జిల్లాలోని ఛథనూర్‌లలో బీజేపీ అభ్యర్థులు విజయబావుటా ఎగరేశారు. కేరళ శాసనసభలో విపక్ష నేత, కాంగ్రెస్ అభ్యర్థి వీడీ సతీశన్ పరవూర్ నియోజకవర్గంలో సీపీఐ నేత ఈటీ టైసన్ మాస్టర్‌పై 20,600 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. తొలి 17 రౌండ్లలో వెనుకబడిన సతీశన్ తర్వాత పుంజుకుని జయకేతనం ఎగరేశారు. 2001 నుంచి వరసబెట్టి ఇక్కడి నుంచే సతీశన్ గెలుస్తున్నారు. ఈయనకు ఇది ఐదో విజయం. ఈసారి ఎన్నికల్లో అన్ని పార్టీల నుంచి 11 మంది మహిళా అభ్యర్థులు గెలుపొందారు. ముఖ్యమంత్రి రేసులో కాంగ్రెస్ అగ్రనేత సతీశన్ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది.

మెరుగుపడ్డ ఓట్ల శాతం

ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ సాధించిన ఓట్ల శాతం బాగా మెరుగుపడింది. పోలైన ఓట్లలో కాంగ్రెస్ 28.79 శాతం ఓట్లను సాధించింది. తర్వాత సీపీఐ(ఎం) 21.77 శాతం ఓట్లను సాధించింది. తర్వాత కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమిలోని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐయూఎంఎల్) 11.01 శాతం ఓట్లు సాధించింది. అయితే స్థానిక ఎన్నికల్లో 15 శాతం ఓట్లను సాధించిన బీజేపీ తాజా ఫలితాల్లో కేవలం 11.42 శాతం ఓట్లతో సరిపెట్టుకుంది. సీపీఐ 6.64 శాతం ఓట్లు సాధించింది. సోమవారం ఓట్ల లెక్కింపు తర్వాత కూటమి ఓడిపోయిన వార్త తెలియగానే ముఖ్యమంత్రి పదవికి సీపీఎం అగ్రనేత పినరయి విజయన్ రాజీనామాచేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు అందజేశారు. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని విజయన్‌కు గవర్నర్ సూచించారు.

ముగిసిన విజయన్ శకం

తిరువనంతపురం: కేరళ రాజకీయ చరిత్రలో 2026 మే 4 తేదీ చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఎందుకంటే సీపీఎం నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కూటమి ఓటమి చవిచూడగా.. రాష్ట్రంలో అత్యంత ప్రభావవంతమైన నాయకుల్లో ఒకరైన పినరయి విజయన్ కూడా ఒక మలుపుగా నిలుస్తుంది. వరుసగా 16 ఏళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన సీపీఎం కూటమికి, అలాగే, వరుసగా రెండు దఫాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన విజయన్‌కు ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది. 81 ఏళ్ల విజయన్, ఒక సామాన్య కార్మిక వర్గ నేపథ్యం నుంచి కేరళకు నాయకత్వం వహించే స్థాయికి ఎదిగారు. సంవత్సరాలు గడిచేకొద్దీ, ఆయన తిరుగులేని అధికార కేంద్రంగా ఎదిగారు. గత దశాబ్ద కాలంగా పార్టీని, ప్రభుత్వాన్ని తిరుగులేకుండా నడిపించారు. ఆయన నేతృత్వంలో సీపీఎం కూడా తన పాత నాయకత్వ పద్ధతి నుంచి క్రమంగా వైదొలుగుతూ సామాజిక మార్పును సంతరించుకుంది. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పేరుగాంచిన విజయన్.. సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా తన సుదీర్ఘ పదవీకాలంలో కఠినమైన నిర్వాహకుడిగా పేరు సంపాదించారు. 2026లో, విజయన్ వరుసగా మూడోసారి అధికారం చేపట్టాలనే అరుదైన ప్రయత్నంలో, వామపక్షాలకు నాయకత్వం వహించి మరోసారి అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లారు. కానీ ఈసారి పరిస్థితి తారుమారైంది. ఆయన సొంత జిల్లా అయిన కన్నూర్‌లోని తమ సంప్రదాయ కంచుకోటతో సహా పలుచోట్ల సీపీఎం నేతృత్వంలోని కూటమి పట్టు కోల్పోయింది.

ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని...

'దృఢమైన పరిపాలనా పట్టుకలిగిన కఠినమైన కమ్యూనిస్ట్'గా వర్ణించబడే విజయన్.. రాజకీయ సంప్రదాయాలను బద్దలు కొడుతూ, 16 ఏళ్ల పాటు పార్టీకి, వరుసగా రెండు పర్యాయాలు రాష్ట్రానికి నాయకత్వం వహించి ఎన్నో ఒడిదుడుకులను తట్టుకున్నారు.

చేనేత కార్మికుడిగా...

విజయన్ 1944లో కన్నూర్ జిల్లాలోని పినరయిలో ముండయిల్ కోరన్, కళ్యాణి దంపతులకు జన్మించారు. థలస్సేరిలోని బ్రెన్నెన్ కాలేజీలో బీఏ (ఎకనామిక్స్) చదువుతున్న సమయంలో కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్‌కు కన్నూర్ జిల్లా కార్యదర్శిగా చేశారు. పాఠశాల విద్య పూర్తయ్యాక ఉన్నత విద్యకు వెళ్లేముందు ఏడాది పాటు చేనేత కార్మికుడిగా పనిచేశారు. తర్వాత కేరళ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగారు. 1968వ సంవత్సరంలో 24 ఏళ్ల వయసులో విజయన్ సీపీఎం కన్నూర్ జిల్లా కమిటీ సభ్యుడిగా చేరారు. రెండేళ్ల తర్వాత కూత్తుపరంబ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి 26 ఏళ్ల వయసులో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1996 నుండి 1998 వరకు కేరళ విద్యుత్ శాఖ మంత్రిగా కొంతకాలం పనిచేశారు. అయితే, జల విద్యుత్ ప్రాజెక్టుల ఆధునీకరణ కోసం ఒక కెనడా కంపెనీకి కాంట్రాక్టులు అప్పగించడానికి సంబంధించిన ఎస్ఎన్సీ–లావలిన్ కేసు ఆరోపణలు చాలా సంవత్సరాలు ఆయనను వెంటాడాయి, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన సమయంలో విజయన్‌కు, ఆయన ప్రత్యర్థి వీఎస్ అచ్యుతానందన్ మధ్య అంతర్గత వివాదాలు చోటుచేసుకున్నాయి. దీంతో 2007లో పార్టీ పొలిటికల్ బ్యూరో నుంచి సైతం కొంతకాలం ఇద్దరినీ సస్పెండ్ చేశారు. బంగారం స్మగ్లింగ్ కేసు, డాలర్ స్మగ్లింగ్ కేసు, స్ప్రింక్లర్ ఒప్పందం, తన మాజీ ముఖ్య కార్యదర్శి ఎం.శివశంకర్‌పై వచ్చిన ఆరోపణలతో సహా పలు వివాదాలు ఆయన చుట్టూ ముసురుకున్నాయి.

లెఫ్ట్.. కళ తప్పింది!

న్యూఢిల్లీ: కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(సీపీఐ). ఒకప్పుడు కీలకమైన, బలమైన పార్టీ. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1951–52లో జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించిన ప్రతిపక్షం. ఆ తర్వాత పశ్చిమ బెంగాల్‌కు 23 ఏళ్ల పాటు సీఎంగా పనిచేసిన సీపీఎం నేత జ్యోతిబసుకు యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో 1996లో ప్రధాన మంత్రి పదవిని చేపట్టే అవకాశం సైతం వచ్చింది. అయితే, పార్టీ పొలిట్‌బ్యూరో అందుకు వ్యతిరేకత తెలపడంతో ఆయన వెనక్కి తగ్గారు. ఆ తర్వాత ఈ నిర్ణయాన్ని చారిత్రక తప్పిదంగా ఆ పార్టీయే ఒప్పుకుంది. తిరిగి 2008లో, మన్మోహన్ సింగ్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వానికి 60 మంది సభ్యులున్న వామపక్ష కూటమి మద్దతు ఉపసంహరించుకుంది. భారత్– అమెరికా అణు ఒప్పందమే ఇందుకు కారణం. అప్పట్లో వామపక్షాలు కేరళ, పశ్చిమబెంగాల్, త్రిపురల్లో అధికారంలో ఉన్నాయి. ఆ తర్వాత కేవలం 20 ఏళ్ల కాలంలోనే దేశంలో కమ్యూనిస్టుల ప్రాభవం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే స్థితికి చేరుకుంది. ఓటర్లు వామపక్ష భావనను వీడి క్రమక్రమంగా దూరంగా వెళ్లిపోతుండటమే ఇందుకు ప్రధాన కారణం. కేరళలో పినరయి విజయన్ సారథ్యంలోని లెఫ్ట్ డెమోక్రాటిక్ ఫ్రంట్(ఎల్డీఎఫ్) ఓటమి కమ్యూనిస్టులకు తాజాగా పెద్ద దెబ్బ. దీంతో, 1970 తర్వాత దేశంలో కమ్యూనిస్టులు మొదటి సారిగా అధికారం కోల్పోవడం గమనార్హం.

చారిత్రక విజయం..

దేశ రాజకీయ చరిత్రలో వామపక్షాలది విశిష్టమైన స్థానం. 1951–52లో దేశంలో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల్లో, లోక్‌సభలోని ప్రతిపక్ష పార్టీలన్నింటిలోనూ అత్యధిక స్థానాలను గెలుచుకున్నది కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) మాత్రమే. కేవలం ఐదేళ్ల తర్వాత, 1957లో కేరళ ఎన్నికల్లో విజయం సాధించి, ప్రపంచంలోనే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన మొట్టమొదటి కమ్యూనిస్ట్ ప్రభుత్వంగా నిలిచి వామపక్షాలు చరిత్ర సృష్టించాయి.

కంచు కోటలు బెంగాల్, త్రిపుర

1977లో పశ్చిమ బెంగాల్‌లో సీపీఎం అధికారాన్ని దక్కించుకుంది. దేశంలో ఏదైనా ఒక రాష్ట్రంలో ఒకే పార్టీ సుదీర్ఘకాలం పాటు పాలించిన రికార్డు సృష్టించింది. ఆ పార్టీ నేత జ్యోతిబసు ముఖ్యమంత్రిగా 23 ఏళ్లపాటు కొనసాగారు. ఆ తర్వాత 2000లో బుద్ధదేవ్ భట్టాచార్య బాధ్యతలు చేపట్టారు. మరో 11 ఏళ్ల పాటు అక్కడ వామపక్షాల పాలన సాగింది. కేరళలో అధికారం మారుతూ వచ్చినప్పటికీ, త్రిపురలో మాత్రం వామపక్షాలు సుస్థిర విజయాన్ని అందుకున్నాయి. 1993లో త్రిపురలో 60 స్థానాలకు గాను 44 స్థానాలను గెలుచుకుని క్లీన్ స్వీప్ చేశాయి. దశరథ్ దేబ్ 1998 వరకు, ఆపై మాణిక్ సర్కార్ వరుసగా 20 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగారు.

క్షీణత..ఆపై పతనం:

వామపక్షాల క్షీణత ముందుగానే మొదలైనప్పటికీ, 2011లో అది పతనం దిశగా సాగింది. నందిగ్రామ్, సింగూర్ భూసేకరణ నిరసనలతోపాటు మార్పు నినాదంతో ముందుకు వచ్చిన మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ప్రజలను తనవైపు తిప్పుకోవడంలో విజయం సాధించింది. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో 2006లో వామపక్ష కూటమికి 235 సీట్లుండేవి. టీఎంసీ దెబ్బకు వామపక్ష కూటమి బలం 62 స్థానాలకు పడిపోయింది. ఆ తర్వాత త్రిపురలో కూడా కమ్యూనిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం దేశ రాజకీయాల్లో కీలక పరిణామం. అప్పట్లో దేశవ్యాప్తంగా వచ్చిన కాషాయ అనుకూల పవనాల తాకిడికి వామపక్షాల కంచుకోట త్రిపుర కూడా కూలిపోయింది. అసెంబ్లీలోని 60 స్థానాల్లో బీజేపీ 36 గెలుచుకోగా, కమ్యూనిస్టుల బలం 50 నుంచి కేవలం 16కి పడిపోయింది.

ఆ ఒక్కటీ పోయింది

ఆ తర్వాత కాలంలో వామపక్షాలకు ఊరటగా నిలిచింది కేరళ మాత్రమే. 2016లో పినరయి విజయన్ ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన లెఫ్ట్ ఫ్రంట్, 2021లో కూడా మళ్లీ గెలిచి కేరళలో ఐదేళ్లకోసారి ప్రభుత్వం మారుతుందనే ఆనవాయితీని తిరగరాసింది. అయితే, తాజా ఎన్నికల్లో వామపక్షాలు దక్షిణాది రాష్ట్రాన్ని కూడా కోల్పోయాయి. మొత్తం 140 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ మెజారిటీ సీట్లను గెల్చుకుంది.

\- సాక్షి, నేషనల్ డెస్క్



ఘనంగా గంగమ్మ కల్యాణం

పిడుగురాళ్ల: పట్టణంలోని గంగమ్మ తల్లి దేవస్థానంలో సోమవారం వైభవంగా కల్యాణం నిర్వహించారు. వేద పండితులు అగ్నిహోమం నిర్వహించారు.



సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 525.30 అడుగులకు చేరింది. ఎస్ఎల్బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది.

నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్‌యార్డులో సోమవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.3500, గరిష్ట ధర రూ.6400, మోడల్ ధర రూ.5500 వరకు పలికింది.

న్యూస్‌రీల్

ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి

పట్నంబజారు: గుంటూరు జిల్లా వ్యాప్తంగా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు విడివిడిగా సిబ్బందితో కలిసి కళాశాలలు, పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. మొత్తం 108 వాహనాలు తనిఖీలు చేశారు. వీటిలో పలు వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా ఉండటం గమనించారు. వాటిని పరిష్కరించాలని వారిని సూచించారు. లేకుంటే జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ఈనెల 10వ తేదీలోగా ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు పొందాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుంటూరు, తెనాలి, మంగళగిరి, బుడంపాడు, చుట్టుగుంట సెంటర్, ప్రత్తిపాడు పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

టెన్త్ తప్పిన విద్యార్థులకు ప్రత్యేక రెమిడీయల్ శిక్షణ

- జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీమ్ బాషా

గుంటూరు ఎడ్యుకేషన్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో తప్పిన విద్యార్థులకు ప్రత్యేక రెమిడీయల్ శిక్షణతో నూరు శాతం ఉత్తీర్ణులయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీమ్ బాషా పేర్కొన్నారు. పాత బస్టాండ్ సెంటర్‌లోని జిల్లా పరీక్షా భవన్‌లో సోమవారం జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన పరీక్ష ఫలితాల్లో గుంటూరు జిల్లాలో 11 శాతమే ఫెయిల్ అయ్యారని, సమష్టి కృషితో వారందరినీ ఉత్తీర్ణులుగా తీర్చిదిద్ది, నూరు శాతం సాధించిన జిల్లాగా అగ్రస్థానంలో నిలుపవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మినిమం స్టడీమెటీరియల్‌తో కూడిన 20 రోజుల ప్రణాళికను ఇచ్చిందని, దానిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులందరినీ తరగతులకు హాజరయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సమావేశంలో గుంటూరు ఉప విద్యాశాఖాధికారి జి.యేసురత్నం, తెనాలి ఉప విద్యాశాఖాధికారి శాంతకుమారి, డీసీఈబీ కార్యదర్శి ఏ.తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

జలధార పనులు త్వరగా ప్రారంభించాలి

- జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

గుంటూరు వెస్ట్: జలధార–జలహారతి పనులు త్వరగా ప్రారంభం కావాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో జలధార, పీజీఆర్ఎస్, రీ సర్వే, ఉపాధి హామీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ జలధార–జలహారతి పనులు మంజూరైనప్పటికీ, పనులు ప్రారంభించడంలో జాప్యం జరుగుతున్నట్లు ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నాయన్నారు. పనులు త్వరగా ప్రారంభం చేయడమే కాకుండా వాటిని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలపై 48 గంటలలో చర్యలు చేపట్టాలని అన్నారు. జన గణన వేగవంతం చేయాలని, సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కారం చేసుకుంటూ చేయాలని సూచించారు. పట్టాదారు పాసు పుస్తకాలను బుధవారం నాటికి పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

దివ్యాంగులకు ఉపకరణాలను జేసీ అశుతోష్ శ్రీవాస్తవ సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ కార్యాలయంలో పంపిణీ చేశారు. నలుగురు దివ్యాంగులకు ఒక్కొక్కటి రూ.15 వేలు విలువ గల పరికరాలను అందించారు. ఉపకరణాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్య అభ్యసనానికి కృషి చేయాలని జేసీ కోరారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జ్యోతిబసు, జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు ఎస్.వెంకటరవణప్ప పాల్గొన్నారు.

పునర్విభజన చిచ్చు!

- తమను పట్టించుకోవడం లేదంటూ జనసేన నేతల అసంతృప్తి
- నామినేటెడ్ పదవుల్లోనూ చిన్నచూపు
- క్యాడర్‌తో సమావేశం నిర్వహించిన పశ్చిమ జన సైనికులు
- పోలీసుల తీరుపై అసహనం
- అవినీతి అధికారులపై ప్రెస్‌మీట్ పెట్టాకే నల్లపాడు సీఐకి స్థానచలనం

డివిజన్ల పునర్విభజనలో టీడీపీ నేతల ప్రతిపాదనలకే అధికారులు సై

నల్లపాడు సీఐ వంశీధర్ అవినీతిపై ప్రెస్‌మీట్ నిర్వహించి, అసంతృప్తి వ్యక్తం చేస్తున్న జనసేన నేతలు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, గుంటూరు: గుంటూరు జిల్లాలో కూటమి పార్టీల మధ్య విభేధాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. మొదట్లో ఏడాదిపాటు కలిసి ఉన్నా తర్వాత రాను రాను జనసేన పార్టీకి చెందిన వారిని పక్కన పెట్టడంతో అసంతృప్తి మొదలైంది. నామినేటెడ్ పోస్టుల విషయంలో కూడా తమకు అన్యాయం జరిగిందన్న భావన వారిలో వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా మిర్చియార్డు చైర్మన్ పదవిని ఆశించిన జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావుకు అసంతృప్తే మిగిలింది.

పునర్విభజనపై సమాచారం ఏదీ?

ప్రస్తుతం నగరపాలక సంస్థలో డివిజన్ల పునర్విభజన వ్యవహారం కూడా రెండు పార్టీల మధ్య చిచ్చు రేపింది. పునర్విభజన ప్రక్రియ పేరుకే అధికారులు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో తెలుగుదేశం ఎమ్మెల్యేలే చూసుకుంటున్న సంగతి తెలిసిందే. గుంటూరు తూర్పు, ప్రత్తిపాడులో కొంత మేర జనసేనకు సమాచారం ఇచ్చి చేసినా.. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పునర్విభజన ప్రక్రియలో కనీస సమాచారం కూడా లేకపోవడం, ఎమ్మెల్యేను అడిగినా పట్టించుకోకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. దీంతో పశ్చిమ నియోజకవర్గ నేతలతో జనసేన పార్టీ నేత బోనబోయిన శ్రీనివాసరావు మీటింగ్ పెట్టారు. దీనిపై అమితుమీకి జనసైనికులు సిద్ధం అవుతున్నారు. ముఖ్యంగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

- చుట్టుగుంట రైతు బజార్‌లో తమ పార్టీకి చెందిన వారికి షాపులు కేటాయించాలని కోరితే ఒక్క షాపు కూడా కేటాయించలేదు. కొత్తగా కేటాయించిన రేషన్ షాపుల్లో జనసేన వారికి అవకాశమే లేకుండా పోయింది. పైగా గుంటూరు నగరంలో జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లలో 28 రోడ్లు వేయాలని ప్రతిపాదనలు ఇవ్వగా ఒక్క ప్రతిపాదన కూడా ఆమోదించకపోవడంపై జనసేన తాజా మాజీ కార్పొరేటర్లు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు.

అధికారులూ లెక్కచేయని వైనం

మరోవైపు అధికారులు కూడా జనసేన నాయకులను ఏ మాత్రం లెక్కచేయడం లేదు. నల్లపాడు సీఐ వంశీధర్ ఏకపక్షంగా పనిచేస్తూ, అవినీతికి పాల్పడుతున్నా అతనిపై చర్యలు లేవు. ప్రైవేటు ఆసుపత్రిపై దాడి చేసిన కేసులో దాడి చేసిన వారికి సీఐ మద్దతుగా నిలబడటంతో జనసేన నాయకులు ఏకంగా ప్రెస్‌మీట్ పెడితేగాని అతన్ని మార్చని పరిస్థితి ఉంది. అంబటి రాంబాబుపై కేసులు పెట్టి జైలులో పెట్టిన వ్యవహారంలో కూడా రాంబాబును జైలులో ఉంచడానికి జనసేన నాయకులు 2022లో ఇచ్చిన ఫిర్యాదును బయటకు తీసి తమను ఇబ్బంది పెట్టారన్న భావన వారిలో ఉంది. ఈ నేపథ్యంలో జనసేన నేతలు పైకి కలిసి పనిచేస్తున్నట్లు కనపడుతున్నా తెలుగుదేశం పార్టీ నాయకుల తీరుపై మండిపడుతున్నారు.

పశ్చిమ ఎమ్మెల్యేపై గుర్రు

గుంటూరు పశ్చిమ పరిధిలో జనసేన నాయకులు వస్తే అసలు పనులు చేయవద్దని ఎమ్మెల్యే చెప్పడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో సచివాలయ అడ్మిన్లతో సమావేశంలో జనసేన వారికి తనకు సమాచారం ఇవ్వకుండా అసలు పనులు చేయడానికి వీలు లేదని చెప్పడంతో అసలు జనసేన నాయకులుకు పనులు కావడం లేదు. ఈ వ్యవహారంపై జనసేన నాయకులు పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఆఖరికి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేకుండా పోయింది. ఈ వ్యవహారం వెనుక గల్లా మాధవిని వ్యతిరేకిస్తున్న తెలుగు దేశం నాయకులు ఉండి జనసైనికులను రెచ్చగొడుతున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలవగానే ఆమెకు పొలిట్ బ్యూరోలో స్థానం ఇవ్వడాన్ని సొంత పార్టీ నాయకులే జీర్ణించుకోవడం లేదు.

మంత్రి ఇలాకాలో పరేషన్

- తెనాలి ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలో నిండుకున్న రేషన్ బియ్యం నిల్వలు
- నాలుగు రోజులైనా రేషన్ దుకాణాలకు చేరని వైనం
- దాదాపు 80 షాపులకు మూడో తేదీకి మాత్రమే చేరిన సరుకులు
- ఇంకా రేషను అందని 40 షాపులు
- బియ్యం కోసం వచ్చి తిరిగి వెళుతున్న పేదలు

తెనాలి: పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నియోజకవర్గంలో రేషను దుకాణాలకు చౌక బియ్యం సరఫరాలో ఈ నెలలో జాప్యం చోటుచేసుకుంది. ఎక్కువ షాపులకు ఒకటి రెండు తేదీల్లో మాత్రమే సరుకు అందింది. దాదాపు 80 చౌక దుకాణాలకు మూడో తేదీ రాత్రికి సరుకులు చేరుకున్నాయి. ఇంకా నలభై షాపులకు బియ్యం, పంచదార చేరనేలేదు. దీంతో గత మూడురోజుల్నుంచి రేషను కార్డు పట్టుకుని షాపులకు వెళుతున్న పలువురు పేదలు 'నో స్టాక్' పేరుతో ఉసూరుమంటూ తిరిగి వెళుతున్నారు. పట్టణంలోని మండల స్టాక్ పాయింట్ (ఎంఎల్ఎస్ పాయింట్) పరిధిలో తెనాలి నియోజకవర్గంలోని తెనాలి పట్టణం, రూరల్ మండలం, కొల్లిపర మండలంతోపాటు మంగళగిరి పరిధిలోని దుగ్గిరాల, పొన్నూరు నియోజకవర్గంలోని చేబ్రోలు మండలాలున్నాయి. అన్నింటిలో కలిపి 230 చౌకధరల దుకాణాలున్నాయి. ప్రతినెల ఒకటో తేదీనుంచి రేషన్ దుకాణాల్లో బియ్యం, పంచదార ఇస్తున్న విషయం తెలిసిందే. తెనాలిలో మాత్రం అదనంగా గోధుమపిండి ఇస్తున్నారు.

వైఎస్సార్ సీపీ హయాంలో ఠంఛనుగా..

గత ప్రభుత్వంలో ఎండీయూ వాహనాల ద్వారా రేషను బియ్యం, పంచదార ఒకటో తేదీకల్లా కార్డుదారుల ఇళ్లముందుకు వచ్చేది. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం ఎండీయూ వాహనాలతో పంపిణీని రద్దు చేసింది. అంతకుముందులాగా కార్డుదారులు రేషను షాపులకు వెళ్లి సరుకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితిని తీసుకొచ్చారు. ఒకటో తేదీనుంచి సరుకుల పంపిణీ కని, ముందు నెల చివరి వారంలో ఎంఎల్ఎస్ పాయింట్‌నుంచి సరుకులు రేషను దుకాణాలకు సరఫరా చేస్తుంటారు. అంటే నాలుగైదు రోజులు ముందుగానే అందుబాటులో ఉంచుతున్నారు.

గుడివాడ నుంచి తోలటమే జాప్యానికి కారణం !

రేషను షాపులకు మే నెలలో సరఫరా చేయాల్సిన బియ్యాన్ని కృష్ణా జిల్లా గుడివాడ నుంచి తరలిస్తున్నట్టు సమాచారం. తెనాలిలోనే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఉంది. వడ్లమూడిలో కేంద్రం గిడ్డంగుల సంస్థ గిడ్డంగులున్నాయి. ఇలా దగ్గర్లోని గిడ్డంగుల్నుంచి బియ్యం సరఫరా చేయకుండా గుడివాడ నుంచి తోలటమే జాప్యానికి కారణం అంటున్నారు. స్వాక్షాత్తూ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సొంత నియోజకవర్గంలోనే అధికారుల తీరుతో కార్డుదారులు ఇబ్బందులకు గురికావాల్సివచ్చింది.

నలబై దుకాణాల్లో 'నో స్టాక్'

మే నెల వచ్చేసరికి పరిస్థితి మారింది. ఒకటో తేదీ నాటికి దాదాపు సగం షాపులకు సరుకు చేరని పరిస్థితి ఎదురైంది. రెండో తేదీ వచ్చేసరికి ఇంకా 80 షాపులకు సరుకు చేరనేలేదు. కొన్నింటిలో అర్ధరాత్రికి కూడా సరుకులు సరఫరా చేస్తూనే వచ్చారు. నాలుగో తేదీవచ్చేసరికి ఇంకా నలభై షాపుల్లో కార్డుదారులకు 'బియ్యం నో స్టాక్' అనే సమాధానం ఎదురయింది. అయితే పట్టణంలో 3–4 షాపులు, రూరల్ మండలంలో పది షాపులకు మాత్రమే రావాల్సి వుందని కొందరు చెబుతున్నారు. ఏదేమైనా రేషను షాపులకు బియ్యం, పంచదార సరఫరాలో జాప్యం నెలకొంది. మిగిలిపోయిన షాపులకు రోజుకు కొన్నింటికి చొప్పున సరఫరా చేస్తున్నారు. దీని ఫలితంగా రేషను షాపులకు వెళ్లిన కార్డుదారులను సరుకుల్లేక నిట్టూరుస్తూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వేసవి ఎండల్లో రేషను షాపులకు పలుసార్లు తిరగాల్సి రావటం కార్డుదారులకు కష్టంగా తయారైంది.

మాన్యువల్ మాయాజాలం

- రాష్ట్రమంతా ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ సేవలు
- జీఎంసీలో మాత్రం మాన్యువల్ గానే..
- మాన్యువల్‌గా ఫైళ్లు చూసి సంతకం చేసిన తరువాతే ఆన్‌లైన్‌లో పెడుతున్న రెవెన్యూ సిబ్బంది
- ఆన్‌లైన్‌లో ఫైళ్లు సకాలంలో పెట్టకపోవడంతో సమయం వృథా అవుతుందంటూ లబోదిబోమంటున్న అర్జీదారులు
- రిజిస్ట్రేషన్ శాఖ నుంచి వచ్చే ఆన్‌లైన్ ఫైల్స్‌ను కూడా రిజెక్ట్ చేస్తున్న వైనం
- గడువు తీరేదాకా అప్రూవ్ చేయని దరఖాస్తులు వందకు పైగానే..

నగరపాలక సంస్థ కార్యాలయం

నెహ్రూనగర్: గుంటూరు నగరపాలక సంస్థ రెవెన్యూ సెక్షన్‌లో రాష్ట్రంలో ఎక్కడ లేని వింత పోకడ నడుస్తోంది. ప్రభుత్వం ప్రతి సర్వీస్‌కు సంబంధించిన దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారానే జరగాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ జీఎంసీ రెవెన్యూ విభాగంలో ఇంటి పన్నులకు సంబంధించిన దరఖాస్తులు కేవలం మాన్యువల్ ఫైల్(ఫిజికల్)గా పెట్టి దానిని కింద స్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకు చూసి సంతకం పెడితేనే అప్పుడు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తున్నారు. ఫిజికల్ ఫైల్ సకాలంలో ప్రాసెస్ చేయకపోవడంతో అర్జీదారులు కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. రెవెన్యూ అధికారులను ప్రసన్నం చేసుకుంటే ఫైల్‌పై సంతకాలు జరిగిపోవడంతో పాటు ఆన్‌లైన్ కూడా వేగంగా చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. కొంతమంది డబ్బులు ఇచ్చుకోలేని వారు తమ అర్జీలను పరిష్కరించాలని కోరుతూ ఎంతకీ పని జరగకపోవడంతో పీజీఆర్ఎస్‌లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సందర్భాలు లేకపోలేదు.

తిరస్కరించిన దరఖాస్తులు 2,970

ఆస్తి పన్నులకు సంబంధించి ఈ సంవత్సరం జనవరి 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు 7,093 దరఖాస్తులు రాగా ఇందులో వివిధ కారణాల చేత తిరస్కరింపబడిన దరఖాస్తులు 2,970 ఉన్నాయి. గడువు తీరిన తరువాత క్లోజ్ చేసిన దరఖాస్తులు 787, ఓపెన్‌లో ఉన్న దరఖాస్తులు 736 కాగా గడువు తీరిపోయినప్పటికీ క్లోజ్ చేయని దరఖాస్తులు 190 దాకా ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సచివాలయానికి ఎవరైన పన్ను వేయాలని వస్తే వెంటనే అడ్మిన్ సెక్రటరీలు ఆర్ఐని కలవాలని చెబుతుండటం గమనార్హం. ఎవరైన ఆన్‌లైన్‌లో దరఖాస్తు పెట్టుకుంటే దానిని నిర్దాక్షిణ్యంగా రిజెక్ట్ కొట్టడం రెవెన్యూ అధికారులకు వెన్నతో పెట్టిన విద్య.

రిజిస్ట్రేషన్ శాఖ నుంచి వచ్చే దరఖాస్తులు సైతం..

ప్రభుత్వం ఆస్తి అమ్మకాలు, కొనుగోలు సమయంలోనే పన్ను మారిపోయే విధంగా ఆటోమ్యూటేషన్ కార్యక్రమం కొనసాగిస్తుంది. అయితే ఈ ఆటోమ్యూటేషన్‌కు సంబంధించి అన్ని చలనాలు ప్రభుత్వానికి చెల్లించిన తరువాత సదరు ఫైల్ అప్రూవల్ కోసం నగరపాలక సంస్థకు వస్తుంది. దీనిని అప్రూవ్ చేసుకోవాలన్నా దరఖాస్తుదారులు రెవెన్యూ అధికారులను ప్రసన్నం చేసుకోవాల్సిందే.. ఎవరైన ఖాళీ స్థలాలను వేరే వ్యక్తులకు అమ్మినప్పుడు సదరు ఖాళీ స్థలానికి పన్ను రిజిస్ట్రేషన్ శాఖ వద్దే వీఎల్‌టీ(వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్) సంబంధించిన సర్వీస్ రిక్వెస్ట్ జనరేట్ అవుతుంది. ఆ రిక్వెస్ట్ జీఎంసీ లాగిన్‌కు వస్తుంది. జీఎంసీలో రెవెన్యూ అధికారులు సదరు అర్జీదారునితో మాట్లాడుకుని మీకు ఖాళీ స్థల పన్ను రూ.లక్షల్లో వస్తుంది.. మీకు పన్ను వేయకుండా ఉండాలంటే మాకు కొంత ఇస్తే ఆ రిక్వెస్ట్‌ను రిజెక్ట్ చేస్తామని చెప్పడంతో అటు అర్జీదారునికి మేలు జరుగుతుండటంతో అర్జీదారులు రెవెన్యూ అధికారులు అడిగింది ఇచ్చుకుని, ఖాళీ స్థలానికి పన్ను లేకుండా చేసుకుంటున్నారు. ఇలా చేయడం వల్ల కార్పొరేషన్‌కు రూ.కోట్లు నష్టం వాటిల్లుతుందనే చెప్పుకోవచ్చు.

అదనపు కమిషనర్ లేకపోవడంతో...

గుంటూరు నగరపాలక సంస్థలో ఇటీవల వరకు చల్లా ఓబులేసు అదనపు కమిషనర్‌గా పనిచేశారు. ఆయన కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్‌గా బదిలీ అవడంతో, ఆయన స్థానంలో వైజాగ్‌లో జోనల్ కమిషనర్ పని చేస్తున్న మల్లయ్యానాయుడు విధుల్లో చేరాల్సి ఉంది. అయితే ఆయన విధులు స్వీకరించకపోవడంతో డిప్యూటీ కమిషనర్–1కి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. దీంతో అప్పటి నుంచి ప్రాపర్టీ ట్యాక్స్‌కు సంబంధించిన ఫైల్స్ అన్ని కూడా పెండింగ్‌లో ఉంటున్నాయని ఆరోపణలు ఉన్నాయి.

అర్జీలు బాధ్యతతో పరిష్కరించాలి

- జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ
- 199 అర్జీలు స్వీకరణ

అర్జీదారుల సమస్యలు వింటున్న జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

గుంటూరు వెస్ట్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను అత్యంత బాధ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జేసీ మాట్లాడుతూ ఇప్పటికీ కొన్ని ప్రభుత్వ శాఖల్లో అర్జీలను పెండింగ్‌లో ఉంచుతున్నారన్నారు. దీనిపై ఆయా శాఖాధికారులు దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజలతో సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం అందిన 199 అర్జీలను జేసీతోపాటు డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, జెడ్పీ సీఈఓ వి.జ్యోతిబసు, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్రబాబు, జిల్లా అధికారులు పరిశీలించారు.

చట్ట పరిధిలో బాధితులకు న్యాయం

వృద్ధుడి సమస్య ఆలకిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం: అద్దె ఇంటికి యాజమాని తాళం వేయడంతో పది రోజులుగా ఓ దర్గాలో ఉంటున్నట్లు బాధితులు వాపోయారు. అద్దె చెల్లిస్తామని చెబుతున్నా ఆలకించడంలేదని అక్కాచెల్లెలు విలపించారు. ఈ మేరకు సోమవారం నగరంపాలెం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పీజీఆర్ఎస్‌లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో ఫిర్యాదు చేశారు. బాధితుల నుంచి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదిదారుల సమస్యలు ఆలకించి, సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. చట్టపరిధిలో బాధితులకు న్యాయం అందించాలని చెప్పారు. జిల్లా ఏఎస్పీ జీవీ.రమణమూర్తి (పరిపాలన), డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి (మహిళా పీఎస్), బెల్లం శ్రీనివాస్ (ట్రాఫిక్), అబ్దుల్ అజీజ్ (గుంటూరు తూర్పు)లు కూడా ఫిర్యాదులు స్వీకరించారు.

గుంటూరు జిల్లా పవర్ లిఫ్టర్లకు పతకాలు

పతకాలు సాధించిన క్రీడాకారులతో అసోసియేషన్ సభ్యులు

మంగళగిరి టౌన్: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఈనెల 1వ తేదీ నుంచి 3 వరకు ఏపీ పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో గుంటూరు జిల్లా పవర్ లిఫ్టర్లు పతకాలు సాధించినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయభాస్కరరావు తెలిపారు. మంగళగిరిలోని స్థానిక జిమ్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో విజేతలను అసోసియేషన్ సభ్యులు అభినందించారు. విజయభాస్కరరావు మాట్లాడుతూ సబ్ జూనియర్, జూనియర్, మాస్టర్స్ (మెన్ అండ్ ఉమెన్) ఎక్యూప్డ్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో గుంటూరు జిల్లా నుంచి 17 పతకాలు సాధించారని తెలియజేశారు. అందులో 11 బంగారు పతకాలు, 2 రజత, నాలుగు కాంస్య పతకాలు పవర్ లిఫ్టర్లు సాధించారని పేర్కొన్నారు. సబ్ జూనియర్ బాయ్స్ జట్టు మొదటి స్థానం, జూనియర్ మెన్‌టీమ్ చాంపియన్ షిప్ మొదటి స్థానం, సబ్ జూనియర్ గర్ల్స్ టీమ్ చాంపియన్ షిప్ మూడవ స్థానం, జూనియర్ ఉమెన్స్ టీమ్ మొదటి స్థానం, మొత్తం నాలుగు విభాగాల్లో టీమ్ చాంపియన్ షిప్ సాధించారని తెలిపారు. బెస్ట్ లిఫ్టర్ సబ్ జూనియర్స్ విభాగంలో లిఖిత మూడవ స్థానాన్ని, జూనియర్ ఉమెన్స్‌లో షబీనా మొదటి స్థానాన్ని, జూనియర్ మెన్‌లో కౌషిక్ మూడవ స్థానాన్ని, మాస్టర్స్ ఉమెన్‌లో జ్యోతివర్మ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు వివరించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను పవర్ లిఫ్టింగ్ ఇండియా సౌత్‌జోన్ సెక్రటరీ కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ వంశీకృష్ణ, అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు.

రేపటి నుంచి సమ్మర్ ఫ్రీ క్రికెట్ కోచింగ్ క్యాంప్

గుంటూరు వెస్ట్(క్రీడలు): యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని త్రీమెన్ కమిటీ సభ్యులు టీవీఎస్ శివరామకృష్ణ, సీహెచ్‌వీ నాగరాజు, జీవీఎస్ శరత్ బాబు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 6 నుంచి జూన్ నెల 6 వరకు అండర్– 10, 12, 14, 15 వయస్సుగల బాలురు పాల్గొనవచ్చన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. క్యాంప్‌ను స్థానిక 10/3 అరండల్ పేటలోని మాజేటి గురవయ్య స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసామన్నారు.

రాయితీపై రైతులకు వ్యవసాయ పరికరాలు

- జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి

కొరిటెపాడు(గుంటూరు): వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ ఎస్ఎంఏఎం (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్) పథకం కింద రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. ఇందుకోసం గుంటూరు జిల్లాకు రూ.3.04 కోట్లు కేటాయించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.పద్మావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులు, మహిళా రైతులకు పరికరం ధరలో 50 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఆసక్తి గల రైతులు రైతు సేవా కేంద్రాలు, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
- PRINCIPAL
- OFFICE ADMINSTRATOR

Candidates with minimum 5 years of experience may Shoot their resumes to
prabhudas@nhmindia.com

NEW HOPE HIGH SCHOOL
Chillakallu (V), Jaggayapeta (Md)

కిడ్స్ కార్నర్

పిల్లల పొలం బడి

మీరెప్పుడైనా పచ్చని పంట పొలాల దగ్గరకి వెళ్లారా? వ్యవసాయం గురించి ఏమైనా మీకు తెలుసా?' అని అడిగితే... మీలాంటి పిల్లలలో చాలామంది చెప్పే జవాబు... 'వెళ్లలేదు'... 'తెలియదు' పాలు ఎక్కడినుంచి వస్తాయి? ఒక అమ్మాయిని ఎవరో అడిగారట... 'పాలు ఎక్కడి నుంచి వస్తాయి?' అని! దానికి ఆ పాప... 'టెట్రా ప్యాక్‌లో నుంచి వస్తాయి' అని చెప్పిందట!

ఇది విన్న ఆ పాప తండ్రి కిరుబ శంకర్ ఆశ్చర్యపోయారు. కిరుబ శంకర్ వ్యవసాయ కుటుంబంలో పుట్టారు. చిన్నప్పుడు ఆయనకు పంటపొలాలు మరో స్కూల్. స్కూల్ అయిపో గానే అక్కడికి పరుగెత్తుకు వెళ్లేవాడు. గొర్రెలతో, మేక లతో ఆడుకునేవాడు. అతడికి చిన్నప్పటి నుంచి వ్యవ సాయం గురించి చాలా విషయాలు తెలుసు.

వెల్‌కమ్ టు వక్సాన ఫార్మ్స్

మరేమో, మీ తరం పిల్లల విషయానికి వస్తే... చాలా మందికి వ్యవసాయం గురించి బొత్తిగా తెలియదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని శంకర్ అంకుల్ తమిళనాడులోని రెట్టనై గ్రామంలో మీలాంటి పిల్లల కోసం వ్యవసాయ ప్రపంచాన్ని క్రియేట్ చేశారు. పద్నాలుగు ఎకరాల ఈ వ్యవసాయ క్షేత్రం (వక్సాన ఫార్మ్స్)లోకి మీరు అడుగుపెడితే వ్యవసాయం గురించి సమస్త విషయాలు తెలుసుకోవచ్చు. 'వక్సాన' అంటే పచ్చదనంతో నిండిన సారవంతమైన భూమి అని అర్థం.

ఎంచక్కా... విత్తనాలు నాటవచ్చు, పొలం దున్నవచ్చు...

'వక్సాన ఫార్మ్స్'లో పంటలు, రకరకాల చెట్లు, జంతువులు, కాలువలు... ఎన్నో ఉన్నాయి. వాటి గురించి వివరంగా తెలుసుకోవచ్చు. పొలంలోనే మధ్యాహ్నం భోజనం వడ్డిస్తారు. భోజనం తరువాత కొద్దిసేపు విశ్రాంతి. ఆ తరువాత జంతుప్రపంచంలోకి తీసుకువెళతారు. అక్కడ గొర్రెలు, మేకలు, గుర్రాలు, ఒంటె... మొదలైన వాటితో పాటు బాతులు, హంసలు, టర్కీలు ఉంటాయి.

'జంతువులు, వ్యవసాయం వేరు కాదు' అంటూ వ్యవసాయ ప్రపంచంలో జంతువుల ప్రాముఖ్యం, కష్టం గురించి తెలియజేస్తారు. మీలాంటి పిల్లలకు ఇప్పుడు ఈ 'ఫార్మ్ క్యాంప్' ఫేవరెట్ స్పాట్ అయింది. ఈ 'ఫార్మ్స్ క్యాంప్'లో మీరు ఒక రోజు పూర్తిగా గడపవచ్చు.

పొలం దున్నడం, సాగు కోసం భూమిని ఎలా సిద్ధం చేస్తారో తెలుసుకోవడం, విత్తనాలు నాటడం, కలుపు తీయడం, ట్రాక్టర్ సవారీలు... ఇలా ఎన్నో ఉంటాయి. ఈ పనులన్నీ మీకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయి. ఎద్దులను ఉపయోగించి చేసే సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను కూడా మీకు ఇక్కడ పరిచయం చేస్తారు. ఆధునిక వ్యవసాయానికి, ఒకప్పటికి వ్యవసాయానికి తేడా ఏమిటో వివరంగా చెబుతారు. పిల్లలు వాటికి ఆహారం పెడతారు. వాటి ప్రవర్తనను దగ్గరి నుంచి గమనిస్తారు. పొలం పనులకు అవి ఎలా ఉపయోగపడుతాయో ప్రత్యక్షంగా చూస్తారు.

రాత్రి ఆరు బయట భోజనం... ఆ తరువాత కథలు

సాయంత్రం కావడానికి ముందు పొలానికి దగ్గరలోని చెరువులో పిల్లలు ఈత కొడతారు. పంపు సెట్ల కింద స్నానం చేస్తారు. పొలాల్లో నడుస్తూ, కూరగాయలు కోసి రాత్రి భోజనానికి ఏమి వండాలో చెబుతారు. తల్లిదండ్రులు, అక్కడ ఉన్నవారితో కలిసి వంట చేస్తారు. రాత్రి భోజనాన్ని ఆరుబయట వడ్డిస్తారు. ఆ తరువాత మంట చుట్టూ చేరి కథలు చెప్పుకుంటారు. ఉదయం అయిదు గంటలకు నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు మీలాంటి పిల్లలు రైతు జీవితాన్ని గడపవచ్చు. మీరు ఒక రోజు పొలంలో పని చేయడం వల్ల వ్యవసాయం గురించి మాత్రమే కాదు పర్యావరణం గురించి కూడా తెలుసుకోవచ్చు. బంబరం, తాయంబాస్, కిట్టి పుల్, ఉరియడిలాంటి సంప్రదాయ గ్రామీణ ఆటలను, వ్యాయామాలను పరిచయం చేస్తారు.

'పిల్లలు భవిష్యత్‌లో తల్లిదండ్రులవుతారు. వారు ఇక్కడ పొందిన అనుభవం వారి భవిష్యత్‌కు బాగా ఉపయోగపడుతుంది' అంటున్నారు కిరుబ శంకర్.

– యాకూబ్

24 గంటలు

ప్రతి క్యాంపులో పదిమంది పిల్లలకు మాత్రమే అవకాశం ఉంటుంది. ఫార్మ్‌క్యాంప్‌లో ఏప్రిల్, మే నెలలో క్యాంప్‌లు నిర్వహిస్తారు. మేలో జరిగేవి... 9–10 మే, 16–17 మే, 30–31 మే. కార్యక్రమాలు శనివారం ఉదయం పది గంటల నుండి ఆదివారం ఉదయం పది గంటల వరకు జరుగుతాయి.

vaksanafarms.in/special/summer-camp/

పానీ పూరీ ప్రేమలో జపనీస్ మహిళ

నోరూరించే మసాలాలు, పుల్లని చల్లటి నీరు.. సాయంత్రం వేళ పానీ పూరీ ఇచ్చే మజాయే వేరు. అందుకే పానీ పూరీ అంటే ప్రతి ఒక్కరికీ ఇష్టమే. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు అందరికీ ఇది ఫేవరెట్ స్ట్రీట్ ఫుడ్. తాజాగా ఓ జపనీస్ పారిశ్రామికవేత్తకు కూడా మన పానీ పూరీ తెగ నచ్చేసిందంట. హెర్మెస్ అనే జపనీస్ మహిళ ఎక్స్ వేదికగా పానీ పూరీపై తనకున్న మక్కువను పంచుకోవడంతో.. సోషల్ మీడియా వేదికగా తెగ వైరలవుతోంది. వారంలో రెండు రోజులు పానీ పూరీ తింటున్నాననీ.. బయట ఫుడ్‌ని ఇష్టపడని తన భర్త కూడా పానీ పూరీ రుచికి ఫిదా అయిపోయారని ఆమె అందులో రాసుకొచ్చారు. అందుకే తను జపాన్‌లో ఏకంగా ఓ పానీ పూరీ సెంటర్‌ని ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తాను ఇంట్లోకి ఒక పానీ పూరీ కిట్‌ను కూడా తెచ్చుకున్నట్లు హెర్మెస్ వెల్లడించారు. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు భారతీయుల ఫేవరెట్ స్నాక్‌కు జపాన్‌లో కూడా క్రేజ్ రావడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 'మా పానీ పూరీ పవర్ అలాంటిది' అంటూ కామెంట్లతో సోషల్ మీడియాను హోరెత్తిస్తున్నారు.

ఉచిత డిజిటల్ సహకార కోర్సులు

తెలుగు సహా 8 భాషల్లో సహకార డిజిటల్ వీడియో కోర్సులు

160కి పైగా కోర్సులను అందుబాటులోకి తెచ్చిన కేంద్ర సహకార శాఖ

సాగుబడి
కృత్తిక కార్తె: ఏప్రిల్ 24 వరకు
రోహిణి కార్తె: 25 నుంచి

సహకార రంగానికి సంబంధించి 160కి పైగా ఆన్‌లైన్ డిజిటల్ కోర్సులను తెలుగు సహా 8 భాషల్లో ఉచితంగా కేంద్ర సహకార శాఖ ఆఫర్ చేస్తోంది. రైతులు, ఎగుమతిదారులు, విద్యార్థులకు ఉపయోగపడేలా కృత్రిమ మేధ తోడ్పాటుతో ఈ కోర్సులను రూపొందించారు. ఇందుకోసం ప్రత్యేకంగా 'సవిద్య.సీఓపి' పేరిట ఒక వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చింది.

'సవిద్య' అంటే 'సహకార విద్యాలయం'. ఇది దేశంలోనే మొట్టమొదటి డిజిటల్ సహకార విద్యా వేదిక. రైతులు, విద్యార్థులు, ఎగుమతిదారుల్లో సహకార విజ్ఞానాన్ని పెంపొందించటానికి ఉద్దేశించిన వేదిక ఇది. సహకార మంత్రిత్వ శాఖ 'సహకార్ సే సమృద్ధి' (సహకారం ద్వారా శ్రేయస్సు) చొరవలో భాగంగా ప్రారంభించిన ఈ వేదిక సహకార రంగంలో నిపుణుల నేతృత్వంలో ఉచిత శిక్షణను అందిస్తుంది.

వ్యవసాయ పద్ధతులు, ఎగుమతి వ్యూహాలు వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేసే 160కి పైగా ఉచిత వీడియో కోర్సులు. తెలుగు సహా 8 భారతీయ భాషల్లో గ్రామీణులకు కూడా అందుబాటులో ఉండేలా ఈ కోర్సులను రూపొందించారు. కృత్రిమ మేధ ఆధారిత ఫీచర్లను ఉపయోగించి కంటెంట్‌ను వ్యక్తిగతీకరిస్తుంది. లక్షలాది వినియోగదారులకు మరింత సమర్థవంతంగా జ్ఞానాన్ని అందించేందుకు ఏఐ వాడినట్లు కేంద్ర సహకార శాఖ తెలిపింది. వినియోగదారులు తమ మొబైల్ పరికరాల ద్వారా ఎప్పుడైనా, ఎక్కడైనా ఈ వీడియో కోర్సులు చదువుకోవడానికి వీలుంది. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను నేర్చుకోవడానికి, పంట దిగుబడిని మెరుగుపరచుకోవడానికి ఇందులో కోర్సులు ఉన్నాయి. విద్యార్థులు సహకార రంగంలో వృత్తి, పరిశోధన అవకాశాలను అన్వేషించడానికి ఉపయోగపడే కోర్సులు ఉన్నాయి. అంతేకాదు, ఎగుమతిదారులు ప్రపంచ మార్కెట్ అవసరాలు, అంతర్జాతీయ వాణిజ్యంపై అవగాహన పొందడానికి అవసరమైన కోర్సులను సైతం ఇందులో పొందుపరచటం విశేషం.

నేషనల్ కో–ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ (ఎన్‌సీఈఎల్), క్రిబ్కో వంటి సహకార సంస్థలు ఉమ్మడి కృషితో సహకార విద్యా ప్లాట్‌ఫారమ్ ప్రారంభమైంది. దేశ వ్యాప్తంగా దాదాపు 17,000 సహకార సంఘాలను 2కోట్ల మందికి పైగా రైతులకు అనుసంధానం చేయటమే దీని లక్ష్యం.

మీరు savidya.coopలో నేరుగా కోర్సులను ఎంపిక చేసుకొని, సులువుగా, ఉచితంగా నేర్చుకోవడం ప్రారంభించవచ్చు.

సినిమా

తమిళ చిత్ర పరిశ్రమలోని స్టార్ హీరోల్లో ఒకరైన విజయ్ నెలకొల్పిన 'తమిళగ వెట్రి కళగమ్' (టీవీకే) పార్టీ తొలి ప్రయత్నంలోనే 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుతమైన విజయం సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బాలీవుడ్ చిత్ర పరిశ్రమలకు చెందిన పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

అందరి నోట విజయ హర్షం

విజయ్

● తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 'టీవీకే' అధ్యక్షుడు విజయ్‌గారికి, ఆయన పార్టీ సభ్యులకు నా అభినందనలు.

– రజనీకాంత్, ప్రముఖ నటుడు

● టీవీకే పార్టీ నాయకుడు విజయ్‌గారికి, ఆయన పార్టీ సభ్యులందరికీ హృదయ పూర్వక అభినందనలు. తొలి ఎన్నికల్లోనే ప్రజల నమ్మకాన్ని చూరగొని, విజయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాను. వారి ప్రజాసేవ మరింత వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను.

– కమల్ హాసన్, ప్రముఖ నటుడు

● డియర్ విజయ్... మీ తొలి ఎన్నికల్లో మీరు సాధించిన ఈ అద్భుతమైన, అర్హత కలిగిన విజయానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ నిరంతర పట్టుదల, లక్ష్యాలతో ప్రజలకు స్ఫూర్తినిస్తూ, ముందుండి నాయకత్వం వహించి సేవ చేయాలని కోరుకుంటున్నాను. తమిళనాడు రాష్ట్రానికి, ప్రజలకు మీరు అందించబోయే ప్రజాసేవకు నా తరఫున శుభాకాంక్షలు.

– చిరంజీవి, హీరో

● నా ప్రియమిత్రుడు విజయ్. మీ మొదటి ఎన్నికల్లో మీరు సాధించిన ఈ భారీ విజయానికి అభినందనలు. తమిళనాడు ప్రజల నుంచి మీరు సంపాదించుకున్న ప్రేమకు ఈ ఘన విజయం నిదర్శనం. అదే సాహసంతో రాష్ట్రానికి సేవ చేయడానికి మీకు బలం చేకూరాలి.

– వెంకటేష్, హీరో

● సోదరుడు విజయ్‌ని అభినందిస్తున్నాను. తమిళ ప్రజలు ఆయనపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చడమే ఆశయంగా తన ప్రస్థానం సాగాలని అభిలషిస్తున్నాను.

– బాలకృష్ణ, హీరో

● ప్రజల ప్రేమ, మద్దతు పొందటం అనేది ఒక ఆశీర్వాదం. నా స్నేహితుడు విజయ్‌పై తమిళనాడు ప్రజలు గొప్ప నమ్మకాన్ని కలిగి ఉన్నారు. తమిళనాడు రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్న ఆయనకు నా హృదయ పూర్వక అభినందనలు.

– సూర్య, హీరో

● నూతన మైలురాళ్లను నెలకొల్పుతూ అద్భుతమైన విజయం సాధించిన విజయ్‌సర్‌కు హృదయ పూర్వక అభినందనలు. ప్రజలు మీపై అపారంగా ఉంచిన నమ్మకానికి ఈ రోజు వచ్చిన ఫలితాలే నిదర్శనం. ఈ గెలుపు తమిళనాడుకి అర్థవంతమైన పురోగతిని అందిస్తుందని నమ్ముతున్నాను.

– మహేశ్ బాబు, హీరో

● తమిళనాడు ఎన్నికల్లో అద్భుతమైన విజయాన్ని సాధించిన విజయ్‌గారికి అభినందనలు. మీ దార్శనికత, ప్రజలతో మీకు ఉన్న అనుబంధం వారి హృదయాలను తాకాయి. తమిళనాడును అభివృద్ధి పథంలో నడిపించడంలో మీకు గొప్ప విజయం లభించాలి.

– రామ్‌చరణ్, హీరో

● శుభాకాంక్షలు విజయ్ సార్. ఈ పార్టీ గెలుస్తుందా? అని మొదట సందేహించారు. కానీ, ఆ తర్వాత ప్రజలే పట్టాభిషేకం చేశారు. అంచనాలను తలకిందులు చేసేలా వెల్లడైన ఈ ఎన్నికల ఫలితాలు సినిమాను తలపిస్తున్నాయి (దీన్నే అద్భుతమైన రాజకీయం అనాలా?). ఈ ఎన్నికల్లో తమ నిర్ణయాన్ని స్పష్టంగా తెలియజేసిన తమిళనాడు ప్రజలకు మంచి జరగాలి.

– నాని, హీరో

● ఇంత బలంగా ఓటు వేయడానికి ముందుకు వచ్చి, తమ కోసం తాము నిలబడినందుకు తమిళనాడు ప్రజలకు నా అభినందనలు. తమిళనాడు ప్రజలందరికీ, కొత్త ముఖ్యమంత్రికి సకల శ్రేయస్సు, సమిష్టి అభివృద్ధి కలగాలని ఆకాంక్షిస్తున్నాను. తమిళ రాజకీయాల్లో ప్రారంభమైన ఈ కొత్త దశను, రూపాన్ని చూడటానికి ఉత్సాహంగా ఉన్నాను.

– విజయ్ దేవరకొండ, హీరో

● తొలి ఎన్నికల్లోనే తమిళనాడు ప్రజల అపారమైన మద్దతు, ప్రేమను సొంతం చేసుకుని, ఇప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్న విజయ్‌గారికి హృదయపూర్వక అభినందనలు.

– ధనుష్, హీరో

● సినిమా ద్వారా లక్షలాది మందికి స్ఫూర్తినివ్వడం నుంచి ఇప్పుడు నిజ జీవితంలో వారికి నాయకత్వం వహించడం వరకు చూస్తే శక్తివంతమైన, గర్వించదగిన క్షణం దళపతి విజయ్‌సర్. సంచలన విజయం సాధించిన మీకు అభినందనలు.

– అనిల్ రావిపూడి, డైరెక్టర్

● అద్భుతమైన, అపూర్వమైన విజయాన్ని సాధించిన విజయ్‌గారికి అభినందనలు. మీ దార్శనికత, మీ పట్టుదల, మీపై ప్రజలు చూపిస్తున్న ఎనలేని ప్రేమకు ఈ క్షణాలు నిదర్శనం. తమిళనాడు ప్రజలు తమ గళాన్ని ఎంతో గర్వంగా, సుస్పష్టంగా వినిపించారు. లక్షలాదిమందితో మీకు ఉన్న లోతైన అనుబంధానికి ఈ విజయం ఒక వేడుకలాంటిది. మీరు అడుగుపెడుతున్న ఈ స్ఫూర్తిదాయకమైన కొత్త అధ్యాయంలో మీకు బలం, విజయం చేకూరాలని కోరుకుంటున్నాను.

– కాజల్ అగర్వాల్, హీరోయిన్

● విజయ్ సార్‌కి అభినందనలు. మీ విజయం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఈ కొత్త అధ్యాయంలో మిమ్మల్ని చూసేందుకు నేను ఆసక్తిగా, ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాను. మీకు అంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను సార్.

– రష్మికా మందన్నా, హీరోయిన్

● ప్రజలు తమ తీర్పును స్పష్టంగా చెప్పారు. దశాబ్దాలుగా ఎంతోమంది ప్రయత్నించారు. కానీ, ప్రజలు ఎవర్ని కోరుకుంటారో విజయం వారినే వరిస్తుందని మరోసారి రుజువైంది. తమిళ ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారు.

– వరలక్ష్మీ శరత్‌కుమార్, నటి

చిరంజీవి, త్రిష జోడీగా నటించిన చిత్రం 'విశ్వంభర'. వశిష్ఠ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించారు. మే 4న త్రిష బర్త్‌డేని పురస్కరించుకుని ఈ సినిమాలో ఆమె నటించిన అవని పాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్.

ఏం జరుగుతుంది?

● రాజ్ తరుణ్, అమృతా చౌదరి

రాజ్ తరుణ్, అమృతా చౌదరి జోడీగా నటించిన చిత్రం 'టార్టాయిస్'. రిత్విక్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ ముఖ్య పాత్రలు పోషించారు. ఎస్‌కే గోల్డెన్ ఆర్ట్స్, ప్రశ్విత ఎంటర్‌టైన్మెంట్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్, మధుపాల మహా మూవీస్ పతాకంపై రాజ్ విజయ్ చౌదరి, శీధర్ నల్ల, రామిశెట్టి రాంబాబు, మధుపాల సురేష్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ''నిద్రలో నడిచే అలవాటు ఉన్న హీరో ఒక అమ్మాయిని హత్య చేస్తాడు. ఆ తర్వాత ఏమి జరుగుతుంది? అనే కాన్సెప్ట్‌తో 'టార్టాయిస్' రూపొందింది'' అని యూనిట్ సభ్యులు తెలిపారు.

భావోద్వేగాలు మెప్పిస్తాయి

– నిర్మాత అభినవ్

''నేను పదేళ్లుగా విభిన్నమైన వ్యాపారాల్లో ఉన్నప్పటికీ సినిమా అంటే ప్యాషన్. యూనివర్సల్ సబ్జెక్ట్‌తో అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా చేయాలనుకున్నాను. అలాంటి కథ 'గోదారి గట్టుపైన..'తో కుదిరింది. ఈ సినిమా కోసం సుమంత్ గోదారి యాస నేర్చుకుని నటించాడు. జగపతిబాబు–నిధిగార్ల మధ్య ఉండే భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను మెప్పిస్తాయి'' అని నిర్మాత అభినవ్ తెలిపారు. సుమంత్ ప్రభాస్, నిధీ ప్రదీప్ జోడీగా జగపతి బాబు కీలక పాత్రలో నటించిన చిత్రం 'గోదారి గట్టుపైన..'. సుభాష్ చంద్ర దర్శకత్వంలో అభినవ్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 8న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా అభినవ్ మాట్లాడుతూ–''దర్శకుడు సుభాష్‌కు సినిమా తప్ప మరో ధ్యాస లేదు. ఈ కథలో ఎమోషన్, కామెడీ, డ్రామా అన్నీ కుదిరాయి. నిర్మాత సునీల్‌గారు నాకు మార్గదర్శి. నా తొలి సినిమాలోనే జగపతిబాబు, లైలా, రాజీవ్ కనకాలగార్ల వంటి నటీనటులు ఉన్నారంటే ఇందుకు కారణం ఆయనే. నాగవంశీగారు మంచి మ్యూజిక్ ఇచ్చారు. మా సినిమాను ఏపీలో సురేశ్ బాబుగారు, నైజాంలో నేను–సునీల్‌గారు, సీడెడ్‌లో తిరుపతి ప్రసాద్‌గారు రిలీజ్ చేస్తున్నాం. నా తర్వాతి చిత్రం కూడా సుభాష్ దర్శకత్వంలోనే ఉంటుంది'' అని చెప్పారు.

సస్పెన్స్ థ్రిల్లర్

● మోహన్ వడ్లపట్ల, జో శర్మ

జో శర్మ, సంబీత్ ఆచార్య ప్రధాన తారాగణంగా మోహన్ వడ్లపట్ల స్వీయ దర్శకత్వంలో నిర్మించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'ఎమ్ 4 ఎమ్' (మోటివ్ ఫర్ మర్డర్). పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ద్వారా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా ఈ నెల 8న రిలీజ్ కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి తెలుగు సినీ దర్శకుల సంఘం అధ్యక్షుడు వీఎన్ ఆదిత్య, దర్శకుడు వి. సముద్ర హాజరై, సినిమా హిట్టవ్వాలని కోరారు. ''మా చిత్రానికి ఇప్పటికే 25 దేశాల్లో 50కిపైగా అంతర్జాతీయ అవార్డులు వచ్చాయి'' అన్నారు జో శర్మ. ''ఈ మూవీలోని సీరియల్ కిల్లర్ ఎవరో ముందుగా చెప్పిన వారికి లక్ష రూపాయల నగదు బహుమతి ఉంటుంది'' అన్నారు మోహన్ వడ్లపట్ల.

బులియన్ (బంగారం 10 గ్రా.: వెండి కిలో) మే 4న ముగింపు రూ.లలో

హైదరాబాద్		విజయవాడ		విశాఖపట్నం		రాజమండ్రి		ప్రొద్దుటూరు		చెన్నై	
బంగారం (24 క్యారెట్లు)	1,51,920	బంగారం (24 క్యారెట్లు)	1,53,840	బంగారం (24 క్యారెట్లు)	1,49,620	బంగారం (24 క్యారెట్లు)	1,53,840	బంగారం (24 క్యారెట్లు)	1,51,500	బంగారం (24 క్యారెట్లు)	1,52,730
బంగారం (22 క్యారెట్లు)	1,40,280	బంగారం (22 క్యారెట్లు)	1,38,350	బంగారం (22 క్యారెట్లు)	1,37,150	బంగారం (22 క్యారెట్లు)	1,42,500	బంగారం (22 క్యారెట్లు)	1,39,380	బంగారం (22 క్యారెట్లు)	1,40,000
వెండి	2,45,000	వెండి	2,56,700	వెండి	2,70,000	వెండి	2,56,700	వెండి	2,48,000	వెండి	2,70,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యం నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక టీడీపీ నాయకులు సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని 21వ వార్డులో నివాసం ఉంటున్న జల్లా చిన్నబాబుకు రూ.41,084లు, 22 వార్డులో నివాసం ఉంటున్న దూళ్లి దిలీప్‌శ్రీరామ్‌కు రూ.40,643ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారి నివాసాలకు వెళ్లి అందజేశామని తెలిపారు. చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారాలోకేష్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు గాజుల శ్రీనివాసరావు, సీహెచ్ హరినాథ్, అంకలరావు, శైలజ, కుసుమ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ప్రోత్సాహక నగదు అందజేత

తాడేపల్లి రూరల్: 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినికి సోమవారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు జొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉండవల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని రాజమండ్రి నాగవైష్ణవి 536 మార్కులు సాధించిందని.. ఆ విద్యార్థినికి రూ.10 వేల నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరోజని, ఉపాధ్యాయులు ఆంజనేయులు, భారతి, బెన్హర్, టీడీపీ నాయకులు దాసరి కృష్ణ, తోట సాంబశివరావు, వంగ నరేంద్ర, జొన్న శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

ఫిరంగిపురం: బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.ప్రసన్నరాణి అన్నారు. మండలంలోని మేరికపూడి సెక్టారు గుండాలపాడు ఎస్సీ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం కిశోర వికాసం(వేసవి సెలవుల శిక్షణ) కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు సమావేశం నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత, లైఫ్ స్కిల్స్, ఉన్నత విద్య ఆవశ్యకత, డిజిటల్ లైఫ్ వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఆయాలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎంలో వర్క్‌షాప్ నేడు

మంగళగిరి టౌన్: మంగళగిరి మండలం నీరుకొండలోని ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో మంగళవారం క్వాంటమ్ వ్యాలీ ఆధ్వర్యంలో అడ్వాన్స్‌డ్ అల్గారిథమ్స్ వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు వర్సిటీ ఉపకులపతి ఆచార్య సతీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ సోమవారం వర్సిటీలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉదయం 9.30 గంటలకు వర్క్‌షాప్ ప్రారంభమవుతుందని, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని వివరించారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవిష్యత్ ప్రణాళికలో భాగంగా అడ్వాన్స్‌డ్ అల్గారిథమ్స్ తయారు చేసే ప్రక్రియలో ఈ వర్క్‌షాపును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌కు దేశవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత సంస్థలు సీఎస్ఐఆర్, సీ–డాక్, ఎస్ఎస్‌టీఎల్, వివిధ వర్సిటీ ప్రొఫెసర్లు, టెక్నాలజీ నిపుణులు, పరిశోధక ప్రముఖులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఐబీఎం టెక్నాలజీ నిపుణులు సమగ్ర శిక్షణ అందించనున్నారని వెల్లడించారు.

సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం

సీఆర్డీఏ గ్రీవెన్స్ డేలో కమిషనర్, అడిషనల్ కమిషనర్లు

రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న సీఆర్డీఏ అధికారులు

తాడికొండ: రాజధానిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 53 ఫిర్యాదులు అందాయని సీఆర్డీఏ అధికారులు తెలిపారు. రిటర్నబుల్ ప్లాట్ల రీ అలాట్మెంట్, ల్యాండ్ పూలింగ్ తదితర సమస్యలపై రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను కమిషనర్ వి.విజయ రామరాజు, అడిషనల్ కమిషనర్లు ఎ.భార్గవతేజ, కొల్లాబత్తుల కార్తీక్‌లకు అందజేశారు. అర్జీదారులు అందించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని వారు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. రైతులు, స్థానికుల సౌకర్యార్థం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సిటిజన్ గ్రీవెన్స్ సెంటర్(సీజీసీ) వద్ద రోజూ పనివేళలలో కూడా తమ సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాయపూడిలో ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్ డే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, ఏపీ సీఆర్డీఏ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిణి పి.జయశ్రీ, సర్వే విభాగ డిప్యూటీ డైరెక్టర్ జి.పాండురంగ రామకృష్ణన్, అడిషనల్ డైరెక్టర్(లీగల్) ఎం.వెంకటేశ్వరరావు, డైరెక్టర్–ల్యాండ్స్(క్యాపిటల్ సిటీ) ఎస్.వసంత రాయుడు, ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బి.సురేష్‌కుమార్, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగ డైరెక్టర్ వి.సునీత, ఐటీ విభాగ డైరెక్టర్ బి.మల్లికార్జున రెడ్డి, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జలీన్ రాయ్, కమ్యూనికేషన్స్ జాయింట్ డైరెక్టర్ జి.రామరాజు, ఐటీ విభాగ అడిషనల్ డైరెక్టర్ కుశ్వంత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కేఎస్ భాగ్యరేఖ, పి.పద్మావతి, బి.సాయి శ్రీనివాస నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన షేక్ సుభాని, ఇమాంబి, గురవయ్య, మాణిక్యరావు, సూర్యప్రకాష్‌లతో కలసి ప్రారంభించి మాట్లాడారు. కార్మికులు తమకు రావాల్సిన బకాయిల కోసం 517 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యను పరిష్కరించడానికి ముందుకు రావాలని కోరారు. కార్మికుల పరిహారాన్ని న్యాయంగా చెల్లించి, ఫ్యాక్టరీ భూముల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని యాజమాన్యాన్ని కోరుతున్నామన్నారు. దీక్షల్లో విజయశ్రీ, నాగేశ్వరరావు, సాంబశివరావు, యహోషువా, పిచ్చయ్య కూర్చొన్నారు. కార్యక్రమంలో సారమ్మ, వై.సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీ దుకాణంలో చోరీ

రెంచీలతో సహా దొంగిలించిన దొంగలు

చోరీకి గురైన బ్యాటరీ దుకాణం

తాడేపల్లి రూరల్: ఉండవల్లి సెంటర్ హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా గల బ్యాటరీ దుకాణంలో చోరీ ఘటన చోటుచేసుకుంది. దీనిపై బాధితుడు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. బ్యాటరీ దుకాణం యజమాని ఎస్.శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ఉమ్మడిగా ఉన్న పంచర్‌షాపు, బ్యాటరీ షాపులను మూసివేసి ఇంటికి వెళ్లారు. ఉదయం 6 గంటలకు బ్యాటరీ డెలివరీ ఇచ్చేందుకు వచ్చిన శ్రీనివాసరెడ్డి షట్టర్ తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించి షాపు లోపలకు వెళ్లి చూశారు. లోపల ఉన్న నాలుగు బ్యాటరీలు, నాలుగు సెల్ఫ్ మోటార్లు, రెంచీలు, బ్యాటరీ వైర్లు, పాత వైర్లు మొత్తం చోరీకి గురైనట్లు గుర్తించానని తెలిపారు. చోరీకి గురైన వస్తువుల విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని, ఘటనపై తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాసరెడ్డి వివరించారు.

జీవనోపాధిపై దెబ్బ..

తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధిలో చిల్లర దుకాణాలు, ఇంటి ముందు పార్క్ చేసిన బైక్‌లు, ఇతర షాపుల్లో దొంగతనాలకు పాల్పడుతూ చిరు వ్యాపారులు, చిన్న చిన్న చేతివృత్తిదారులపై దొంగలు ప్రతాపం చూపిస్తుండడంతో వారి జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇంటి ముందు పార్క్ చేసిన ఆటోల్లో బ్యాటరీలు, సెల్ఫ్ మోటార్లు దొంగతం చేస్తుండడంతో ఆటో డ్రైవర్లు అప్పు చేసి కొత్త వాటిని కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పోలీసులు దొంగతనాలపై దృష్టి సారించి చిరు వ్యాపారులను కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు.

ప్రమాదంలో గాయపడిన కార్మికురాలికి పరామర్శ

కార్మికురాలిని పరామర్శిస్తున్న కార్మిక సంఘం నాయకులు

తాడికొండ: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న రాజధాని పారిశుద్ధ్య కార్మికురాలు అంజలిని రాజధాని ఏరియా పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు, క్యాబ్ ఏజెన్సీ ప్రతినిధులు సోమవారం పరామర్శించారు. రాజధానిలోని వెలగపూడి రోడ్డులో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న మల్కాపురానికి చెందిన కార్మికురాలు అంజలిని లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆమెను మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అంజలిని రాజధాని ఏరియా పారిశుద్ధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రవి, అధ్యక్షురాలు సీహెచ్ సుశీల, పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకురాలు ఎల్.సుఖవేణిలు పరామర్శించారు. బాధితురాలికి మెరుగైన వైద్య సౌకర్యాలు అందించే విధంగా చూడాలని ఏజెన్సీ ప్రతినిధులను కోరారు. కార్మికురాలు కోలుకునే వరకు ఆమె కుటుంబ పోషణ నిమిత్తం నిత్యావసర సరుకులను ఏజెన్సీ ద్వారా అందించాలని రవి సూచించారు.

స్థానిక పాలనలో పిల్లలకు భాగస్వామ్యం కల్పించాలి

మాట్లాడుతున్న గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్ విద్యా

తాడికొండ: స్థానిక పాలనలో పిల్లలకు భాగస్వామ్యం కల్పించాలని గుడ్ షెపర్డ కాన్వెంట్ సిస్టర్ విద్యా అన్నారు. సోమవారం తుళ్లూరు మండలం మందడం గ్రామంలో గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్‌లో భాగంగా క్రాంతి చిల్డ్రన్ పార్లమెంట్ సభ్యుల సమావేశం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. సిస్టర్ విద్యా మాట్లాడుతూ.. సమాజంలోని నిరక్షరాస్యత, స్థానిక సుపరిపాలన సమస్యల వంటి అంశాలను ప్రస్తావించి, ఆ సమస్యలకు పరిష్కారాలను అధికారుల వద్ద నుంచి విద్యార్థులు కోరుతున్నారని, పరిపాలనలో పిల్లలకు మద్దతు ఇస్తున్నప్పుడు విద్యార్థులు గళం వినిపించగలుగుతారని అన్నారు. స్థానిక పరిపాలనలో పిల్లల భాగస్వామ్యం పట్ల పెద్దల ఆలోచనా విధానాన్ని మార్చుకుని పిల్లలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పెద్దిపాగ అనిల్ కుమార్, వై.రత్నం, హైకోర్టు అడ్వకేట్ ఎస్.నాగమణి, బి.వి జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

తల్లికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన కుమార్తె!



తెనాలిరూరల్: తల్లికి కుమార్తె తలకొరివి పెట్టి కన్న రుణం తీర్చుకుంది. వివరాల్లోకి వెళితే..తెనాలి మండలంలోని సంగంజాగర్లమూడి గ్రామానికి చెందిన కుర్రా శివనాగాంజలి(50) రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతూ ఆదివారం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో మృతి చెందింది. భర్తతో విడిపోయి ఉంటున్న ఈమెకు కుమారుడు నాగగణేష్,, పూజిత సంతానం. పూజితకు వివాహమైంది. గణేష్ ఆరునెలల కిందట రోడ్డుప్రమాదంలో మృతి చెందాడు. రోడ్డు ప్రమాదం కారణంగా తల్లి శివనాగాంజలి మృతి చెందడంతో కుమార్తె పూజిత ఆమెకు అంత్యక్రియలు జరిపించి కన్న రుణాన్ని తీర్చుకుంది.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచిన వారు సంప్రదించండి.

99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

ఉర్దూ భాషాభివృద్ధికి అకాడమి నిరంతర కృషి

నూతనంగా నియమితులైన వైస్ చైర్మన్లను సత్కరిస్తున్న ఫారుక్

మంగళగిరి టౌన్: ఉర్దూ భాషాభివృద్ధికి అకాడమి నిరంతర కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమి చైర్మన్ మొహమ్మద్ ఫారుక్ షిబ్లీ తెలియజేశారు. మంగళగిరి పట్టణంలోని ఆటోనగర్‌లో గల ఉర్దూ అకాడమి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నూతనంగా నియమితులైన వైస్‌చైర్మన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైస్ చైర్మన్లుగా నియమితులైన రాజంపేట నియోజకవర్గ కార్యదర్శి ఖాదర్ ఖాన్, పులివెందుల నియోజకవర్గం నుంచి మొహబూబ్ బాషాలతో ప్రమాణ స్వీకారం చేయించి వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫారుక్ మాట్లాడుతూ.. దేశంలో 50 ఏళ్లుగా ఉర్దూ అకాడమి విజయవంతంగా కొనసాగుతోందని తెలియజేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వారు తమ పదవుల్లో నిబద్ధతతో పనిచేసి ఉర్దూ భాషకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అక్రమ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

చర్మకారుల భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలి

శ్రీ బాబు జగ్జీవన్‌రామ్ చర్మకార భవన్

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని ఐటీసీ కంపెనీ వద్ద ఏర్పాటు చేసిన శ్రీ బాబు జగ్జీవన్‌రామ్ చర్మకార భవన్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం అధ్యక్షులు బుల్లా రాజారావు కోరారు. సోమవారం తాడేపల్లి ఐటీసీ పెట్రోల్ బంకు వద్ద కోర్టు కేసులో ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ చర్మకారుల భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ.. 2024వ సంవత్సరంలో ఎస్సీ సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.57 లక్షలు కేటాయించి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చర్మకారులకు జీవనోపాధి చూపించేందుకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించిందని అన్నారు. అనంతరం కొంతమంది ఈ భవనంపై కోర్టుకు వెళ్లడంతో ప్రారంభోత్సవానికి నోచుకోలేదని వివరించారు. మంగళగిరి ఎమ్మెల్యే, ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చర్మకారుల భవనంపై ఉన్న కోర్టు కేసును వెంటనే పరిష్కరించి చర్మకారులకు భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

తాగునీరు.. రోడ్డుపాలు

చర్చి సెంటర్ వద్ద రోడ్డుపై పారుతున్న తాగునీరు

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని పలు వార్డులకు రక్షిత మంచినీటి పథకం ద్వారా పంపిణీ చేస్తున్న తాగునీరు లీకులతో కలుషితమవుతోంది. వార్డుల్లోని పలు ప్రాంతాల్లో నీరు రోడ్డుపైనే ప్రవహిస్తుండడం.. కొన్ని చోట్ల మురుగు కాలువల వద్ద పారుతుండడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. పలు ప్రాంతాల్లో మురుగు కాలువల సమీపంలో నీటి సరఫరా లీకులు ఉండడంతో లీకుల ద్వారా మురుగు పైపుల్లోకి చేరి ఆ నీటిని తాగే ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని చెబుతున్నారు. గ్రామంలో తాగునీరు వదిలిన సమయంలో లీకులను గుర్తించి వాటిని సరిచేయాల్సిన సంబంధిత అధికారులు, సిబ్బంది ఆ దిశగా ప్రయత్నం చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. నీటి కలుషితం ద్వారా రోగాలు రాకముందే లీకులు గుర్తించి వాటిని నియంత్రించాలని కోరుతున్నారు.

8న విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

తెనాలి: 'డీజిల్, పెట్రోల్ కొరత వస్తే ప్రత్యామ్నాయం ఏమిటి' అనే అంశంపై రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్‌స్టేషను అవుట్ గేట్ ఎదురుగా ఉన్న ఈ–కన్వెన్షను హాలులో ఆదివారం రాత్రి ఏర్పాటైన సభకు క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. చిత్రలేఖన పోటీల్లో విజేతలు నాగసాయి, రామకృష్ణ, రమ్యలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈనెల 8వ తేదీన వరల్డ్ పీస్, యాంటీ డ్రగ్స్ అంశాలపై ఉదయం 8 గంటల నుంచి చిత్రలేఖన పోటీలు ఉంటాయని తెలిపారు. విజేతలకు 9వ తేదీన బహుమతులు ఇస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకటపూర్ణచంద్, కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి సరోజ్‌బాబు ప్రసాద్, సెక్రెటరీ ఎలెక్ట్ కొల్లి రాజేంద్రప్రసాద్, డిస్ట్రిక్ క్యాబినెట్ కన్నెగంటి మురళీకృష్ణ, ధూళిపాళ్ల రవీంద్రనాథ్, చేతన్ రాజ్ కోటారి, నరేష్ కుమార్ జైన్, దర్శి జీవనలత, కోగంటి జగదీశ్వరమ్మ, బత్తుల వెంకటేశ్వరరావు, ఆలపాటి కిరణ్‌చౌదరి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తెనాలిరూరల్: రైలు నుంచి జారి పడి గాయాలపాలైన గుర్తుతెలియని వ్యక్తి చికిత్సపొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు..సుమారు 55ఏళ్ల వ్యక్తి ఏప్రిల్ 30న తెనాలి చుండూరు స్టేషన్ల మధ్య మోదుకూరు సమీపంలో రైలు నుంచి జారిపడి గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని 108లో గుంటూరు సమగ్ర వైద్యశాలకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 2వ తేదీన మృతి చెందాడు. మృతదేహాన్ని వైద్యశాల మార్చురీలో ఉంచారు.

106 మద్యం బాటిళ్లు స్వాధీనం

కొల్లిపర: మండల పరిధిలోని అత్తోట గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న పుష్ప బిర్యానీ పాయింట్ ఓనర్ దైవాల సాయిసుబ్రహ్మణ్యంను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ ఎన్‌సీ ప్రసాద్ సోమవారం తెలిపారు. అతని వద్ద నుంచి 106 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ మేరకు సాయి సుబ్రమణ్యంపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా, కోర్టు అతనికి రిమాండ్ విధించినట్లు తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెల్టుషాపుల నిర్వహించే వారి సమాచారాన్ని తెలియజేయాలని, సమాచారం ఇచ్చినవారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ వివరించారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

తాడేపల్లి రూరల్: ఉండవల్లిలో దివీస్ లాబొరేటరీస్ సహకారంతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం స్థానిక టీడీపీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించేందుకు మంత్రి నారా లోకేష్ దివీస్ లాబొరేటరీస్ వారి సహకారంతో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. వాటర్ ప్లాంట్ వద్ద తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ 20 లీటర్ల వాటర్ క్యాన్లను 50 మందికి ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ముమ్మిడి సత్యనారాయణ, దాసరి కృష్ణ, వంగా నరేంద్ర, జంగాల వెంకటేష్, రాము, జ్యోతిబస్, రాయపూడి కిరణ్, స్వర్ణశంకర్, లీలాకృష్ణ, రమేష్, నాగభూషణం, కిరణ్, రజని, సత్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

లారీ ఢీకొనడంతో దెబ్బతిన్న ఆటో

తాడేపల్లి రూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని బ్రహ్మానందపురం వడ్డేశ్వరం రోడ్డు మధ్య గల ఎయిమ్స్ రోడ్డులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌తో సహా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటనలో ఓ చిన్నారి స్వల్పంగా గాయపడింది. సేకరించిన వివరాల ప్రకారం.. ఎయిమ్స్ నుంచి వస్తున్న ఆటోను వడ్డేశ్వరం బైపాస్ నుంచి బ్రహ్మానందపురం వైపు వస్తున్న ఓ టిప్పర్ లారీ అతివేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో బోల్తాపడింది. ఆటోలో ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తి, డ్రైవర్, ఓ చిన్నారి ఉన్నారు. డ్రైవర్, ఇద్దరు మహిళలు, వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా చిన్నారికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు 108లో వైద్యం నిమిత్తం ఎయిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఘటనపై తాడేపల్లి పోలీసులు విచారణ చేపట్టారు.

ప్రమాదం.. ద్విచక్రవాహనాలపై ప్రయోగం!

రెండు ద్విచక్రవాహనాలపై పొడవాటి వెదురు బొంగును తీసుకువెళుతున్న యువకులు

తాడేపల్లిరూరల్: వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు, అధికారులు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నా కొంతమంది వాహనదారులు పట్టించుకోవడం లేదు. సోమవారం రెండు ద్విచక్రవాహనాలపై ఇద్దరు యువకులు, ఇద్దరు బాలురు ప్రమాదం అని తెలిసినా 25 అడుగుల పొడవు గల వెదురు బొంగును రెండు ద్విచక్రవాహనాలపై వెనుక ఉన్న ఇద్దరు బాలురు భుజాలపై పెట్టుకుని ఉండవల్లి సెంటర్ నుంచి ప్రకాష్‌నగర్ వరకు ప్రయాణం కొనసాగించారు. వెదురుబొంగు తీసుకువెళ్లే క్రమంలో ముందు ద్విచక్రవాహనం కొంచెం వేగంగా వెళితే వెనుక ఉన్న ద్విచక్రవాహనం అదుపుతప్పే ప్రమాదం ఉంది. ఆ వెదురు బొంగును వెనుక ఉన్న వాహనదారులు వెనుకకు.. ముందుకు భుజాలపై జరుపుతుండడంతో దిచక్రవాహనంపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సాయిబాబా గుడి వద్ద వెనుక వాహనం అదుపు తప్పడంతో వారి వెనుక వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ నర్సింగ్(MPHW), ల్యాబ్ టెక్నీషియన్ (MLT), అగ్రికల్చర్అసిస్టెంట్, వెటర్నరీఅసిస్టెంట్, జనరల్ నర్సింగ్(GNM), M.S.M కాలేజీ, గోరంట్ల, GNT. 7386706839, 7780494333, 7386406839

SERVICES

GOLD FINANCE

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 83338 33368

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

BUSINESS OFFER

■ ITR/Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి : 7406393937

MARRIAGE SERVICE

■ ఆరాధన (టీవీ) మ్యాట్రిమోని నిర్వహించు క్రైస్తవ వివాహ పరిచయ వేదిక, మే నెల 9వ తేది, 2వ శనివారం ఉ.10 నుండి సా.5 వరకు @ సెయింట్ మ్యాథ్యూస్ లూథరన్ వెస్ట్ ప్యారిష్ చర్చ్, రమేష్ హాస్పిటల్ దగ్గర, నగరం పాలెం, గుంటూరు. ప్రొఫైల్స్ వాట్సాప్ చేయండి. Ph: 7702777067 www.aradanamatrimony.com

REAL ESTATE

PLOT FOR SALE

■ రెసిడెన్షియల్ జోన్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఇంటి స్థలాలు, చ.గ కేవలం రూ.1000/–లకే సంప్ర॥ 9398875236, 9493392375

RENT

■ For Rent Tenali Kopalli Road Godam 60l .40w 20h, Amaravathi Plots ground floor and 3rd floor for office,banks services 1st floor for residential. Contact 9441957952

WANTED

■ ఆఫీస్ గర్ల్స్/బాయ్స్ కావలెను.9th,18to 35సం॥ల లోపు స్త్రీ/పురుష అభ్యర్థులు తమ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డుతో కన్సల్టెన్సీ, డి.నెం.6-5-66, 5/1, అరండల్‌పేట, గుంటూరు SBI ప్రక్క బిల్డింగ్, 3వ ఫ్లోర్‌కు హాజరు కాగలరు.

■ వర్క్ ఫ్రమ్ హోమ్ పార్ట్ టైమ్ ఫుల్ టైమ్ జాబ్ 45సం॥ అనుభవం ఉన్న కంపెనీ, స్టార్టింగ్ జీతం– 10వేలు, ఎక్స్‌పీరియన్స్ అవసరం లేదు, మిగతా ఇన్ఫర్మేషన్ కోసం సంప్ర॥ 8464846673

■ తెనాలిలోని కృష్ణ టెక్స్ పాట్లీ నందు క్యాషియర్ కలెక్షన్ చేయుటకు స్టాఫ్ కావలెను. అ: 10th-డిగ్రీ, జీతం: 15–18వేలు, తెనాలి పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 9866424243

■ కృష్ణసాయి క్లాత్ స్టోర్స్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్, హెల్పర్స్ స్త్రీలు/పురుషులు కావలెను. మంచి జీతం, ఇంట్రెస్ట్ వారు మాత్రమే సంప్ర॥ నాయర్‌హోటల్‌సెంటర్,లక్ష్మీపురం. 9885513844

■ మండలాల వారీగా మార్కెటింగ్ లీడర్స్ (M) 100, (F)100 కావలెను. నెలకు అత్యధికంగా సంపాదించుకునే అవకాశం. LIC ఏజెంట్స్, రిటైర్డ్ టీచర్స్, గృహిణులు. సంప్ర॥ 9398875236

■ Wanted teachers for KG to 10th, PET, Academic Incharges (All Subjects) For the year 26-27, For a School in Gnt. 80969 70673

■ Wanted Lady Clerk and Teachers for Lower Classes (LKG to VII) all Subjects. GKR High School, Pattabhi puram, 1st Lane, Gnt-6. 8897682399

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు తాడేపల్లి, మణిపాల్ హాస్పిటల్, కొలనుకొండ, మంగళగిరి ఏరియాలలో 12గం॥ పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 9959576707

■ గుంటూరు & పల్నాడు జిల్లాలో బ్యాంకింగ్ అనుబంధ సంస్థలో కలెక్షన్ చేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కా॥ అనుభవం + ఫ్రెషర్స్.టూవీలర్. 99499 72701, 89775 75555.

■ శివకార్తికేయ హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 20K. Ph: 9912011499, 9912011899

ఈ పత్రికలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం పంపాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే రకాల క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించాలి.

బెంగాల్: బీజేపీ, టీఎంసీ పర్ఫార్మెన్స్ రిపోర్ట్

తృణమూల్ కంచుకోట..

పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న సీట్లు ఇవి. వరుసగా గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ 10 శాతం చొప్పున ఓట్ల తేడాతో ఆయా సీట్లను తృణమూల్ గెలుచుకుంది. కానీ ఈసారి తృణమూల్ కంచుకోటను బీజేపీ బద్దలుకొట్టింది.



38 సీట్లు
బీజేపీ 24
టీఎంసీ 13

ఉత్తర బెంగాల్

పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తరాది ప్రాంతంలో ఉన్న మొత్తం సీట్ల సంఖ్య ఇది. ఈ సీట్లలో బీజేపీ మెజారిటీ సీట్లను గెలుచుకోగా తృణమూల్ రెండో స్థానంతో సరిపెట్టుకుంది.



56 సీట్లు
బీజేపీ 40
టీఎంసీ 15

నైరుతి బెంగాల్..

పశ్చిమ బెంగాల్‌లోని ఆగ్నేయ ప్రాంతంలో ఉన్న సీట్లు ఇవి. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్, బీజేపీ ఈ సీట్లలో హోరాహోరీగా తలబడ్డాయి. అయితే తృణమూల్‌తో పోలిస్తే కమలదళం ఇక్కడ కాస్త ఎక్కువ సీట్లు గెలుచుకుంది.

119 సీట్లు
బీజేపీ 103
టీఎంసీ 16

ఆగ్నేయ బెంగాల్

పశ్చిమ బెంగాల్‌లోని నైరుతి ప్రాంతంలో ఉన్న సీట్ల సంఖ్య ఇది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాంతంలోని అత్యధిక సీట్లను బీజేపీ తన ఖాతాలో వేసుకోగా తృణమూల్ కాంగ్రెస్ మాత్రం ఇక్కడ పూర్తిగా చతికిలపడింది.



85 సీట్లు
బీజేపీ 43
టీఎంసీ 37

గ్రేటర్ కోల్‌కతా

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా పరిధిలోకి వచ్చే అసెంబ్లీ సీట్ల సంఖ్య ఇది. ఇక్కడ కూడా అధికార తృణమూల్ కాంగ్రెస్‌ను కమలదళం వెనక్కి నెట్టి ఎక్కువ సీట్లను తన ఖాతాలో వేసుకుంది.



34 సీట్లు
బీజేపీ 21
టీఎంసీ 12

94 'సర్'ప్రభావ సీట్లు..

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) వల్ల ఈసారి ఎన్నికల్లో ప్రభావితమైన సీట్లు ఇవి. 2021 ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్నికల్లో ఆయా సీట్లలో 10 శాతానికిపైగా ఓటర్ల శాతం తగ్గింది. 2021 ఫలితాలతో పోలిస్తే ఈసారి బీజేపీ ఇక్కడ భారీగా లబ్ధి పొందగా తృణమూల్ మాత్రం భారీగా సీట్లను కోల్పోయింది.

బీజేపీ 68
టీఎంసీ 25

బీజేపీ గెలుపుతో కోల్‌కతాలో రంగులు చల్లుకుంటూ కార్యకర్తల ఉత్సాహం

ఎన్నికల ఫలితాలపై కోల్‌కతాలో కంటనీరు పెట్టుకుంటున్న టీఎంసీ కార్యకర్త

కోల్‌కతాలో ఝాల్‌మురీ రుచి చూస్తూ పండగ చేసుకుంటున్న బీజేపీ మద్దతుదారులు

బీజేపీ పంచతంత్రం

బెంగాల్‌లో బీజేపీకి అండగా నిలిచిన మహిళలు, మథువాలు

కాషాయం పార్టీకి ఓటువేసిన బెంగాలీ వలసదార్లు ● విస్తృత ప్రచారంతో బలం పెంచుకున్న బీజేపీ

పశ్చిమ బెంగాల్‌లో 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనను కమలం పార్టీ కూలదోసింది. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు పొరపాటని రుజువు చేస్తూ ఊహించని విజయం దక్కించుకుంది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలన్న 'దీదీ'మమతా బెనర్జీ ఆశయం నెరవేరలేదు. 'మా, మాటీ, మానుష్'నినాదాన్ని ఈసారి బెంగాలీలు విశ్వసించలేదు. 34 ఏళ్లపాటు అవిచ్ఛిన్నంగా సాగిన కమ్యూనిస్టుల పరిపాలనను అంతం చేసి 2011లో తొలిసారిగా అధికారంలోకి వచ్చిన మమతా బెనర్జీ 15 ఏళ్ల తర్వాత పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికల ఫలితాలను నిర్దేశించడంలో ప్రధానంగా ఐదు కారణాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల్లో మహిళలు, ముస్లింలు, వలసదార్లు, హిందూ మతస్థులైన మథువా సామాజికవర్గం, బీజేపీ యంత్రాంగం కీలక పాత్ర పోషించింది. రాష్ట్రంలో తమ పార్టీకి ప్రధాని మోదీ ఏకైక ఆకర్షణగా నిలిచారు. ప్రచారంలో అంతా తానై వ్యవహరించారు. పార్టీకి ఆయనే అతిపెద్ద ఆశాకిరణంగా మారారు. గెలుపు బాధ్యతను భుజాన వేసుకొని పనిచేశారు. పార్టీ యంత్రాంగాన్ని ముందుకు నడిపించారు. విజయంలో ఆయనకు సింహభాగం వాటా దక్కుతుందని బీజేపీ శ్రేణులు అంటున్నాయి. మరోవైపు స్ట్రీట్ ఫైటర్ అనే ఇమేజ్‌తో సీఎం మమతా బెనర్జీ దేశ రాజకీయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అయితే, ఈసారి తన రాజకీయ జీవితంలోనే అత్యంత కఠినమైన పరీక్షను ఎదుర్కొన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడం, ఎస్ఐఆర్ ద్వారా 90 లక్షల ఓట్లు తొలగింపునకు గురికావడం, హిందూ ఓటు బ్యాంకు బీజేపీ వెనుక సంఘటితం కావడం, శాంతి భద్రతలు దిగజారడం వంటివి తృణమూల్‌ను ఓడించాయి.

– సాక్షి, నేషనల్ డెస్క్

మహిళలు

బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఇన్నాళ్లూ మహిళలే వెన్నుముకగా నిలిచారు. ఆ పార్టీ వరుసగా మూడుసార్లు గెలిచిందంటే మహిళల ఆదరణే ప్రధాన కారణం. వారి సంక్షేమం కోసం మమతా బెనర్జీ ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకొచ్చింది. ఇందులో ముఖ్యమైనది 'లక్ష్మీ భండార్'. ఈ పథకం కింద పేద మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు జమ చేశారు. చదువుకొనే బాలికలను ప్రోత్సహించడానికి, బాల్య వివాహాలను అరికట్టడానికి కన్యాశ్రీ పథకాన్ని అమలు చేశారు. కానీ, కోల్‌కతాలో ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థిపై అత్యాచారం, హత్య ఘటన టీఎంసీ సర్కార్‌పై మాయని మచ్చగా మిగిలిపోయింది. రాష్ట్రంలో మహిళలపై వేధింపులు పెచ్చుమీరాయి. దీంతో ప్రభుత్వంపై మహిళల్లో వ్యతిరేకత పెరిగింది. పరిస్థితిని గమనించిన బీజేపీ మహిళలను ఆకట్టుకొనే ప్రయత్నాలు చేసింది. తాము అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు భద్రత కల్పిస్తామని, వారి సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చింది. మేనిఫెస్టోలో మహిళా సంక్షేమ పథకాలు ప్రకటించింది. అంతేకాకుండా ఆర్‌జీకర్ ఆసుపత్రి ఘటనలో బలైపోయిన విద్యార్థిని తల్లిని బీజేపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దించారు. ఇవన్నీ బీజేపీ పట్ల మహిళల్లో సానుకూలత పెంచాయి.

ముస్లింలు

బెంగాల్ జనాభాలో ఏకంగా 27 శాతం ఉన్న ముస్లింలు ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా మారారు. వారంతా తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి గట్టి మద్దతుదార్లు. 30 శాతం నుంచి 90 శాతం దాకా ముస్లిం జనాభా ఉన్న నియోజవకర్గాలు 146 ఉండగా, 2021లో టీఎంకే 131 స్థానాలు గెల్చుకుంది. గత 15 ఏళ్లుగా మెజార్టీ సీట్లు దక్కించుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్(ఎన్ఆర్‌సీ) వంటి ముస్లింలలో భయాన్ని పెంచాయి. బెంగాల్‌లో అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) అమలు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఈ పరిణామాల వల్ల ముస్లింలు ఈసారి కూడా అండగా నిలవడంతో దీదీ పార్టీ చెప్పుకోదగ్గ స్థాయిలో సీట్లు గెల్చినట్లు స్పష్టమవుతోంది. మైనార్టీల అండ లేకపోయినా హిందువులు తమకు అనుకూలంగా ఓట్లు సంఘటితం కావడం బీజేపీకి కలిసొచ్చింది.

వలసదార్లు

బెంగాల్‌లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక స్థానికులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం పరిపాటి. ఈ వలసదార్లు అత్యంత ప్రభావవంతమైన వర్గంగా మారిపోయారు. చాలాస్థానాల్లో ఫలితా లను నిర్దేశించేది వారేనంటే అతిశయోక్తి కాదు. ఈసారి ఓటర్ల జాబితాలో పేర్లు ఉండటానికి, చట్టబద్ధమైన నివాసితులుగా గుర్తింపు పొందడానికి ఓటు వేయడం తప్పనిసరి అనే ప్రచారం జరిగింది. అందుకే ఇతర రాష్ట్రాల్లో ఉన్న బెంగాలీ వలస కార్మికులు, ఇతర వృత్తి నిపుణులు ఓటు వేయడానికి పెద్ద సంఖ్యలో సొంత రాష్ట్రానికి తిరిగి వచ్చారు. స్థానికంగానే ఉద్యోగా లు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామంటూ బీజేపీ ఇవ్వడం వలసదార్లను ఆకర్షించింది. అందుకే వారు ఆ పార్టీకి అనుకూలంగా ఓటు వేసినట్లు తెలుస్తోంది.

మథువాలు

దళితులైన మథువాలు హిందువులే. వీరు రాష్ట్ర జనాభాలో 17% దాకా ఉంటారు. బీజేపీకి మద్దతుగా నిలిచారు. పొరుగుదేశాల్లో మత హింసకు గురై శరణార్థులుగా వచ్చిన మథువాలకు భారత పౌరసత్వం కల్పిస్తామని బీజేపీ ప్రకటించింది. బెంగాల్‌లో అట్టడుగున ఉన్న బీజేపీ గత ఎన్నికల్లో ప్రతిపక్ష స్థానానికి చేరుకోవడానికి కారణం మథువాల మద్దతే. ప్రస్తుత ఎన్నికల్లోనూ వారు బీజేపీని బలపర్చారు.

బీజేపీ యంత్రాంగం

బెంగాల్‌లో అధికారమే లక్ష్యంగా బీజేపీ పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు చాపకిందనీరులా చొచ్చుకొచ్చారు. గత రెండేళ్లుగా ఇంటింటి ప్రచారం, ప్రతి ఓటర్‌ను కలవడం వంటి కార్యక్రమాలతో పార్టీని బలోపేతం చేశారు. బూత్‌స్థాయిలో ప్రచారానికి బీజేపీ అగ్రనేతలు సైతం తరలిరావడం గమనార్హం.

సువేందు చేతిలో మమత మళ్లీ ఓటమి

కోల్‌కతా: ఈ ఎన్నికల్లో నందిగ్రామ్ చరిత్ర పునరావృతమైంది. టీఎంసీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సీఎం మమతా బెనర్జీ బీజేపీ నేత సువేందు అధికారి చేతిలో మరోసారి ఓటమి చవిచూశారు. సొంత నియోజకవర్గం భవానీపూర్‌లో సీఎం మమతా బెనర్జీని సువేందు 15వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించారు. ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతపై సువేందు విజయం సాధించడం తెల్సిందే. తృణమూల్ కాంగ్రెస్‌కు ఇది గట్టి దెబ్బగా మారింది. సువేందుకు 73,917 ఓట్లు పడగా, మమతకు 58,812 ఓట్లు పోలయ్యాయి. ఓట్ల లెక్కింపులో ఏడో రౌండ్‌కు వచ్చేసరికి 17 వేల ఓట్ల వరకు ఉన్న మమత మెజారిటీ..14వ రౌండ్‌కు వచ్చే సరికి 4 వేలకు తగ్గింది. ఆ తర్వాత, రౌండ్ల నుంచి వరుసగా సువేందు పైచేయి సాధించారు. సఖావత్ మెమోరియల్ గవర్నమెంట్ హైస్కూల్ కౌంటింగ్ కేంద్రం వద్ద చిట్టచివరి క్షణం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగింది. చివరికి సువేందు గెలుపు ఖాయమైంది.

బీజేపీ వందసీట్లు కొల్లగొట్టింది: మమత

చివరి క్షణం వరకు కౌంటింగ్ కేంద్రం వద్దే ఉన్న మమత ఫలితాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'ఇది మీరు గెలుపని అనుకుంటున్నారా? ఇది అనైతిక విజయం. రాష్ట్రంలోని వంద సీట్లను బీజేపీ లూటీ చేసింది. ఎన్నికల కమిషన్ కాదు, బీజేపీ కమిషన్'అంటూ నిప్పులు చెరిగారు. 'ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర బలగాల అండతో ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలన్నీ చట్టవిరుద్ధమని టీఎంసీ అధినేత్రి ఆరోపించారు. ఈసీ అవకతవకలకు వ్యతిరేకంగా మాట్లాడినందుకు తనపై విమర్శలు వచ్చాయన్నారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల అధికారి మనోజ్ అగర్వాల్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు.

అట్టడుగు నుంచి అధికార పీఠానికి..

- బెంగాల్‌లో పట్టుదలతో పైకి ఎదిగిన బీజేపీ
- సున్నా సీట్ల నుంచి ప్రస్థానం ఆరంభం
- 1982 నుంచి ఎన్నికల్లో పోటీ
- 2016లో తొలిసారిగా అసెంబ్లీలోకి ప్రవేశం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో బీజేపీ అట్టడుగు స్థాయి నుంచి అధికార స్థానానికి ఎదిగిన తీరు నిజంగా స్ఫూర్తిదాయకమే. బీజేపీ మాతృసంస్థ అయిన భారతీయ జనసంఘ్‌ను బెంగాలీ బాబూ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ స్థాపించారు. 1951లో భారతీయ జనసంఘ్ పురుడు పోసుకుంది. 1980 ఏప్రిల్ 6న బీజేపీ ఉనికిలోకి వచ్చింది. 1980వ దశకంలో బెంగాల్ ఎన్నికల్లో ఆ పార్టీ తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. పంచాయతీ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసింది. స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలే సాధించినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో కాలం కలిసిరాలేదు. 1982 అసెంబ్లీ ఎన్నికల్లో 52 స్థానాల్లో పోటీ చేయగా.. కేవలం 1.29 లక్షల ఓట్లు వచ్చాయి. సీట్లేవీ రాలేదు. 1984 లోక్‌సభ ఎన్నికల్లో 9 స్థానాల్లో పోటీ చేసి, 1.01 లక్షల ఓట్లు సాధించింది. 1987లో 57 అసెంబ్లీ స్థానాల్లో పోటీకి దిగింది. 1.34 లక్షల ఓట్లు దక్కించుకుంది. 1989 లోక్‌సభ ఎన్నికల్లో 19 సీట్లలో పోటీకి దిగి 5.29 లక్షల ఓట్లు కైవసం చేసుకుంది. ఆ తర్వాత జరిగిన పలు ఎన్నికల్లో పరాజయాలు తప్పలేదు. బెంగాల్ అసెంబ్లీలో అడుగుపెట్టాలన్న బీజేపీ కోరిక దశాబ్దాలపాటు నెరవేరలేదు. అప్పట్లో వామపక్షాలు అత్యంత బలంగా ఉండడం కాషాయ పార్టీ ఎదుగుదలకు ప్రతిబంధకంగా మారింది. అయితే, ఓట్ల శాతం క్రమంగా పెరుగుతూ రావడం బీజేపీకి ఊరటనిచ్చింది. ఎన్నికల్లో వరుస ఓటములు ఎదురవుతున్నప్పటికీ ఆ పార్టీ ఏనాడూ నిరాశ చెందలేదు. పట్టుదలతో పోరాడుతూ పైకి ఎదిగింది.

ప్రతి ఎన్నికలోనూ పెరిగిన ఓట్ల శాతం

1990వ దశకంలో రామజన్మభూమి ఉద్యమం బెంగాల్‌లో ఆ పార్టీకి మంచి ఊపునిచ్చింది. 1998లో 14 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ తొలిసారిగా ఒక స్థానాన్ని గెల్చుకుంది. 37.24 వేల ఓట్లు లభించాయి. 1999లో తృణమూల్ కాంగ్రెస్‌తో జట్టు కట్టి 13 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసి, రెండు స్థానాల్లో బీజేపీ జెండా ఎగురవేసింది. 39.28 లక్షల ఓట్లు వచ్చాయి. 2001 అసెంబ్లీ ఎన్నికల్లో 266 స్థానాల్లో పోటికి దిగింది. సీట్లు రాకున్నా 19.01 లక్షల ఓట్లు సాధించింది. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో 291 సీట్లలో పోటీచేసి, తొలిసారిగా మూడు స్థానాలు గెల్చుకొని పెను సంచలనం సృష్టించింది. అప్పటి నుంచి బీజేపీకి ఎదుగుదలకు అడ్డే లేకుండాపోయింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 293 సీట్లలో పోటీకి దిగి, 2.89 కోట్ల ఓట్లు సాధించి, 77 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. మొదటిసారిగా రెండో అతిపెద్ద పార్టీగా మారింది. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది. ఐదేళ్లలోనే ఏకంగా అధికార పీఠం దక్కించుకుంది.

దీదీ పతనానికి కారణాలెన్నో..

తృణమూల్ కాంగ్రెస్‌పై వెల్లువెత్తిన ప్రజా వ్యతిరేకత

- దూరమైన హిందూ ఓటు బ్యాంకు
- ఎస్ఐఆర్‌తో 90 లక్షల ఓట్లు తొలగింపు కూడా కారణమైంది

పశ్చిమ బెంగాల్ ప్రజలతో దీదీ(అక్క) అని ఆప్యాయంగా పిలిపించుకున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత మమతా బెనర్జీ రాజకీయంగా సంచలనాలకు మారుపేరు. కరడుగట్టిన కమ్యూనిస్టులకే చుక్కలు చూపించిన నాయకురాలిగా 15 ఏళ్లపాటు అప్రతిహతంగా పాలన సాగించారు. వరుసగా నాలుగోసారి విజయంపై కన్నేసినప్పటికీ ఆశలు నెరవేరలేదు. దీదీని బెంగాల్ ప్రజలు తిరస్కరించారు. మరోసారి ఆమె పాలనను కోరుకోవడం లేదని తేల్చేశారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి పట్టంగట్టారు. మమతా బెనర్జీ పార్టీ పరాజయానికి ఎన్నో కారణాలు కనిపిస్తున్నాయి. వాటిలో ప్రధానమైనవి ప్రభుత్వంపై వెల్లువెత్తిన వ్యతిరేకత. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోవడం, కుంభకోణాలు, మహిళలపై అఘాయిత్యాలు, కట్ మనీ సంస్కృతి, అధికార పార్టీ నాయకుల అరాచకాలను ప్రజలు సహించలేకపోయారు. మరోవైపు హిందూ ఓటు బ్యాంకు దూరం కావడం దీదీ కొంపముంచింది. 71 ఏళ్ల మమతా బెనర్జీ ఈ ఎన్నికల్లో సర్వశక్తులూ ఒడ్డి పోరాటం సాగించారు. అన్ని స్థానాలకూ తానే అభ్యర్థినని చెప్పుకోగా ప్రజలు అంగీకరించలేదు. ప్రభుత్వంలో, పార్టీలో మేనల్లుడు అభిషేక్ బెనర్జీ మితిమీరిన పెత్తనం మేనత్త ఓటమికి మరో ముఖ్య కారణమైందని సొంత పార్టీ నేతలే ఆక్షేపిస్తున్నారు. భవానీపూర్‌లో సోమవారం ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రానికి వచ్చిన అభిషేక్ బెనర్జీని చూసిన బీజేపీ కార్యకర్తలు గట్టిగా నినాదాలు చేశారు. చోర్, చోర్(దొంగ, దొంగ) అంటూ నిందించారు.

ప్రజల్లో ప్రబలిన అసంతృప్తి

బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పేరిట మమతా బెనర్జీకి అతిపెద్దసవాలు ఎదురైంది. ఎస్ఐఆర్ కింద రాష్ట్రంలో దాదాపు 90 లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. ఎస్ఐఆర్ పేరిట ఓట్ల చోరీ జరుగుతోందని, తమ మద్దతుదార్ల ఓట్లను కుట్రపూరితంగా తొలగిస్తున్నారని మమతా బెనర్జీ గగ్గోలు పెట్టినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేకుండాపోయింది. ఆఖరికి సుప్రీంకోర్టును ఆశ్రయించినా ఊరట దక్కలేదు. తొలగింపునకు గురైన ఓటర్లలో చాలామంది తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదార్లేనని తెలుస్తోంది. 2011 నుంచి నిరాటంకంగా అధికారంలో కొనసాగుతున్న దీదీపై సహజంగానే ప్రజా వ్యతిరేకత పెరిగింది. ఒకప్పుడు పారిశ్రామిక రాజధానిగా వెలుగొందిన బెంగాల్‌లో పరిశ్రమలు మూతపడడం, నిరుద్యోగం పెరిగిపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగించాయి. ప్రధానంగా యువత విరక్తి చెందింది. ఉద్యోగాలు, ఉపాధి కోసం పరాయి రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి రావడం వారిని కుంగదీసింది. దాంతో ఎన్నికల్లో టీఎంసీకి వ్యతిరేకంగా తీర్పు చెప్పారు.

దెబ్బతీసిన మైనార్టీ సంతుష్టీకరణ

2011లో మమతా బెనర్జీ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని గెలిచారు. ముఖ్యమంత్రి అయ్యారు. తర్వాత కొద్దికాలానికే కాంగ్రెస్‌ను అణచివేసేందుకు ప్రయత్నించారు. తృణమూల్ కాంగ్రెస్‌లో చేరాలంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెంచారు. దాంతో కాంగ్రెస్ పార్టీ మమతా బెనర్జీకి దూరమై, కమ్యూనిస్టులకు దగ్గరయ్యింది. దీదీ పతనానికి అడుగులు అప్పుడే పడ్డాయని విశ్లేషకులు చెబుతున్నారు. మైనార్టీల సంతుష్టీకరణ రాజకీయాలను దీదీ నమ్ముకున్నారు. ఈ అంశాన్ని బీజేపీ అస్త్రంగా వాడుకుంది. దీదీ హిందువుల వ్యతిరేకి అంటూ ఉధృతంగా ప్రచారం చేసింది. చొరబాటుదార్లను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ముద్దు చేస్తోందని ఆరోపించింది. కేంద్రం తీసుకొచ్చిన ఎన్ఆర్‌సీ, సీఏఏను మమతా బెనర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. బీజేపీ పాలిత ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ)ని అమలు చేయడాన్ని తప్పుపట్టారు. ఇవన్నీ ఆమెను హిందూ వ్యతిరేకిగా ముద్రవేశాయి. ఫలితంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది.

– సాక్షి, నేషనల్ డెస్క్

కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి ఓటమి

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్, ముర్షిదాబాద్ జిల్లాలోని బహరంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అధీర్ రంజన్ చౌదరి ఓటమి పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి సుబ్రతా మైత్రా చేతిలో 17,548 ఓట్ల తేడాతో ఓడిపోయారు. మైత్రా 91,088 ఓట్లు సాధించగా, చౌదరికి 73,540 ఓట్లు మాత్రమే వచ్చాయి. రాష్ట్రంలో ఏడవ అతిపెద్ద నగరం బహరంపూర్. ఈ స్థానాన్ని పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కాంగ్రెస్ ముఖద్వారంగా పిలుస్తారు. 2011, 2016లలో కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ చక్రవర్తి భారీ మెజారిటీతో గెలుపొందారు. రెండేళ్ల వ్యవధిలోనే తన సొంత నియోజకవర్గంలో చౌదరికి ఇది వరుసగా రెండో ఓటమి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) తరఫున పోటీ చేసిన క్రికెటర్–రాజకీయవేత్త యూసుఫ్ పఠాన్ చేతిలో అధీర్ ఘోర పరాజయం పాలయ్యారు. సుదీర్ఘకాలంగా తన కంచుకోటగా ఉన్న బహరంపూర్ పార్లమెంటు స్థానాన్ని భారీ తేడాతో కోల్పోయారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ చౌదరి మరోసారి ఓటమి పాలయ్యారు.

0 నుంచి 2కు చేరిన కాంగ్రెస్ బలం

కోల్‌కతా: 2021 పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో సింగిల్ సీటు కూడా దక్కని కాంగ్రెస్‌కు పెద్ద ఊరట లభించింది. ఈసారి ఆ పార్టీకి అసెంబ్లీలో రెండు సీట్లలో ప్రాతినిథ్యం లభించింది. సోమవారం వెలువడిన ఫలితాల్లో రాణీనగర్, ఫరక్కా సీట్లను కాంగ్రెస్ అభ్యర్థులు గెల్చుకున్నారు. ఎస్ఐఆర్‌తో ఓటరు జాబితాలో పేరు కోల్పోయిన మొతబ్ షేక్ అనంతరం సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్ నిర్ణయంతో తిరిగి ఓటరుగా నమోదయ్యారు. ఫరక్కాలో కాంగ్రెస్ టిక్కెట్‌పై పోటీకి దిగిన ఈయన బీజేపీకి చెందిన సమీప ప్రత్యర్థి సునీల్ చౌదరిపై 8వేల పైచిలుకు ఓట్ల తేడాతో గెలిచారు. అదేవిధంగా, రాణీనగర్‌లో పోటీ చేసిన జుల్ఫికర్ అలీ టీఎంసీకి చెందిన సమీప ప్రత్యర్థి సామిక్ హొస్సైన్‌తో పోటాపోటీగా జరిగిన పోరులో 2,701 ఓట్లతో విజయం సాధించారు. ఇక్కడ సీపీఎం మూడు, బీజేపీ నాలుగో స్థానాల్లో ఉన్నాయి.

బుజ్జగింపు రాజకీయాలకు చెల్లుచీటి: అమిత్ షా

న్యూఢిల్లీ: ఎన్నికల ద్వారా పశ్చిమబెంగాల్‌లో ఓటర్లు బుజ్జగింపు రాజకీయాలకు చరమగీతం పాడారని బీజేపీ అగ్రనేత అమిత్ షా వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో కమలనాథుల చిరస్మరణీయ విజయంపై షా స్పందించారు. చొరబాటుదారులకు ఓటర్లు బలమైన బెదిరింపు సందేశం పంపారని అన్నారు. భవానీపూర్‌లో మమతా బెనర్జీని ఓడించిన ఓటర్లను షా మెచ్చుకున్నారు. ''భవానీపూర్ ప్రజలకు హ్యాట్సాఫ్. నియంతృత్వ నాయకురాలికి కాలం చెల్లిపోయిందని ఓటర్లు స్పష్టమైన ప్రజాతీర్పు చెప్పారు. బెంగాల్ ప్రజలకు కోట్లాది వందనాలు. నాలాంటి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తకు ఈ గెలుపు గర్వకారణం'' అని షా అన్నారు.

టీఎంసీ కార్యాలయాలపై దాడులు

పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీల చించివేత ● తమకు సంబంధం లేదన్న బీజేపీ

కోల్‌కతా: అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం అనంతరం బెంగాల్ వ్యాప్తంగా ఉన్న టీఎంసీ కార్యాలయాలపై దాడులు జరిగాయి. పార్టీ ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లు వంటి వాటిని గుర్తు తెలియని వ్యక్తులు చించివేయడం, ధ్వంసం చేయడం జరిగాయి. దక్షిణ 24 పరగణాల జిల్లా బరుయిపూర్, తుఫాన్‌గంజ్, ఉత్తర 24 పరగణాల జిల్లాలోని కూచ్‌బెహార్, పానిహటిల్లోని కార్యాలయాల్లో విధ్వంసం జరిగిందని టీఎంసీ ఆరోపించింది. కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ, జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీల చిత్రపటాలను తొలగించి నేలపైకి విసిరేశారని స్థానిక నేతలు తెలిపారు. టీఎంసీ కార్యాలయం వద్ద గుమికూడిన గుంపును చెదరగొట్టి, అదనంగా బలగాలను బందోబస్తు కోసం అక్కడ ఏర్పాటు చేశామని పోలీసు అధికారులు తెలిపారు. పశ్చిమ్ బర్ధమాన్ జిల్లా జమురియాలో టీఎంసీ కార్యాలయానికి దుండగులు నిప్పుపెట్టారు. అసన్‌సోల్‌లోని టీఎంసీ ఆఫీసును బీజేపీ మద్దతుదారులు ధ్వంసం చేశారని ఓ కార్యకర్త ఆరోపించారు. పానిహాటిలోని పార్టీ కార్యాలయంలో జెండాలు, ఫ్లెక్సి బోర్డులను కొందరు తొలగించి బీజేపీ జెండాలను, గులాబీ గుర్తులను ఏర్పాటు చేశారని ఆరోపించారు. కస్బా ప్రాంతంలోని బీజేపీ జెండాలు చేబూనిన కొందరు ఓ క్లబ్బుపై దాడి చేశారు. పోలీసుల జోక్యంతో పారిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. అయితే, ఆ ఘటనతో తమ వాళ్లకు సంబంధం లేదని బీజేపీ ఖండించింది. బరాక్‌పూర్‌లో కౌంటింగ్ కేంద్రం నుంచి వెలుపలికి వస్తున్న టీఎంసీ అభ్యర్థి తీర్థంకర్ భట్టాచార్యను బీజేపీ మద్దతు దారులు కొట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలను నొవాపారా బీజేపీ అభ్యర్థి అర్జున్ సింగ్ ఖండించారు. భట్టాచార్య కౌంటింగ్ కేంద్రం వద్ద బీజేపీ కార్యకర్తలతో వాదులాటకు దిగారని, సకాలంలో తాము జోక్యం చేసుకుని ఆయన్ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించి వేశామని పోలీసులు వివరించారు.

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
356	122
77,269	24,119

విదేశీ సూచీలు

సూచీ			
నాస్‌డాక్	25,053	▼	62
డోజోన్స్	49,061	▼	438
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,364	▼	15
డాక్స్ (శుక్రవారం ముగింపు)	23,999	▼	293
షాంఘై (గురువారం ముగింపు)	4,112	▲	5
నికాయ్ (శుక్రవారం ముగింపు)	59,513	▲	228

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	థామస్‌కుక్	93.08	96.12
£	బ్రిటన్ పౌండ్	థామస్‌కుక్	125.86	130.33
€	యూరో	థామస్‌కుక్	108.75	112.80
¥	జపాన్ యెన్ (100)	థామస్‌కుక్	58.00	58.70
AU$	ఆస్ట్రేలియా డాలర్	థామస్‌కుక్	65.36	62.00
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	72.08	75.86
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	24.33	25.96
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	24.95	26.23
¥	చైనా యువాన్	థామస్‌కుక్	13.03	14.85

ఏప్రిల్‌లో కోలుకున్న తయారీ

మద్దతుగా నిలిచిన కొత్త ఆర్డర్లు ● 54.7కు చేరిన పీఎంఐ

న్యూఢిల్లీ: తయారీ రంగం ఏప్రిల్ నెలలో కాస్తంత మెరుగుపడింది. తయారీ రంగంలో పనితీరును సూచించే హెచ్‌ఎస్‌బీసీ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ సర్వే) 54.7 పాయింట్లుగా నమోదైంది. మార్చిలో ఇది 53.9గా ఉంది. కొత్త ఆర్డర్లు రావడం ఉత్పత్తి కార్యకలాపాలు పెరిగేందుకు దారి తీసింది. కానీ, గత నాలుగేళ్లలో ఇది రెండో బలహీన వృద్ధి కావడం గమనార్హం. కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి, ఉపాధి కల్పన తదితర అంశాల ఆధారంగా పనితీరును హెచ్‌ఎస్‌బీసీ ప్రతి నెలా అంచనా వేస్తుంటుంది. సాధారణంగా 50 పాయింట్లకు పైన విస్తరణగా, అంతకు దిగువన తగ్గుదల చూస్తారు. విక్రయాలు, ఉత్పత్తికి బలమైన డిమాండ్ అనుకూలించినట్టు పీఎంఐ సర్వే తెలిపింది. ''పశ్చిమాసియా ఘర్షణల ప్రభావం తయారీపై స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా 2022 ఆగస్ట్ తర్వాత తయారీ వ్యయాలు వేగంగా పెరిగాయి. దీంతో తుది ధరలు సైతం ఆరు నెలల్లోనే అధికంగా పెరిగాయి''అని హెచ్‌ఎస్‌బీసీ ముఖ్య ఆర్థికవేత్త ప్రంజుల్ భండారీ తెలిపారు. కొత్త ఎగుమతుల ఆర్డర్లు, ఉపాధి కల్పన మోస్తరుగా పెరిగినట్టు చెప్పారు. ఎగుమతి ఆర్డర్లు ఏడు నెలల్లోనే వేగవంతంగా పెరిగినట్టు ఈ సర్వే నివేదిక వెల్లడించింది. ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జపాన్, కెన్యా, చైనా, సౌదీ అరేబియా, యూఏఈ, యూకే నుంచి ఆర్డర్లు పెరిగాయి. మరోవైపు తయారీలో ఉపాధి కల్పన మోస్తరుగా పెరిగింది. 400 తయారీ సంస్థల ప్రతినిధులను ప్రశ్నించి హెచ్‌ఎస్‌బీసీ ప్రతి నెలా ఈ వివరాలు విడుదల చేస్తుంటుంది.

బీహెచ్‌ఈఎల్ లాభం హైజంప్

క్యూ4లో రూ. 1,290 కోట్లు ● షేరుకి రూ. 1.4 తుది డివిడెండ్

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ ఇంజనీరింగ్, తయారీ దిగ్గజం భారత్ హెవీ ఎలక్ట్రికల్స్(బీహెచ్‌ఈఎల్) గత ఆర్థిక సంవత్సరం (2025–26) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 2.5 రెట్లు ఎగసి రూ. 1,290 కోట్లను అధిగమించింది. ప్రధానంగా విద్యుత్ ఉపకరణాల విభాగం జోరు ఇందుకు సహకరించింది. అంతక్రితం ఏడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 504 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 1.40 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. కాగా.. మొత్తం ఆదాయం సైతం రూ. 9,143 కోట్ల నుంచి రూ. 12,554 కోట్లకు జంప్‌చేసింది. దీనిలో విద్యుత్ విభాగం టర్నోవర్ రూ. 9,510 కోట్లకు బలపడింది. అంతక్రితం క్యూ4లో రూ. 6,192 కోట్లు మాత్రమే నమోదైంది. ఇక మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి బీహెచ్‌ఈఎల్ నికర లాభం మూడు రెట్లు వృద్ధిచెంది రూ. 1,600 కోట్లను దాటింది. 2024–25లో కేవలం రూ. 534 కోట్ల లాభం ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 28,805 కోట్ల నుంచి రూ. 34,590 కోట్లకు పుంజుకుంది. దీనిలో విద్యుత్ ఉపకరణాల టర్నోవర్ రూ. 20,937 కోట్ల నుంచి రూ. 25,407 కోట్లకు పురోగమించింది.

ఫలితాల నేపథ్యంలో బీహెచ్‌ఈఎల్ షేరు బీఎస్‌ఈలో 7 శాతం జంప్ చేసి రూ. 377 వద్ద ముగిసింది. ఒక దశలో రూ. 399కు దూసుకెళ్లి 52 వారాల గరిష్టాన్ని తాకింది.

టాటా కర్వ్ ఈవీ 'సిరీస్ ఎక్స్' లాంచ్

ప్రారంభ ధర రూ. 16.99 లక్షలు

ముంబై: టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తూ, తన కర్వ్ ఈవీలో సరికొత్తగా 'సిరీస్ ఎక్స్' శ్రేణిని మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ మోడల్ ప్రారంభ ధరను రూ.16.99 లక్షలుగా (ఎక్స్ షోరూమ్ వద్ద) కంపెనీ నిర్ణయించింది. ఈ సిరీస్‌లో అకంప్లిష్డ్ ఎక్స్ 55, ఎంపవర్డ్ ఎక్స్ 55 అనే రెండు వేరియంట్లను పరిచయం చేసింది. వీటిలోని 55 కేడబ్ల్యూహెచ్(కిలోవాట్ అవర్) సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఏకంగా 502 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. రియల్ వరల్డ్ కండిషన్స్‌లో ఈ బ్యాటరీ సుమారు 400 కిలోమీటర్ల వరకు రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. లెవెల్–2 ఏడీఏఎస్, 360–డిగ్రీ కెమెరా, పానోరామిక్ సన్ రూఫ్, హర్మాన్ సినిమాటిక్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ వంటి ప్రీమియం ఫీచర్లు ఇందులో ఉన్నాయి. వినియోగదారుల నమ్మకాన్ని పెంచేందుకు బ్యాటరీపై 15 ఏళ్ల (లైఫ్–టైమ్) హెచ్‌వీ బ్యాటరీ వారంటీని టాటా మోటార్స్ అందిస్తోంది. మిడ్–ఎస్‌యూవీ విభాగంలో ఎలక్ట్రిక్ మొబిలిటీని మరింత చేరువ చేయడమే లక్ష్యంగా 'సిరీస్ ఎక్స్' శ్రేణి విడుదల చేసినట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సీసీఓ వివేక్ శ్రీవత్స తెలిపారు. ఈ కారు ఐదు ఆకర్షణీయమైన రంగులతో పాటు ఐకానిక్ 'డార్క్' ఎడిషన్‌లోనూ లభించనుంది.

10 వేల మంది ఎంట్రప్రెన్యూర్లను తీర్చిదిద్దుతాం

శ్రేయాస్ గ్రూప్ వ్యవస్థాపకులు శ్రీనివాస్‌రావు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మూవీ ఈవెంట్స్, ప్రమోషన్స్ సంస్థ శ్రేయాస్ గ్రూప్ తాజాగా మీడియా, స్పోర్ట్స్ తదితర రంగాల్లో భారీ విస్తరణ ప్రణాళికను ప్రకటించింది. తొలి దశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 10,000 మంది ఎంట్రప్రెన్యూర్లను తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు గంధ్ర శ్రీనివాస్‌రావు తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లోని వారు శ్రేయాస్ ప్రతినిధిగా చేరి, ఈవెంట్స్, రిటైల్, వ్యవసాయం, రియల్ ఎస్టేట్‌లాంటి రంగాల్లో వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని వివరించారు. ఇందుకోసం ఎటువంటి పెట్టుబడి అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విధానంలో యువత తమ సొంత ప్రాంతాల్లోనే వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు అవకాశం లభిస్తుందని శ్రీనివాస్‌రావు చెప్పారు. వృద్ధి వ్యూహంలో భాగంగా గ్రూప్ హిందీ, పంజాబీలాంటి ఇతర భాషా చిత్ర పరిశ్రమల్లోకి విస్తరిస్తోంది. అలాగే కార్పొరేట్ క్లబ్, ఉత్సవ్ పేరిట ఈవెంట్స్ రంగంలో, ఫ్యూచర్ సిటీ డెవలపర్స్ ద్వారా రియల్టీలోనూ అడుగుపెట్టింది. ఏఐ ఫ్రేమ్స్ పేరుతో కృత్రిమ మేధ ఆధారిత వీడియో ప్రొడక్షన్ స్టూడియో, ఎనీ టైమ్ థియేటర్ అనే వినూత్న వినోద ప్లాట్‌ఫాంను ప్రారంభిస్తోంది.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
ఎన్‌సీఎల్‌ఏటీలో వేదాంతకి చుక్కెదురు | ఏథర్ ఎనర్జీ నష్టాలు తగ్గాయ్

ఎన్నికల ఫలితాల జోష్

● **అధిక వెయిటేజీ షేర్లలో కొనుగోళ్లు**
● **అరశాతం పెరిగిన స్టాక్ సూచీలు**

ముంబై: అధిక వెయిటేజీ షేర్లలో కొనుగోళ్లతో దేశీయ స్టాక్ మార్కెట్ సోమవారం దాదాపు అరశాతం పెరిగింది. అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మార్కెట్ వర్గాలు ఊహించినట్లుగానే వెలువడడంతో సెంటిమెంట్ బలపడింది. సెన్సెక్స్ 356 పాయింట్లు పెరిగి 77,269 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 122 పాయింట్లు బలపడి 24,119 వద్ద నిలిచింది. క్రూడాయిల్ స్వల్పంగా దిగిరావడం, ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు అందుకున్న సూచీలు ఉదయమే లాభాలతో మొదలయ్యాయి. అధిక వెయిటేజీ షేర్లలో రిలయన్స్ ఇండస్ట్రీస్(2.24%), ఎల్అండ్‌టీ (2.18%), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు(0.87)% అదానీ పోర్ట్స్(5.30%), ఐసీఐసీఐ బ్యాంకు (0.65%) రాణించి సూచీలకు దన్నుగా నిలిచాయి. ఒక దశలో సెన్సెక్స్ 998 పాయింట్లు పెరిగి 77,911 వద్ద, నిఫ్టీ 293 పాయింట్లు బలపడి 24,290 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. అయితే ట్రేడింగ్ చివర్లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో లాభాలు కొంతమేర తగ్గాయి.

అంతర్జాతీయ మార్కెట్లు: ఆసియా మార్కెట్లలో హాంగ్‌కాంగ్(1.22%), తైవాన్(4.37%), దక్షిణ కొరియా(4.87%), సింగపూర్(0.24%), ఇండోనేసియా (0.22%) లాభపడ్డాయి. సెలవు కారణంగా చైనా, జపాన్ మార్కెట్లు పనిచేయలేదు. యూరప్‌లో డాక్స్ (–0.68%), ఫ్రాన్స్ (–1.12%) నష్టపోయాయి. బ్రిటన్ మార్కెట్ పనిచేయలేదు. అమెరికా స్టాక్ సూచీలు స్వల్ప నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

రంగాల వారీగా: బీఎస్‌ఈలో ఎఫ్ఎంసీజీ 1.57%, రియల్టీ 1.42%, టెలికమ్యూనికేషన్ 1.28%, ఇంధన 1.14%, ఆటో 1.02%, ఐటీ 1% చొప్పున పెరిగాయి. స్మాల్‌క్యాప్ సూచీ 0.79%, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.75% పెరిగాయి.

➤ మారుతీ ఏప్రిల్‌లో రికార్డు స్థాయిలో 33.39 లక్షల వాహనాలు విక్రయించింది. దీంతో ఈ కంపెనీ షేర్లను కొనేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపారు. ఈ షేరు 2% పెరిగి రూ.13,582 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 5% దూసుకెళ్లి రూ.13,972 వద్ద గరిష్టాన్ని తాకింది.

ఆల్‌టైమ్ కనిష్టానికి రూపాయి డౌన్

95.23 వద్ద క్లోజింగ్

ముంబై: పశ్చిమాసియా ఉద్రిక్తతలతో చమురు దిగుమతులు భారంగా మారుతున్న నేపథ్యంలో రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది. తాజాగా డాలరుతో పోలిస్తే మరో 39 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ట స్థాయి 95.23కి పడిపోయింది. గ్లోబల్ మార్కెట్లలో ఒడిదుడుకులు, చమురు ధరలు అధిక స్థాయిలో కొనసాగుతూ, ద్రవ్యోల్బణం, ఆర్థిక మందగమన భయాలకు ఆజ్యం పోస్తుండటంలాంటి అంశాలు ఇందుకు కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి. బ్యారెల్‌కి 110 డాలర్ల వద్ద బ్రెంట్ ఆయిల్ ధర తిరుగాడుతుండటం మనేది భారత్‌లాంటి దిగుమతి దేశాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నాయి. డాలర్లకు డిమాండ్ నెలకొనడంవల్ల సమీప కాలంలో రూపాయిపై ఒత్తిడి కొనసాగుతుందని, 95.35–95.70 శ్రేణిలో తిరుగాడవచ్చని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ దిలీప్ పర్మార్ తెలిపారు.

వెండి మెరుపులు

కిలోకి రూ. 6,800 ర్యాలీ

న్యూఢిల్లీ: వెండి ఇన్వెస్టర్లను మురిపించింది. సోమవారం ఢిల్లీ మార్కెట్లోకి కిలోకి రూ.6,800 లాభపడి (2.8 శాతం) రూ.2,49,500కు చేరింది. మరోవైపు పసిడి మాత్రం 10 గ్రాములకు రూ.2,000 నష్టపోయి రూ.1,52,800 వద్ద స్థిరపడింది. పెరిగిపోయిన ఇంధన ధరల ప్రభావం, ఇరాన్–యూఎస్ మధ్య సంప్రదింపులపై అనిశ్చితులు నెలకొనడంతో బంగారం ధర తగ్గినట్టు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. చమురు ధరల పెరుగుదలతో వడ్డీ రేట్లు దీర్ఘకాలం పాటు గరిష్ట స్థాయిల్లోనే కొనసాగొచ్చని, ఏడాది చివర్లో మరింత కఠినతరం చేయొచ్చన్న అంచనాలు ప్రభావం చూపించినట్టు చెప్పారు. ఈ రెండూ యూఎస్ డాలర్, ట్రెజరీ ఈల్డ్స్‌కు మద్దతునిచ్చినట్టు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో వెండి స్పాట్ ధర ఔన్స్‌కు 2.55 శాతం తగ్గి 73.43 డాలర్లకు పరిమితం కాగా, పసిడి ఔన్స్‌కు 49 డాలర్లు తగ్గి 4,656 డాలర్ల స్థాయికి దిగొచ్చింది.

ముకేశ్‌కు రెండు స్వర్ణాలు

సాక్షి, గుంటూరు: కుమార్ సురేంద్ర సింగ్ స్మారక షూటింగ్ చాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ యువ షూటర్ నేలవల్లి ముకేశ్ రెండు స్వర్ణ పతకాలతో మెరిశాడు. న్యూఢిల్లీలోని కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన ముకేశ్ 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో సీనియర్, జూనియర్ విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచి పసిడి పతకాలు గెలిచాడు. 600 పాయింట్లకుగాను ముకేశ్ 584 పాయింట్లు స్కోరు చేశాడు. గత నెలలో స్పెయిన్‌లో జరిగిన ప్రపంచకప్ టోర్నీలో ముకేశ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో పంజాబ్ షూటర్ పలక్‌తో కలిసి ప్రపంచ రికార్డు స్కోరుతో బంగారు పతకం సాధించాడు.

ఐపీఎల్‌లో నేడు

ఢిల్లీ X చెన్నై ; వేదిక: న్యూఢిల్లీ

రాత్రి 7:30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

చైనాదే థామస్ కప్ టైటిల్

విన్నర్స్ ట్రోఫీతో వరల్డ్ నంబర్‌వన్ షి యుకీ (చైనా)... కాంస్య పతకాలతో భారత ఆటగాళ్లు

హోర్‌సెన్స్ (డెన్మార్క్): ప్రతిష్టాత్మక థామస్ కప్ పురుషుల టీమ్ బ్యాడ్మింటన్ టోర్నీలో చైనా జట్టు 12వసారి విజేతగా నిలిచింది. తొలిసారి ఫైనల్ చేరిన ఫ్రాన్స్ జట్టుతో జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ చైనా 3–1తో విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో ప్రపంచ నంబర్‌వన్ షి యుకీ 85 నిమిషాల్లో 21–16, 16–21, 21–17తో ప్రపంచ నాలుగో ర్యాంకర్ క్రిస్టో పొపోవ్‌ను ఓడించి చైనాకు 1–0 ఆధిక్యం అందించాడు. రెండో మ్యాచ్‌లో ప్రపంచ ఏడో ర్యాంకర్ లీ షి ఫెంగ్ 43 నిమిషాల్లో 13–21, 10–21తో ప్రపంచ పదో ర్యాంకర్ అలెక్స్ లానియర్ చేతిలో ఓడిపోవడంతో స్కోరు 1–1తో సమమైంది. 96 నిమిషాలపాటు హోరాహోరీగా సాగిన మూడో మ్యాచ్‌లో ప్రపంచ 15వ ర్యాంకర్ వెంగ్ హాంగ్ యాంగ్ 22–20, 20–22, 21–19తో ప్రపంచ 17వ ర్యాంకర్ టోమా జూనియర్ పొపోవ్‌పై గెలిచి చైనాను 2–1తో ఆధిక్యంలో నిలిపాడు. నాలుగో మ్యాచ్‌లో హీ జి టింగ్–రెన్ జియాంగ్ యు ద్వయం 38 నిమిషాల్లో 21–13, 21–16తో ఎలోయ్ ఆడమ్–లియో రోసీ జోడీని ఓడించి చైనాకు 3–1తో విజయాన్ని అందించింది. సెమీఫైనల్లో ఓడిన భారత్, డెన్మార్క్ జట్లకు కాంస్య పతకాలు లభించాయి.

12 థామస్ కప్ టైటిల్‌ను చైనా జట్టు ఇప్పటి వరకు 12 సార్లు గెల్చుకుంది. 1982, 1986, 1988, 1990, 2004, 2006, 2008, 2010, 2012, 2018, 2024, 2026లలో చైనా టైటిల్స్ సాధించింది. అత్యధిక సార్లు థామస్ కప్ నెగ్గిన జట్టుగా ఇండోనేసియా (14 సార్లు) అగ్రస్థానంలో ఉంది. మలేసియా (5 సార్లు) మూడో స్థానంలో ఉంది. భారత్, డెన్మార్క్, జపాన్ ఒక్కోసారి థామస్ కప్ టైటిల్‌ను సాధించాయి.

ఆంటోనెల్లి 'హ్యాట్రిక్'

మయామి గ్రాండ్‌ప్రి టైటిల్ సొంతం

ఫ్లోరిడా: ఫార్ములావన్ తాజా సీజన్‌లో తన జోరును కొనసాగిస్తూ మెర్సిడెస్ జట్టు టీనేజ్ డ్రైవర్ కిమీ ఆంటోనెల్లి 'హ్యాట్రిక్' విజయం అందుకున్నాడు. సీజన్‌లోని నాలుగో రేసు మయామి గ్రాండ్‌ప్రిలో ఇటలీకి చెందిన 19 ఏళ్ల ఆంటోనెల్లి విజేతగా నిలిచాడు. నిర్ణీత 57 ల్యాప్‌ల రేసును 'పోల్ పొజిషన్'తో ప్రారంభించిన ఆంటోనెల్లి అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 33 నిమిషాల 19.273 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. ప్రపంచ చాంపియన్ లాండో నోరిస్ (మెక్‌లారెన్) రెండో స్థానంలో నిలువగా... ఆస్కార్ పియాస్ట్రి (మెక్‌లారెన్) మూడో స్థానాన్ని పొందాడు. మొత్తం 22 మంది డ్రైవర్లలో నలుగురు రేసును పూర్తి చేయలేకపోయారు. సీజన్ తొలి రేసు ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రిలో మెర్సిడెస్‌కే చెందిన జార్జి రసెల్ విజేతగా నిలువగా... తర్వాతి మూడు రేసుల్లో (చైనా, జపాన్, మయామి) ఆంటోనెల్లికి టైటిల్ దక్కింది. ఫార్ములావన్ చరిత్రలో తన కెరీర్‌లోని తొలి మూడు పోల్ పొజిషన్‌ల నుంచి మూడు రేసుల్లోనూ గెలిచిన తొలి డ్రైవర్‌గా ఆంటోనెల్లి గుర్తింపు పొందాడు. తదుపరి రేసు కెనడియన్ గ్రాండ్‌ప్రి ఈనెల 24న జరుగుతుంది. 22 రేసుల ఈ సీజన్‌లో నాలుగు రేసులు ముగిశాక ఆంటోనెల్లి 100 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో ఉన్నాడు.

రోహిత్, రికెల్టన్ అదరగొట్టగా...

● 229 పరుగుల లక్ష్యాన్ని అందుకున్న ముంబై
● 6 వికెట్లతో లక్నో సూపర్ జెయింట్స్‌పై గెలుపు
● వరుసగా ఆరో మ్యాచ్‌లో ఓడిన పంత్ బృందం

టోర్నీలో ఏడు ఓటములతో దాదాపుగా 'ప్లే ఆఫ్స్' అవకాశాలు కోల్పోయిన దశలో ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు సొంతగడ్డపై చెలరేగింది. రోహిత్ శర్మ, రికెల్టన్ చెలరేగడంతో లక్నో విధించిన 229 పరుగుల లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. వరుసగా మూడు ఓటముల తర్వాత ముంబైకి ఈ కీలక విజయం దక్కింది. మరోవైపు లక్నో వరుస ఓటముల్లో 'సిక్సర్' నమోదు చేసింది. ఎట్టకేలకు నికోలస్ పూరన్ చెలరేగడంతో లక్నో భారీ స్కోరు నమోదు చేసినా... చివరకు వరుసగా ఆరో పరాజయంతో జట్టు అట్టడుగు స్థానంలోనే ఉంది.

రోహిత్ శర్మ

ముంబై: చాలా రోజుల తర్వాత ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తమ స్థాయి ప్రదర్శన కనబర్చింది. సోమవారం వాంఖెడేలో జరిగిన పోరులో ముంబై 6 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లక్నో 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (21 బంతుల్లో 63; 1 ఫోర్, 8 సిక్స్‌లు) మెరుపు అర్ధ సెంచరీ సాధించగా...మిచెల్ మార్ష్ (25 బంతుల్లో 44; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), హిమ్మత్ సింగ్ (31 బంతుల్లో 40 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. అనంతరం ముంబై 18.4 ఓవర్లలో 4 వికెట్లకు 229 పరుగులు చేసి విజయాన్నందుకుంది. రోహిత్ శర్మ (44 బంతుల్లో 84; 6 ఫోర్లు, 7 సిక్స్‌లు), రికెల్టన్ (32 బంతుల్లో 83; 6 ఫోర్లు, 8 సిక్స్‌లు) తొలి వికెట్‌కు 65 బంతుల్లోనే 143 పరుగులు జోడించి సునాయాస విజయానికి పునాది వేశారు. వెన్నునొప్పి కారణంగా ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్‌లో ఆడలేదు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. తొడ కండరాల గాయం నుంచి కోలుకున్న రోహిత్ శర్మ ఐదు మ్యాచ్‌ల తర్వాత మళ్లీ బరిలోకి దిగాడు.

16 బంతుల్లో అర్ధసెంచరీ...

చహర్ వేసిన తొలి ఓవర్లో వరుసగా సిక్స్, ఫోర్ కొట్టి శుభారంభం అందించిన మార్ష్... ఆ తర్వాత బుమ్రా రెండో ఓవర్లో వరుసగా 6, 4, 4 కొట్టాడు. మరోవైపు సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన ఇన్‌గ్లిస్ (13) ఎక్కువసేపు నిలవలేదు. అయితే ఈ సీజన్‌లో పేలవ ఫామ్‌తో ఉన్న పూరన్... తొలిసారి మూడో స్థానంలో బరిలోకి దిగి విధ్వంసం సృష్టించాడు. జాక్స్ ఓవర్లో 3 సిక్సర్లు బాదిన అతను, ఘజన్‌ఫర్ ఓవర్లో 2 సిక్స్‌లు, ఫోర్ కొట్టాడు. దాంతో పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు ఏకంగా 90 పరుగులకు చేరింది. బాష్ ఓవర్లోనూ రెండు సిక్స్‌లు కొట్టిన పూరన్... చహర్ ఓవర్లో మరో సిక్స్ బాది 16 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ స్థితిలో బాష్ ఒకే ఓవర్లో పూరన్, మార్ష్‌లను అవుట్ చేసి లక్నో జోరుకు అడ్డుకట్ట వేశాడు. లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ (15) వైఫల్యం కొనసాగగా, ఐపీఎల్‌లో ఈ మ్యాచ్‌తోనే అరంగేట్రం చేసిన అక్షత్ రఘువంశీ (11) విఫలమయ్యాడు. ఈ దశలో మార్క్‌రమ్, హిమ్మత్ కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించారు. అయితే ఈ జోడి ఆశించినంత వేగంగా ఆడలేకపోయింది. వీరిద్దరు ఆరో వికెట్‌కు 49 బంతుల్లో అభేద్యంగా 68 పరుగులు జోడించినా... ఆఖరి 3 ఓవర్లలో ఒక్కటే ఫోర్ కొట్టగలిగారు!

పూరన్

ధనాధన్ ఓపెనింగ్...

ఛేదనలో ముంబై తొలి బంతినుంచే దూసుకుపోయింది. రికెల్టన్, రోహిత్ దూకుడును నివారించడం లక్నో బౌలర్ల వల్ల కాలేదు. తొలి నాలుగు ఓవర్లలో ముంబై 5 ఫోర్లు, 3 సిక్స్‌లు సహా 44 పరుగులు రాబట్టింది. ఐదో ఓవర్‌ను ప్రిన్స్ పొదుపుగా వేసినా... అవేశ్ వేసిన ఆరో ఓవర్లో రోహిత్ వరుసగా 4, 4, 6, 6 బాదడంతో పవర్‌ప్లేను ముంబై 71 పరుగులతో ముగించింది. ఆ తర్వాత ధాటిని తగ్గించని ఓపెనర్లు సిద్ధార్థ్ ఓవర్లో 3 సిక్స్‌లు, ఫోర్‌తో 23 పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో రికెల్టన్ 22 బంతుల్లో, రోహిత్ 27 బంతుల్లో అర్ధ సెంచరీలు పూర్తి చేసుకున్నాడు. మొహసిన్ ఓవర్లో 2 సిక్స్‌లు, ఫోర్ కొట్టిన రికెల్టన్ అదే ఓవర్లో వెనుదిరగ్గా, కొద్ది సేపటికి రోహిత్ కూడా అవుటయ్యాడు. ఓపెనర్ల వికెట్లు కోల్పోయి తర్వాత ముంబై విజయానికి 36 బంతుల్లో 52 పరుగులు అవసరమయ్యాయి. తిలక్ వర్మ (11), సూర్యకుమార్ (12) విఫలమైనా... నమన్ ధీర్ (12 బంతుల్లో 23 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) నిలిచి మ్యాచ్‌ను ముగించాడు.

'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రికెల్టన్

స్కోరు వివరాలు

లక్నో సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్: మార్ష్ (సి) నమన్ (బి) బాష్ 44; ఇన్‌గ్లిస్ (సి) సూర్యకుమార్ (బి) ఘజన్‌ఫర్ 13; పూరన్ (సి) రికెల్టన్ (బి) బాష్ 63; పంత్ (సి) రికెల్టన్ (బి) జాక్స్ 15; మార్క్‌రమ్ (నాటౌట్) 31; అక్షత్ (సి అండ్ బి) రఘు 11; హిమ్మత్ (నాటౌట్) 40; ఎక్స్‌ట్రాలు 11; మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 228. **వికెట్ల పతనం:** 1–29, 2–123, 3–125, 4–148, 5–160. **బౌలింగ్:** దీపక్ చహర్ 4–0–43–0, బుమ్రా 4–0–45–0, ఘజన్‌ఫర్ 4–0–50–1, జాక్స్ 2–0–34–1, బాష్ 2–0–20–2, రఘు శర్మ 4–0–36–1.

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: రికెల్టన్ (సి) ఇన్‌గ్లిస్ (బి) మొహసిన్ 83; రోహిత్ (సి) షమీ (బి) సిద్ధార్థ్ 84; తిలక్ (సి) మార్క్‌రమ్ (బి) సిద్ధార్థ్ 11; సూర్యకుమార్ (సి) పూరన్ (బి) షమీ 12; నమన్ (నాటౌట్) 23; జాక్స్ (నాటౌట్) 10; ఎక్స్‌ట్రాలు 6; మొత్తం (18.4 ఓవర్లలో 4 వికెట్లకు) 229. **వికెట్ల పతనం:** 1–143, 2–177, 3–189, 4–213. **బౌలింగ్:** షమీ 4–0–53–1, మొహసిన్ 4–0–47–1, ప్రిన్స్ యాదవ్ 3–0–24–0, అవేశ్ ఖాన్ 3.4–0–56–0, సిద్ధార్థ్ 4–0–47–2.

ఐపీఎల్-2026 పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	పా	ర.రే
పంజాబ్	9	6	2	1	13	0.855
బెంగళూరు	9	6	3	0	12	1.420
హైదరాబాద్	10	6	4	0	12	0.644
రాజస్తాన్	10	6	4	0	12	0.510
గుజరాత్	10	6	4	0	12	-0.147
చెన్నై	9	4	5	0	8	0.005
ఢిల్లీ	9	4	5	0	8	-0.895
కోల్‌కతా	9	3	5	1	7	-0.539
ముంబై	10	3	7	0	6	-0.649
లక్నో	9	2	7	0	4	-1.076

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు పా-పాయింట్లు, ర.రే-నెట్ రన్‌రేట్

బౌండరీ మీటర్

4 1465 866 6

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at Survey No. 766/2, Ankireddypalem Village, Guntur Rural, Guntur District. Andhra Pradesh. and Printed at Jagati Publications Limited, D.No. 5 - 25, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, A.P. & Jagati Publications Limited, Sakshi Press, Sy.No. 766/2, Ankireddypalem Village, Guntur Rural, Guntur District. A.P. EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

ప్రతి ఫలితం వెనుకాఉంది అంకితభావం !
ప్రతి విజేత వెనుకాఉంది శ్రీ విశ్వశాంతి !!
ESTD : 1975. VUYYURU
50 Golden Jubilee
Sri. Madala Subrahmaneyswara Rao
Founder & Managing Director
Smt. Madala Prameela Rani
Founder
Dr. M. SURYASEKHAR
M.B.B.S., M.B.A.,
Chief Executive Director
M. SUSHMA
MSIS., M.B.A.,
Executive Director
Dr. M. RAJASEKHAR
M.B.B.S., M.S. (Ortho)
Director
Dr. M. NEELIMA
M.B.B.S.,
Director
ESTD : 1975
• LKG to Intermediate - State Syllabus • LKG to +1 & +2 CBSE Syllabus • Co-education • Residential School & College
SRI VISWASANTHI
EDUCATIONAL INSTITUTIONS
• Recognised by Govt. of A.P.
• Affiliated to B.I.E., A.P.
STATE & CBSE
• Affiliated to CBSE, Delhi.
LKG to 10th, Inter (MPC & BiPC)
LKG to X & XI, XII (PCM & PCB)
IIT & Medical Foundation from VI to X Classes
Separate Sections & Hostel for...BOYS & GIRLS
A.C. CAMPUS
NCC "A" & "B" Certificates
VUYYURU (Near Vijayawada), Krishna Dt., ANDHRA PRADESH.
Cell : 994 898 4444, 913 331 8502, 924 745 6148, 991 277 5666, 833 300 0899.
Web Site : www.sriviswasanthischools.in
E - mail Id : director.sriviswasanthi@gmail.com
ADMISSIONS ARE IN PROGRESS
SINGLE CAMPUS with Limited Strength
పచ్చని చక్కటి గ్రామీణ వాతావరణంలో, 80 ఎకరాల స్థలములో, విశాలమైన భవనాలు, 20 ఎకరాల ఆటస్థలము, అత్యంత అర్హత, అనుభవము, అంకిత భావముగల అధ్యాపక బృందముతో ఎక్కడా బ్రాంచీలు లేకుండా, విద్యార్థుల మంచి చదువు, మంచి క్రమశిక్షణ, మంచి ఆరోగ్యము మరియు ఉజ్వలమైన భవిష్యత్‌కోసం... మేనేజ్‌మెంట్ 50 సం॥ల నుండి క్యాంపస్‌లోనే ఉంటూ...
అతి సాధారణ విద్యార్థిని కూడా అసాధారణ విద్యార్థిగా తీర్చిదిద్దుతూ, రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో 50 సం॥లుగా అద్భుత ఫలితాలు సాధిస్తున్న "శ్రీ విశ్వశాంతి".
2026 మార్చి పరీక్షా ఫలితాలలో... మా విద్యార్థులు ఆల్ ఇండియా లెవెల్, స్టేట్‌లెవెల్‌లో సాధించిన అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులు
SHAIK SHAMEEM 596
AP State Board Exam 10th CLASS TOPPERS above 590/600 Marks
SURAPANENI PAVANI 592
G.H. SRI NAGA VENKAT 591
KROVI SEERSHIKA 590
SAUMYA GAUTAM 481
All India Level CBSE Board Exam Xth TOPPERS above 477/500 Marks
S.P.L. VIGNESHWARAN 478
B. SAI VIDEESHA 477
OM KUMAR 477
J GOWTHAM REDDY 987
AP State Board Exam Sr. Inter MPC TOPPERS above 986/1000 Marks
R. KHALEED BABA 987
C. MANIKANTH 987
M. V. KIRAN KUMAR 986
ANANDARAO SRIJA 980
AP State Board Exam Sr. Inter BiPC TOPPERS above 976/1000 Marks
BADUGU JASWANTH 980
ACHUGATLA SANDEEP 979
C. POOJITHA VARMA 976
NANDIPATI NAGAJA 466
AP State Board Exam Jr. Inter MPC TOPPERS above 464/470 Marks
SAMMETA VINUTHNA 466
TAKKELLA JASWANTH 465
K. LEENA SAI VAIBHAVI 464
T. KUMUDHA SRIJA 449
AP State Board Exam Jr. Inter BiPC TOPPERS above 447/455 Marks
YENDURU GEETHIKA 449
NAGALA SOWMYA 448
KATTA KALYANI 447
GOLLA DHANA SRUJANA 99.92
All India Level IIT - JEE MAIN TOPPERS
BANDLA PARDHU SAI 99.43
NUTAKKI JASWANT 98.96
N. BHANU PRAKASH REDDY 98.87
designed by : Thilak - 984 836 3105
50 వసంతాలు పూర్తిచేసుకున్న శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థలో విద్యనభ్యసించిన మా విద్యార్థినీ విద్యార్థులు ENGINEERS... DOCTORS... SCIENTIST... IAS... LAWYERS... AUDITORSగా పలు రంగాలలో అత్యున్నత స్థానాలలో వేలాదిమంది మా విద్యార్థులు దేశవిదేశాలలో స్థిరపడినందుకు... మా విద్యాసంస్థకు ఎంతో గర్వకారణమని సవినయంగా తెలియజేసుకుంటూ... శ్రీవిశ్వశాంతి మేనేజ్‌మెంట్
VI to IX (State Board & CBSE) మా రెసిడెన్షియల్ స్కూల్‌లో చేరదలుచుకున్న మెరిట్ విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్స్
మా రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్ మరియు CBSE +1, +2లలో చేరదలుచుకున్న మెరిట్ విద్యార్థినీ విద్యార్థులకు (10th State Board & X CBSEలో టాప్ మార్కులు సాధించినవారికి) మెరిట్ స్కాలర్‌షిప్స్ రెండు సంవత్సరములు ఇవ్వబడును.

భద్రం గుండేనా..!

దేశంలోని మొత్తం అనారోగ్య సమస్యల్లో హృద్రోగ వాటానే అధికం

వెయ్యి మందిలో 152 మందికి అనారోగ్య సమస్యలు

- సమస్యల్లో 25.6 శాతం వాటాతో మొదటి స్థానంలో గుండె జబ్బులు
- 30 నుంచి 44 ఏళ్ల వారిలో 15.3 శాతం, 45 నుంచి 59 ఏళ్ల వారిలో 30 శాతం వాటా
- నేషనల్ శాంపిల్ సర్వే – 80లో వెల్లడి

వయసు	ఇన్‌ఫెక్షన్ల (శాతం)	శ్వాసకోశ (శాతం)	గుండె జబ్బులు (శాతం)	మెటబాలిక్/ షుగర్ (శాతం)
0–4	55.1	34.7	0.3	0.4
15–29	38.1	20.4	2.1	6.8
30–34	18.1	10.6	15.3	8.9
45–59	7.7	5.9	30.1	31.3
60+	3.8	5.1	37.8	29.9



సాక్షి, అమరావతి: మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లతో ప్రజల్లో రోజురోజుకు అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా గుండె జబ్బుల ముప్పు మరింత తీవ్రతరం అవుతోంది. ఒకప్పుడు 60 ఏళ్లు పైబడిన వృద్ధుల్లో సంభవించే గుండె జబ్బులు ఇప్పుడు పాఠశాల విద్యార్థులు, యువకుల్లోనూ అధికం అవుతున్నాయి. 2022–23లో దేశంలోని ప్రతి వెయ్యి మందిలో 131 మంది అనారోగ్య సమస్యలతో సతమతం అవుతుండగా 2025 నాటికి ఆ సంఖ్య 152కు పెరిగింది. మొత్తం రోగాల్లో గుండె జబ్బుల వాటానే అధికం. ఈ అంశం ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నేషనల్ శాంపిల్ సర్వే(ఎన్ఎస్ఎస్)–80వ నివేదికలో వెల్లడైంది. 2025 జనవరి–డిసెంబర్ మధ్య దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వే ప్రకారం నమోదవుతున్న మొత్తం వ్యాధుల్లో 25.6 శాతం వాటాతో గుండె జబ్బులే ప్రథమ స్థానంలో ఉన్నాయి.

ఏడేళ్లలో మూడు రెట్లు పెరుగుదల

దేశంలోని 60 ఏళ్లు పైబడిన వృద్ధుల్లో గుండె జబ్బులు ముప్పే అధికంగా ఉంది. వృద్ధుల్లో నమోదవుతున్న మొత్తం జబ్బుల్లో హృద్రోగ సమస్యల వాటా 37.8 శాతం ఉంది. ఇక 15 నుంచి 44 ఏళ్ల యువత, మధ్యవయస్కుల్లో మధుమేహం, థైరాయిడ్, ఊబకాయం వంటి మెటబాలిక్, ఇన్‌ఫెక్షన్ల అనంతరం గుండె జబ్బుల ముప్పు ఎక్కువగా ఉందని స్పష్టమైంది. 30 నుంచి 44 ఏళ్ల వారిలో 15.3 శాతం వాటాతో గుండె సమస్యలు మూడో స్థానంలో ఉన్నాయి. 45–59 ఏళ్ల వారిలో 30.1 శాతంతో రెండో ప్రధాన అనారోగ్య సమస్యగా కనిపిస్తోంది. 2017–18లో చేపట్టిన ఎన్ఎస్ఎస్ సమయంలో ప్రతి లక్ష మందిలో 1333 మంది గుండె సమస్యలతో బాధపడుతున్నట్టుగా వెల్లడించగా, 2025 నాటికి వారి సంఖ్య 3,891కు పెరిగింది. ఈ లెక్కన పరిశీలిస్తే గుండె జబ్బుల సమస్యలు ఏడేళ్లలో మూడు రెట్లు పెరిగినట్టు తేటతెల్లమవుతోంది. ఇంత వేగంగా సమస్య పెరగడమంటే ఇది సైలెంట్ ఎపిడెమిక్ అని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. అంటు వ్యాధుల కంటే వేగంగా జీవనశైలి వ్యాధులు వ్యాపిస్తున్నాయని, ఇది దేశానికి పెద్ద ఆరోగ్య సవాలని స్పష్టం చేస్తున్నారు. గుండె జబ్బుల బారినపడకుండా ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

దివ్యాంగుల నిధులను బొక్కేస్తున్నారు

చిత్తూరు కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల ధర్నా

జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌కు వినతిపత్రం ఇస్తున్న జేఏసీ సంఘ నాయకులు

చిత్తూరు కలెక్టరేట్: సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల కోసం కేటాయించిన నిధులను అధికారులు బొక్కేస్తున్నారని దివ్యాంగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ దివ్యాంగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం చిత్తూరు కలెక్టరేట్ ఎదుట దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ దివ్యాంగ సంఘాల జేఏసీ అధ్యక్షుడు కొణతం చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు మురళి మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం మంజూరైన రూ.కోటికి పైగా నిధులు ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జేబుల్లోకి వెళ్లాయని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ వినోద్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏడీ వినోద్‌పై జిల్లా ఉన్నతాధికారితో సమగ్ర దర్యాప్తు జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జేఏసీ సంఘం గౌరవాధ్యక్షుడు ఉమాపతి పిళ్లై, ఉమ్మడి చిత్తూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు సుమతి, లీలాపతి నాయుడు, ఏకాంబరం, మాధవి, మునిరెడ్డి పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

సి.బెళగల్: అప్పుల బాధతో రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కర్నూలు జిల్లా సి.బెళగల్ మండల పరిధిలోని క్రిష్ణదొడ్డిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన లక్ష్మన్నస్వామి(46) తనకున్న రెండు ఎకరాల పొలంతో పాటు మరో మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి, ఉల్లి, మిరప, శనగ పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా పంటల సాగుకు పెద్ద ఎత్తున పెట్టుబడి ఖర్చులు రావడంతో పాటు సరైన దిగుబడులు రాలేదు. పైగా పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో తెలిసిన వారు, బంధువుల దగ్గర దాదాపు రూ.10 లక్షలకు పైగా అప్పు చేశాడు. ఈ క్రమంలో పంటలకు చేసిన అప్పులు ఎలా తీర్చాలా అని గత రెండు రోజులుగా మదనపడుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

వడదెబ్బకు ఇద్దరు రైతుల మృతి

మర్రిపాడు: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలోని సన్నువారిపల్లి గ్రామానికి చెందిన గంగిరెడ్డి చెన్నారెడ్డి (55), చాగం రామస్వామి (66) అనే రైతులు సోమవారం వడదెబ్బకు గురై మృతి చెందారు. మెట్ట ప్రాంతం కావడంతో ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉండడంతో ఎండతీవ్రతకు పొలం పనులకు వెళ్లి ఇంటి వచ్చాక రైతులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని బంధువులు తెలిపారు. ఒకే రోజు ఇద్దరు రైతులు వడదెబ్బకు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

క్లుప్తంగా...

దేవదాయ శాఖ ట్రిబ్యునల్ సభ్యుడిగా హరిజవహర్‌లాల్

సాక్షి, అమరావతి: దేవదాయ శాఖ ట్రిబ్యునల్ సభ్యుడిగా దేవదాయ శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి హరిజవహర్‌లాల్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటి నుంచే ఆదేశాలు అమల్లో ఉన్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

14న కృష్ణా బోర్డు సమావేశం

సాక్షి, అమరావతి: కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) 21వ సమావేశం ఈ నెల 14న హైదరాబాద్‌లోని జలసౌధలో జరగనుంది. కృష్ణా బోర్డు చైర్మన్ ఎస్.బిశ్వాస్ అధ్యక్షతన జరిగే సమావేశంలో ఏపీ తరఫున జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఈఎన్సీ (ఇరిగేషన్) కె.నరసింహమూర్తి, తెలంగాణ తరఫున నీటిపారుదల శాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, ఈఎన్సీ (జనరల్) ఓవీ రమేశ్‌బాబు తదితరులు పాల్గొంటారు. ఏపీ, తెలంగాణ మధ్య 66:34 నిష్పత్తిలో కృష్ణా జలాల తాత్కాలిక పంపిణీ అంశాన్ని అపెక్స్ కౌన్సిల్‌కు సిఫారసు చేయాలని తెలంగాణ చేస్తున్న డిమాండ్‌పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరగనుంది. ఇరు రాష్ట్రాల్లో అనధికార ప్రాజెక్టుల నిర్మాణం, కృష్ణా జలాల వినియోగం తదితర అంశాలను సైతం చర్చించనున్నారు.

యోగా డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

సాక్షి,అమరావతి: జాతీయ యోగా డేని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణపై విజయవాడలోని ఆయుష్ కార్యాలయంలో సోమవారం సమీక్షించారు. యోగాసనాల ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన పెంపొందించేలా విద్యార్థులు, ఉద్యోగులు, యోగా, రోటరీ, లయన్స్ క్లబ్, ఇతర సమాజ సేవా సంస్థలను భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల నేతృత్వంలో యోగా డే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ఎన్నికల ఫలితాలపై బీజేపీ సంబరాలు

సాక్షి, అమరావతి: ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో బీజేపీ, ఎన్డీయే కూటమి గెలుపొందడంపై బీజేపీ శ్రేణులు సోమవారం విజయవాడలో పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద సంబరాలు నిర్వహించారు. పార్టీ నేతలు కార్యకర్తలతో కలిసి డప్పులు వాయిస్తూ బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ పార్టీ శ్రేణులతో కలిసి డాన్స్‌లు వేశారు. ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్రధాని నాయకత్వానికి ప్రజల మద్దతు ఉందనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

15 వరకు బీసీ కమిషన్ వినతులకు గడువు

సాక్షి, అమరావతి: స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ శాతాన్ని అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించేందుకు నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేటెడ్ కమిషన్‌కు వినతులు ఇచ్చేందుకు ఈనెల 15 వరకు గడువు పొడిగించింది. ఈ మేరకు డెడికేటెడ్ కమిషన్ కార్యదర్శి చంద్రశేఖరరాజు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీ సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని apbcdedicatedcommission2026@gmail. com కు మెయిల్ ద్వారా, పోస్టు ద్వారా వినతులు పంపవచ్చని పేర్కొన్నారు.

రామాయపట్నంలో ఇసుక ఎత్తిపోయడానికి రూ. 354.23 కోట్లు

సాక్షి, అమరావతి: రామాయపట్నం పోర్టులో డ్రెడ్జింగ్ చేసిన ఇసుకను మరో చోట ఎత్తిపోయడానికి అదనంగా రూ.354.23 కోట్లు ఖర్చు చేయడానికి అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డ్రెడ్జింగ్ చేసినప్పుడు వచ్చిన వ్యర్థాలను తరలించే ప్రాంతాన్ని మార్పు చేయడంతో దానికయ్యే అదనపు వ్యయాన్ని కాంట్రాక్టర్లకు చెల్లించడానికి ఆమోదిస్తూ పెట్టుబడులు, మౌలికవసతుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు.

కార్ లోన్లు రద్దు చేయాలంటూ రేపు ఎస్సీ, ఎస్టీల ధర్నా

సాక్షి, అమరావతి: రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో 'థాంక్యూ సీఎం సార్' కార్ల లబ్ధిదారులు తాడేపల్లిలోని ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) కార్యాలయం వద్ద 6న ధర్నా నిర్వహిస్తున్నట్టు దళిత హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతాడ జోగారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఎఫ్‌డీసీ), నేషనల్ సఫాయి కర్మచారీస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ) పథకంలో ఇన్నోవా, ఇటియోస్ కార్ లోన్లు తీసుకున్న ఎస్సీ, ఎస్టీలు కరోనా సమయం నుంచి కిరాయిలు, ఆదాయం లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలకు, బడా బాబులకు రుణాలు మాఫీ చేస్తున్న ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల కార్ల రుణమాఫీ విషయంలో నిర్దయగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రుణాలు మాఫీ చేయాలనే ప్రధాన డిమాండ్‌తో మరోసారి ఆందోళన చేపట్టామని తెలిపారు.

ఇక కమిషనరేట్‌కు.. ఉన్నత విద్య అధికారాలు

2026–27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి..

సాక్షి, అమరావతి: ఇప్పటి వరకు ఉన్నత విద్యా మండలి పరిధిలో ఉన్న అధికారాలను.. ఉన్నత విద్య కమిషనరేట్‌కు బదిలీ చేస్తూ చట్టంలో మార్పులు చేశారు. ఇందుకోసం 2020 డిగ్రీ కళాశాలల ఆన్‌లైన్ అడ్మిషన్ల నిబంధనలకు ప్రభుత్వం కీలక సవరణలు చేసింది. ఈ మేరకు సోమవారం జీవో నం.21 జారీ అయింది. 2026–27 విద్యా సంవత్సరం నుంచి తాజా మార్పు అమల్లోకి రానుంది. ప్రధానంగా డిగ్రీ అడ్మిషన్ల అధికారాలను బదిలీ చేయడంతో పాటు పర్యవేక్షణ అధికారాలను కమిషనరేట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు బదలాయించారు. గతంలో ఉన్న కమిషనర్/డైరెక్టర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్‌ను 'కమిషనర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్'గా మార్చారు. ఇకపై అడ్మిషన్ల ప్రక్రియ.. కౌన్సెలింగ్, సీట్ల కేటాయింపు, ఫీజు వసూలు వంటి అన్ని అధికారాలు ఈ సంస్థ పరిధిలోకి మార్చారు. ఈఏపీసెట్, ఐసెట్, ఆన్‌లైన్ డిగ్రీ అడ్మిషన్లు, పీజీసెట్, ఎడ్‌సెట్, లాసెట్ తదితర అన్ని అడ్మిషన్ల బాధ్యతలు ఇకపై ఉన్నత విద్యా కమిషనరేట్ పరిధిలో ఉంటాయి. అయితే, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కేవలం ప్రవేశ పరీక్షల నిర్వహణను మాత్రం పర్యవేక్షిస్తుంది.

నేటి నుంచి వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల స్వీకరణ

సాక్షి, అమరావతి: వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ఏడాది ఆలస్యంగా అమలు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.మంగళవారం నుంచి ఈ నెల 22 వరకు రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు. 23 నుంచి 25 తేదీల మధ్య లాటరీ ప్రక్రియలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. అయితే జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోద ముద్ర వేసిన తర్వాతే అర్హుల జాబితాలు విడుదల చేస్తారు. జాయింట్ కలెక్టర్ ద్వారా మంజూరు పత్రాలు అందజేస్తారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు, మహిళా లబ్ధిదారులకు యంత్రాల యూనిట్ ధరలో 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం చొప్పున సబ్సిడీ ఇస్తారు. పవర్ టిల్లర్లు, రొటవేటర్లు, హార్వెస్టింగ్ థ్రెషర్లు, పురుగు మందులు పిచికారీ చేసే స్ప్రేయర్లు, నూర్పిడి యంత్రాలు, విత్తన గొర్రులు, ట్రాక్టర్‌తో పనిచేసే పరికరాలు, 40 హెచ్‌పీ వరకు సామర్థ్యం కలిగిన 2డబ్ల్యూడీ, 4 డబ్ల్యూడీ ట్రాక్టర్లు రాయితీపై అందజేస్తారు.

మొక్క జొన్న రైతులు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు

రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్

రామచంద్రపురం: రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొక్కజొన్న రైతులలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రబీ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12.41 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, సుమారు 30 లక్షల టన్నులకు పైగా ఉత్పత్తి వచ్చినప్పటికీ, రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.2,400 కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ, బహిరంగ మార్కెట్‌లో రైతులకు క్వింటాల్‌కు కేవలం రూ.1,400 నుంచి రూ.1,600 మధ్య మాత్రమే ధర లభిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2026 మార్చి నాటికి సగటు మార్కెట్ ధర క్వింటాల్‌కు రూ.1,589గా నమోదైందని, కొన్ని ప్రాంతాల్లో ధర రూ.1,429 వరకు పడిపోయిందని చెప్పారు. ఉత్పత్తి వ్యయం క్వింటాలుకు రూ.2,000 నుంచి రూ.2,200 వరకు ఉంటోందని, దీంతో రైతులు తీవ్ర నష్టాలతో పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అనంతపురం, కర్నూలు, నంద్యాల, ప్రకాశం, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో పాటు వైఎస్సార్ కడప, శ్రీ సత్యసాయి, కృష్ణా జిల్లాల్లోని రైతులు మధ్యవర్తుల ఒత్తిడికి లోనై తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో మార్క్‌ఫెడ్ ద్వారా 2019–20లో 4,17,268 టన్నులు, 2020–21లో 3,06,713 టన్నులు, 2022–23లో 73,302 టన్నుల మొక్కజొన్నను ప్రభుత్వం సేకరించిందని గుర్తుచేశారు.

పాలన నచ్చకపోతే నిర్దాక్షిణ్యంగా ఓడిస్తారు

అందుకు ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం

పవన్‌కళ్యాణ్

సాక్షి, అమరావతి : పాలన నచ్చితే ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తారని.. నచ్చకపోతే నిర్దాక్షిణ్యంగా ఓడిస్తారనడానికి ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలే చక్కటి ఉదాహరణ అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రజలు ఈసారి మార్పును బలంగా కోరుకున్నారని పేర్కొన్నారు. అసోం, పుదుచ్చేరిలో తమ ప్రాభవాన్ని నిలబెట్టుకుని పశ్చిమ బెంగాల్ ప్రజల మనసును గెలుచుకున్న బీజేపీ, ఆ పార్టీ అగ్రనాయకత్వం అకుంఠిత దీక్ష శ్లాఘనీయమని కొనియాడారు. పశ్చిమ బెంగాల్ ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత కొన్నేళ్లుగా చేసిన కృషి ఫలితాన్నిచ్చిందన్నారు. అసోం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లి మరోమారు విజయాన్ని దక్కించుకున్న బీజేపీ నేత, ఆ రాష్ట్ర సీఎం హిమంత్ బిశ్వశర్మకు, పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమికి విజయాన్ని మళ్లీ అందించిన ఎన్ఆర్ కాంగ్రెస్ నేత, ముఖ్యమంత్రి రంగసామికి పవన్‌కళ్యాణ్ ఈ సందర్భంగా అభినందలు తెలిపారు.

విజయ్‌కు అభినందనలు..

ఇక ప్రముఖ సినీ హీరో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి అధిక స్థానాలను అందించి తమిళనాడు ప్రజలు ఆయన వైపు మొగ్గుచూపారని, పార్టీని స్థాపించిన అనతికాలంలోనే చక్కటి విజయాన్ని సాధించిన విజయ్‌కూ అభినందనలు అంటూ పవన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. కేరళలో విజయం సాధించిన కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

విద్యుత్ ఉద్యోగుల వివాదం కేసు మరో ధర్మాసనానికి బదిలీ

సీజేఐ అనుమతితో లిస్ట్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం

సాక్షి, న్యూఢిల్లీ: ఏపీ, తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల పంపిణీ వివాదంపై దాఖలైన దరఖాస్తు (ఎంఏ) విచారణను సుప్రీంకోర్టు మరో ధర్మాసనానికి బదిలీ చేసింది. ఇదే తరహా వ్యవహారంపై (డైరీ నంబర్ 12859–2026) గతంలో ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం ముందే ఈ కేసును కూడా విచారించాలని న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) అనుమతి పొందిన తర్వాత ఈ మేరకు కేసును జాబితాలో చేర్చాలని రిజిస్ట్రీని ఆదేశించింది. సోమవారం విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ.. 2018 నాటి సుప్రీంకోర్టు తీర్పు కేవలం 'స్టేట్ క్యాడర్' ఉద్యోగులకే వర్తిస్తుందని, 'జోనల్ క్యాడర్' కిందకు వచ్చే పిటిషనర్‌కు వర్తించదని పేర్కొన్నారు. చట్ట ప్రకారం తాము తెలంగాణ కేటాయింపునకు అర్హులమని, కానీ హైకోర్టు ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా సుప్రీంకోర్టుకే వెళ్లాలని సూచించిందని తెలిపారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. గతంలో ఇదే అంశంపై విచారణ జరిపిన బెంచ్ ఎంఏ దాఖలుకు స్వేచ్ఛనిచ్చినందున, ఈ వాదనలన్నీ ఆ ధర్మాసనం ముందే వినిపించి వారిని ఒప్పించాలని సూచిస్తూ కేసు విచారణను బదిలీ చేసింది.

'బెస్ట్' టీచర్లకు విదేశీయానం

- ఇప్పటికే సింగపూర్‌కు 37 మంది
- మరో 29 మందికి ఫిన్‌ల్యాండ్‌కు, మిగిలిన వారు ఆస్ట్రేలియాకు
- ఉత్తమ ఉపాధ్యాయులకు అంతర్జాతీయ శిక్షణ

సింగపూర్‌కు వెళ్లిన ఉత్తమ ఉపాధ్యాయుల బృందం

సాక్షి, అమరావతి: 2025లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ప్రభుత్వం విదేశీయానం ఛాన్స్ కల్పించింది. ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలల్లో ప్రపంచ స్థాయి బోధనా ప్రమాణాల కల్పనే ధ్యేయంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు ప్రకటించింది. దీన్లోభాగంగా రాష్ట్ర ఉపాధ్యాయులకు అంతర్జాతీయ వేదికలపై శిక్షణ ఇస్తున్నట్టు అధికారులు తెలిపారు. గతేడాది 78 మందిని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. వారికి వివిధ దేశాల్లో ఐదు రోజుల పాటు 'అంతర్జాతీయ ఎక్స్‌పోజర్ విజిట్' శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేశారు. తొలి విడతగా 37 మందిని సింగపూర్‌కు పంపారు. ఇప్పుడు మరో 29 మందిని త్వరలో ఫిన్‌ల్యాండ్‌కు, మిగిలిన వారిని ఆస్ట్రేలియాకు పంపే ఏర్పాటు చేస్తున్నారు. సింగపూర్‌లోని ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎన్ఐఈ), ఫిన్‌ల్యాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ తుర్కులతో గతంలో ఒప్పందాలు జరిగినట్టు వివరించారు. తొలుత సింగపూర్‌లోని ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో సోమవారం నుంచి ఈనెల 8 వరకు టీచర్లకు శిక్షణ ఉంటుందన్నారు. ఇందులో 'అనిశ్చిత కాలంలో విద్య–ఎదుర్కొంటున్న సవాళ్లు', సింగపూర్ విద్యా విధానంపై అవగాహన, బోధనా ప్రణాళిక రూపకల్పన ఇషున్ సెకండరీ స్కూల్ సందర్శన, విమర్శనాత్మకఆలోచన (క్రిటికల్ థింకింగ్) బోధనపై చర్చ, అధ్యాపకులకు అవసరమైన సమన్వయ నైపుణ్యాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ ఉపాధ్యాయ బృందాలు తిరిగి వచ్చాక తమ పాఠశాలల్లో 'పోస్ట్ ట్రైనింగ్ యాక్షన్ ప్లాన్' అమలు చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. వీరు రాష్ట్రంలోని ఇతర ఉపాధ్యాయులకు మెంటర్లుగా వ్యవహరిస్తూ, తాము నేర్చుకున్న అంతర్జాతీయ మెలకువలను వారికి నేర్పిస్తారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ–2020 లక్ష్యాలకు అనుగుణంగా ఈ మార్పులు ఉంటాయని సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు వివరించారు.

నీటి సరఫరాకు జిల్లాకు రూ. కోటి

వివిధ శాఖలపై ఆర్టీజీఎస్ నుంచి సీఎం చంద్రబాబు సమీక్ష

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సరఫరా సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా కోసం జిల్లా కలెక్టర్లకు రూ.కోటి చొప్పున నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. నీటి కొరత ఉన్నచోట ట్యాంకర్ల ద్వారా అందించాలని.. బోర్లకు మరమ్మతులు చేయాలని చెప్పారు. అలాగే, రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు డీలర్లను అదనపు రిజిస్ట్రేషన్ అథారిటీగా గుర్తించేందుకు సీఎం ఆమోదం తెలిపారు. వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 24 గంటల్లో పూర్తయ్యేలా చూడాలని ఆయన సూచించారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సోమవారం సమీక్షించారు. ప్రభుత్వం అందించే పౌరసేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం మరింత పెంచేందుకు, సమర్థంగా వినియోగించేందుకు నిపుణులతో సలహా మండలి ఏర్పాటుచేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో డ్రోన్ల వినియోగం పెంచేలా ఓ సదస్సు నిర్వహించాలన్నారు. పంటలకు ధరల విషయంలోనూ ఎప్పటికప్పుడు మార్కెట్‌ను విశ్లేషించి చర్యలు చేపట్టాలని ఆర్టీజీఎస్ అధికారులను సీఎం ఆదేశించారు.

క్షేత్రస్థాయి వెళ్లి ప్రజాభిప్రాయం సేకరించండి..

ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుతీరును పర్యవేక్షించేలా సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి సూచించారు. కార్యదర్శుల స్థాయి అధికారులు నెలలో మూడ్రోజుల పాటు, హెచ్ఓడీలు ఆరురోజుల పాటు, జిల్లా కలెక్టర్లు ఎనిమిది రోజుల పాటు పర్యటించాలని నిర్దేశించారు. కాల్ సెంటర్ ద్వారా కూడా వివరాలను సేకరించాలని ఆయన చెప్పారు.

గుంటూరు చానల్ ఆధునికీకరణకు నిధులు మంజూరు

సాక్షి, అమరావతి: కృష్ణా డెల్టా వ్యవస్థ ఆధునికీకరణలో భాగంగా గుంటూరు చానల్ ఆధునికీకరణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పనులు చేపట్టడానికి రూ.369.20 కోట్లతో పరిపాలన అనుమతి ఇస్తూ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. లీడింగ్ చానల్‌తోపాటు 0 నుంచి 47 కి.మీ వరకూ గుంటూరు చానల్‌తో పాటు డిస్ట్రిబ్యూటరీలను ఆధునికీకరించే పనులు చేపట్టనున్నారు.

పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ఆధునికీకరణ పనుల వ్యయం పెంపు

సాక్షి, అమరావతి: శ్రీసత్యసాయి జిల్లాలో హంద్రీ–నీవా రెండో దశలో భాగమైన పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌ను 26.2 కి.మీ నుంచి 75.075 కి.మీ వరకూ ఆధునికీకరించే పనుల అంచనా వ్యయాన్ని రూ.309.92 కోట్లకు పెంచుతూ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పనులకు 2024 డిసెంబరు 2న రూ.207.20 కోట్లతో ప్రభుత్వం తొలుత అనుమతి ఇచ్చింది. మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అంచనా వ్యయాన్ని రూ.207.20 కోట్ల నుంచి రూ.310.43 కోట్లకు పెంచాలని చీఫ్ ఇంజినీర్స్ కమిటీ 2025 డిసెంబరు 23న సిఫార్సు చేసింది. ఆ మేరకు అంచనా వ్యయాన్ని పెంచాలని కోరుతూ ఈ ఏడాది జనవరి 9న ప్రభుత్వానికి ఈఎన్సీ నివేదిక పంపారు. దీన్ని పరిశీలించిన ప్రభుత్వం అంచనా వ్యయాన్ని రూ.309.92 కోట్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

బెరైటీస్ గనుల లీజు టెండర్లపై సమగ్ర విచారణ చేపట్టాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

సాక్షి, అమరావతి: తిరుపతి జిల్లా రైల్వేకోడూరులోని మంగంపేట బెరైటీస్ గనుల లీజు టెండర్లపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. విజయవాడలో ఈశ్వరయ్య సోమవారం మీడియాతో మాట్లాడారు.మంగంపేటలో 60 లక్షల టన్నుల బెరైటీస్ నిక్షేపాలను కేవలం ఒకే కంపెనీకి కట్టబెట్టడంలో ఎన్ని కోట్ల రూపాయలు చేతులు మారాయో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. అలాగే అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సమీపంలోని బ్రాండిక్స్ విషయంలో పర్యావరణ పరిరక్షణ, పరిహారం విషయంలో జనసేన, టీడీపీ నేతలు హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఏపీ లాసెట్‌కు 79.93 శాతం హాజరు

సాక్షి, అమరావతి: ఏపీ పీజీ లాసెట్ ప్రవేశ పరీక్ష సోమవారం ప్రశాంతంగా ముగిసింది. రెండు సెషన్స్‌లో జరిగిన పరీక్షకు 79.93 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ బి.తిరుపతిరావు తెలిపారు. మొదటి సెషన్‌కు 22,284 మంది రిజిస్టర్ చేసుకోగా 17,533 మంది, రెండో సెషన్‌కు 7,737 మంది రిజిస్టర్ చేసుకోగా 6,463 మంది హాజరైనట్టు వివరించారు. మొత్తంగా సెషన్–1లో 30,021 మంది, సెషన్–2లో 23,996 మంది హాజరైనట్టు పేర్కొన్నారు.

హైదరాబాద్ నుంచి హజ్ యాత్రకు 185 మంది పయనం

సాక్షి, అమరావతి: హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఏపీకి చెందిన 185 మంది సోమవారం హజ్ యాత్రకు బయలుదేరారు. ఏపీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు ఎంఏ షరీఫ్, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సీహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, సభ్యులు, సీఈవో గౌస్ పీర్ తదితరులు జెండా ఊపి హజ్ యాత్రను ప్రారంభించారు. రెండు విమానాల్లో యాత్రికులు హజ్‌కు బయలుదేరి వెళ్లినట్లు ఫరూక్ తెలిపారు.

కేంద్ర నిధులతో పారిశ్రామిక పార్కులు

సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్రంలో పారిశ్రామిక పార్కుల అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన(భవ్య పథకం)ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రొడక్టు పర్ఫెక్షన్ క్లస్టర్ల ప్రగతిపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ జిల్లాలో మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా ఏపీ ఎంఎస్ఎంఈల స్థాపనలో అగ్రస్థానంలో ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్లుగా ఎదిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశ్రామిక క్లస్టర్లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ఏర్పాటు చేయటం ద్వారా రైతులకూ ప్రయోజనం కల్పించాలని సూచించారు..

హెల్త్

బిడ్డ కేర్ మన్నదిగా... మీరు కేర్ తీసుకోండిక!

గర్భవతిగా ఉన్నప్పుడు మహిళలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయి. అవి శారీరకమైనవీ, మానసికమైనవి కూడా. అయితే... ప్రసవం తర్వాత అవన్నీ వెంటనే ఒకేరోజులో సాధారణ స్థితికి రావు. ప్రసవం తర్వాత ఓ మహిళ మళ్లీ మామూలు స్థితికి రావాలంటే కొంత ప్రత్యేక శ్రద్ధ, మరికొన్ని బాధ్యతలు తప్పనిసరి. ఇక కాన్పు తర్వాత చాలా మంది మహిళలు తమకు పుట్టిన బిడ్డ గురించి శ్రద్ధ తీసుకుంటారు తప్ప తమ ఆరోగ్యం గురించి పెద్దగా పట్టించుకోరు. కాన్పు తర్వాత మహిళలు... తమ బిడ్డ విషయంలోనే కాకుండా తన కోసం కూడా కొంత వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలి. ఆ టైమ్‌లో బాలింతకు వచ్చే కొన్ని సమస్యలూ... వాటికి తీసుకోవాల్సిన పరిష్కారాలను తెలుసుకుని ఆమెతో పాటు ఆమె కుటుంబ సభ్యులూ తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటో చూద్దాం...

గర్భం దాల్చినప్పుడు మామూలుగా మూడు అంగుళాల పొడవు ఉండే గర్భాశయం... దాదాపు 20 అంగుళాల పొడవుండే శిశువును తనలో ఇముడ్చుకునేంత పెద్దదిగా సాగుతుంది. కాన్పు తర్వాత అదే గర్భాశయం మెల్లమెల్లగా సైజు తగ్గుతూపోతూ ఆరువారాలకు తన మొదటి స్థితిని చేరుతుంది. కాన్పు తర్వాత వారం రోజుల వరకు బొడ్డు కింది భాగంలో గర్భాశయం గట్టిగా స్పర్శకు తెలుస్తుంటుంది.

గర్భిణిగా ఉన్న సమయంలో లోపల గర్భాశయంతో పాటు బయట పొట్ట కండరాలూ బాగా సాగుతాయి. ఫలితంగా కాన్పు తర్వాత కూడా పొట్ట వదులుగా కిందికి జారినట్లుగా కనిపిస్తుండవచ్చు. నడుము కండరాలు, ప్రసవమార్గంలోని కండరాలు, ఎముకలు సాగి బలహీనంగా మారతాయి. బరువు పెరగడం వల్ల, పొట్ట మీది చర్మం సాగడం వల్ల కొందరిలో చర్మంపై తెల్లటి లేదా ఎర్రటి లేదా నల్లటి చారికలు (స్ట్రెచ్‌మార్క్స్) ఏర్పడవచ్చు. ఇవన్నీ కాస్మటిక్‌గా మహిళలకు కొంత ఇబ్బందికరంగా కనిపించవచ్చు.

ఈ స్ట్రెచ్‌మార్క్స్ నివారణ కోసం: పొట్ట మీద, తొడల మీద ఉండే చర్మం సాగి, చిట్లడం వల్ల వచ్చే స్ట్రెచ్‌మార్క్స్ పూర్తిగా పోవడానికి గాని, అస్సలే రాకుండా ఉండటానికి ఎలాంటి మందులూ, క్రీములు ఉండవు. ఆలివ్ ఆయిల్, విటమిన్–ఈ, కొన్ని మాయిశ్చరైజర్స్ వంటి వాటిని గర్భవతిగా ఉన్నప్పటినుంచే పొట్ట, తొడల మీద రాసుకోవడం వల్ల చర్మం మెత్తబడి సాగడానికి వీలుగా ఉంటుంది. దురదలు రావు. కాబట్టి దీనివల్ల స్ట్రెచ్‌మార్క్స్ నివారణ కొంతవరకు సాధ్యమవుతుంది.

కాన్పు తర్వాత కనిపించే సాధారణ సమస్యలు

ప్రసవం అయిన తర్వాత మహిళ (బాలింత)లో కొన్ని రకాల సమస్యలు/ఆరోగ్య సమస్యలు కనిపించవచ్చు. అవి...

బాలింత జ్వరం : కాన్పు తర్వాత కొందరు మహిళల్లో ఒళ్లు కొంచెం వేడిగా ఉంటూ, తర్వాత మామూలుగా అవుతుంటుంది. కొంతమందిలో మాత్రం కాన్పు తర్వాత 24 గంటల నుంచి 10 రోజుల్లోపు 100 డిగ్రీల కంటే ఎక్కువగా వచ్చే జ్వరాన్ని బాలింత జ్వరం అంటారు. దీనికి ఎన్నో కారణాలు ఉండవచ్చు.

పరిష్కారం : కోల్డ్ స్పాంజింగ్‌తోనే చాలావరకు జ్వరం తగ్గిపోతుంది. అయితే ఏదైనా నిర్దిష్ట కారణం వల్ల జ్వరం వచ్చినట్లు డాక్టర్లు గుర్తిస్తే... ఆ కారణాన్ని బట్టి డాక్టర్లు మందులు సూచిస్తారు.

బాలింత జ్వరాలకు కొన్ని కారణాలు...

జననాంగాల్లో ఇన్ఫెక్షన్ : రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత లోపం, కాన్పు సమయంలో తగినంత శుభ్రత పాటించకపోవడం, రోగకారకక్రిములు జననాంగంలో ప్రవేశించడం, గర్భాశయంలో ఏమైనా మాయ ముక్కలు ఉండిపోవడం వంటి ఎన్నో కారణాల వల్ల జననాంగాల్లో ఇన్ఫెక్షన్ వచ్చి బాలింత జ్వరం రావచ్చు.

పరిష్కారం : డాక్టర్లు సూచించిన యాంటీబయాటిక్స్ వాడాలి.

★★★

రొమ్ముల్లో ఇన్ఫెక్షన్స్ : కొత్తగా తల్లి అయిన మహిళ తన బిడ్డకు పాలు సక్రమంగా పట్టకపోవడం, నిపుల్స్ సరిగా లేకపోవడం, రొమ్ముల్ని సరిగా ఖాళీ చేయకపోవడంతో పాలు లోపలే గడ్డకట్టి రొమ్ముల్లో ఇన్ఫెక్షన్ రావచ్చు. రొమ్ముపై ఏవైనా పగుళ్లు ఏర్పడితే, వాటి ద్వారా తల్లి దేహంలోకి రోగక్రిములు చేరవచ్చు. అలాగే బిడ్డ నోటిలో పూత ఉన్నా రోగక్రిములు రొమ్ముల్లోకి పాకి అది తల్లిలో ఇన్ఫెక్షన్‌కు దారితీయవచ్చు. ఈ సమయంలో నిర్లక్ష్యం చేస్తే రొమ్ముల్లో చీముగడ్డలు ఏర్పడవచ్చు.

పరిష్కారం: డాక్టర్ సలహా మేరకు తగిన మందులు తీసుకుంటూ, వైద్యులు సూచించే జాగ్రత్తలు పాటించాలి.

జ్వరాలకు మరికొన్ని కారణాలు :

● సిజేరియన్ ఆపరేషన్ చేయించుకున్నప్పుడు వేసే కుట్లలో చీము పట్టడం ● మలేరియా, టైఫాయిడ్, నిమోనియా వంటి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ సోకే ముప్పు ● ఇన్ఫెక్షన్స్‌ని అశ్రద్ధ చేస్తే అవి రక్తం ద్వారా దేహమంతటా పాకి కొంత ప్రమాదాలకు తావిచ్చే అవకాశం.

పరిష్కారం : కారణాలను బట్టి తగిన మందులు ఇవ్వడం, ఆ మేరకు బాలింత తగిన జాగ్రత్తలు పాటించేలా కుటుంబ సభ్యులు చూసుకోవాలి.

★★★

నొప్పులు : కాన్పు తర్వాత కొందరిలో వెన్ను, తొడలు, పిరుదుల దగ్గర నొప్పులు రావచ్చు. కొందరిలో అవి మరీ ఎక్కువగానూ ఉండవచ్చు. గర్భాశయం బరువు మొత్తం వెన్నుపూసపై పడటం వల్లా, అలాగే కండరాలు సాగి మునపటి బలం కొద్దిగా తగ్గడం వల్ల కూడా వెన్నునొప్పి రావచ్చు. కొన్నిసార్లు కాన్పుకి ఎక్కువ సమయం పట్టినా, లేదా కాన్పు కష్టంకావడంతో ఫోర్సెప్ సహాయంతో కాన్పు జరిపినప్పుడు, వెన్నుపూస కింది భాగంలోని నరాలపై ఒత్తిడి పడి కొంతమందిలో కాన్పు తర్వాత కాళ్లు కదల్చలేకపోవడం, స్పర్శ తగ్గడం వంటివీ కనిపించవచ్చు.

పరిష్కారం : వీటిని గురించి పెద్దగా ఆందోళన పడాల్సిన అవసరం లేదు. వీటిలో చాలావరకు డాక్టర్ల సలహాలూ, మందులతోనూ లేదా ఇవన్నీ కొద్దిపాటి ఫిజియోథెరపీతో తగ్గిపోయే సమస్యలే.

★★★

మూత్రసమస్యలు : కాన్పు తర్వాత మూత్రాశయానికి చేరే నరాలు కొన్నిసార్లు ఒత్తిడికి గురవుతాయి. దీని వల్ల మూత్రం పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి సమస్య కనిపించవచ్చు.అలాగే మూత్రాన్ని ఎక్కువసేపు పట్టి ఉంచడం వల్ల మూత్రాశయ ఇన్ఫెక్షన్ (యూరినరీ ఇన్ఫెక్షన్స్) వచ్చే అవకాశాలు ఉంటాయి. కాన్పు తర్వాత ఉండే నొప్పి వల్ల కూడా మూత్ర విసర్జన పూర్తిగా సాధ్యపడకపోవచ్చు. తగినంత నీరు తాగకపోవడం వల్ల, జననాంగాల నుంచి మూత్రవ్యవస్థకూ ఇన్ఫెక్షన్ పాకవచ్చు. కొంతమందిలో కొన్ని రోజులపాటు మూత్ర విసర్జనపై నియంత్రణ కోల్పోయే ముప్పు కూడా ఉంది.

పరిష్కారం : ఈ సమస్యలు తగ్గడానికి పెల్విక్‌ఫ్లోర్ వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది.

★★★

మలబద్ధకం : కాన్పు తర్వాత మహిళలకు పెద్దగా నీరు తాగకపోవడం, సరిగ్గా ఆహారం తీసుకోకపోవడం వల్ల కొంతమందిలో మలబద్ధకం ఏర్పడవచ్చు.

పరిష్కారం : తగినన్ని నీళ్లు తాగడం, ద్రవాహారం తీసుకోవడంతో పాటు ఆకుకూరలూ, కాయగూరలతో ఉన్న పోషకాహారం తీసుకోవడం వల్ల ఈ సమస్య తగ్గిపోతుంది. సమస్య తీవ్రత మరింత ఎక్కువగా ఉంటే డాక్టర్ సలహా మేరకు చాలా కొద్దికాలం పాటు మందులు వాడాల్సి రావచ్చు.

★★★

రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం :

గర్భవతిలో కాన్పు తర్వాత జరిగే రక్తస్రావాన్ని ఆపడం కోసం రక్తం గడ్డ కట్టడానికి అవసరమైన పదార్థాలు (ఫ్యాక్టర్లు) ఎక్కువగా తయారయ్యేలా ప్రకృతి తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది. అయితే కొంతమందిలో (బరువు ఎక్కువగా ఉన్నవారు, హైబీపీతో బాధపడేవారు, ఎక్కువ వయసున్న వారిలో) కాన్పు తర్వాత వారం నుంచి పది రోజుల వరకు ఈ పదార్థాల వల్ల రక్తం గడ్డకట్టి, ఆ గడ్డలు రక్తనాళాల ద్వారా వేరే చోట్లకు పాకి సాధారణ రక్తప్రసరణకు అడ్డుగా మారే (ఎంబాలిజమ్) ముప్పు ఉంటుంది. ఉదాహరణకు... కొందరిలో ఇలాంటి రక్తం గడ్డలు ఊపిరితిత్తులకు వెళ్లే రక్తనాళాల్లోకి వెళ్లి రక్తప్రసరణకు ఆటంకం కలిగిస్తే... అకస్మాత్తుగా ఊపిరి అందక ప్రాణాలకే ముప్పు కలిగే అవకాశమూ లేకపోలేదు. ఈ కండిషన్‌ను 'పల్మనరీ ఎంబాలిజమ్' అంటారు.

పరిష్కారం : కాన్పు తర్వాత ఎక్కువగా కదలకుండా పడుకుని ఉండేవారిలో ఈ సమస్య ఎక్కువ. డాక్టర్ సలహా మేరకు చురుగ్గా ఉండటం అవసరం.

★★★

తీవ్రమైన రక్తస్రావం : కాన్పు తర్వాత కొంతసేపు సాధారణంగా 200 ఎంఎల్ నుంచి 500 ఎంఎల్ వరకు రక్తస్రావం అవుతుండటం మామూలే. అంత కంటే ఎక్కువగా రక్తస్రావం అయితే ఆ కండిషన్‌ను పోస్ట్‌పార్టమ్ హేమరేజ్ (పీపీహెచ్) అంటారు. పీపీహెచ్‌ను మొదటే నియంత్రించకపోతే, దాదాపు 25 శాతం మందిలో ప్రాణాలకు ముప్పు ఉండే ప్రమాదముంటుంది. దాదాపు 90 శాతం పీపీహెచ్ కేసుల్లో గర్భాశయం ముడుచుకుపోవడం (యుటరైన్ ఎటోనీ) వల్ల బ్లీడింగ్ జరుగుతుంది. కొంతమందిలో గర్భాశయ ముఖద్వారం (సర్విక్స్) చీరుకుపోవడం వల్ల, మరికొందరిలో గర్భాశయం లోపల మాయముక్కలు ఉండిపోవడం, రక్తం గూడుకట్టుకునే స్వభావంలో లోపాలు కూడా పీపీహెచ్‌కు కారణం కావచ్చు.

పరిష్కారం : ఇలాంటి సందర్భాల్లో కారణాన్ని బట్టి చికిత్సతో పాటు... అవసరాన్ని బట్టి రక్తం ఎక్కించాల్సిన రావచ్చు. రక్తస్రావం ఎంతకీ నియంత్రణలోకి రాకపోతే కొందరిలో గర్భసంచి తొలగించాల్సిరావచ్చు.

★★★

రక్తహీనత : అధిక రక్తస్రావం కావడం లేదా ముందు నుంచే రక్తహీనత ఉన్నవారిలో ఉండాల్సిన మోతాదులో రక్తం లేకపోవడం వల్ల నీరసం, నిస్సత్తువ, బలహీనంగా ఉండటం వంటివి కనిపించవచ్చు. అలాగే ఇన్ఫెక్షన్స్ సోకడం, అవి ఒక పట్టాన తగ్గకపోవడం వంటి సమస్యలు కనిపించవచ్చు.

పరిష్కారం : తల్లికి పాలకూర వంటి ఆకుకూరలూ, నువ్వుల వంటి వాటితో చేసిన రుచికరమైన పదార్థాలు... అంటే ఐరన్ మోతాదులు ఎక్కువగా ఉండే ఆహారాలు పెడుతుండాలి. రక్తహీనత మరీ ఎక్కువగా ఉంటే డాక్టర్ సలహా మేరకు ఐరన్ సిరప్, టాబ్లెట్లు వంటివి వాడాల్సిరావచ్చు.

★★★

ఫిట్స్ (హైబీపీ వల్ల) : కాన్పుకి ముందు కొంతమందిలో బీపీ పెరిగి కాన్పు తర్వాత తగ్గుతుంది. కానీ కొంత మందిలో కాన్పు తర్వాత కూడా వారం నుంచి పదిరోజుల పాటు బీపీ పెరిగి ఫిట్స్ వచ్చే అవకాశాలు ఉంటాయి.

పరిష్కారం : నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించడం తప్పనిసరి.

★★★

మానసిక సమస్యలు : కొంతమంది బాలింతల్లో కాన్పు తర్వాత 3–5 రోజుల తర్వాత డిప్రెషన్ వచ్చే అవకాశాలు ఎక్కువ. ఈ కండిషన్‌నే పోస్ట్‌పార్టమ్ బ్లూస్ లేదా బేబీ బ్లూస్ అంటారు. రక్తహీనత, బిడ్డ పెంపకం బాధ్యతల తాలూకు ఆందోళనా, భయం, నిద్రలేమి, కొన్ని హార్మోన్లలో మార్పులతో కనిపించే మానసిక సమస్యలూ, కుటుంబంలో ఉండే సమస్యలూ, కలహాల వంటి ఎన్నో కారణాల ఈ డిప్రెషన్ రావచ్చు. కుటుంబసభ్యుల సహకారం వల్ల కొందరిలో ఇది 2–3 రోజుల్లోనే చక్కబడుతుంది. కానీ... మరికొందరిలో పరిస్థితి మరింత తీవ్రమై సైకోసిస్ స్థితిలోకి వెళ్లే ముప్పు కూడా ఉంటుంది.

పరిష్కారం : ఈ సమస్యకు మానసిక వైద్యుల ఆధ్వర్యంలో చికిత్స అవసరం.

బాలింత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

కాన్పు తర్వాత అటు తల్లి విషయంలోనూ, ఇటు బిడ్డ విషయంలోనూ తగిన జాగ్రతలు పాటించి, ఎలాంటి సమస్యలూ రాకుండా చూసుకోవాలి. కాన్పు జరిగిన 24 నుంచి 48 గంటల వరకు బాలింత ఆరోగ్యంతో పాటు ఆమెలో జ్వరం, బీపీ, రక్తస్రావం వంటివి ఏవైనా కనిపిస్తున్నాయా అనే విషయాన్ని కుటుంబ సభ్యులు జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి.

డా॥ సరోజ బానోతు
కన్సల్టెంట్ ఆబ్‌స్టెట్రీషియన్ & గైనకాలజిస్ట్

ఆహారం : కాన్పు తర్వాత బాలింతకు తేలికగా జీర్ణమయ్యే ఆహారం ఇవ్వాలి. మామూలుగా కంటే రోజుకు 600 కేలరీలు అధికంగా శక్తినిచ్చే ఆహారంతో పాటు బాగా పాలుపడేలా ఉండే ఆహారం తల్లికి ఇవ్వాలి. ఇందులో అన్ని రకాల కూరగాయలు, ఆకుకూరలు, పప్పులు, ధాన్యాలు, మాంసాహారం ఇవ్వాలి. పాలు, పెరుగు, పండ్లు తీసుకోవచ్చు. ఆహారంలో ఎలాంటి పథ్యం అవసరం లేదు. అయితే కారాలు, పచ్చళ్లు, మసాలాలు తినకూడదు. పప్పులు తినడం వల్ల చీము పడుతుందన్నది అపోహ మాత్రమే. రోజుకు కనీసం 10 గ్లాసులు (రెండు లీటర్ల) నీళ్లు తప్పనిసరిగా తాగించాలి. నీరు తాగడం వల్ల మూత్రాశయ ఇన్ఫెక్షన్స్, మలబద్ధకాన్ని నివారించడానికి వీలవుతుంది. నీరు తాగడం వల్ల పొట్టపెరుగుతుందని, జలుబు చేస్తుందన్నది అపోహ మాత్రమే. మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కాన్పు తర్వాత కలిగే అలసట త్వరగా తగ్గుతుంది. కుట్లు త్వరగా/తేలిగ్గా మానుతాయి. పాలు బాగా పడతాయి. (బిడ్డ... తన తల్లిపాల నుంచి ఐరన్, క్యాల్షియమ్ గ్రహిస్తుంది. కాబట్టి మొదటి మూడు నెలలు తల్లి తప్పనిసరిగా ఐరన్, క్యాల్షియమ్ మాత్రలు వాడాలి. బిడ్డకు జలుబు చేస్తుందని పండ్లు, పెరుగు, మజ్జిగ తల్లికి ఇవ్వరు. ఇది కేవలం అపోహ మాత్రమే.

విశ్రాంతి : కాన్పు తర్వాత తల్లి బాగా అలసిపోతుంది. ఆ అలసటను తగ్గించడానికి తగినంత నిద్ర, విశ్రాంతి అవసరం. శారీరక, మానసిక విశ్రాంతి ఇవ్వడం వల్ల తల్లికి పాలు బాగా పడతాయి. బిడ్డను ఉయ్యాలలో కాకుండా తల్లిపక్కనే పడుకోబెట్టడం వల్ల ఆ స్పర్శతో తల్లీబిడ్డల మధ్య బంధం పటిష్టమవుతుంది. పాలు బాగా పడతాయి.

అటు ఇటు తిరగడం : సాధారణ కాన్పు తర్వాత తల్లిని కొద్ది గంటలలోపే లేచి అటు ఇటు తిరిగేలా ప్రోత్సహించడం మంచిది. ఆపరేషన్ చేసిన వాళ్ల విషయంలో... ఆమె బెడ్ మీదే ఉన్నప్పటికీ 4–6 గంటల తర్వాత నుంచి మంచంలోనే కాళ్లు అటూ–ఇటూ కదపడం, ముడుచుకోవడం–స్ట్రెచ్ చేయడం వంటివి చేయవచ్చు. ఆరోగ్యపరిస్థితిని బట్టి 12–24 గంటల తర్వాత మెల్లగా ఏదైనా ఆసరాతో లేచి తిరిగేలా చేయవచ్చు. ఇలా త్వరగా కదలడం వల్ల కాళ్లలోని రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే ముప్పునూ... ఆ రక్తం గడ్డలు ఊపిరితిత్తుల్లోని రక్తనాళాల్లోకి ప్రవేశించే (ఎంబాలిజమ్) రిస్క్‌ను నివారించవచ్చు.

వ్యక్తిగత పరిశుభ్రత : కాన్పు తర్వాత జననాంగాలు శుభ్రంగా, పొడిగా ఉంచుకోవాలి. మల,మూత్ర విసర్జన తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. సాధారణ కాన్పు తర్వాత కుట్లు వేయాల్సివస్తే వాటిపై యాంటీసెప్టిక్ పౌడర్ వేసుకోవచ్చు. బట్టలు కాకుండా డయాపర్లు వాడుకోవడం మంచిది. తడిసినవాటిని తరచూ మార్చుకుంటూ ఉండటం వల్ల ఇన్ఫెక్షన్స్ రాకుండా చూసుకోవచ్చు. యోనిస్రావాల పరిమాణం, రంగు, వాసన అసాధారణంగా అనిపిస్తే వెంటనే వైద్యులకు చూపించుకోవాలి.

రొమ్ములపై శ్రద్ధ : తొమ్మిదో నెల నుంచే తల్లి తన రొమ్ములను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు రొమ్ము మొనలను సాగదీస్తూ ఉండటం వల్ల కాన్పు తర్వాత బిడ్డ పాలు తాగడానికి అనువుగా మారతాయి. బిడ్డ పుట్టగానే గంటలోపే బిడ్డకు తల్లి పాలు పట్టిస్తే పాలు మరింత త్వరగా ఊరతాయి. బిడ్డకు అత్యుత్తమ ఆహారం తల్లిపాలే. మొదటి రెండు మూడు రోజులు నీరు లాంటి ద్రవం (కొలెస్ట్రమ్) ఉత్పత్తి అవుతుంది. అయితే ఇందులో బిడ్డకు వ్యాధినిరోధకశక్తిని పెంచడానికి అవసరమైన యాంటీబాడీస్, విటమిన్స్ ఉంటాయి. బిడ్డకు మొదటి ఆర్నెల్లూ తల్లిపాలే పట్టాలి. అవి మినహా మరేవీ ఇవ్వడం సరికాదు.

వ్యాయామాలు : కొన్ని వ్యాయామాలతో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. అవి నడుము నొప్పిని నివారిస్తాయి. ప్రారంభంలో కాళ్లు కదపడం, బ్రీతింగ్ ఎక్సర్‌సైజెస్ చేయాలి. డాక్టర్ సలహా మేరకు ఆరు వారాల తర్వాత క్రమేపీ పొత్తికడుపు కండరాలు, పెల్విక్‌ఫ్లోర్ కండరాలు, నడుము కండరాలను శక్తిమంతం చేసే వ్యాయామాలు చేయవచ్చు. వీటివల్ల వదులైన పొట్ట కండరాలు గట్టిపడతాయి. పొట్ట మీద బట్ట చుట్టడం వల్లనో, అబ్డామినల్ బెల్ట్ వల్లనో పొట్ట తగ్గదు. అవి కేవలం సపోర్ట్‌గా మాత్రమే పనికివస్తాయి. కాన్పు తర్వాత అలసట తగ్గాక మెల్లగా వాకింగ్‌వంటి తేలికపాటి వ్యాయామాలు మొదలుపెట్టవచ్చు.

కుటుంబ నియంత్రణ : ప్రసవం తర్వాత వెంటనే గర్భం అందకుండా డాక్టర్ సలహా మేరకు కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించడం మంచిది. కాన్పు తర్వాత 2–3 నెలల నుంచే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా సెక్స్‌లో పాల్గొనడం వల్ల గర్భం దాల్చే అవకాశాలు ఎక్కువ (పీరియడ్స్ రాకుండానే కూడా). అందువల్ల కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడం వల్ల అనుకోకుండా వచ్చే, అవాంఛిత గర్భాన్ని నివారించవచ్చు. అంతేకాకుండా తొమ్మిది నెలల పాటు బిడ్డను మోసి, కని అలసిపోయిన శరీరానికి తగినంత విశ్రాంతి దొరుకుతుంది. ఉన్న సమయాన్ని బిడ్డకి కేటాయించడం వల్ల బిడ్డలోనూ మంచి ఎదుగుదల, వికాసం కనిపిస్తాయి. ఇక పిల్లలు వద్దు అనుకున్న వారు శాశ్వత సంతాన నియంత్రణ పద్ధతుల కోసం డాక్టర్‌ను సంప్రదించవచ్చు.

దాంపత్య జీవితం : బాలింతలో జరిగే మార్పులు యథాతథ స్థితికి వచ్చేందుకు, జననాంగాలు సాధారణ స్థితికి రావడానికి ఆరు వారాల సమయం పడుతుంది. ఇతరత్రా ఏ సమస్యలూ లేకుండా ఉంటే, ప్రసవం అయ్యా ఆరు వారాల తర్వాతి నుంచి దాంపత్య జీవితం గడపవచ్చు. ఒకవేళ సిజేరియన్ అయిన వారు కుట్లలో ఎలాంటి నొప్పులు లేకపోతే 8–10 వారాల తర్వాత దాంపత్యంలో పాల్గొనవచ్చు.

కుటుంబ సభ్యుల పాత్ర : కాన్పు తర్వాత బాలింతకు ఇంట్లో వాళ్ల చేయూత, మద్దతు ఎంతో అవసరం. ముఖ్యంగా భర్త పోషించాల్సిన భూమిక చాలా ప్రధానం.

డాక్టర్ చెకప్ : కాన్పు తర్వాత ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాక వారం తర్వాత ఒకసారి, ఆరు వారాల తర్వాత మరోసారి డాక్టర్‌ను సంప్రదించాలి. లేదా డాక్టర్ సూచించిన విధంగా చెకప్‌కు వెళ్లాలి. తనకు వచ్చే సందేహాలన్నింటినీ మొహమాటపడకుండా డాక్టర్‌ను అడిగి తీర్చుకోవాలి. కాన్పుకు ముందు ఏవైనా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉంటే వాటిని డాక్టర్‌కు వివరించి, వాటి విషయంలో కాన్పు తర్వాత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోవడం అవసరం.



నిర్వహణ: యాసీన్

కీలక రంగాల్లో బలహీనతలను చక్కదిద్దాలి

సరఫరా అంతరాయాలను పరిష్కరించాలి ● ఈఏసీ-పీఎం ఛైర్మన్ మహేంద్రదేవ్

న్యూఢిల్లీ: భవిష్యత్తులో పశ్చిమాసియా తరహా సంక్షోభ ప్రభావాన్ని అధిగమించేందుకు భారత్ ఇంధనం, ఆహారం, ఎరువులు, లోహాలు, కీలక ఖనిజాలు వంటి రంగాల్లో ప్రధాన ఆర్థిక బలహీనతలను గుర్తించి, వాటిని చక్కదిద్దాలని ప్రధాని ఆర్థిక సలహా మండలి (ఈఏసీ–పీఎం) చైర్మన్ ఎస్. మహేంద్రదేవ్ పేర్కొన్నారు. అలాగే సరఫరా అంతరాయాలు, ధరల అస్థిరతలను చురుగ్గా పరిష్కరించాలన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో రిస్క్ నిర్వహణలో ముందు చూపుతో వ్యవహరించాలని సూచించారు. వ్యూహాత్మక చమురు నిల్వలను బలోపేతం చేసుకోవడం, ముఖ్యమైన కమోడిటీలకు సంబంధించి నిల్వలను ఏర్పాటు చేసుకోవడం, విదేశీ మారకం నిల్వలు, సంప్రదాయ ఆహార నిల్వలపై ఆధారపడడాన్ని అధిగమించాలని మహేంద్రదేవ్ అన్నారు. ఎగుమతులపై ఆధారపడడాన్ని వీలైనంతగా తగ్గించాలన్నారు. సరఫరాలను, సరఫరా మార్గాలను మరింత విస్తరించుకోవడం, వ్యూహాత్మక, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. శిలాజ ఇంధనాలపై సంప్రదాయంగా ఆధారపడడాన్ని పరిష్కరించడంపైనే సుస్థిర పరిష్కారం నిలిచి ఉన్నట్టు చెప్పారు.

ప్రైవేటు సంస్థలు పెట్టుబడులను పెంచాలి..

భారత కార్పొరేట్ సంస్థలు గత కొన్నేళ్లుగా భారీ లాభాలను ఆర్జించాయని.. ఇప్పుడు ఆ లాభాలను దేశ వృద్ధి కోసం పెట్టుబడులుగా మలచాలని మహేంద్రదేవ్ సూచించారు. రూపాయి విలువ తగ్గడం తాత్కాలికమేనని, ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి వల్ల ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండటమే దీనికి కారణమని దేవ్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా సవాళ్లు నెలకొన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు. దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా సులభతర వ్యాపార నిర్వహణ కోసం ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు చేపట్టినట్టు తెలిపారు. ప్రస్తుతం పశ్చిమాసియా ఘర్షణల ప్రభావాన్ని అధిగమించేందుకు ద్రవ్య, పరపతి, వాణిజ్య, సరఫరా పరమైన చర్యలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. పశ్చిమాసియాలో సాధారణ పరిస్థితులు ఏర్పడిన వెంటనే విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు భారత్‌కు తిరిగి వస్తారని అభిప్రాయపడ్డారు. 2025–26లో స్థూల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) 90 బిలియన్ డాలర్లుగా ఉండొచ్చన్నారు. స్వల్పకాలానికి సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ ఆర్థిక వ్యవస్థ మూలాలు బలంగా ఉన్నట్టు గుర్తు చేశారు. ఒకవేళ చమురు ధర బ్యారెల్‌కు 95 డాలర్ల స్థాయిలో కొనసాగినా 2026–27లో భారత జీడీపీ వృద్ధి 6.7శాతంగా, ద్రవ్యోల్బణం 5శాతంగా ఉండొచ్చని అంచనా వేశారు.

ఎన్‌సీఎల్‌ఏటీలో వేదాంతకి చుక్కెదురు

న్యూఢిల్లీ: జైప్రకాష్ అసోసియేట్స్ (జేఏఎల్) బిడ్డింగ్ వివాదానికి సంబంధించి నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ)లో వేదాంతకు చుక్కెదురైంది. బిడ్డింగ్‌లో అదానీ గ్రూప్‌ను ఎంపిక చేయడాన్ని సవాలు చేస్తూ వేదాంత దాఖలు చేసిన పిటీషన్లను ఎన్‌సీఎల్‌ఏటీ తోసిపుచ్చింది. ఈ విషయంలో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకునేందుకు తగిన కారణాలేవీ చూపలేకపోయిందని పేర్కొంది. రుణ పరిష్కార ప్రణాళికను నిశితంగా పరిశీలించిన మీదటే రుణదాతల కమిటీ (సీవోసీ) నిర్ణయం తీసుకుందని తెలిపింది. వేదాంత ప్రణాళిక కన్నా అదానీ గ్రూప్ దాఖలు చేసిన రూ. 14,535 కోట్ల బిడ్ వైపు సీవోసీ మొగ్గు చూపడం సరైనదేనని ఎన్‌సీఎల్‌ఏటీ పేర్కొంది. బ్యాంకులకు రూ. 57,000 కోట్లు చెల్లించడంలో విఫలం కావడంతో జేఏఎల్‌పై 2024 జూన్‌లో దివాలా కోడ్ కింద చర్యలు ప్రారంభమయ్యాయి.

అంచనాలను చేరని ప్రత్యక్ష పన్ను వసూళ్లు

2025-26లో రూ.23.40 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: ప్రత్యక్ష పన్నుల రూపంలో గత ఆర్థిక సంవత్సరం మొత్తం మీద రూ.23.40 లక్షల కోట్ల ఆదాయం సమకూరింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో వసూళ్లు రూ.22.26 లక్షల కోట్లతో పోల్చి చూస్తే 5 శాతానికి పైనే పెరిగింది. కానీ, 2025–26 సంవత్సరానికి ప్రభుత్వం పెట్టుకున్న రూ.24.21 లక్షల కోట్ల లక్ష్యానికంటే ఆదాయం తక్కువగా సమకూరడం గమనార్హం. ప్రభుత్వ లక్ష్యంలో రూ.11.09 లక్షల కోట్లు కార్పొరేట్ పన్ను రూపంలో, రూ.13.12 లక్షల కోట్లు, వ్యక్తిగత ఆదాయపన్ను రూపంలో (ఎస్‌టీటీ సహా) సమకూరనుందన్నది ప్రభుత్వం వేసుకున్న అంచనా. కానీ, ఆదాయపన్ను శాఖకు చెందిన ప్రత్యక్ష పన్నుల కేంద్ర మండలి (సీబీడీటీ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. గత ఆర్థిక సంవత్సరానికి రూ.10.99 లక్షల కోట్లే నికరంగా కార్పొరేట్ పన్నుల రూపంలో వసూలైంది. ఎస్‌టీటీ సహా వ్యక్తిగత ఆదాయపన్ను రూపంలో కేంద్ర ఖజానాకు రూ.12.41 లక్షల కోట్లు ఆదాయం వచ్చింది. దీంతో నికర ప్రత్యక్ష పన్నుల ఆదాయం రూ.23.40 లక్షల కోట్లుగా నమోదైంది. రిఫండ్‌లు (పన్ను చెల్లింపుదారులకు చేసిన చెల్లింపులు) ఒక శాతం తగ్గి రూ.4.71 లక్షల కోట్లకు పరిమితమయ్యాయి. స్థూల పన్ను వసూళ్లు 4 శాతం పెరిగి రూ.28.12 లక్షల కోట్లుగా ఉన్నాయి.

ఎన్‌ఎస్‌ఈలో ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్

న్యూఢిల్లీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) కొత్తగా ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్ (ఈజీఆర్) సెగ్మెంట్‌ని ప్రారంభించింది. పసిడి ధరల డిస్కవరీ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ఇది తోడ్పడుతుందని సంస్థ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (సీబీడీవో) తెలిపారు. సెబీ ఆమోదిత వాల్టుల్లో భౌతిక రూపంలో భద్రపర్చిన బంగారానికి ప్రతిగా డీమెటీరియలైజ్డ్ సెక్యూరిటీల్లాగా ఈజీఆర్‌లు ఉంటాయి. వీటిని కొనుగోలు చేసి, ఎక్స్ఛేంజ్‌లో ట్రేడ్ చేసుకోవచ్చు. కావాలనుకుంటే ఈజీఆర్‌లను బంగారం కింద మార్చుకుని డెలివరీ తీసుకోవచ్చు.

ఆయిల్ కంపెనీలకు ఆర్థిక మద్దతు యోచన లేదు

పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ

న్యూఢిల్లీ: వాస్తవ ధర కన్నా తక్కువకి పెట్రోల్, డీజిల్‌ని విక్రయించడం వల్ల నష్టపోతున్న ఆయిల్ కంపెనీలకు ఆర్థికంగా మద్దతునిచ్చే యోచనేదీ కేంద్రానికి లేదని పెట్రోలియం, సహజ వాయువు శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ స్పష్టం చేశారు. అంతర్జాతీయంగా ముడిచమురు, గ్యాస్ ధరలు భారీగా పెరిగినప్పటికీ, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకే ప్రభుత్వం రిటైల్ రేట్లను పెంచలేదని చెప్పారు. వాణిజ్యావసరాలకు బల్క్‌గా సరఫరా అయ్యే ఇంధనాల ధరలు మాత్రమే పెరిగాయని పేర్కొన్నారు. రిటైల్‌గా పెట్రోల్, డీజిల్ అమ్మకాలపై లీటరుకు రూ. 25–28 మేర ఆదాయ నష్టం వాటిల్లుతున్నప్పటికీ ఆయిల్ కంపెనీలు రేట్లు పెంచలేదు. వంటగ్యాస్ ధరను సిలిండరుకు (14.2 కేజీలు) రూ. 60 చొప్పున పెంచినప్పటికీ, పెరిగిన వ్యయాలకు అనుగుణంగా లేదని సంస్థలు చెబుతున్నాయి. అయితే, వాణిజ్యావసరాలకు ఉపయోగించే వంట గ్యాస్ ధరను ఇటీవల రూ. 993 మేర పెంచడంతో న్యూఢిల్లీలో ఇది రూ. 3,071.50 రికార్డు స్థాయికి ఎగిసింది. అటు లీటరు డీజిల్ ధర రూ. 137 నుంచి రూ. 149కి పెరిగింది. దేశ, విదేశీ ఎయిర్‌లైన్స్‌కి సరఫరా అయ్యే విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధర కూడా గణనీయంగా పెరిగింది.

ఏప్రిల్‌లో 2,235 కోట్ల యూపీఐ లావాదేవీలు

న్యూఢిల్లీ: ఆర్థిక సేవల డిజిటలీకరణ పెరుగుతున్న నేపథ్యంలో చెల్లింపుల కోసం యూపీఐ విధానాన్ని గణనీయంగా ఉపయోగించుకునే ధోరణి కొనసాగుతోంది. కేంద్ర ఆర్థిక సేవల విభాగం గణాంకాల ప్రకారం ఏప్రిల్‌లో 2,235 కోట్ల యూపీఐ లావాదేవీలు నమోదయ్యాయి. గతేడాది ఏప్రిల్‌లో నమోదైన 1,789 కోట్లతో పోలిస్తే 25 శాతం పెరిగాయి. ఈ ఏడాది మార్చిలో రికార్డు స్థాయిలో 2,264 కోట్ల లావాదేవీలు జరగడం గమనార్హం. ప్రస్తుతం దేశీయంగా డిజిటల్ లావాదేవీల్లో 85 శాతం వాటా యూపీఐదే ఉంటోంది. యూఏఈ, సింగపూర్, భూటాన్ తదితర ఎనిమిది దేశాల్లో కూడా ఇది విస్తరించింది.

ఆర్‌బీఐ, ఐఆర్‌డీఏకి ఇష్టం లేదు..

కమోడిటీల ట్రేడింగ్‌లోకి బ్యాంకుల ఎంట్రీపై సెబీ చీఫ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ: కమోడిటీ డెరివేటివ్స్‌లో ఇన్వెస్ట్ చేసేందుకు బ్యాంకులు, బీమా సంస్థలను అనుమతించడానికి ఆయా రంగాల నియంత్రణ సంస్థలైన ఆర్‌బీఐ, ఐఆర్‌డీఏఐ సుముఖంగా లేవని సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. దీనికి వాటి దగ్గర కొంత సహేతుకమైన కారణం ఉందని ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా చెప్పారు. పెన్షన్ ఫండ్ నియంత్రణ సంస్థ కూడా కొంత నిధులను కమోడిటీ డెరివేటివ్స్‌లో పెట్టుబడి పెట్టే అంశాన్ని పరిశీలించిందని పేర్కొన్నారు. అయితే, ఎలాంటి నిర్ణయం తీసుకున్నదీ మాత్రం వెల్లడించలేదు. మరోవైపు, ఆంథ్రోపిక్ మిథోస్, ఇతరత్రా కృత్రిమ మేధ సాధనాల వల్ల పొంచి ఉన్న రిస్కులతో అప్రమత్తంగా ఉండాలంటూ మార్కెట్ ఇంటర్మీడియరీలకు సెబీ అడ్వైజరీ జారీ చేయనున్నట్లు పాండే వివరించారు. భారత్‌కి దీర్ఘకాలిక పెట్టుబడులు అవసరమన్నారు. మార్కెట్ అభివృద్ధితో పాటు ఇన్వెస్టర్ల ప్రయోజనాల పరిరక్షణకు ఏకకాలంలో ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. దానికి అనుగుణంగానే సెబీ చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈక్విటీలకు అనుబంధంగా బాండ్ మార్కెట్ మరింతగా విస్తరిస్తే, మౌలిక సదుపాయాల కల్పనకు, కంపెనీలకు దీర్ఘకాలికంగా ఫైనాన్సింగ్ లభిస్తుందని వివరించారు.

గోద్రెజ్ ప్రాపర్టీస్ లాభం జూమ్

క్యూ4లో రూ. 650 కోట్లు ● షేరుకి రూ. 10 డివిడెండ్

న్యూఢిల్లీ: రియల్టీ రంగ దిగ్గజం గోద్రెజ్ ప్రాపర్టీస్ గత ఆర్థిక సంవత్సరం(2025–26) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 70 శాతం జంప్‌చేసి రూ. 650 కోట్లకు చేరింది. హౌసింగ్‌కు భారీ డిమాండ్‌తోపాటు ఆదాయం పుంజుకోవడం ఇందుకు సహకరించింది. 2024–25 ఇదే కాలంలో కేవలం రూ. 382 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 10 చొప్పున డివిడెండ్ ప్రకటించింది. కాగా.. మొత్తం ఆదాయం సైతం రూ. 2,681 కోట్ల నుంచి రూ. 3,807 కోట్లకు ఎగసింది. ఇక మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం 32 శాతం వృద్ధితో రూ. 1,850 కోట్లను అధిగమించింది. 2024–25లో రూ. 1400 కోట్ల లాభం ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 6,967 కోట్ల నుంచి రూ. 8,411 కోట్లకు బలపడింది. గతేడాది పలు భూములను సొంతం చేసుకున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ పిరోజ్‌షా గోద్రెజ్ పేర్కొన్నారు. దీంతో రూ. 42,000 కోట్ల విలువైన హౌసింగ్ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. వెరసి ఇకపై పటిష్ట స్థాయిలో ప్రాజెక్టులను ప్రవేశపెట్టనున్నట్లు తెలియజేశారు. గతేడాది కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా రూ. 7,830 కోట్ల క్యాష్‌ఫ్లో సాధించినట్లు వెల్లడించారు. అమ్మకాల బుకింగ్స్ 16 శాతం పెరిగి రూ. 34,171 కోట్లకు చేరినట్లు తెలియజేశారు.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 3.5 శాతం లాభపడి రూ. 1,900 వద్ద ముగిసింది.

టాటా కెమికల్స్ నష్టాలు పెరిగాయ్

క్యూ4లో రూ. 2,116 కోట్లు

ముంబై: ప్రయివేట్ రంగ దిగ్గజం టాటా కెమికల్స్ గత ఆర్థిక సంవత్సరం(2025–26) చివరి త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర నష్టం భారీగా పెరిగి రూ. 2,116 కోట్లను తాకింది. యూఎస్‌లో నమోదైన రూ. 1,837 కోట్ల గుడ్‌విల్ ఇంపెయిర్‌మెంట్ చార్జీతోపాటు.. సోడా యాష్ ధరలు నీరసించడం ప్రభావం చూపింది. అంతక్రితం ఏడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 49 కోట్ల నష్టం ప్రకటించింది. మొత్తం ఆదాయం 2 శాతం క్షీణించి రూ. 3,438 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం క్యూ4లో రూ. 3,509 కోట్ల టర్నోవర్ సాధించింది. మొత్తం వ్యయాలు రూ. 3,612 కోట్ల నుంచి రూ. 3,660 కోట్లకు పెరిగాయి. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి అనూహ్య పద్దుకు ముందు నికర లాభం రూ. 479 కోట్ల నుంచి రూ. 241 కోట్లకు వెనకడుగు వేసింది. ఈ కాలంలో రూ. 1,956 కోట్ల అనూహ్య పద్దు నమోదు చేసింది. మొత్తం ఆదాయం 2 శాతం తగ్గి రూ. 14,584 కోట్లను తాకింది. నిర్వహణ లాభం(ఇబిటా) రూ. 1,953 కోట్ల నుంచి రూ. 1,850 కోట్లకు క్షీణించింది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 0.6 శాతం నష్టంతో రూ. 805 వద్ద ముగిసింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

5-5-2026

విశాఖ	515–00
చిత్తూరు	593–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	515–00
విజయవాడ	525–00
రిటైల్ ధర (డజను)	75.00
హైదరాబాద్	525–00
వరంగల్	527–00
రిటైల్ ధర	5.85

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TRENT	4,021.00	5.18
ETERNAL	293.5	4.9
ONGC	266	3.5
NTPC	366.8	2.3
ADANIPORTS	1,565.20	2.25

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
INFY	1,534.00	-7.37
TCS	2,999.90	-6.99
HCLTECH	1,617.60	-4.58
TECHM	1,639.00	-4.52
WIPRO	233.5	-3.79

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	17,078
ఎన్ఎస్ఈ	1,36,831
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,96,597
ఎఫ్ఐఐ	+ 2,836
డీఐఐ	+ 4,764

ముడిచమురు... (బ్యారెల్)

	రాత్రి 11.30కు	క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	104.93	$101.94
బ్రెంట్	113.25	$ 108.17

క్యూ4 ఫలితాలు

జిందాల్ స్టెయిన్‌లెస్ లాభం మెరుపు

● క్యూ4లో రూ. 834 కోట్లు
● షేరుకి రూ. 3 డివిడెండ్

న్యూఢిల్లీ: మెటల్ రంగ దిగ్గజం జిందాల్ స్టెయిన్‌లెస్ గత ఆర్థిక సంవత్సరం(2025–26) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 41 శాతం జంప్‌చేసి రూ. 834 కోట్లను అధిగమించింది. ఆదాయంలో వృద్ధి ఇందుకు సహకరించింది. 2024–25 ఇదే కాలంలో కేవలం రూ. 590 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 3 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. కాగా.. మొత్తం ఆదాయం సైతం రూ. 10,292 కోట్ల నుంచి రూ. 11,428 కోట్లకు ఎగసింది. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం రూ. 2,500 కోట్ల నుంచి రూ. 3,184 కోట్లకు జంప్‌చేసింది. మొత్తం ఆదాయం రూ. 39,603 కోట్ల నుంచి రూ. 43,306 కోట్లకు బలపడింది. ఈ కాలంలో 8 శాతం అధికంగా 25,65,902 టన్నుల తుది ఉత్పత్తుల అమ్మకాలను సాధించినట్లు కంపెనీ వెల్లడించింది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 1.3 శాతం పుంజుకుని రూ. 778 వద్ద ముగిసింది.

లాభాల్లోకి వొకార్డ్

క్యూ4లో రూ. 164 కోట్లు



న్యూఢిల్లీ: ఫార్మాస్యూటికల్స్ దిగ్గజం వొకార్డ్ గత ఆర్థిక సంవత్సరం(2025–26) చివరి త్రైమాసికంలో టర్న్‌అరౌండ్ ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో నష్టాలు వీడి రూ. 164 కోట్ల నికర లాభం ఆర్జించింది. అంతక్రితం ఏడాది(2024–25) ఇదే కాలంలో రూ. 45 కోట్ల నష్టం ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన మొత్తం ఆదాయం సైతం రూ. 743 కోట్ల నుంచి రూ. 965 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 780 కోట్ల నుంచి రూ. 843 కోట్లకు పెరిగాయి. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి వొకార్డ్ రూ. 199 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభం ఆర్జించింది. 2024–25లో రూ. 57 కోట్ల నష్టం నమోదైంది. మొత్తం ఆదాయం రూ. 3,012 కోట్ల నుంచి రూ. 3,373 కోట్లకు బలపడింది.

ఫలితాల నేపథ్యంలో వొకార్డ్ షేరు బీఎస్ఈలో 2.2 శాతం లాభంతో రూ. 1,426 వద్ద ముగిసింది.

టాటా టెక్నాలజీస్ లాభం అప్

● క్యూ4లో రూ. 204 కోట్లు
● షేరుకి రూ. 11.7 డివిడెండ్

న్యూఢిల్లీ: ఇంజినీరింగ్, డిజిటల్ సర్వీసుల ఐటీ దిగ్గజం టాటా టెక్నాలజీస్ గత ఆర్థిక సంవత్సరం (2025–26) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 8 శాతం వృద్ధితో రూ. 204 కోట్లను అధిగమించింది. ప్రధానంగా విద్యుత్ ఉపకరణాల విభాగం జోరు ఇందుకు సహకరించింది. 2024–25 ఇదే కాలంలో రూ. 189 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 11.70 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. దీనిలో రూ. 3.35 ప్రత్యేక డివిడెండ్ కలసి ఉంది. కాగా.. మొత్తం ఆదాయం సైతం రూ. 1,286 కోట్ల నుంచి రూ. 1,572 కోట్లకు జంప్‌చేసింది. మొత్తం వ్యయాలు రూ. 1,088 కోట్ల నుంచి రూ. 1,383 కోట్లకు పెరిగాయి. ఇక మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం రూ. 677 కోట్ల నుంచి రూ. 547 కోట్లకు నీరసించింది. అయితే మొత్తం ఆదాయం రూ. 5,168 కోట్ల నుంచి రూ. 5,506 కోట్లకు బలపడింది. టారిఫ్‌ల కారణంగా గతేడాది తొలి రెండు త్రైమాసికాలలో వృద్ధి వెనకడుగు వేసినప్పటికీ ద్వితీయార్థంలో తిరిగి పుంజుకున్నట్లు కంపెనీ సీఈవో, ఎండీ వారెన్ హారిస్ పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2026–27)లో రెండంకెల వృద్ధిని సాధించగలమన్న ధీమా వ్యక్తం చేశారు.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 1.7 శాతం బలపడి రూ. 591 వద్ద ముగిసింది.

మణప్పురం ఫైనాన్స్‌కు లాభాలు

క్యూ4లో రూ. 405 కోట్లు

న్యూఢిల్లీ: బంగారు ఆభరణాలపై రుణాలందించే మణప్పురం ఫైనాన్స్ గత ఆర్థిక సంవత్సరం (2025–26) చివరి త్రైమాసికంలో టర్న్‌అరౌండ్ ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో నష్టాలు వీడి రూ. 405 కోట్ల నికర లాభం ఆర్జించింది. అంతక్రితం ఏడాది(2024–25) ఇదే కాలంలో రూ. 203 కోట్ల నష్టం ప్రకటించింది. వడ్డీ ఆదాయం రూ. 2,301 కోట్ల నుంచి రూ. 2,513 కోట్లకు బలపడింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 0.5 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 2,361 కోట్ల నుంచి రూ. 2,614 కోట్లకు ఎగసింది. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం 18 శాతం క్షీణించి రూ. 993 కోట్లకు పరిమితమైంది. 2024–25లో రూ. 1,204 కోట్ల నికర లాభం ఆర్జించింది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 3.7 శాతం లాభంతో రూ. 305 వద్ద ముగిసింది.

ఏబీ క్యాపిటల్ లాభం జూమ్

క్యూ4లో రూ. 1,129 కోట్లు

ADITYA BIRLA CAPITAL

న్యూఢిల్లీ: ఎన్‌బీఎఫ్‌సీ దిగ్గజం ఆదిత్య బిర్లా క్యాపిటల్ గత ఆర్థిక సంవత్సరం(2025–26) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 31 శాతం జంప్‌చేసి రూ. 1,129 కోట్లను తాకింది. వడ్డీ ఆదాయం పుంజుకోవడం ఇందుకు సహకరించింది. 2024–25 ఇదే కాలంలో రూ. 865 కోట్లు మాత్రమే ఆర్జించింది. వడ్డీ ఆదాయం రూ. 4,481 కోట్ల నుంచి రూ. 5,516 కోట్లకు బలపడింది. మొత్తం ఆదాయం సైతం రూ. 12,214 కోట్ల నుంచి రూ. 13,459 కోట్లకు ఎగసింది. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం 13 శాతం వృద్ధితో రూ. 3,764 కోట్లను తాకింది. 2024–25లో రూ. 3,332 కోట్ల లాభం ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 40,590 కోట్ల నుంచి రూ. 45,509 కోట్లకు ఎగసింది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 0.8 శాతం లాభపడి రూ. 348 వద్ద ముగిసింది.

ఏథర్ ఎనర్జీ నష్టాలు తగ్గాయ్

క్యూ4లో రూ. 100 కోట్లు

ముంబై: ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన దిగ్గజం ఏథర్ ఎనర్జీ గత ఆర్థిక సంవత్సరం(2025–26) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి–మార్చి(క్యూ4)లో నికర నష్టం 57 శాతం తగ్గి రూ. 100 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఏడాది(2024–25) ఇదే కాలంలో రూ. 234 కోట్ల నష్టం ప్రకటించింది. మొత్తం ఆదాయం సైతం 74 శాతం జంప్‌చేసి రూ. 1,175 కోట్లకు చేరింది. అంతక్రితం క్యూ4లో రూ. 677 కోట్ల టర్నోవర్ సాధించింది. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి ఏథర్ నికర నష్టం రూ. 517 కోట్లకు పరిమితమైంది. 2024–25లో రూ. 812 కోట్ల నష్టం నమోదైంది. మొత్తం ఆదాయం రూ. 2,255 కోట్ల నుంచి రూ. 3,672 కోట్లకు ఎగసింది. క్యూ4లో 76 శాతం అధికంగా 83,418 వాహనాలు విక్రయించింది. రిజ్టా బ్రాండ్ స్కూటర్ అమ్మకాలు జోరు చూపుతున్నట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది వాహన అమ్మకాలు 69 శాతం జంప్‌చేసి 2,62,942 యూనిట్లను తాకాయి.

ఫలితాల నేపథ్యంలో ఏథర్ షేరు బీఎస్ఈలో యథాతథంగా రూ. 934 వద్ద ముగిసింది

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్‌టీఏ-యూజీసీ నెట్-2026

జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌తోపాటు, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీపడేందుకు, అదేవిధంగా పీహెచ్‌డీలో ప్రవేశాలకు వీలు కల్పించే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ)-నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్-2026 నోటిఫికేషన్ విడుదలైంది. ప్రతీ సంవత్సరం రెండుసార్లు ఈ పరీక్షను నిర్వహిస్తారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

- **సబ్జెక్టులు:** ఆంత్రోపాలజీ, ఆర్కియాలజీ, జాగ్రఫీ, ఎకనామిక్స్, ఇంగ్లిష్, హోం సైన్స్, హిస్టరీ, ఫోరెన్సిక్ సైన్స్, మ్యూజిక్, సైకాలజీ, లా, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఆయుర్వేద, బయాలజీ తదితరాలు.
- **అర్హత:** అభ్యర్థులు కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. ఓబీసీ-ఎన్‌సీఎల్/ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/థర్డ్ జెండర్ అభ్యర్థులకు కనీసం 50 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.
- **వయసు:** జేఆర్‌ఎఫ్‌కు 01.06.2026 నాటికి 30 ఏళ్లు మించకూడదు. అసిస్టెంట్ ప్రొఫెసర్, పీహెచ్‌డీ ప్రవేశాలకు గరిష్ట వయో పరిమితి లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 20.05.2026
- **దరఖాస్తు సవరణ తేదీలు:** 22.05.2026 నుంచి 24.05.2026 వరకు
- **పరీక్ష తేది:** 22.06.2026 నుంచి 30.06.2026 వరకు
- **హాల్‌టికెట్‌ల డౌన్‌లోడ్ తేది:** 15.06.2026.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://ugcnet.nta.nic.in

సీసీఎంబీ హైదరాబాద్‌లో 24 పోస్టులు

హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ(సీసీఎంబీ).. వివిధ విభాగాల్లో టెక్నీషియన్/గ్రేడ్-2, డ్రైవర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 24.
- **పోస్టుల వివరాలు:** టెక్నీషియన్-23, డ్రైవర్-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పదో తరగతి, ఐటీఐ ఉత్తీర్ణులవ్వాలి. ఎల్ఎంవీ, హెచ్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయసు:** 26.05.2026 నాటికి 27 నుంచి 28 ఏళ్లు ఉండాలి.
- **వేతనం:** నెలకు రూ.39,970.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష/ట్రేడ్ టెస్ట్ ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా .
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 26.05.2026
- **ఆఫ్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:**05.06.2026
- **వెబ్‌సైట్:** https://www.ccmb.res.in

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో 47 గ్రూప్-సి సివిలియన్ పోస్టులు

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్(ఐఏఎఫ్).. వివిధ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన గ్రూప్-సి సివిలియన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 47.
- **పోస్టుల వివరాలు:** లోయర్ డివిజన్ క్లర్క్-33, సివిలియన్ మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్-03, హిందీ టైపిస్ట్-11.
- **అర్హత:** ఎల్‌డీసీ, హిందీ టైపిస్ట్ పోస్టులకు గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు నిమిషానికి 35 పదాల ఇంగ్లిష్, హిందీ టైపింగ్ వేగం కలిగి ఉండాలి. డ్రైవర్ పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు లైట్, హెవీ వెహికల్స్ నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. కనీసం రెండేళ్ల డ్రైవింగ్ అనుభవం తప్పనిసరిగా ఉండాలి.
- **వయసు:** 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష/స్కిల్ టెస్ట్/ప్రాక్టికల్/ఫిజికల్ టెస్ట్‌ల ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో వెలువడిన తేదీ నుంచి 30 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలి.
- **నోటిఫికేషన్ తేది:** 02.05.2026.
- **వెబ్‌సైట్:** https://indianairforce.nic.in

ఐఐఎంల్లో.. ఏఐ జోరు!

- ఏఐ, సైబర్ సెక్యూరిటీ విభాగాల్లో భారీగా ఆఫర్స్
- కన్సల్టింగ్, బీఎఫ్ఎస్ఐలోనూ ఉద్యోగ అవకాశాలు
- సగటున రూ.36 లక్షల వార్షిక వేతనం
- గరిష్టంగా రూ.2.2 కోట్ల వార్షిక వేతనం

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంలు)ల్లో.. ప్లేస్‌మెంట్స్ విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఏడాది ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు భారీగా పెరిగాయి. కన్సల్టింగ్, బ్యాంకింగ్-ఫైనాన్స్ రంగాలు కూడా మంచి అవకాశాలు కల్పించాయి. ఐఐఎంల్లో ఈసారి సగటు వార్షిక వేతనం సుమారు రూ.36 లక్షల వరకు ఉండగా, గరిష్టంగా రూ.2.2 కోట్ల ప్యాకేజీ నమోదైంది. ఈ ప్లేస్‌మెంట్స్ ట్రెండ్స్ చూస్తే ప్రస్తుత జాబ్ మార్కెట్‌లో ఏ రంగాలకు, ఏ నైపుణ్యాలకు ఎక్కువ డిమాండ్ ఉందో స్పష్టంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో.. ఐఐఎంల్లో జాబ్ ఆఫర్లు, వేతనాలు, తాజా ట్రెండ్స్ తదితర వివరాలు..

ఐఐఎంల విద్యార్థుల పట్ల కార్పొరేట్ వర్గాలు చూపే ఆసక్తి ఈ ఏడాది కూడా కొనసాగింది. బహుళ జాతి సంస్థలు మొదలు స్టార్టప్‌ల వరకూ.. భారీ సంఖ్యలో కార్పొరేట్ కంపెనీలు ఐఐఎంల్లో క్యాంపస్ డ్రైవ్స్‌లో పాల్గొనడమే ఇందుకు నిదర్శనం. అమెరికా-ఇరాన్ యుద్ధం కారణంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల్లో సైతం.. జాబ్ ఆఫర్లు పెరగడం గమనార్హం. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు చెందిన సంస్థల నియామకాల్లోనూ ఎలాంటి తగ్గుదల లేకపోవడం ఐఐఎంల విద్యార్థులకు కార్పొరేట్ వర్గాల్లో ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా పేర్కొనొచ్చు. అదే విధంగా గత ఏడాదికంటే వేతనాలు పెరగడం మరో విశేషం.

ఏఐ జోరు

ఐఐఎం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఈ ఏడాది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) జోరు కొనసాగింది. ఏఐ ఆధారిత సేవలు అందిస్తున్న పలు సంస్థలు క్యాంపస్ డ్రైవ్స్‌లో పాల్గొన్నాయి. ఏఐ కన్సల్టింగ్, ఏఐ డెలివరీ మోడల్స్‌లో ఆఫర్లు అందించాయి. అదే విధంగా.. హెల్త్‌కేర్, సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఎనర్జీ సెక్టార్స్‌లోని సంస్థలు కూడా ఈ ఏడాది భారీగానే ఆఫర్లు ప్రకటించాయి.

పెరిగిన ఆఫర్లు

అంతర్జాతీయంగా పలు దేశాల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ.. ఆఫర్లు మాత్రం గత ఏడాదితో పోల్చితే భారీగానే పెరిగాయి. గత సంవత్సరం కంటే దాదాపు 33 శాతం అధికంగా ఆఫర్లు లభించినట్లు ఆయా ప్లేస్‌మెంట్ సెల్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వెహికిల్ తయారీ సంస్థల ఆఫర్లు రెట్టింపు కావడం విశేషం. దీంతోపాటు ఉత్పత్తి, మౌలిక సదుపాయాల సంస్థల ఆఫర్లు సైతం 40 శాతం మేరకు పెరిగాయి.

కొత్త రిక్రూటర్స్ గణనీయంగా

ఐఐఎం ప్లేస్‌మెంట్స్ డ్రైవ్స్‌లో ఈ ఏడాది కొత్త రిక్రూటర్స్ సంఖ్య గణనీయంగా పెరిగింది. ఐఐఎం-బెంగళూరులో కొత్త రిక్రూటర్ల సంఖ్య మొత్తం రిక్రూటర్స్‌లో 35 శాతంగా నమోదైంది. ఐఐఎం లక్నోలో సైతం బోట్, డ్రా ఇన్ బాక్స్, డిజెర్వ్, హిల్యాబ్స్ వంటి కొత్త సంస్థలు ప్లేస్‌మెంట్స్‌కు వచ్చాయి. అదే విధంగా ఐఐఎం కోల్‌కతలో బెర్గర్, నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు తొలిసారిగా ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌లో పాల్గొన్నాయి. ఇదే ధోరణి రెండో తరం ఐఐఎం క్యాంపస్‌ల్లోనూ కనిపించింది. ఐఐఎం బోధ్‌గయలో కొత్త రిక్రూటర్ల సంఖ్య మొత్తం రిక్రూటర్స్‌లో 70 శాతంగా ఉండటం గమనార్హం. కొత్త రిక్రూటర్లు, విదేశీ సంస్థలు ప్లేస్‌మెంట్స్ ప్రక్రియలో భారీగా పాల్గొన్నప్పటికీ... ఆఫర్లు అందించడంలో మాత్రం స్వదేశీ సంస్థలు ముందంజలో నిలిచాయి. వేదాంత, రిలయన్స్, పిడిలైట్, పీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ తదితర సంస్థలు సగటున రూ.30 లక్షల వార్షిక వేతనం ఆఫర్ చేయడమే ఇందుకు నిదర్శనం.

కన్సల్టింగ్, బీఎఫ్ఎస్ఐ హవా

ఈ ఏడాది ఐఐఎం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో కన్సల్టింగ్, బీఎఫ్ఎస్ఐ రంగాలకు చెందిన సంస్థల హవా కనిపించింది. ఆఫర్లు అందించడంలో కన్సల్టింగ్ సంస్థలు ముందంజలో నిలిచాయి. మొత్తం ఆఫర్లలో దాదాపు 40 శాతం ఆఫర్లు కన్సల్టింగ్ సంస్థల నుంచే ఉన్నాయి. ఈ సంస్థలు డేటా ఆధారిత కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వడం, డేటా అనలిటిక్స్ ప్రొఫైల్స్‌లో నిపుణులను నియమించుకోవాలని భావించడమే ఇందుకు కారణంగా చెప్పొచ్చు. మరోవైపు బీఎఫ్ఎస్ఐ సంస్థల్లో సైతం అధిక శాతం డేటా అనాలిసిస్, బిగ్ డేటా, మార్కెటింగ్, ఫైనాన్స్ విభాగాల్లోనే ఆఫర్లు లభించాయి.

భారీగా ప్యాకేజ్‌లు

- ఈ ఏడాది ఐఐఎంల విద్యార్థులకు సంస్థలు భారీగా ప్యాకేజ్‌లు ప్రకటించాయి.
- దుబాయ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇంటర్‌టెక్ సిస్టమ్స్ సంస్థ ఏఐ ఆధారిత ఉద్యోగం కోసం ఐఐఎం-అహ్మదాబాద్ విద్యార్థికి రూ.2.2 కోట్ల వార్షిక వేతనం అందించింది. ఈ క్యాంపస్‌లో సగటు వేతనం రూ.36 లక్షల నుంచి రూ.38 లక్షలుగా నమోదైంది.
- ఐఐఎం-లక్నోలో గరిష్ట వేతనం రూ.కోటిగా నిలిచింది. ఇక్కడ సగటు వేతనం రూ.33.2 లక్షలుగా ఉంది.
- ఐఐఎం-బెంగళూరులో గరిష్ట వేతనం రూ.80 లక్షలుగా.. సగటు వేతనం రూ.35 లక్షలుగా నమోదైంది.
- ఐఐఎం-ముంబైలో గరిష్ట వేతనం రూ.71.4 లక్షలుగా, సగటు వేతనం రూ.34 లక్షలుగా ఉంది.
- ఐఐఎం-కోల్‌కతలో గరిష్ట వేతనం రూ.1.45 కోట్లుగా నమోదైంది. సగటు వేతనం రూ.35 లక్షలుగా ఉంది.
- ఇతర ఐఐఎంలలోనూ ఇదే రీతిలో ప్లేస్‌మెంట్ ట్రెండ్స్ కనిపించాయి. సగటున రూ.30 లక్షలకు పైగా వార్షిక వేతనం, గరిష్టంగా రూ.60 లక్షల వార్షిక వేతనంతో ఆఫర్లు లభించడమే ఇందుకు నిదర్శనం.

అంతర్జాతీయ ఆఫర్లు

ఐఐఎం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో పలువురు విద్యార్థులకు అంతర్జాతీయ ఆఫర్లు లభించాయి. ముఖ్యంగా బోస్టన్ కన్సల్టింగ్, బెయిన్ అండ్ కో వంటి సంస్థలు ఈ ఆఫర్లు ఇచ్చాయి. అంతర్జాతీయంగా సంస్థలు తమ కార్యకలాపాల నిర్వహణలో డిజిటలైజేషన్‌కు పెద్దపీట వేయడంతోపాటు, టెక్-మేనేజ్‌మెంట్ ఆధారిత నైపుణ్యాలున్న వారిని నియమించుకోవాలని భావించాయి. దీనికి అనుగుణంగానే డేటా అనలిటిక్స్, డేటా మైనింగ్ వంటి టెక్ నైపుణ్యాలున్న వారికి అంతర్జాతీయ ఆఫర్లలో ప్రాధాన్యం లభించింది. ఇందులో కొత్తగా ఏఐ రోల్స్ కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు పలు ఐఐఎంల్లో కొంత మంది విద్యార్థులకు డబుల్ ఆఫర్లు లభించినట్లు సమాచారం.

సానుకూల సంకేతాలు

ఐఐఎం ప్లేస్‌మెంట్స్‌లో తాజా ట్రెండ్స్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. ఇతర బిస్కూల్స్ విద్యార్థులకు రానున్న రోజుల్లో ఆఫర్ల పరంగా సానుకూల పరిస్థితి ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిని చూస్తే టైర్-2, టైర్-3ల్లోనూ కంపెనీలు క్యాంపస్ నియామకాలు చేపట్టే అవకాశం ఉందని అంచనావేస్తున్నారు. ప్రధానంగా మెట్రో నగరాల్లోని ఇన్‌స్టిట్యూట్‌లలో ఈ నియామకాలు ఎక్కువగా ఉంటాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. స్టార్టప్ సంస్థలు, ఈ-కామర్స్ కంపెనీలు ఎంట్రీ లెవల్, సీఆర్ఎం, డిజిటల్ మార్కెటింగ్ విభాగాల్లో ఉద్యోగాలకు టైర్-2, టైర్-3 ఇన్‌స్టిట్యూట్స్‌లో ప్లేస్‌మెంట్స్ నిర్వహించే అవకాశం ఉంది.

ఈ నైపుణ్యాలు తప్పనిసరి

- ఐఐఎంల విద్యార్థులకు భారీ స్థాయిలో ఆఫర్లు ఖరారు చేసిన కార్పొరేట్ సంస్థలు.. కేవలం సర్టిఫికెట్లు, జీపీఏలే కాకుండా.. ఇతర నైపుణ్యాలను సైతం పరిగణనలోకి తీసుకున్నాయి.
- ఏఐపై పట్టుతోపాటు ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, ఇంటర్ పర్సనల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇచ్చాయి.
- సబ్జెక్ట్ నాలెడ్జ్‌తోపాటు మెషిన్‌లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ తదితర డిజిటల్ నైపుణ్యాలున్న వారి కోసం ప్రత్యేకంగా దృష్టి పెట్టాయి. అదే విధంగా బిజినెస్ అనలిటిక్స్, డేటా అనలిటిక్స్, డేటా మేనేజ్‌మెంట్ వంటి లేటెస్ట్ నైపుణ్యాలున్న విద్యార్థులకు పెద్ద పీట వేశాయని ఆయా గణంకాలు స్పష్టం చేస్తున్నాయి.

ఐఐఎం ప్లేస్‌మెంట్స్ ముఖ్యాంశాలు

- ఏఐ ఆధారిత రోల్స్‌లో నియామకాలు
- గరిష్టంగా రూ.2.2 కోట్ల వార్షిక వేతనం
- రూ.35 లక్షలుగా సగటు వార్షిక వేతనం
- బీఎఫ్ఎస్ఐ, కన్సల్టింగ్ సంస్థల హవా
- హెల్త్‌కేర్, ఈవీ, రెన్యువబుల్ ఎనర్జీ రంగాల్లోనూ ఆఫర్లు
- సైబర్ సెక్యూరిటీ విభాగంలోనూ కొలువులు

అత్యధిక ప్యాకేజ్ వివరాలు

- ఐఐఎం అహ్మదాబాద్-రూ.2.2 కోట్లు
- ఐఐఎం కోల్‌కత-రూ.1.5 కోట్లు
- ఐఐఎం లక్నో-రూ.1 కోటి
- ఐఐఎం బెంగళూరులో-రూ.80 లక్షలు

ప్రాథమిక హక్కులపై సలహా సంఘం అధ్యక్షుడు ఎవరు?

ప్రభుత్వ గొప్పదనం అనేది అది ప్రజలకు కల్పించే హక్కులపై ఆధారపడి ఉంటుందని ప్రఖ్యాత రాజనీతి శాస్త్రజ్ఞుడు హెచ్.జె. లాస్కీ వ్యాఖ్యానించారు. హక్కు అనేది రాజనీతిశాస్త్ర అధ్యయనంలో ఒక ప్రాథమిక రాజకీయ భావన. ప్రజలు కోరుకునే, ప్రభుత్వం గుర్తించిన అధికారాన్నే హక్కుగా పేర్కొనవచ్చు. హక్కు అంటే అవకాశం, అధికారం కలిగి ఉండటం అని కూడా చెప్పవచ్చు. హక్కులు.. ప్రభుత్వ నిరపేక్ష అధికారాలపై పరిమితులు. ఒక వ్యక్తి తన శక్తి, తెలివితేటల ఆధారంగా ఔన్నత్యం, సంపూర్ణ వికాసం పొందడానికి దోహదపడే పరిస్థితులనే హక్కులుగా అభివర్ణించవచ్చు.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
పాలిటీ

ప్రాథమిక హక్కులు

భారత రాజ్యాంగంలోని మూడో భాగంలో ప్రకరణలు 12 నుంచి 35 వరకు ప్రాథమిక హక్కుల గురించి తెలుపుతాయి. ప్రాథమిక హక్కులను భారత రాజ్యాంగంలోని అత్యంత ముఖ్యమైన లక్షణంగా పేర్కొంటారు. వీటిని అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం నుంచి గ్రహించారు. అమెరికా రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను 'బిల్ ఆఫ్ రైట్స్' రూపంలో పొందుపరిచారు. చట్టబద్ధమైన హక్కులకు రాజ్యాంగంలో స్థానం కల్పించి, ప్రత్యేక ప్రతిపత్తితో గుర్తిస్తే వాటిని 'ప్రాథమిక హక్కులు'గా పేర్కొంటారు. వ్యక్తి వికాసానికి ఇవి కనీస అవసరాలు. దేశ ప్రాథమిక శాసనమైన రాజ్యాంగంలో గుర్తించడం వల్ల వీటిని 'ప్రాథమిక హక్కులు' అని అంటారు.

ప్రాథమిక హక్కుల నేపథ్యం

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు సుదీర్ఘ చారిత్రక నేపథ్యం ఉంది. లోకమాన్య బాలగంగాధర తిలక్ 1895లో 'స్వరాజ్య బిల్లు'లో మొదటిసారిగా ఈ హక్కులను ప్రతిపాదించారు. ఆ తర్వాత..

- 1911లో కలకత్తాలో నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో హక్కులపై తీర్మానాన్ని ఆమోదించారు.
- 1922లో మహాత్మా గాంధీ సాధారణ ప్రజల హక్కుల గురించి 'యంగ్ ఇండియా'లో ప్రస్తావించారు.
- 1925లో అనిబీసెంట్.. కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా బిల్లులో, ఐర్లాండ్ రాజ్యాంగంలో ప్రస్తావించిన విధంగానే భారతీయులకూ ప్రాథమిక హక్కులు ఉండాలని ప్రతిపాదించారు.
- 1927లో మద్రాసులో ఎం.ఎ. అన్సారీ అధ్యక్షతన జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో భావి రాజ్యాంగానికి ప్రాథమిక హక్కులు ప్రాతిపదిక కావాలనే తీర్మానాన్ని ఆమోదించారు.
- 1928లో మోతీలాల్ నెహ్రూ కమిటీ వెల్లడించిన నివేదికలో 'ప్రాథమిక హక్కులకు ఆమోదం పొందడం పౌరుల అవసరం'గా పేర్కొన్నారు.
- 1931లో కరాచీలో వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన కొంతమంది ప్రముఖులు ప్రాథమిక హక్కుల గురించి డిమాండ్ చేశారు. మన రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను చేర్చడానికి వీరి నివేదికే ప్రాతిపదిక అయింది.
- 1931లో నిర్వహించిన రెండో రౌండ్ టేబుల్ సమావేశంలో మహాత్మా గాంధీ భావి భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను చేర్చాలని కోరారు.
- 1945లో తేజ్ బహదూర్ సప్రూ నాయకత్వంలో ఏర్పడిన పార్టీ రహిత మేధావుల సంఘం కూడా ప్రాథమిక హక్కులు కావాలని డిమాండ్ చేసింది.

రాజ్యాంగ పరిషత్తు - ప్రాథమిక హక్కులు

హక్కులను రాజ్యాంగంలో చేర్చి, వాటికి ఒక నిర్దిష్ట స్వరూపాన్ని కల్పించడానికి రాజ్యాంగ పరిషత్తు 1947 జనవరి 24న సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన 54 మంది సభ్యులతో ఒక సలహా సంఘాన్ని నియమించింది. ఈ సలహా సంఘం ప్రాథమిక హక్కుల పరిశీలన కోసం 1947 ఫిబ్రవరి 12న ఆచార్య జె.బి. కృపలాని అధ్యక్షతన ఒక ఉప సంఘాన్ని నియమించింది.

ఉప సంఘం సూచన మేరకు రాజ్యాంగ పరిషత్ సలహాదారు బి.ఎన్. రావు హక్కులపై ఒక ముసాయిదా తయారు చేశారు. ఈ ముసాయిదాలో హక్కులను.. న్యాయ సంరక్షణ ఉన్న హక్కులు, న్యాయ సంరక్షణ లేని హక్కులుగా వర్గీకరించారు.

ప్రాథమిక హక్కులు - లక్షణాలు

- ప్రవేశికలో పేర్కొన్న న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అనే తాత్విక ఆదర్శాలకు వాస్తవికతను చేకూర్చే విధంగా ప్రాథమిక హక్కులను పొందుపరిచారు.
- ప్రాథమిక హక్కులకు న్యాయ సంరక్షణ (Justiciable) ఉంది. ఇది అత్యంత ముఖ్యమైన లక్షణం. వీటి రక్షణ, అమలుకు రాజ్యాంగంలో న్యాయపరమైన ఏర్పాట్లు ఉన్నాయి.
- ప్రాథమిక హక్కులు ప్రభుత్వ నిరపేక్ష అధికారాల (Absolute Authority)పై పరిమితులు. ప్రభుత్వాలు తమ అధికారాలను రాజ్యాంగానికి లోబడి, ప్రజల హక్కులకు భంగం కలిగించకుండా వినియోగించాలి.
- కొన్ని ప్రాథమిక హక్కులు నకారాత్మకమైనవి (Negative). అంటే ఇవి ప్రభుత్వ అధికారితపై పరిమితులు.

ఉదా: నిబంధనలు 14, 15, 16, 20, 21 మొదలైనవి. ఇవి ప్రభుత్వం ఏయే అంశాలను చేయకూడదో సూచిస్తాయి.

- మరికొన్ని హక్కులు సకారాత్మకమైనవి (Positive). ఇవి ప్రభుత్వ బాధ్యతలను సూచిస్తాయి.

ఉదా: నిబంధన 17లోని అస్పృశ్యత నిషేధం, నిబంధన 24లోని బాల కార్మిక వ్యవస్థ నిషేధం.

- ప్రాథమిక హక్కులన్నింటినీ జాతీయ అత్యవసర పరిస్థితుల్లో రద్దు చేయవచ్చు. నిబంధనలు 20, 21 మాత్రం రద్దుకావు.
- ప్రాథమిక హక్కులన్నీ స్వతహాగా అమల్లోకి వస్తాయి. కానీ, నిబంధనలు 17, 23, 24లో ప్రస్తావించిన అంశాలు స్వతహాగా అమల్లోకి రావు (Non self-executory). వీటి అమలు కోసం పార్లమెంటు ప్రత్యేక చట్టాలు చేయాల్సి ఉంటుంది.
- ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు ఉంది. దీని కోసం రాజ్యాంగ సవరణ అవసరం. కానీ, సవరణ పేరుతో వీటి స్ఫూర్తికి భంగం కలిగించకూడదు.
- కొన్ని ప్రాథమిక హక్కులు కొన్ని వర్గాలు, సాయుధ బలగాలు, పోలీసులు, ఖైదీలు, అత్యవసర సర్వీసుల్లో పనిచేస్తున్నవారికి పరిమితంగా వర్తిస్తాయి.
- కొన్ని ప్రాథమిక హక్కులు పౌరుల చర్యలకు వ్యతిరేకంగా కూడా లభిస్తాయి.

ఉదా: ప్రకరణ 17 – అస్పృశ్యత నివారణ, ప్రకరణ 23 - వెట్టిచాకిరి రద్దు, ప్రకరణ 24 - బాలకార్మిక వ్యవస్థ రద్దు.

- కొన్ని హక్కులను అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలు కాపాడి, జాతీయ సమగ్రత నిలపడానికి ఉద్దేశించారు.

ఉదా: మతస్వేచ్ఛ హక్కు, విద్యా సాంస్కృతిక హక్కు.

- ప్రాథమిక హక్కుల్లో పేర్కొన్న నిషేధాలు/వివక్షలు.. ప్రభుత్వాలు, పౌరులకు సమానంగా వర్తిస్తాయి.

ఉదా: జాతి, మత, కుల, లింగ, జన్మ సంబంధ వివక్షలను ఎవరూ పాటించకూడదు.

ప్రాథమిక హక్కుల వర్గీకరణ

భారత రాజ్యాంగంలో 7 రకాల ప్రాథమిక హక్కుల గురించి తెలిపారు.



1. సమానత్వ హక్కు (Right to Equality): ప్రకరణలు 14–18.
2. వ్యక్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్య హక్కు (Personal Freedoms): ప్రకరణలు 19–22.
3. పీడనాన్ని నిరోధించే హక్కు (Right against Exploitation): ప్రకరణలు 23, 24.
4. మత స్వాతంత్ర్య హక్కు (Right to Religion): ప్రకరణలు 25–28.
5. సాంస్కృతిక, విద్యా హక్కులు (Cultural & Educational rights): ప్రకరణలు 29, 30.
6. ఆస్తి హక్కు (Right to Property): ప్రకరణ 31.
7. రాజ్యాంగ పరిహార హక్కు (Right to Constitutional Remedies): ప్రకరణ 32.

ప్రత్యేక వివరణ

పైన పేర్కొన్న ప్రాథమిక హక్కుల్లో అత్యంత వివాదాస్పదమైన ఆస్తి హక్కు (ప్రకరణ 31)ను, ఆస్తి సంపాదన విషయంలో వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన 19(1)(f)ను 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు. వీటిని 12వ భాగంలోని 300(ఎ)లో చేర్చారు. ప్రస్తుతం ఆస్తి హక్కు రాజ్యాంగబద్ధ హక్కు (Constitutional Right) మాత్రమే. దీన్ని ఒక చట్టబద్ధమైన హక్కుగానూ పరిగణిస్తున్నారు.

ప్రకరణ 12 - రాజ్యం నిర్వచనం

ప్రాథమిక హక్కులను మౌలికంగా రాజ్యం నిరపేక్ష అధికారాలకు వ్యతిరేకంగా పొందుపరిచారు. రాజ్యాంగంలో రాజ్యం అనే పదాన్ని చాలా చోట్ల ప్రయోగించారు. అయితే రాజ్యం నిర్వచనాన్ని మాత్రం ప్రకరణ 12లో పేర్కొన్నారు. రాజ్యం అనే పదానికి విస్తృతమైన నిర్వచనాన్ని ఇచ్చారు. ప్రాథమిక హక్కులను రాజ్యం లేదా ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా గుర్తించారు. కాబట్టి ఏయే సంస్థలు రాజ్య పరిధిలోకి వస్తాయి? అనే అంశాన్ని స్పష్టంగా నిర్వచించకపోతే కొన్ని సంస్థలు ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినా వాటిపై న్యాయస్థానంలో ప్రశ్నించే అవకాశం ఉండదు. అందువల్ల దీనికి విస్తృతమైన నిర్వచనం అవసరం. దీని ప్రకారం రాజ్యం అంటే..

ఎ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు; కేంద్ర, రాష్ట్ర శాసనసభలు
బి. స్థానిక ప్రభుత్వాలు (మున్సిపాలిటీలు, పంచాయతీలు, జిల్లా బోర్డులు, ట్రస్టులు)
సి. ప్రభుత్వ ఆదేశాల ద్వారా ఏర్పాటైన చట్టబద్ధ, చట్టేతర సంస్థలు (ఎల్.ఐ.సి., ఓ.ఎన్.జి.సి., ఎన్.టి.పి.సి. మొదలైనవి)
డి. న్యాయవ్యవస్థ కూడా రాజ్య నిర్వచన పరిధిలోకి వస్తుందని సుప్రీంకోర్టు తన తీర్పుల్లో తెలిపింది. అదేవిధంగా ప్రభుత్వ భాగస్వామ్యం ఉన్న ప్రైవేట్ సంస్థలు కూడా రాజ్య నిర్వచన పరిధిలోకి వస్తాయని పేర్కొంది.

పైన పేర్కొన్న సంస్థలతో పాటు ఎలాంటి ఇతర సంస్థలు రాజ్య పరిధిలోకి వస్తాయనే అంశాన్ని సుప్రీంకోర్టు వివిధ కేసుల తీర్పుల సందర్భంగా స్పష్టపరిచింది.

అవి:

అజయ్ సహాయ్ వర్సెస్ ఖలీద్ ముజీద్ (1981): సుప్రీంకోర్టు ఈ కేసు తీర్పులో ఒక సంస్థను రాజ్యం అనే నిర్వచనంలోకి చేర్చడానికి కింది ప్రాతిపదికలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొంది.

- మూలధనంలో ప్రభుత్వ వాటా ఉండాలి.
- ఆ సంస్థ మొత్తం ఖర్చును ప్రభుత్వం భరించాలి.
- ఆ సంస్థపై సంపూర్ణ పరిపాలనా నియంత్రణ ఉండాలి.
- ఆ సంస్థ ఆర్థిక లావాదేవీలు ప్రభుత్వ నియంత్రణలో ఉండాలి.

న్యాయస్థానాలు రాజ్య నిర్వచన పరిధిలోకి వస్తాయి – సుప్రీంకోర్టు తీర్పులు

ఎ.ఆర్. అంతూలే వర్సెస్ ఆర్.ఎస్. నాయక్ కేసు (1988): న్యాయస్థానాల కొన్ని చర్యలు రాజ్య నిర్వచనంలోకి వస్తాయని ఈ కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది. దీనికి రాజ్యాంగంలో స్పష్టమైన ఆధారాలున్నాయి.

ప్రకరణ 145, 146 ప్రకారం సుప్రీంకోర్టు సొంత నియమ, నిబంధనలను రూపొందించుకోవచ్చు. అదేవిధంగా తన సిబ్బందిని నియమించుకునే అధికారం కూడా సుప్రీంకోర్టుకు ఉంది. ఈ చర్యలు కార్యనిర్వాహకపరమైనవి. వీటివల్ల పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు వాటిని న్యాయస్థానంలో ప్రశ్నించవచ్చు.

కాబట్టి న్యాయశాఖ కార్యనిర్వాహక విధులను నిర్వర్తిస్తున్నప్పుడు మాత్రమే రాజ్యమనే పరిధిలోకి వస్తుందని సుప్రీంకోర్టు ప్రకటించింది.

రాజ్యం నిర్వచనం - మినహాయింపులు

సహకార సంఘాలు; బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా; ప్రభుత్వ ధన సహాయం పొందని ప్రైవేట్ విద్యాసంస్థలు; ప్రభుత్వ పరిపాలన, ఆర్థిక నియంత్రణ లేని ఇతర సంస్థలు రాజ్యం నిర్వచనం పరిధిలోకి రావు.

ప్రకరణ 13 – చట్టం నిర్వచనం, ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమైన చట్టాలు – న్యాయ సమీక్షాధికారం

ప్రకరణ 13(1) ప్రకారం రాజ్యాంగం అమల్లోకి వచ్చిన వెంటనే అంతవరకు అమల్లో ఉన్న చట్టాలు ప్రాథమిక హక్కులకు వ్యతిరేకమైతే.. అవి చెల్లకుండా పోతాయి.

ప్రకరణ 13(2) ప్రకారం ప్రాథమిక హక్కులను హరించే లేదా పరిమితం చేసే చట్టాలు, ఆదేశాలు చెల్లవు.

ప్రకరణ 13(3)లో పేర్కొన్న చట్టం నిర్వచనం కిందకి వచ్చే అంశాలు:

- కేంద్ర, రాష్ట్ర శాసనసభలు రూపొందించిన శాసనాలు.
- రాష్ట్రపతి, గవర్నర్ జారీ చేసిన ఆదేశాలు, ఆర్డినెన్స్‌లు.
- ప్రభుత్వ రూల్స్, రెగ్యులేషన్స్, నోటిఫికేషన్స్, ప్రకటనలు.
- ప్రభుత్వం గుర్తించిన, చట్టబద్ధత ఉన్న ఆచార వ్యవహారాలు.

ప్రత్యేక వివరణ

1971లో 24వ రాజ్యాంగ సవరణ ద్వారా.. నిబంధన 368 ప్రకారం రాజ్యాంగానికి చేసిన సవరణలను నిబంధన 13లో పేర్కొన్న 'చట్టం' నిర్వచన పరిధి నుంచి మినహాయించారు. ఈ అంశాన్ని గోలక్‌నాథ్ కేసు(1967)లో సుప్రీంకోర్టు తీర్పును అధిగమించడానికి చేర్చారు. కానీ, సుప్రీంకోర్టు 1973లో కేశవానందభారతి కేసులో ఈ సవరణ చెల్లదని తీర్పు చెప్పింది. కాబట్టి రాజ్యాంగ సవరణ కూడా చట్టం నిర్వచన పరిధిలోకి వస్తుంది.

గోండుల తిరుగుబాటుకు నాయకత్వం వహించిందెవరు?

హైదరాబాద్ రాజ్యంలో బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లు

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేనాటికి దేశవ్యాప్తంగా సుమారు 560 స్వదేశీ సంస్థానాలు ఉండేవి. వాటిలో హైదరాబాద్ సంస్థానం అతిపెద్దది, ముఖ్యమైంది. ఇది దక్కన్ పీఠభూమి మధ్యన, సుమారు 8300 చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఉండేది. మొగల్ సామ్రాజ్య పాలనా కాలంలో దక్కన్ సుబేదార్‌గా పనిచేసిన అసఫ్ జా నిజాం ఉల్‌ముల్క్ క్రీ.శ. 1724లో స్వతంత్రంగా హైదరాబాద్ రాజ్య పాలన ప్రారంభించాడు. నిజాం రాజులు 224 ఏళ్ల పాటు హైదరాబాద్‌ను పాలించారు.

అసఫ్‌జాహీ రాజుల నిరంకుశాధికారం వల్ల ప్రజలు అనేక రకాలుగా దోపిడీకి గురయ్యారు. పాలనా బలహీనతలు, వారసత్వ తగాదాల వల్ల వీరు ఆంగ్లేయులకు లోబడి పాలన సాగించాల్సిన పరిస్థితి తలెత్తింది. క్రీ.శ.1800లో బ్రిటిష్ గవర్నర్ జనరల్ వెల్లస్లీ 'సైన్య సహకార పద్ధతి'ని ప్రకటించాడు. దీనికి మొట్టమొదటగా హైదరాబాద్ రాజు నిజాం అలీఖాన్ అంగీకారం తెలిపాడు. దీంతో నిజాం రాజులపై ఆంగ్లేయుల పెత్తనం విపరీతంగా పెరిగిపోయింది. అంతేకాకుండా నిజాం సంస్థానానికి చెందిన ప్రజల్లో జాతీయోద్యమ భావాలు ఆలస్యంగా బీజం పోసుకున్నాయి. దీనికి ప్రజల నిరక్షరాస్యత, ఆంగ్లేయ రెసిడెంట్, నిజాంల అణిచివేత ధోరణి, నిజాం తాబేదారులైన దొరల భయానక ఆధిపత్యం ప్రధాన కారణం.

1857 సిపాయిల తిరుగుబాటు ప్రభావం - పరిణామాలు

భారతదేశ చరిత్రలో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంగా గుర్తింపు పొందిన 1857 సిపాయిల తిరుగుబాటు ప్రభావం హైదరాబాద్ సంస్థానంపై కూడా పడింది. 1857 మే 10న ఢిల్లీ సమీపంలోని మీరట్‌లో ప్రారంభమైన సిపాయిల తిరుగుబాటు అనతికాలంలోనే దేశమంతా విస్తరించింది. ఉత్తర భారతదేశంలో సిపాయిల తిరుగుబాటు ఫలితాలు హైదరాబాద్ సంస్థానంలోని బ్రిటిష్ వ్యతిరేకులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయి. భారతదేశంలో మొగల్ సామ్రాజ్య పాలన పునఃస్థాపన కోసం కృషి చేయాలని ఉద్బోధిస్తూ ప్రధానంగా మసీదుల్లో సాగిన ఉద్రేకపూరిత ప్రసంగాలు సంస్థానంలోని ముస్లింలను బాగా ఆకర్షించాయి. మౌల్వీ ఇబ్రహీం, మౌల్వీ అల్లా ఉద్దీన్ ఈ విధమైన ప్రచారంతో ప్రజలను ముందుకు నడిపారు. ఈ పవిత్ర యుద్ధం (సిపాయిల తిరుగుబాటు) పేరును 'జిహాద్'గా ప్రకటించి, ఇందులో పాల్గొనని వారిని ముస్లిం, హిందూ వ్యతిరేకులుగా పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానంలో బ్రిటిష్ రెసిడెంట్‌గా ఉన్న డేవిడ్‌సన్ సిపాయిల తిరుగుబాటుకు మద్దతిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని నిజాంను ఆదేశించాడు. హైదరాబాద్ రాజ్య దివాన్ (ప్రధానమంత్రి) అయిన మొదటి సాలార్‌జంగ్ బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లను తీవ్రంగా అణచివేశాడు. హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉన్న ఔరంగాబాద్‌లో ఈ తిరుగుబాటు ప్రభావం ఎక్కువగా ఉండేది. 1857 జూన్‌లో ఇక్కడి తిరుగుబాటుదారులను నిజాం సైన్యం నిర్బంధించింది. జూలై నాటికి సికింద్రాబాద్‌లో ఈ తిరుగుబాటు తీవ్రమైంది. శివచరణ్, మాధవదాస్, అనూప్‌సింగ్, కృష్ణదాస్, లాల్‌ఖాన్, ఖాదర్‌ఖాన్ లాంటి పదకొండు మంది తిరుగుబాటుదారులను సాలార్‌జంగ్ పట్టుకొని శిక్షించాడు. మహబూబ్‌నగర్ ప్రాంతం నుంచి వచ్చి హైదరాబాద్‌లో అల్లర్లు సృష్టిస్తున్నారనే నెపంతో జమేదార్ చిడ్డాఖాన్, అతడి అనుచరులను (బుల్డానా నుంచి తప్పించుకొని వచ్చిన సైనికులు) సాలార్‌జంగ్ నిర్బంధించాడు. వారిని బ్రిటిష్ రెసిడెంట్ వద్దకు పంపాడు. 1857 జూలై 17న ప్రజలు అధిక సంఖ్యలో మక్కామసీద్ వద్ద గుమిగూడి బంధించిన వారిని విడుదల చేయాలని, లేకపోతే రెసిడెన్సీపై దాడిచేసి వారిని విడిపిస్తామని హెచ్చరించారు. కోపగించిన సాలార్‌జంగ్ ఆంగ్ల సైన్యాన్ని రెసిడెన్సీకి కాపలాగా పెట్టి, అరబ్బు సైనికుల సహాయంతో మక్కా మసీద్ ప్రాంతంలోని ప్రజలను చెదరగొట్టించాడు. అయినప్పటికీ అదే రోజు రాత్రి అయిదు వందల మంది రోహిల్లా ముస్లింలు తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్ నాయకత్వంలో రెసిడెన్సీపై దాడికి ప్రయత్నించారు. రెసిడెన్సీ సమీపంలోనే స్వగృహాలు కలిగి ఉన్న అబ్బాన్ డబ్బూ సాహెబ్, షావుకారు జైగోపాల్‌దాస్ వీరికి సహకరించారు. ఆంగ్లేయ సైన్యం తుపాకీ గుళ్లకు రోహిల్లాలు అనేక మంది మరణించారు. ఈ విధంగా తిరుగుబాటును అణచివేశారు. తప్పించుకుపోయిన తుర్రేబాజ్‌ఖాన్‌ను 'కుర్బాన్ అలీ' సహాయంతో సాలార్‌జంగ్ 'తుప్రాన్' గ్రామం వద్ద పట్టుకున్నాడు. తర్వాత అతడిని బ్రిటిషర్ల తుపాకీకి బలిచేశాడు. మౌల్వీ అల్లా ఉద్దీన్‌కు ద్వీపాంతవాస శిక్ష వేసి అండమాన్‌కు పంపించారు. ఆయన 1884లో అక్కడే మరణించారు.

ఆంగ్లేయాధికారులు ప్రథమ స్వాతంత్ర్య సమరంలో నిజాంతో పాటు ప్రధానంగా అతడి దివాన్ సాలార్‌జంగ్ పాత్రను మెచ్చుకొని 1860 జూలైలో షోలాపూర్ సంస్థానాన్ని బహుమతిగా ఇచ్చారు. అంతకుముందు నిజాం రాజు నుంచి స్వాధీనం చేసుకున్న రాయచూర్, ఉస్మానాబాద్ జిల్లాలను తిరిగి ఇచ్చేశారు. దీంతోపాటు నైజాం తీర్చాల్సిన 50 లక్షల రూపాయల రుణాన్ని కూడా రద్దు చేశారు. బ్రిటిష్ రాణి 'స్టార్ ఆఫ్ ఇండియా' అనే పేరుతో ఒక కొత్త బిరుదును సృష్టించి నిజాం రాజు అఫ్జల్ ఉద్దౌలాకు బహూకరించారు. రెసిడెంట్ డేవిడ్‌సన్ ఈ బిరుదు జ్ఞాపికను 1861 నవంబరు 25న నిజాంకు అందించాడు. ఈ చర్య నైజాంను కించపరిచేదేగానీ, గౌరవించేది కాదని హైదరాబాద్‌లో నిరసన ప్రదర్శనలు చెలరేగాయి. 1857 సిపాయిల తిరుగుబాటు విఫలమవడం వల్ల భారతదేశంలో ఆంగ్లేయులకు, హైదరాబాద్‌లో వారి అనుచరులుగా సాలార్‌జంగ్, నిజాం రాజులకు తిరుగులేని ఆధిపత్యం దక్కింది.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
తెలంగాణ చరిత్ర

బేగం బజార్ కుట్ర కేసు-1862

భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ తిరుగుబాటుదారుల్లో పీష్వా నానా సాహెబ్ (దొండెపంత్) ప్రముఖులు. కాన్పూర్‌లో జరిగిన తిరుగుబాటులో నానా సాహెబ్, ఆయన స్నేహితుడు తాంతియా తోపే (రామచంద్ర పాండురంగ్) ప్రధాన పాత్ర పోషించారు. పీష్వా నానా సాహెబ్‌కు సన్నిహిత బంధువుగా చెప్పుకున్న రావ్ సాహెబ్ (రామారావు) 1862 మార్చిలో బేగం బజార్ (హైదరాబాద్)లో షావుకారు కిషన్‌లాల్‌కు చెందిన బాలముకుంద్ బాగ్‌లో ఆశ్రయం పొందారు. రావ్ సాహెబ్ బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటుకు పథకం రచించి మోర్తాడ్ (ఆర్మూర్ తాలుకా, నిజామాబాద్) జమీందార్లయిన రుక్మారెడ్డి, రాజారెడ్డితో పాటు అమృతలాల్ (కంటోన్మెంట్ రాజు) సోదరుడైన తుల్జారామ్, షావుకారు పురాణ్‌మల్, రామ్‌రతన్‌జీ మద్దతును సంపాదించారు. సాలార్‌జంగ్ దీన్ని గమనించి పీష్వా రావ్ షాహెబ్, ఆయన దివాన్ కిషన్ రావ్, మద్దతుదార్లపై బేగం బజార్ కుట్ర కేసు పెట్టాడు. వారిపై రకరకాల శిక్షలు, జరిమానాలు విధించి వారి పథకాన్ని భగ్నం చేశాడు. ఈ పరిణామం 1857 తిరుగుబాటుకు కొనసాగింపుగా హైదరాబాద్ సంస్థానంలో జరిగిన బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటుగా ప్రసిద్ధి చెందింది.

ఇతర తిరుగుబాట్లు

బ్రిటిషర్ల పాలనపై ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేక ప్రభావం, తదనంతర పరిణామాల ఫలితాలు హైదరాబాదీ సంస్థాన ప్రాంతాలపై పడ్డాయి. దీని వల్ల చిన్న చిన్న తిరుగుబాట్లు జరిగాయి. వాటిలో ముఖ్యమైనవి.

- రాజా వెంకటప్ప నాయక్ తిరుగుబాటు (షోలాపూర్)
- రంగారావు పట్వారీ తిరుగుబాటు (కొలాస్)
- గోండుల తిరుగుబాటు (ఆదిలాబాద్, రామ్‌జీ గోండ్ నాయకత్వంలో)
- రోహిల్లాల పితూరీ (నిర్మల్, ఆదిలాబాద్)
- భిల్లుల తిరుగుబాటు (అజంతా, ఔరంగాబాద్)
- చింతా భూపతి, సన్యాసి భూపతి తిరుగుబాటు (గోల్కొండ ప్రాంతం)

మాదిరి ప్రశ్నలు

1. 'స్టార్ ఆఫ్ ఇండియా' బిరుదు ఉన్న నిజాం రాజు ఎవరు?
ఎ) మీర్ ఉస్మాన్ అలీఖాన్
బి) సాలార్‌జంగ్
సి) నిజాం అలీఖాన్
డి) అఫ్జల్ ఉద్దౌలా

2. మొదటి సాలార్‌జంగ్ అసలు పేరేమిటి?
ఎ) తురాబ్ అలీఖాన్ బి) లాయక్ అలీ
సి) మీర్ మహమ్మద్ అలీ
డి) నవాబ్ నిజాం అలీఖాన్

3. హైదరాబాద్‌లోని బ్రిటిష్ రెసిడెంట్‌పై జరిగిన దాడికి నాయకత్వం వహించిందెవరు?
ఎ) తుర్రేబాజ్ ఖాన్ బి) మౌల్వీ ఇబ్రహీం
సి) రావ్ సాహెబ్ పీష్వా
డి) జమేదార్ చిడ్డాఖాన్

4. 1857 సిపాయిల తిరుగుబాటు సమయంలో హైదరాబాద్‌లో బ్రిటిష్ రెసిడెంట్‌గా ఉన్న అధికారి ఎవరు?
ఎ) జనరల్ పాట్రిక్ బి) కల్నల్ డేవిడ్‌సన్
సి) కల్నల్ కింగ్స్ ఫోర్డ్
డి) జనరల్ మెట్‌కాఫ్

5. అసఫ్‌జాహీ వంశస్థుల పూర్వీకులు ఏ దేశానికి చెందినవారు?
ఎ) అఫ్గానిస్తాన్ బి) మంగోలియా
సి) టర్కీ డి) ఏదీకాదు

6. బేగంబజార్ కుట్ర కేసు(1862)లో ప్రధాన నిందితుడిగా ఎవరిని పేర్కొన్నారు?
ఎ) పీష్వా నానాసాహెబ్
బి) షావుకారు కిషన్ లాల్
సి) రామారావ్
డి) జమిందార్ రుక్మారెడ్డి

7. బుల్డానా నుంచి వచ్చిన తిరుగుబాటుదారులకు నాయకత్వం వహించినవారెవరు?
ఎ) తుర్రేబాజ్‌ఖాన్
బి) మౌల్వా అల్లా ఉద్దీన్
సి) చిడ్డాఖాన్ డి) అబ్దుల్ ఖయ్యూం

8. హైదరాబాద్‌లో బ్రిటిష్ రెసిరెంట్‌పై ఏ రోజున దాడి జరిగింది?
ఎ) 1857 జూలై 17 బి) 1857 మే 10
సి) 1857 జూన్ 29
డి) 1857 ఏప్రిల్ 13

9. 1857 భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ పరిణామాల వల్ల హైదరాబాద్ సంస్థానంలో ప్రధానంగా కలిగిన మార్పు ఏది?
ఎ) నిజాం రాజు నిరంకుశత్వం పెరిగింది
బి) పాలనలో సాలార్‌జంగ్ ప్రభావం విపరీతంగా పెరిగింది
సి) బ్రిటిష్ రెసిడెంట్ ఆధిపత్యం పెరిగింది
డి) సంస్థానంపై బ్రిటిష్ రాణి ప్రత్యక్ష పాలన ప్రారంభమైంది

10. హైదరాబాద్ సంస్థానంలో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రభావాలను అణచివేసిన ఘనత ఎవరికి దక్కింది?
ఎ) నిజాం రాజు అఫ్జల్ ఉద్దౌలా
బి) కల్నల్ డేవిడ్‌సన్
సి) మొదటి సాలార్‌జంగ్
డి) ఆర్మీ జనరల్ లాయక్ అలీ

11. నానా సాహెబ్ ఎక్కడ జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించారు?
ఎ) హైదరాబాద్ బి) ఔరంగాబాద్
సి) లక్నో డి) కాన్పూర్

12. రోహిల్లా ముస్లింల పితూరీ ఎక్కడ జరిగింది?
ఎ) షోలాపూర్ బి) ఉస్మానాబాద్
సి) నిర్మల్ డి) గోల్కొండ

13. ఆదిలాబాద్‌లో జరిగిన గోండుల తిరుగుబాటుకు నాయకత్వం వహించినవారెవరు?
ఎ) రామ్‌జీ గోండ్
బి) తుల్జారామ్ గోండ్
సి) వెంకటప్ప నాయక్
డి) పట్వారీ రంగారావ్

14. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటును 'భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం'గా అభివర్ణించింది ఎవరు?
ఎ) మహాత్మా గాంధీ బి) అంబేద్కర్
సి) అబ్రహం లింకన్ డి) కారల్ మార్క్స్

15. ఔరంగాబాద్‌లో అశ్వికదళాల సైనిక తిరుగుబాటును నిర్వహించినవారు?
ఎ) మౌల్వీ ఇబ్రహీం, మౌల్వీ అల్లా ఉద్దీన్
బి) జమేదార్ అమీర్‌ఖాన్, డఫేదార్ ఫిదా అలీ
సి) తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్
డి) జమేదార్ చిడ్డాఖాన్, అబ్బాన్ డబ్బూ సాహెబ్

సమాధానాలు

1) డి; 2) ఎ; 3) ఎ; 4) బి; 5) సి; 6) సి; 7) సి; 8) ఎ; 9) బి; 10) సి; 11) డి; 12) సి; 13) ఎ; 14) డి; 15) బి.

The largest financial conglomerate of India is..

BANK EXAMS
BANKING AWARENESS

1. A draft issued by the bank has been lost by the payee. He sends a letter to the issuing bank to stop payment. Bank will:
a) Note caution and will advice the payee to contact purchaser of the draft
b) Not act on the request
c) Stop payment
d) Performs no action
e) None of the above

2. Mutual funds are required to be registered with:
a) AMFI
b) SEBI
c) IBA
d) RBI
e) NABARD

3. What is Yield Curve Risk?
a) It is a line of graph plotting the yield of all maturities of a particular instrument
b) Yield curve changes its slope and shape from time to time
c) Yield curve can be twisted to the desired direction through the intervention of RBI
d) All of the above
e) None of the above

4. The biggest international financial centre in the world:
a) Frankfurt b) Geneva
c) London d) New York
e) Paris

5. The expansion of BIFR, in the context of the Indian Industry is:
a) Board for Industrial and Financial Reconstruction
b) Bureau for Industrial and Financial Reconstruction
c) Board for Investment and Financial Reconstruction
d) Bureau for Investment and Financial Reconstruction
e) None of these

6. The largest financial conglomerate of India is:
a) HDFC Bank
b) ICICI Bank
c) IFCI
d) SBI
e) None of these

7. Under which of the following methods of depreciation, amount of depreciation varies every year?
a) Written Down Value Method
b) Straight Line Method
c) Amount of depreciation does not vary on year to year basis
d) Either a or b
e) None of these

8. Usually, the validity period of an Income Tax Refund Order is:
a) 1 month b) 2 months
c) 3 months d) 6 months
e) 4 months

9. Which of the following is true about "White Card"?
a) It is related to companies producing milk products
b) It does not carry on its face, the brand of the issuer
c) It is meant to covert black money into the economy
d) It is a card that provides white money
e) None of these

10. First bank in India to launch its interactive banking service through Dish TV:
a) HSBC b) ICICI Bank
c) HDFC Bank d) Axis Bank
e) None of these

11. First Indian Governor of the RBI:
a) C.D. Deshmukh
b) Sachindra Ray
c) S. Mukherjee
d) D.I.G. Patel
e) None of the above

12. CGTMSE (Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises) has been set up on the recommendations of:
a) Narashimham Committee
b) Ghosh Committee
c) Chore Committee
d) Kapoor Committee
e) Krishna Committee

13. The primary relationship between the banker and the customer is that of:
a) Trustee and beneficiary
b) Debtor and Creditor
c) Principal and agent
d) Lesser and lessee
e) None of these

14. A debt becomes time-barred after:
a) One year
b) Two and a half year
c) Three years
d) Five years
e) Six years

15. In the matter of handling bills of exchange for collection, the relationship between customer and the bank is:
a) Trustee and the beneficiary
b) Principal and agent
c) Bailor and bailee
d) All of the above
e) None of the above

16. Hypothecation is:
a) A transaction of conditional sale
b) A legal transaction whereby goods may be made available as security for a debt
c) Transfer of ownership by the borrower to the lender
d) Either a or b
e) None of the above

17. Payment of a cheque may be countermanded by the ___
a) Payee
b) Drawer
c) True owner
d) Drawee
e) None of these

18. J.S. Verma Committee Report relates to:
a) Strengthening of weak banks
b) Corporate Governance
c) Bank Mechanization
d) All of the above
e) None of the above

19. A Usance Bill when presented for acceptance has to be accepted/ dishonoured within:
a) 24 hours b) 36 hours
c) 48 hours d) 60 hours
e) 26 hours

20. Invoice is a:
a) Accounting document
b) Legal document
c) Commercial document
d) All of the above
e) None of the above

21. When does a person become insolvent?
a) When he left with no property of his own
b) When he declares an insolvent by the Court
c) When he terminates from a job he was holding
d) When he declares himself to be an insolvent
e) None of the above

22. When two parties make an arrangement to exchange future cash flows, it is called:
a) Options
b) Arbitrage
c) Swap
d) Futures
e) None of the above

23. Which of the following banks enjoys the reputation of being at the top in market capitalization among all the private banks?
a) ICICI Bank
b) HDFC Bank
c) Axis Bank d) Yes Bank
e) IDBI Bank

24. "Claused Bill of Landing" is one which indicates:
a) Remaining constant in project cost
b) Escalation in Project Cost
c) Decrease in Project Cost
d) All of the above
e) None of the above

KEY

1) a	2) b	3) d	4) c
5) a	6) d	7) a	8) c
9) b	10) c	11) a	12) d
13) b	14) c	15) b	16) b
17) b	18) a	19) c	20) c
21) b	22) c	23) b	24) b

విద్య, ఉద్యోగ సమాచారం

ఐఐటీ మద్రాస్‌లో సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) మద్రాస్ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో తాత్కాలిక ప్రాతిపదికన సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 04.
» **అర్హత:** సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి ఎంటెక్/పీహెచ్‌డీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితోపాటు ఉద్యోగానుభవం ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.70,000 నుంచి రూ.85,000.
» **ఎంపిక విధానం:** పరీక్ష లేదా ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 06.05.2026.
» **వెబ్‌సైట్:** https://icsrstaff.iitm.ac.in/

టీఎంసీ ముంబైలో జూనియర్/సీనియర్ రెసిడెంట్ పోస్టులు

ముంబైలోని టాటా మెమోరియల్ సెంటర్(టీఎంసీ) వివిధ విభాగాల్లో జూనియర్/సీనియర్ రెసిడెంట్, ఫెలోషిప్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టులు:** సీనియర్ రెసిడెంట్, జూనియర్ రెసిడెంట్, ఫెలోషిప్, హెచ్‌బీఎన్ఐ సర్టిఫైడ్ ఫెలోషిప్.
» **విభాగాలు:** అనెస్తీషియా, సర్జికల్ ఆంకాలజీ, రేడియో డయాగ్నోసిస్, పాథాలజీ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో ఎంఎస్ /ఎండీ /ఎంసీహెచ్/డీఎంలో ఉత్తీర్ణులై ఉండాలి.
» **వయసు:** 40 ఏళ్ల నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
» **వేతనం:** నెలకు సీనియర్ రెసిడెంట్‌లకు రూ.1,01,000 నుంచి రూ.1,10,000. జూనియర్ రెసిడెంట్‌లకు రూ.84,000 నుంచి రూ.86,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 20.05.2026.
» **వెబ్‌సైట్:** https://tmc.gov.in/

సీఎన్‌ఎల్‌యూ, పాట్నాలో ఎల్‌ఎల్‌బీ కోర్సుల్లో ప్రవేశాలు

పాట్నాలోని చాణక్య నేషనల్ లా యూనివర్శిటీ (సీఎన్ఎల్‌యూ) 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడేళ్ల ఎల్‌ఎల్‌బీ(ఆనర్స్) కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష నిర్వహిస్తుంది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం సీట్ల సంఖ్య:** 60.
» **అర్హత:** కనీసం 45 శాతం మార్కులతో ఏదైనా విభాగంలో యూజీ లేదా తత్సమాన డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి.
» **ఎంపిక విధానం:** సీఎన్ఎల్‌యూ ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 11.05.2026.
» **ప్రవేశ పరీక్ష తేది:** 17.05.2026.
» **వెబ్‌సైట్:** https://www.cnlu.ac.in/